

ఈనాడు



విజయవాడ 12-10-2024 శనివారం సిటీ సంపుటి 51 . సంచిక 63

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 26

www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru




THE
SALE.
FLAT
50% OFF#
#T&C APPLY | SELECTED ITEMS
MARKS & SPENCER
LONDON
Nexus Hyderabad Mall: Kukkatpally | GVK One Mall : Banjara Hills | Jubilee Hills: Road No.36 |
Inorbit Mall : Cyberabad, HITECH City | Sarath City Capital Mall : Gachibowli - Miyapur Road
Vizag: Waltair Road
SHOP 24X7
@marksandspencer.in

సోనోవిజన్‌లో దసరా స్క్రాచ్ కార్డ్ స్కీమ్
సోనోవిజన్ స్క్రాచ్ కార్డ్ స్కీమ్ అందరిని ఆకట్టుకుంటోంది. మాములు డిస్కౌంట్‌తో పాటు కార్డ్ స్క్రాచ్ చేయగా మినిమం 6%, చాలా మందికి మరింత ఎక్కువ ఎమౌంట్ రావడంపై కొనుగోలుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఈనాడు

సోనోవిజన్‌లో కొనుగోలుదారుల సందడి
దసరాకు సోనోవిజన్ అందించే డిస్కౌంట్ సేల్‌ను ఈ సంవత్సరం ప్రజలు అనూహ్యంగా ఆదరిస్తున్నారు. అన్ని పెద్ద కంపెనీల నుండి ఎల్.ఇ.డి, వాషింగ్ మెషిన్స్, రిఫ్రిజిరేటర్స్, ఎ.సి, మొబైల్స్ & ల్యాప్‌టాప్స్ మరియు గృహోపకరణములు అత్యంత విస్తృతశ్రేణిలో లభిస్తున్నాయి. ముఖ్యంగా సోనోవిజన్ స్పెషల్ క్యాష్‌బ్యాక్ ఆఫర్స్‌లో 20% వరకు లభించడం ఈ సంవత్సరం ప్రత్యేకత.

విజయవాడ 12-10-2024 శనివారం సిటీ సంపుటి 51 . సంచిక 63

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 26 www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

అమ్మల గన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ,చాల పెద్దమ్మ సురారులమ్మ కడుపాఱడి బుచ్చినయమ్మ,
దన్నులో నమ్మిన వేల్పుటన్నుల మనమ్ముల నుండెడియమ్మ, దుర్గమాయమ్మ కృతాబ్ధి ఇచ్చుత మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్

దసరా శుభాకాంక్షలతో...

సోనోవిజన్ దసరా సేల్

మీరెంతగానో అభిమానించి ఆదరించిన స్క్రాచ్ కార్డ్ స్కీమ్

ప్రతి ₹2000/- కొనుగోలుతో స్క్రాచ్ కార్డ్ పొందండి
₹100/- నుండి ₹1,00,000/-
వరకు తక్షణ నగదు బహుమతి అందుకోండి. (సెలెక్టెడ్ మోడల్స్‌పై)

UP TO ₹10,000 INSTANT DISCOUNT# SBI card
#Min. Trxn.: ₹20,000; Also Valid on EMI Trxns.; validity: 11 Oct - 31 Oct 2024. T&C Apply.

SBI క్రెడిట్ కార్డ్ కొనుగోలుతో EMI, ఇంకా ఫుల్ స్వైప్ కొనుగోలుపై కూడ 5% వరకు క్యాష్‌బ్యాక్
(5000 వరకు. షరతులు వర్తిస్తాయి)

BAJAJ FINSERV	HDB FINANCIAL SERVICES	IDFC FIRST Bank	HDFC BANK	
Upto 10000/- క్యాష్ బ్యాక్ 1EMI Free	Upto 21000/- క్యాష్ బ్యాక్ 1EMI Free	Upto 22500/- క్యాష్ బ్యాక్ 1EMI Free	Upto 10000/- క్యాష్ బ్యాక్ 1EMI Free	Upto 22.5% క్యాష్ బ్యాక్
క్రెడిట్ కార్డ్ హోల్డర్స్‌కు. బజాజ్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు పేపర్ ఫైనాన్స్‌పై. షరతులు వర్తిస్తాయి.	క్రెడిట్ కార్డ్ హోల్డర్స్‌కు మరియు HDB పేపర్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు. షరతులు వర్తిస్తాయి.	క్రెడిట్ కార్డ్ హోల్డర్స్‌కు మరియు IDFC పేపర్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు. షరతులు వర్తిస్తాయి.	HDFC పేపర్ ఫైనాన్స్ కొనుగోలుదారులకు. సెలెక్టెడ్ మోడల్స్. షరతులు వర్తిస్తాయి.	క్రెడిట్ కార్డ్ EMI కొనుగోలుపై సెలెక్టెడ్ మోడల్స్. షరతులు వర్తిస్తాయి.



Life's Good Offers*

Win Dream Home Package EVERY DAY

Grab Assured Gifts Up to ₹51 CRORES

Up to 26%* CASHBACK Max ₹26000* ON SELECT CREDIT / DEBIT CARDS

1 EMI FREE* (On Select Paper Finance)

FIXED EMI Starting from ₹999*

UP TO 30% OFF ON LG SOUNDBAR* (With Select 4K TVs)

OLED CIRCLE Get benefits up to ₹50000*

LG BEST Care | LG 24 x 7 CUSTOMER CARE 08069379999 www.lg.com/in/support | LG WhatsApp No. 9711709999 | LG Service India Mobile App Available at Google Play | www.facebook.com/lgindiapage/ | www.twitter.com/LGIndia | To know more about LG, visit www.lg.com/in For Corporate/Institutional enquiries, please write to corp.enquiries@lge.com | 24x7 NOW SHOP AT LG BRAND STORE www.lgbrandstore.com/in | LG Greencycle

AMERICAN EXPRESS, AU, AXIS BANK, BOBCARD, DBS, FEDERAL BANK, HDFC BANK, ICICI Bank, IDFC FIRST Bank Credit & Debit Cards, IndusInd Bank, J&K Bank, kotak, RBL BANK, SBI card

Regd. Office: LG Electronics India Pvt. Ltd., A-24/6, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi-110044 CIN No. U32107DL1997PTC220109
*T&C Apply. Images are for illustration, actual product may vary. For more information, kindly visit www.lg.com/in

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం **సోనోవిజన్**

విజయవాడ, విజయప్లాజా, ఏలూరు రోడ్, విజయవాడ 9154281648, 649, 650.	విజయవాడ, ఏలూరు రోడ్, రామమందిరం దగ్గర. 9440804182, 9246666202	విజయవాడ, ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట. 9246666664, 9100991701, 9440804184	విజయవాడ, యం.జి.రోడ్, ఆల్ ఇండియా రేడియో ఎదురు. 9246666203, 9154281640	
విజయవాడ, పటమట, మోహన్‌దాస్ థియేటర్ దగ్గర. 9246661616, 9100991702	విజయవాడ, కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్ 9440804183, 9246666209	గొల్లపూడి, ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్. 8333924930, 9154281628	విజయవాడ, కానూరు, యం.జి.రోడ్. 8712600536, 8712600537,	శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్డు, విజయవాడ. 8712600531, 32, 33
ఎనికేపాడు, ఏలూరు రోడ్. 9100991703, 9154281626	పోరంకి, మెయిన్ రోడ్ సెంటర్. 9154281645, 46, 47	కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి. 7331149366, 367, 368	గుడివాడ, ఏలూరు రోడ్. 9154281178, 79	మచిలీపట్నం, కోనేరు సెంటర్, మునిసిపల్ పార్క్ ఎదురు. 7331149379, 80, 81



అమ్మల గన్నయమ్మ, ముగురమ్మల మూలపుటమ్మ, చాల పెద్దమ్మ సురారులమ్మ కడుపాఱడి బుచ్చినయమ్మ,
దన్నులో నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ, దుర్గమాయమ్మ కృతాబ్ధి ఇచ్చుత మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్

దసరా శుభాకాంక్షలతో...

సోనోవిజన్ దసరా సేల్

LG

Life's Good.



Win LG Dream Home Package

EVERY DAY



(Side-by-Side Refrigerator, Front Load Washing Machine, Microwave Oven, Water Purifier, Air Conditioner & OLED)

Grab Assured Gifts

Up to ₹51 CRORES

To participate, send an SMS <"First Name" "Last Name" GTM Code> to 7835073507

CELEBRATION OFFERS



LG Refrigerators

FREE* MINI REFRIGERATOR worth up to ₹11999* (On Purchase of InstaView Side-by-Side Refrigerators GL-X257ABS3 & GL-X257AMC3)

CASHBACK UP TO 15%* (On Select Refrigerators up to ₹15000)

FREE* 8 PIECE BOROSIL GLASS LOCK KIT Worth ₹5000 (On Select Models of LG Refrigerators)

FIXED EMI Starting from ₹2999*

LG Washing Machines



CASHBACK UP TO 22.5%* Max Up To ₹13500 (Applicable on 10 kg and Above Select Models)

FIXED EMI STARTING FROM ₹3999* (Applicable on Select Machines)



AI DD™ | Steam™ | LG ThinQ™ | 6 MOTION DD Direct Drive | TurboWash™

LG Water Purifiers



Airtight Stainless Steel Tank | In-Tank UV Contactless Maintenance

CASHBACK UP TO 15%* (On select models up to ₹6000)

EMI STARTING FROM ₹888* ONWARDS

CONSUMER FINANCE EMI* 18X6

Free Maintenance Package Worth ₹4200* Part of 1st year maintenance

3 FREE Scheduled & Automated Visits | 3 FREE Digital Sterilizing Care | 3 FREE Outside Sediment Filters

LG Scan to Cook Microwave Ovens



Convenience | Health | Taste

CASHBACK UP TO 20%* (MAX UP TO ₹6000 ON SELECT MODELS)

EMI STARTING FROM ₹1499* ₹1999* (ON SELECT MODELS)

FREE* GLASS BOWL SET (ON SELECT MODELS)

LG BEST Care | LG 24 x 7 CUSTOMER CARE 08069379999 www.lg.com/in/support | LG WhatsApp No. 9711709999 | LG Service India Mobile App Available at Google Play | www.facebook.com/lgindiapage/ | www.twitter.com/LGIndia | To know more about LG, visit www.lg.com/in For Corporate/Institutional enquiries, please write to corp.enquiries@lge.com | 24x7 NOW SHOP AT LG BRAND STORE www.lgbrandstore.com/in | LG Greencycle

AMERICAN EXPRESS | AU SMALL FINANCE BANK | AXIS BANK | BOBCARD | DBS | FEDERAL BANK | HDFC BANK | ICICI Bank | IDFC FIRST Bank Credit & Debit Cards | IndusInd Bank | J&K Bank Serving To Empower | kotak | RBL BANK apno ka bank | SBI card

Regd. Office: LG Electronics India Pvt. Ltd., A-24/6, Mohan Cooperative Industrial Estate, Mathura Road, New Delhi-110044 CIN No. U32107DL1997PTC220109

*T&C Apply. Images are for illustration, actual product may vary. For more information, kindly visit www.lg.com/in

స్క్రాచ్ కార్డ్ పెద్ద మొత్తంలో గెలుచుకొన్న కొనుగోలుదారులు, అందరికి అభినందనలు

రూ. 1,00,000/- విజేత

శ్రీ యస్. జగదీష్ చంద్రప్రసాద్
బొల్లిగూడెం, హైదరాబాద్. 7780195487

రూ. 1,00,000/- విజేత

శ్రీ పి. శ్రీనివాసరావు
అక్కయ్యపాలెం, విశాఖపట్నం. 9490109278

రూ. 1,00,000/- విజేత

శ్రీ సి.హెచ్. రవితేజ
విజయవాడ.8919467487

రూ. 1,00,000/- విజేత

శ్రీ వెంకటేశ్వరరెడ్డి
నీలారెడ్డిపల్లి, అనంతపురం 8500397227

రూ. 1,00,000/- విజేత

శ్రీ యస్. సోమిరెడ్డి
గులాబితోట పార్క్ రోడ్, విజయవాడ. 9866059777

రూ. 1,00,000/- విజేత

శ్రీ యం. వెంకటరామారావు
వెలుగుబంద విలేజ్, రాజమండ్రి. 8500002002

రూ. 1,00,000/- విజేత

శ్రీ పి. గంగాధర
మొగల్‌రాజపురం, విజయవాడ. 9849593606

రూ. 1,00,000/- విజేత

శ్రీ షేక్ రబ్బాని
కొత్తూరు, నెల్లూరు. 8096067733

రూ. 1,00,000/- విజేత

శ్రీమతి షేక్ హసీన
గాంధినగర్, గుంటూరు. 9701232221

రూ. 50,000/- విజేత

శ్రీమతి చొడిశెట్టి శ్రీదేవి
గాంధీపురం, రాజమండ్రి. 9490087505

రూ. 50,000/- విజేత

శ్రీ కొండవీటి వెంకటేష్
సాయి నగర్, ఏలూరు. 9553737773

రూ. 50,000/- విజేత

శ్రీ దగ్గుమటి శేషయ్య
పాలేటిపాడు, ఒంగోలు 9705929909

రూ. 50,000/- విజేత

శ్రీ అట్టడ రమణ
నెల్లిమర్ల, విజయనగరం. 9866986071

రూ. 50,000/- విజేత

శ్రీ బి. శివప్రసాద్
వి.ఆర్.కాలని, కర్నూలు. 9494222989

రూ. 50,000/- విజేత

శ్రీ కె. మహేశ్వరరాజు
నరసాపురం, భీమవరం. 8500100010

రూ. 50,000/- విజేత

శ్రీ దొడ్డి క్రాంతి కుమార్
వైరారోడ్డు, ఖమ్మం. 9553854939

అందరికన్న తక్కువ ధరలు, నమ్మకమైన సర్వీస్‌తో అందరి అభిమానం పొందిన షోరూం సోనోవిజన్

విశాఖపట్నం
- డైమండ్‌పార్క్ - 1 ద్వారకా నగర్, వైజాగ్ 8333924946
- డైమండ్‌పార్క్ - 2 ద్వారకా నగర్, వైజాగ్ 9246667474, 8333924929
- ద్వారకానగర్ 2వ లైన్, పోలక్స్‌స్కూల్ ఎదురు, వైజాగ్. 8712635857, 858, 859.
- శ్రీకన్య థియేటర్ ఎదురు, గాజువాక 9246667575, 9154281127
- న్యూ గాజువాక జంక్షన్, గాజువాక. 9440804187, 9100991705
- న్యూ సుకన్య థియేటర్, గోపాలపట్నం 9100991704, 9154281129
- భారత్ పెట్రోల్ బంక్ ఎదురు, గోపాలపట్నం. 8712635833
- కార్‌షెడ్ జంక్షన్, మధురవాడ. 9246666214, 9390006613

తూర్పు గోదావరి
- కోటిపల్లి బస్టాండ్, రాజమండ్రి. 9246662288, 9246666212
- జె.యన్.రోడ్, రాజమండ్రి. 9100991700, 9154281119
- సాయికృష్ణ థియేటర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి. 9154281197, 98, 99
- రామయ్య స్ట్రీట్, కాకినాడ. 9246665511, 9246666201
- యన్.సి.సి.బోట్ క్లబ్ ఎదురు, సర్పవరం జంక్షన్, కాకినాడ. 7331149376, 77, 78

శ్రీ పొట్టి శ్రీరాముల జిల్లా
- చెన్నయ్ బస్టాండ్ దగ్గర, నెల్లూరు. 9246666206, 9154279913
- ముత్తుకూరు గేట్, మిని బైపాస్ రోడ్, నెల్లూరు. - 8712600519, 20, 21

పశ్చిమ గోదావరి
- జువ్వల పాలెం రోడ్, భీమవరం. 8333924936, 9154281175
- బడేటి పార్క్ ఎదురు, ఏలూరు. 9246666205, 9154281172
- అశోక్ నగర్, ఏలూరు. 9390006620, 9154281112
- అంబికాదేవి టెంపుల్, సత్రంపాడు, ఏలూరు - 8712635838, 839
- ఫైడిపర్రు రోడ్, తణుకు. 8333924938, 9154281115

తాడేపల్లిగూడెం
- గొల్లగూడెం సెంటర్, తాడేపల్లిగూడెం. 8712635854, 55, 56

విజయనగరం
- 3 లాంతర్ల సెంటర్, 9246666208, 9390006630
- ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్. 8712600523, 8712600535

శ్రీకాకుళం
- రామలక్ష్మణ జంక్షన్, జి.టి.రోడ్, శ్రీకాకుళం. - 9154281140, 41

విజయవాడ ఎన్.టి.ఆర్. జిల్లా, కృష్ణా జిల్లా.
- రామ మందిరం దగ్గర, ఏలూరు రోడ్, విజయవాడ. 9440804182, 9246666202
- కంట్రోల్ రూమ్ దగ్గర, యం.జి.రోడ్, విజయవాడ. 9440804183, 9246666209
- ఆల్ ఇండియా రేడియో ఎదురు. యం.జి.రోడ్, విజయవాడ. 9246666203, 9154281640
- మోహన్‌దాస్ థియేటర్ దగ్గర, పటమట, విజయవాడ. 9246661616, 9100991702
- శ్రీనగర్ కాలని, రింగ్ రోడ్, విజయవాడ. 8712600531, 532, 533
- విజయప్లాజా (విజయటాకీస్) ఏలూరు రోడ్, విజయవాడ. 9154281648, 649, 650.
- ప్రియదర్శిని థియేటర్ బిల్డింగ్, అరండల్‌పేట, విజయవాడ. 9100991701, 9246666664
- ఎనికేపాడు, విజయవాడ. 9100991703, 9154281626
- ఆంధ్రహాస్పిటల్ బిల్డింగ్, గొల్లపూడి, విజయవాడ. 8333924930, 9154281628
- కానూరు. యం.జి.రోడ్, విజయవాడ. 8712600536, 8712600537
- మెయిన్ రోడ్ సెంటర్, పోరంకి 9154281645, 46, 47

గుడివాడ
- ఏలూరు రోడ్, గుడివాడ. 9100991708, 9154281178, 79

మచిలీపట్నం
- మునిసిపల్ పార్క్ ఎదురు, రామనాయుడుపేట, కోనేరు సెంటర్, మచిలీపట్నం - 7331149379, 80, 81

గుంటూరు జిల్లా
- జిన్నాటవర్ సెంటర్, గుంటూరు. 9154279910, 9440804185
- లక్ష్మీపురం, మెయిన్ రోడ్, గుంటూరు. 9246667373, 9154867822, 23, 24
- లక్ష్మీపురం, గుంటూరు. 9246666204, 9154279905
- బ్రాడీపేట్, గుంటూరు. 9246666215, 9100991706
- రత్నాటాకీస్ దగ్గర, తెనాలి. 8333924937, 9154279903
- టౌన్ చర్చ్ ఎదురు, బోస్ రోడ్, తెనాలి. 9246666211, 9154279901
- మునిసిపల్ ఆఫీస్ ఎదురు, రేపల్లె. 9390006609, 9154281200
- కనకదుర్గమ్మ వారధి దగ్గర, తాడేపల్లి - 7331149366, 367, 368

ఒంగోలు
- బాపూజి మార్కెట్, ఒంగోలు. 9246666329, 9154279911

రాయలసీమ
- న్యూ బాలాజి కాలని, ఎయిర్ బైపాస్ రోడ్, తిరుపతి - 7331149370, 371, 372
- అలిపిరి రోడ్, లీలామహల్ జంక్షన్, తిరుపతి - 9100991707, 9154279918
- నేతాజి రోడ్, తిరుపతి. 9440804186, 9154279916
- ఎగ్జిబిషన్ గ్రౌండ్ ఎదురు, పార్క్ రోడ్, కర్నూలు - 9154281642, 43.
- అమ్మా హాస్పిటల్ సెంటర్, సి-క్యాంప్ ఆఫీస్, కర్నూలు - 8333924947, 48
- హెచ్.పి.పెట్రోల్ బంక్ ప్రక్కన, సుభాష్ రోడ్, అనంతపురం - 9154281191, 92
- రాజీవ్ గాంధి పార్క్ రోడ్, యస్.ఆర్.రాజీవ్ పార్క్ కడప - 9154281194, 96
- పలమనేరు రోడ్, దర్గా ఎదురు, చిత్తూరు. 8712600528, 8712600530
- తపోవనం స్కూల్ ఎదురు, వెల్లూరు రోడ్డు, చిత్తూరు. 8712635836, 46, 47
- టి.టి.డి. కళ్యాణ మండపం ఎదురు, శ్రీనివాస నగర్ నంద్యాల - 8712600525, 526, 527

ఖమ్మం
- కస్బాబజార్, ఖమ్మం. 9246666319, 9154281634
- వైరా రోడ్, ఖమ్మం. 9100991709, 9154281635
- పర్ణశాల ఎదురు, వైరారోడ్, ఖమ్మం. 8333924931, 9154281637, 38

కొత్తగూడెం
- కొత్తగూడెం, భద్రాచలం రోడ్. 9154867825, 26, 27

మా నూతన షోరూం సందర్శించండి మహబూబ్‌నగర్
- గవర్నమెంట్ హాస్పిటల్ దగ్గర, మెట్టుగడ్డ - 8712635851, 52, 53

మా నూతన షోరూం సందర్శించండి మిర్యాలగూడ
- ఆర్&బి సాగర్ రోడ్, వైష్ణవిగ్రాండ్ దగ్గర 8712635848

హైదరాబాద్
- పంజాగుట్ట, హైదరాబాద్. 9246663535, 9440804181
- మెట్రోస్టేషన్ దగ్గర, కూకట్‌పల్లి. 9154281180, 9154281181
- హైదర్ నగర్, హైదరాబాద్. 7331149363, 364, 365
- మలక్‌పేట్, హైదరాబాద్. 8333924932 / 933
- ఎల్.బి.నగర్, డి-మార్ట్ ఎదురు. 8333924943, 9154281188

కరీంనగర్
- వి. పార్క్ ఎదురుగా, జగిత్యాల రోడ్ 8712635843, 44, 45
- వేములవాడ రోడ్, మంకమ్మతోట 8712635841, 42

ఈనాడు

విజయవాడ 12-10-2024 శనివారం సిటీ సంపుటి 51 . సంచిక 63

THE LARGEST CIRCULATED TELUGU DAILY

రూ. 6-50 పేజీలు 26 www.eenadu.net

Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru



ఈనాడు
THE LARGEST CIRCULATED TELUGU DAILY
విజయవాడ 12-10-2024 శనివారం సిటీ సంపుటి 51 . సంచిక 63
రూ. 6-50 పేజీలు 26
www.eenadu.net
Vijayawada, Visakhapatnam, Hyderabad, Tirupati, Ananthapuramu, Karimnagar, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru





పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు, శ్రేయోభిలాషులకు
ఈనాడు
దసరా శుభాకాంక్షలు

సెలవు

విజయదశమి పర్వదినం సందర్భంగా శనివారం 'ఈనాడు' కార్యాలయానికి సెలవు. ఆదివారం సంచిక వెలువడదు. పునర్దర్శనం సోమవారం.

\- మేనేజింగ్ డైరెక్టర్

తాజా వార్తల కోసం ఈటీవీ భారత్, ఈటీవీ ఆంధ్రప్రదేశ్, ఈనాడు.net లను చూడొచ్చు

మహారథి.. మనోరథ సారథి!

తిరువీధుల్లో వైభవంగా రథోత్సవం

కల్కి అవతారంలో శ్రీమలయప్పస్వామి కటాక్షం

నేడు శ్రీవారి చక్రస్నానం, ధ్వజావరోహణం

2లో




తిరుమలలో అశేష భక్తజనం నడుమ సాగుతున్న స్వామివారి రథోత్సవం

అణుగరళ యోధులకు నోబెల్ శాంతి

హిరోషిమా, నాగసాకి బాంబు బాధితుల సంఘం నిహాన్ హిడాంక్యోకు పురస్కారం



నిహాన్ హిడాంక్యో సంస్థ సహ ఛైర్మన్ టొమొయుకి మిమాకి



సంస్థ లోగో

2లో


రీచ్‌ల్లోనూ కొనుగోళ్లు

- ఇసుక బుకింగ్ ఆన్‌లైన్‌తో పాటు ఆఫ్‌లైన్‌లోనూ ఉండాలి
- ప్రైవేటు వ్యక్తులు ముందుకొస్తే రీచ్‌లకు అనుమతులు
- ఎవరైనా జిల్లా ఇసుక కమిటీ ధరలకే విక్రయించాలి
- గనుల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



ఇసుకపై సమీక్షిస్తున్న సీఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి కొల్లు రవీంద్ర, అధికారులు

ఈనాడు, అమరావతి: ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవడమే కాకుండా, నేరుగా రీచ్‌కి వెళ్లి కొని తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. వీలైనన్ని ఎక్కువ రీచ్‌లలో ఇసుక తవ్వకాలు ఆరంభిస్తే.. అధిక నిల్వలు అందుబాటులోకి వస్తాయని, దీనివల్ల ఎక్కడా ఇసుక కొరత అనే ప్రసక్తే ఉండదని పేర్కొన్నారు. ఈ నెల 16 నుంచి అనుమతులున్న రీచ్‌లు అన్నింట్లోనూ ఇసుక తవ్వకాలు మొదలవ్వాలని సీఎం ఆదేశించారు. ఆయన సచివాలయంలో గనులశాఖ మంత్రి కొల్లు రవీంద్రతో కలిసి ఆ శాఖ అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం కీలకమైన ఆదేశాలిచ్చారు. ఆన్‌లైన్‌లో వారం రోజులకు ఇసుక బుకింగ్ ఆరంభించగానే నిల్వలన్నీ బుక్ అయిపోతున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకొచ్చారు. దీంతో సీఎం స్పందిస్తూ.. ఇసుక అత్యవసరమైన వాళ్లు ఇబ్బంది పడకూడదని, నేరుగా రీచ్‌కి వచ్చి నగదు చెల్లించి, ఇసుక తీసుకెళ్లేలా ఏర్పాటుచేయాలని ఆదేశించారు. రీచ్‌లలో రాత్రి తవ్వకపోయినా.. సమీపంలోని స్టాక్ పాయింట్లలో నిరంతరం ఇసుక లోడింగ్ చేయాలని, దీనివల్ల రద్దీ తగ్గుతుందని తెలిపారు. డీసిల్టేషన్ పాయింట్లు, మాన్యువల్‌గా తవ్వే రీచ్‌లు, డీకేటీ, పట్టా భూములు.. ఇలా అన్నింటా ఇసుక తవ్వకాలు జరిగితే నిత్యం 70వేల నుంచి లక్ష టన్నుల ఇసుక అందుబాటులో ఉంటుందని, రాష్ట్రంలో ఎక్కడా కొరత అనే ప్రశ్నే ఉండదని సీఎం పేర్కొన్నారు. రీచ్‌లలో నేరుగా ఇసుక విక్రయించాక, ఆ వివరాలను కూడా ఏరోజుకు ఆరోజు శాండ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఉచిత ఇసుక (మిగతా 2లో)





టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్

ట్రస్టీల సమావేశంలో ఎంపిక

దిగ్గజ పారిశ్రామికవేత్త, మానవతామూర్తి రతన్ టాటా మరణానంతరం, టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా ఆయన సవతి సోదరుడు నోయల్ టాటా ఎంపికయ్యారు. దాదాపు రూ.14 లక్షల కోట్ల ఆదాయమున్న టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్‌లో 66% వాటా కలిగిన టాటా ట్రస్ట్స్.. అత్యంత కీలక బాధ్యతలు నిర్వహిస్తూ ఉంటుంది.

బిజినెస్ లో..





ఆ రోజు ఏం జరిగిందో మరచిపోయా!

ఘటన జరిగి చాలా రోజులైంది..

అయినా.. మీకెందుకు చెప్పాలి?

రఘురామ కేసులో విజయపాల్ జవాబులు



విచారణ ముగిశాక బయటకు వస్తున్న విజయ్‌పాల్

ఈనాడు, అమరావతి: రఘురామ కృష్ణరాజుపై పోలీసు కస్టడీలో దాడి జరిగిన సమయంలో ఆ కేసు దర్యాప్తు అధికారిగా వ్యవహరించిన విజయ్‌పాల్ శుక్రవారం గుంటూరు పశ్చిమ డీఎస్పీ కార్యాలయంలో పోలీసు విచారణకు హాజరయ్యారు. పోలీసుల ప్రశ్నలకు మొక్కుబడిగా. సమాధానాలు చెప్పిన ఆయన ఒకట్రెండు ప్రశ్నలకే సూటిగా జవాబిచ్చారు. చాలా ప్రశ్నలకు తెలియదు.. ఘటన జరిగి చాలా రోజులైందని ఏం జరిగిందో మరిచిపోయానని బదులిచ్చారు. దర్యాప్తు అధికారికి సమాధానాలు చెప్పకుండా.. మీకెందుకు చెప్పాలి.. కోర్టులోనే చెబుతానంటూ విజయ్‌పాల్ బదులిచ్చినట్టు సమాచారం. అప్పటి నరసాపురం వైకాపా ఎంపీ రఘురామకృష్ణరాజుపై 2021 మే నెలలో రాజద్రోహం కేసు పెట్టి అరెస్టుచేసిన సీఐడీ అధికారులు రాత్రంతా గుంటూరులోని సీఐడీ కార్యాలయంలో కస్టడీలో నిర్బంధించిన సంగతి తెలిసిందే. తనను హతమార్చేందుకు యత్నించారంటూ నాటి దర్యాప్తు అధికారి విజయ్‌పాల్ సహా పలువురిపై గత జులైలో రఘురామకృష్ణరాజు గుంటూరు నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తులో భాగంగా విజయ్‌పాల్‌ను విచారణకు హాజరుకావాలని నోటీసులు పంపారు. ముందస్తు బెయిల్ కోసం విజయ్‌పాల్ హైకోర్టుకెళ్లగా.. కోర్టు ఆ పిటిషన్‌ను (మిగతా 2లో)



మహిషాసురమర్దినిగా దుర్గమ్మ



ఇంద్రకీలాద్రిపై దసరా ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారు మహిషాసురమర్దినిగా రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున 4 గంటల నుంచి రాత్రి 11 వరకు భక్తులను దర్శనాలకు అనుమతించారు. దుర్గగుడిలో దసరా శరన్నవరాత్రోత్సవాలు శనివారంతో ముగియనున్నాయి. చివరి రోజు జగన్మాత రాజరాజేశ్వరిదేవి రూపంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

–ఈనాడు, అమరావతి

తిరువీధుల్లో వైభవంగా రథోత్సవం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజు శుక్రవారం రాత్రి శ్రీమలయప్పస్వామి కల్కి అవతారంలో భక్తులను కటాక్షించారు. బంగారు వజ్రవైఢూర్యాభరణాలు, విశేష పుష్పాలంకరణతో స్వామివారు కల్కి అవతారంలో మాడ వీధుల్లో ఊరేగారు. ఉదయం శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి బ్రహ్మరథం అధిరోహించి భక్తులను అనుగ్రహించారు. ఆలయ తిరువీధుల్లో రథోత్సవం వైభవంగా సాగింది. వాహన సేవలో జీయర్ స్వాములు, తితిదే ఈఓ జె. శ్యామలరావు, అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, జేఈఓలు గౌతమి, వీరబ్రహ్మం, సీవీఎస్ఓ శ్రీధర్ పాల్గొన్నారు.


★ శనివారం తెల్లవారుజామున పల్లకీ, తిరుచ్చి ఉత్సవాలు నిర్వహించనున్నారు. చక్రతాళ్వార్‌కు వరాహస్వామి ఆలయం ప్రాంగణంలో స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. శ్రీవారి ప్రతిరూపమైన చక్రత్తాళ్వార్‌కు పుష్కరిణిలో ఉదయం 6-9 గంటల మధ్య పవిత్ర స్నానం చేయించనున్నారు. రాత్రి 7-9 గంటలకు మధ్య జరిగే ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.



అశ్వ వాహనంపై విహరిస్తున్న శ్రీమలయప్పస్వామి

సిద్ధిదాయినిగా భ్రమరాంబాదేవి

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రంలో దసరా మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల తొమ్మిదో రోజు శుక్రవారం భ్రమరాంబాదేవి సిద్ధిదాయిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రాంగణంలోని అక్కమహాదేవి అలంకార మండపంలో స్వామిఅమ్మవార్లను అశ్వ వాహనంపై కొలువుదీర్చి విశేష పూజలు నిర్వహించారు. ఉత్సవాలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామిఅమ్మవార్లకు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయంలో ఉత్సవ మూర్తులకు పూజలు చేసి, అనంతరం శ్రీగిరి పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, ఈఓ డి. పెద్దిరాజు పాల్గొన్నారు.





స్వామి అమ్మవార్లకు పట్టువస్త్రాలు తీసుకొస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి

అణుగరళ యోధులకు నోబెల్ శాంతి

హిరోషిమా, నాగసాకి బాంబు బాధితులకు పురస్కారం

ఓస్లో: జపాన్‌లోని హిరోషిమా, నాగసాకి నగరాల్లో జరిగిన పాశవిక అణుబాంబు దాడి నుంచి ప్రాణాలతో బయటపడిన వారితో ఏర్పాటైన 'నిహాన్ హిడాంక్యో' అనే సంఘాన్ని ఈ ఏడాది నోబెల్ శాంతి బహుమతి వరించింది. ఈ బాధితులు అకుంఠిత దీక్షతో శాంతి, అణ్వస్త్రరహిత ప్రపంచం కోసం గళమెత్తారని అవార్డు కమిటీ కొనియాడింది. అణ్వాయుధాల వినియోగం 'నైతికంగా నిషిద్ధమన్న' భావన తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో నిహాన్ హిడాంక్యోను పురస్కారానికి ఎంపిక చేశామని నార్వేజియన్ నోబెల్ కమిటీ ఛైర్‌పర్సన్ జోర్గెన్ ఫ్రైడ్‌నెస్ శుక్రవారం తెలిపారు. అణు బాంబులను ప్రయోగిస్తామంటూ దేశాల నుంచి వస్తున్న బెదిరింపులు ఈ భావనను దెబ్బతీస్తున్నాయని చెప్పారు. అణ్వస్త్ర వినియోగానికి సంబంధించిన నిబంధనలను సడలిస్తూ రష్యా తన వ్యూహపత్రాన్ని ఇటీవల మార్చిన నేపథ్యంలో ఫ్రైడ్‌నెస్ ఈ వ్యాఖ్యలు చేశారు. "నాటి ఘోరకలి కారణంగా శారీరక, మానసిక ఆరోగ్య సమస్యలు, చేదు జ్ఞాపకాలు వెంటాడుతున్నా.. నిహాన్ హిడాంక్యో సభ్యులు తమ విషాద గాథను శాంతి స్థాపనకు ఉపయోగిస్తున్నారు. ఈ బాధితులందరినీ గౌరవించాలని నోబెల్ కమిటీ నిర్ణయించింది" అని ఆయన పేర్కొన్నారు. పురస్కార వార్త విని నిహాన్ హిడాంక్యో హిరోషిమా విభాగాధిపతి టొమొయుకి మిమాకి తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. ఆయన కళ్ల నుంచి ఆనందబాష్పాలు రాలాయి. "ఇది నిజమేనా? నమ్మలేకపోతున్నా" అని వ్యాఖ్యానించారు.

అణ్వస్త్ర నిర్మూలన కోసం కృషి చేస్తున్న సంస్థలు, వ్యక్తులకు గతంలోనూ నోబెల్ శాంతి పురస్కారాలు దక్కాయి. 2017లో 'ద ఇంటర్నేషనల్ క్యాంపెయిన్ టు అబాలిష్ న్యూక్లియర్ వెపన్స్', 1995లో జోసెఫ్ రాట్‌బ్లాట్ అనే శాస్త్రవేత్త, పగ్‌వాష్ కాన్ఫరెన్సెస్ ఆన్ సైన్స్ అండ్ వరల్డ్ ఎఫైర్స్ సంస్థ ఈ కోవ కిందే అవార్డులు అందుకున్నాయి. పశ్చిమాసియా, ఉక్రెయిన్, సుడాన్‌లలో ఘర్షణలు జరుగుతున్న నేపథ్యంలో తాజా అవార్డుకు ప్రాధాన్యం ఏర్పడింది. హిరోషిమా, నాగసాకిల చేదు జ్ఞాపకాలు ఇంకా ప్రపంచాన్ని వెంటాడుతూనే ఉన్నాయని ఐరోపా సంఘం అధ్యక్షుడు ఉర్సులా వోన్ డెన్ లెయెన్ పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో నిహాన్ హిడాంక్యో సూత్రాలు చాలా అమూల్యమైనవని చెప్పారు. "ఈ నోబెల్ బహుమతి శక్తిమంతమైన సందేశాన్ని పంపుతోంది. మన బాధ్యతలను గుర్తుచేస్తోంది. అణు యుద్ధ విధ్వంసం నుంచి భావి తరాలను రక్షించాల్సిన ఆవశ్యకతను కళ్లకు కడుతోంది" అని పేర్కొన్నారు.

1945 ఆగస్టు 6న హిరోషిమాపై అమెరికా అణు బాంబు ప్రయోగించింది. ఫలితంగా 1.4 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. అదే నెల 9న నాగసాకిపై మరో బాంబును అమెరికా వేసింది. ఇందులో 70 వేల మంది బలయ్యారు. నాటి విధ్వంసంలో ప్రాణాలు దక్కించుకున్నవారిని 'హిబాకుషా'గా అభివర్ణిస్తుంటారు. వీరు, పసిఫిక్ అణ్వస్త్ర పరీక్షల బాధితులు కలిసి 1956లో నిహాన్ హిడాంక్యోను ఏర్పాటు చేశారు.

మద్యం దుకాణాలకు 90 వేల దరఖాస్తులు!

- ప్రభుత్వానికి రూ.1,759 కోట్ల ఆదాయం
- గడువు ముగిసే సమయానికి క్యూలైన్లలో వ్యాపారులు
- ఆన్‌లైన్‌లోనూ రిజిస్ట్రేషన్లు చేసుకున్న మరికొందరు
- వారి దరఖాస్తుల సమర్పణ పూర్తయితే మొత్తం 90వేల పైనే
- వత్సవాయి దుకాణానికి అత్యధికంగా 132 దరఖాస్తులు

ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో మద్యం దుకాణాల లైసెన్సుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. శుక్రవారం సాయంత్రం ఏడింటికి దరఖాస్తుల స్వీకరణ గడువు ముగియగా, ఆ సమయానికి 87,986 దరఖాస్తులు అందాయి. తద్వారా నాన్‌రిఫండబుల్ రుసుముల రూపంలో రూ.1,759.72 కోట్ల మేర ప్రభుత్వానికి ఆదాయం సమకూరింది. గడువు ముగిసే సమయానికి

రాష్ట్రంలో అత్యధిక దరఖాస్తులు వచ్చిన తొలి 10 దుకాణాలు

జిల్లా, మండలం (దుకాణం సంఖ్య)	వచ్చిన దరఖాస్తులు
1. ఎన్టీఆర్, వత్సవాయి (96)	132
2. ఎన్టీఆర్, వత్సవాయి (97)	120
3. ఎన్టీఆర్, పెనుగంచిప్రోలు (81)	110
4. ఏలూరు, కుక్కునూరు (121)	108
5. కర్నూలు, గూడూరు (34)	98
6. గుంటూరు, తుళ్లూరు (104)	95
7. గుంటూరు, తుళ్లూరు (102)	86
8. ఎన్టీఆర్, పెనుగంచిప్రోలు (84)	86
9. ఎన్టీఆర్, పెనుగంచిప్రోలు (83)	86
10. గుంటూరు, తుళ్లూరు (105)	84

● చిత్తూరు జిల్లా పాలసముద్రం మండలంలోని 49వ నంబరు, గుంటూరు జిల్లా తుళ్లూరులోని 103వ నంబరు దుకాణానికి 82 దరఖాస్తుల చొప్పున వచ్చాయి.



చాలామంది వ్యాపారులు ఎక్సైజ్ స్టేషన్లలో క్యూలైన్లలోనే ఉన్నారు. అలాగే మరికొందరు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. వారందరినుంచి నిర్ణీత రుసుములకు సంబంధించిన డీడీలు, చలానాలు తీసుకునేందుకు అర్ధరాత్రి 12 గంటల వరకూ అవకాశముంది. ఆ చెల్లింపుల ప్రక్రియ పూర్తయితే మొత్తం దరఖాస్తుల సంఖ్య 90 వేలు దాటొచ్చని ఎక్సైజ్ అధికారులు చెబుతున్నారు. అలా అయితే ఆదాయమూ రూ.1,800 కోట్లపైనే వస్తుంది. రాష్ట్రవ్యాప్తంగా నోటిఫై చేసిన 3,396 దుకాణాలకు ఈ దరఖాస్తులు వచ్చాయి. దరఖాస్తుల స్వీకరణకు చివరి రోజైన ఒక్క శుక్రవారమే ఏకంగా 22,357 దరఖాస్తులు అందాయి. రాష్ట్రంలో సగటున ఒక్కో దుకాణానికి 25 నుంచి 26 దరఖాస్తులు అందాయి.

ఎన్టీఆర్ జిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 51 దరఖాస్తులు

రాష్ట్రంలోని ఎన్టీఆర్, ఏలూరు, గుంటూరు, తూర్పుగోదావరి, విజయనగరం జిల్లాల్లో పోటీ ఎక్కువగా ఉంది. ఎన్టీఆర్ జిల్లాలో 113 దుకాణాలకు నోటిఫై చేయగా వాటికి రాష్ట్రంలోనే అత్యధికంగా 5,787 దరఖాస్తులు వచ్చాయి. ఈ జిల్లా వత్సవాయి మండలంలోని 96వ నంబరు దుకాణానికి 132, 97వ నంబరు దుకాణానికి 120, పెనుగంచిప్రోలులోని 81వ నంబరు దుకాణానికి 110 దరఖాస్తులు పడ్డాయి. రాష్ట్రంలో అత్యధిక దరఖాస్తులు వచ్చిన తొలి మూడు దుకాణాలివే. ఈ మూడు ఏపీ-తెలంగాణ సరిహద్దుల్లో ఉన్నవే. ఈ జిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 51 దరఖాస్తులు అందాయి.

■ ఏలూరు జిల్లాలో సగటున ఒక్కో దుకాణానికి 37, గుంటూరు, తూర్పుగోదావరి, విజయనగరం జిల్లాల్లో సగటున ఒక్కో దుకాణానికి 34 దరఖాస్తులు అందాయి. కర్నూలు, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ, పశ్చిమగోదావరి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఒక్కో దుకాణానికి సగటున 30 దరఖాస్తులు వచ్చాయి.

శ్రీసత్యసాయి, తిరుపతి, బాపట్ల, అన్నమయ్య జిల్లాల్లో తక్కువ

■ శ్రీసత్యసాయి, తిరుపతి, బాపట్ల, అన్నమయ్య, ప్రకాశం, పల్నాడు, కాకినాడ, చిత్తూరు జిల్లాల్లో తక్కువగా దరఖాస్తులు వచ్చాయి. ఆయా జిల్లాల్లోని కొన్ని నియోజకవర్గాల్లో ముఖ్య నేతలు తమ వారిని తప్ప ఇతరులెవరినీ దరఖాస్తు వేయనివ్వకుండా అడ్డుకోవటం.. కొన్నిచోట్ల వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడటంతో ఈ పరిస్థితి తలెత్తింది.

■ సగటున ఒక్కో దుకాణానికి శ్రీసత్యసాయి, తిరుపతి జిల్లాల్లో 16 చొప్పున, బాపట్ల జిల్లాలో 17, అన్నమయ్య జిల్లాలో 19, ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో 20, కాకినాడ, చిత్తూరుల్లో 21 దరఖాస్తులు పడ్డాయి. అనంతపురం, కృష్ణా జిల్లాల్లో సగటున ఒక్కో దుకాణానికి 23 దరఖాస్తులు వచ్చాయి. రాష్ట్రంలోని మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఈ జిల్లాల్లో తక్కువ దరఖాస్తులు వచ్చాయి.

తాడిపత్రి, కమలాపురం నియోజకవర్గాల్లో రెండు, మూడు దరఖాస్తులే...

■ రాష్ట్రంలో నాలుగు దుకాణాలకు అతి తక్కువగా రెండేసి దరఖాస్తులే వచ్చాయి. వాటిల్లో మూడు అనంతపురం జిల్లా తాడిపత్రి నియోజకవర్గంలోనివే. మరొకటి వైఎస్సార్ జిల్లా కమలాపురం నియోజకవర్గంలోని పెండ్లిమర్రిలో ఉంది.

■ 14 దుకాణాలకు మూడేసి దరఖాస్తులే వచ్చాయి. వాటిల్లో పది తాడిపత్రి నియోజకవర్గంలోనివి కాగా నాలుగు కమలాపురం నియోజకవర్గంలోనివి.

■ ఎనిమిది దుకాణాలకు నాలుగేసి దరఖాస్తులే పడ్డాయి. వాటిల్లో రెండు తాడిపత్రి నియోజకవర్గంలోనివి. మూడు చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలోనివి.

■ ఐదేసి దరఖాస్తులు వచ్చిన దుకాణాలు రాష్ట్రంలో 12 ఉన్నాయి. వీటిల్లో మూడు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో, రెండు కమలాపురం నియోజకవర్గంలో, రెండు రాప్తాడు నియోజకవర్గంలో, ఒకటి కదిరి, మరొకటి హిందూపురం నియోజకవర్గాల్లో ఉన్నాయి.

2017కంటే నాలుగు రెట్లు ఆదాయం ఎక్కువ

■ 2017 మార్చిలో చివరిసారిగా ప్రైవేటు మద్యం నోటిఫికేషన్ విడుదలైంది. అప్పట్లో 4,380 మద్యం దుకాణాలకు 76వేల దరఖాస్తులు వచ్చాయి. ఒక్కో దుకాణానికి సగటున 17-18 దరఖాస్తులు పడ్డాయి. దరఖాస్తు, రిజిస్ట్రేషన్ రుసుముల రూపంలో అప్పట్లో ఎక్సైజ్ శాఖకు రూ.474 కోట్ల ఆదాయం సమకూరింది.

■ ఈసారి అప్పటికంటే తక్కువ దుకాణాల (3,396)కు నోటిఫికేషన్ ఇవ్వగా ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి.

జిల్లాలవారీగా దరఖాస్తుల వివరాలు. సగటున ఒక్కో దుకాణానికి పడ్డ దరఖాస్తుల సంఖ్య

జిల్లా	నోటిఫై చేసిన మద్యం దుకాణాలు	వచ్చిన దరఖాస్తులు	సగటున ఒక్కో దుకాణానికి పడ్డ దరఖాస్తులు
1. శ్రీకాకుళం	158	4,603	29.13
2. విజయనగరం	153	5,237	34.22
3. పార్వతీపురం మన్యం	52	1,376	26.46
4. అల్లూరి సీతారామరాజు	40	1,194	29.85
5. విశాఖపట్నం	155	3,901	25.16
6. అనకాపల్లి	136	3,215	23.63
7. కాకినాడ	155	3,278	21.14
8. డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ	133	3,998	30.06
9. తూర్పుగోదావరి	125	4,352	34.81
10. పశ్చిమగోదావరి	175	5,419	30.96
11. ఏలూరు	144	5,388	37.41
12. కృష్ణా	123	2,866	23.30
13. ఎన్టీఆర్	113	5,787	51.21
14. గుంటూరు	127	4,396	34.61
15. బాపట్ల	117	2,090	17.86
16. పల్నాడు	129	2,591	20.08
17. ప్రకాశం	171	3,415	19.97
18. నెల్లూరు	182	3,812	20.94
19. కర్నూలు	99	3,020	30.50
20. నంద్యాల	105	2,180	20.76
21. అనంతపురం	136	3,100	22.97
22. శ్రీసత్యసాయి	87	1,432	16.45
23. వైఎస్సార్	139	3,198	25.90
24. అన్నమయ్య	111	2,130	19.18
25. చిత్తూరు	104	2,258	21.71
26. తిరుపతి	227	3,750	16.51

(రాత్రి 8 గంటల వరకు అందిన వివరాలు)

ఆ రోజు ఏం జరిగిందో మరచిపోయా!

(మొదటి పేజీ తరువాయి)

కొట్టేసింది. ఆనాటి నుంచి విజయ్‌పాల్ అజ్ఞాతంలోనే ఉన్నారు. తాజాగా సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. పోలీసుల విచారణకు సహకరించాలని ఆదేశించింది. దాంతో ఆయన శుక్రవారం తన న్యాయవాదులతో కలిసి వచ్చారు. విచారణ మూడు గంటలపాటు సాగింది. మరోసారి పిలుస్తామని, రావాల్సి ఉంటుందని ఆయనకు చెప్పారు.

విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం విచారణ సాగిందిలా..

రఘురామకృష్ణరాజును అరెస్టు చేసి గుంటూరుకు తరలించేవరకు విధుల్లో ఉన్న అధికారులెవరు? వారి హోదాలేంటి?

విజయపాల్: (సీఐ, ఎస్సై హోదాల్లో ఉన్న ఇద్దరు, ముగ్గురు అధికారుల పేర్లు చెప్పారు) మిగిలినవారి పేర్లు గుర్తులేదు. ఆ రోజు ఎవరు హైదరాబాద్ వెళ్లారో తెలియదు.

దర్యాప్తు అధికారిగా మీ వద్ద అన్ని వివరాలు ఉండాలి కదా? తెలియదంటే ఎలా?

ఘటన జరిగి చాలా రోజులైంది. ఎలా గుర్తుంటుంది? నాకు జ్ఞాపకశక్తి తగ్గింది. ఏదైనా ఉంటే నేను కోర్టుకే చెబుతా.

పోలీసు కస్టడీలో ఉన్న వ్యక్తిపై దాడి జరుగుతుంటే దర్యాప్తు అధికారిగా మీరేం చేశారు? ఆ విషయాన్ని కేసు డైరీలో నమోదు చేశారా?

విజయ్‌పాల్ మౌనం వహించారు. పదే పదే ప్రశ్నించినా స్పందించలేదు.

మీపై కేసు నమోదు కాగానే అజ్ఞాతంలోకి ఎందుకు వెళ్లారు? ఫోన్ ఎందుకు స్విచాఫ్ చేశారు?

నేను రాష్ట్రంలోనే ఉన్నా. ఎక్కడికీ వెళ్లలేదు. విశ్రాంత అధికారిని. ఫోన్‌తో నాకేం పని. అందుకే స్విచాఫ్ చేసుకున్నా. అవసరమైనప్పుడే వాడతాను.

హైకోర్టులో బెయిల్ పిటిషన్ డిస్మిస్ కాగానే ఎక్కడకు వెళ్లారు? ఇన్ని రోజులు ఎక్కడ ఉన్నారు? మీకు రక్షణ కల్పించింది ఎవరు?

ఇదంతా నా వ్యక్తిగతం. మీకెందుకు చెప్పాలి?

రీచ్‌ల్లోనూ కొనుగోళ్లు

(మొదటి పేజీ తరువాయి)

విధానంలో భాగంగా.. స్థానిక సంస్థలకు జమ అయ్యే సీనరేజి ఫీజు, తవ్వకాల ఖర్చునే వసూలు చేస్తున్నామని, ఇందులో ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా తీసుకోవట్లేదన్న విషయం ప్రజలకు తెలిసేలా చూడాలని సీఎం పేర్కొన్నారు.

ప్రైవేటు వ్యక్తులకూ అవకాశమివ్వండి: నదుల్లో ఇసుక రీచ్‌లు గుర్తించి, వాటికి అనుమతులు తెచ్చుకొని, తవ్వుతామని ముందుకొచ్చే ప్రైవేటు వ్యక్తులకు సైతం అవకాశం ఇస్తే బాగుంటుందని అధికారులు ప్రతిపాదించగా, అందుకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇలాంటి రీచ్‌లలోని ఇసుక కూడా ఏపీ శాండ్ పోర్టల్ ద్వారా, జిల్లా ఇసుక కమిటీలు నిర్ణయించిన నామమాత్రపు ధరకే విక్రయించేలా చూడాలని చంద్రబాబు పేర్కొన్నారు. దీనికోసం ఇప్పుడున్న నిబంధనల్లో మార్పులు చేయాల్సి ఉంటుందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, దీనికి విధివిధానాలు సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. పారదర్శకత పాటిస్తూ.. ప్రజలకు అన్నిచోట్లా ఇసుక అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక దారి మళ్లించకుండా ఆ వాహనాల జీపీఎస్ ట్రాకింగ్, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా ఇసుక కొనుగోలుదారుల వివరాలు పరిశీలన కొనసాగించాలని ఆదేశించారు.

క్వార్ట్జ్, సిలికా శాండ్ పర్మిట్లు జారీ చేయండి: సిలికా శాండ్, క్వార్ట్జ్, మైకా తదితర ఖనిజాలకు పర్మిట్లు జారీ చేయకపోవడంతో కొన్ని పరిశ్రమలకు మెటీరియల్ దొరకడం లేదని, వాటికి పర్మిట్లు జారీచేయాలని సీఎం ఆదేశించారు. నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోని క్వార్ట్జ్, సిలికా శాండ్‌లో గతంలో అక్రమాలు చేసిన లీజుదారులు, మినరల్ డీలర్ లైసెన్సుదారులు (ఎండీఎల్స్) కాకుండా, మిగిలిన వారికి వచ్చే వారం నుంచి పర్మిట్లు జారీచేయాలని పేర్కొన్నారు. నిబంధనల ప్రకారం ఆయా ఖనిజాల రవాణా జరిగేలా నిరంతరం పర్యవేక్షణ చేయాలని చంద్రబాబు ఆదేశించారు. ఈ సమావేశంలో గనులశాఖ ముఖ్య కార్యదర్శి ముకేశ్‌కుమార్ మీనా, సంచాలకులు ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఐటీఐలతో పరిశ్రమల అనుసంధానం

- ఐటీఐ అభివృద్ధి కమిటీలో పారిశ్రామికవేత్తలకు చోటు
- డిప్లొమా విద్యార్థులను ఆకర్షించేందుకు మంచి ప్యాకేజీలు, ఉన్నత విద్యకు అవకాశం
- కంపెనీల అవసరాలకు అనుగుణంగా విద్యార్థులకు శిక్షణ

ఈనాడు, అమరావతి: ఉపాధి అవకాశాలను మెరుగుపర్చేందుకు ఐటీఐ, పాలిటెక్నిక్‌లను పరిశ్రమలతో ప్రభుత్వం అనుసంధానిస్తోంది. ప్రతి విద్యాసంస్థను ఏదో ఒక పరిశ్రమతో అనుసంధానించాలని నిర్ణయించింది. హిందూపురంలో ఇప్పటికే ఐటీఐ, పాలిటెక్నిక్‌లు.. కియా పరిశ్రమతో కలిసి ఆటోమొబైల్ కోర్సును నిర్వహిస్తున్నాయి. కియాలోనే ఉపాధి కల్పించేలా శిక్షణనిస్తున్నాయి. ఇలాగే అన్ని వృత్తి విద్యాసంస్థలనూ కంపెనీలకు అనుసంధానిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 12 ప్రభుత్వ ఐటీఐల్లో 16 పరిశ్రమలు ల్యాబ్‌లు ఏర్పాటుచేశాయి. వీటిల్లో ఆయా కంపెనీల అవసరాలకు అనుగుణంగా ఇస్తున్న శిక్షణ వల్ల వారికి నేరుగా ఉద్యోగావకాశాలు పెరుగుతున్నాయి. రాష్ట్రంలో మొత్తం 83 ఐటీఐలు ఉండగా 167 పరిశ్రమలతో ఇలా ఒప్పందాలు కుదిరాయి. విశాఖలాంటి ప్రాంతాల్లో ఉన్న ఐటీఐల్లో ప్రధాన ట్రేడ్‌తోపాటు విద్యార్థికి ఆసక్తి ఉంటే అదనంగా మరో ట్రేడ్‌లోనూ శిక్షణనిస్తున్నారు. ఐటీఐ అభివృద్ధి కమిటీల్లోనూ ఛైర్మన్లుగా పరిశ్రమల యాజమాన్యాలను నియమించేందుకు చర్యలు చేపట్టారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఐటీఐల్లో మార్పులు చేసేందుకు అభివృద్ధి కమిటీలు నిర్ణయాలు తీసుకుని ప్రభుత్వానికి నివేదిస్తాయి.



పాలిటెక్నిక్‌ల్లోనూ..

పారిశ్రామిక శిక్షణ, క్యాంపస్ నియామకాలు, అతిథి అధ్యాపకులు, పరిశ్రమల సందర్శన, ప్రయోగశాలల ఏర్పాటు కోసం 87 పాలిటెక్నిక్‌లు ఇప్పటికే 688 అవగాహన ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. తమిళనాడు తరహాలో ఎంఎస్ఎంఈలు, పెద్ద పరిశ్రమలతో పాలిటెక్నిక్‌లను అనుసంధానిస్తున్నారు. ఆయా కంపెనీల ప్రతినిధులు అతిథి అధ్యాపకులుగా వచ్చి విద్యార్థులకు బోధన, శిక్షణ ఇస్తున్నారు. కొన్నిచోట్ల కంపెనీలు ప్రయోగశాలలు ఏర్పాటు చేస్తున్నాయి. విద్యార్థులు చదివే బ్రాంచిలతో పాటు తమ కంపెనీ కరిక్యులమ్‌పై తరగతులు నిర్వహిస్తున్నాయి. రాష్ట్రంలో 13 పాలిటెక్నిక్‌ల్లో కార్పొరేట్ సామాజిక బాధ్యత కింద యంత్రాలు, పరికరాలు, సదుపాయాలను పరిశ్రమలు కల్పించాయి.

ఆకర్షించేందుకు ప్రయత్నాలు

పాలిటెక్నిక్ పూర్తి చేస్తున్న విద్యార్థుల్లో ఎక్కువ మంది బీటెక్‌కు మళ్లుతున్నారు. పాలిటెక్నిక్ స్థాయిలోనే ఎక్కువ వేతన ప్యాకేజీలు, పరిశ్రమలలో ఉద్యోగం చేస్తూ ఉన్నత విద్యకు అవకాశం కల్పిస్తే విద్యార్థులకు కాస్త ఉపశమనం లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. కొన్ని కంపెనీలు డిప్లొమా పూర్తిచేసిన వారికి ఏడాదికి రూ.8.6 లక్షల ప్యాకేజీలు ఇస్తున్నాయి. థాట్‌వర్క్స్, ఎలెక్ట్రానిక్స్‌లాంటి సంస్థలు ఉన్నతవిద్య చదివేందుకు అవకాశమిస్తున్నాయి. బీసీఏ, బీటెక్ చదువుకునేందుకు కంపెనీలే సాయం చేస్తున్నాయి. ఆరు నెలల ఇంటర్న్‌షిప్, ప్రాంగణ నియామకాలు, పరిశ్రమల సందర్శన, కంపెనీలకు చెందిన నిపుణులతో తరగతులు, ప్రయోగశాలలఏర్పాటుపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. డిప్లొమా పూర్తిచేసిన అందరికీ పరిశ్రమల్లో ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంతో చర్యలు తీసుకుంటోంది.

రాత్రిళ్లు బీటెక్

పరిశ్రమల్లో పని చేస్తూ రాత్రిళ్లు బీటెక్ చదువుకునేందుకు కళాశాలలకు అఖిలభారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) అనుమతులు ఇచ్చింది. రాష్ట్రంలో పలు కళాశాలలు దీనికి దరఖాస్తు చేశాయి. పని సమయం ముగిశాక రాత్రి వేళలు లేదా వారాంతాల్లో తరగతులు నిర్వహించుకునే అవకాశమిచ్చింది. ఇది డిప్లొమాతో ఉద్యోగాల్లో చేరుతున్న విద్యార్థులకు ప్రయోజనకరంగా ఉండనుంది. ఈ ఏడాది 17 ఇంజినీరింగ్ కళాశాలలు 41 బ్రాంచిల్లో 30 సీట్ల చొప్పున ఏఐసీటీఈ నుంచి అనుమతులు పొందాయి. వచ్చే ఏడాది ఈ సంఖ్య మరింత పెరగనుంది. ఈ రాత్రి కళాశాలల విధానం వల్ల డిప్లొమా అర్హతతో ఏదో ఒక ఉద్యోగంలో చేరి సంపాదిస్తూనే బీటెక్ చదవవచ్చు.

గ్రహం అనుగ్రహం

12–10–2024 శనివారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం; దక్షిణాయణం; శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం
దశమి: తె. 4-11 తదుపరి ఏకాదశి
శ్రవణ: రా. 12-45 తదుపరి ధనిష్ఠ
వర్జ్యం: ఉ. 6-51 వరకు
తిరిగి తె. 4-35 నుంచి
అమృత ఘడియలు: మ. 2-38 నుంచి 4-11 వరకు
దుర్ముహూర్తం: ఉ. 5-55 నుంచి 7-28 వరకు
రాహుకాలం: ఉ. 9-00 నుంచి 10-30 వరకు
సూర్యోదయం: ఉ. 5.55; సూర్యాస్తమయం: సా.5.38
విజయదశమి,
శమీపూజ, దుర్గా సరస్వతీ ఉద్వాసనం

గ్రహం అనుగ్రహం

13–10–2024 ఆదివారం

శ్రీ క్రోధి నామ సంవత్సరం; దక్షిణాయణం; శరదృతువు, ఆశ్వయుజమాసం, శుక్లపక్షం
ఏకాదశి: రా. 2-25 తదుపరి ద్వాదశి
ధనిష్ఠ: రా. 11-45 తదుపరి శతభిష
వర్జ్యం: ఉ. 6-07 వరకు
అమృత ఘడియలు: మ. 1-47 నుంచి 3-19 వరకు
దుర్ముహూర్తం: సా. 4-04 నుంచి 4-51 వరకు
రాహుకాలం: సా. 4-30 నుంచి 6-00 వరకు
సూర్యోదయం: ఉ. 5.55; సూర్యాస్తమయం: సా.5.38
స్మార్త ఏకాదశి

వాతావరణం

ప్రాంతం	గరిష్ఠ	కనిష్ఠ
రాజమహేంద్రవరం	37.0	24.0
అనంతపురం	34.6	24.5
విశాఖపట్నం	34.0	25.8
తిరుపతి	33.2	24.0
శ్రీకాకుళం	32.0	26.0
విజయవాడ	31.9	24.4

వారు లేని లోకంలో తానుండలేనని..

- భర్త, పిల్లల మృతిని తట్టుకోలేక మహిళ బలవన్మరణం
- ఏలూరు జిల్లా కవ్వకుంటలో విషాదం



దేవి

పెదవేగి, న్యూస్‌టుడే: ఆమెకు తన కుటుంబమే లోకం.. కంటికి రెప్పలా చూసుకునే భర్త.. కలువల్లాంటి బిడ్డలతో అన్యోన్యంగా జీవించేవారు. చేతికి అందివస్తున్న పిల్లలను చూసి మురిసిపోయేవారు. ఆ చిన్ని కుటుంబాన్ని చూసి విధికి కన్నుకుట్టిందేమో.. నిర్దాక్షిణ్యంగా కాల రాసేసింది. కాలువలో దిగి భర్త, ఇద్దరు పిల్లలు జలసమాధి కాగా, తల్లడిల్లిపోయిన ఓ మహిళ ఇంట్లో ఉరేసుకొని తనువు చాలించింది. ఈ హృదయ విదారక ఘటన ఏలూరు జిల్లా పెదవేగి మండలం కవ్వకుంటలో చోటుచేసుకుంది. ఈ గ్రామానికి చెందిన శెట్టిపల్లి వెంకటేశ్వరరావు (50), దేవి (36) కుటుంబం పందెం కోళ్లను పెంచి అమ్ముతుంటుంది. వారి కుమారులు మణికంఠ (15), సాయికుమార్ (13) పందెం కోడితో ఈత కొట్టించడానికని బుధవారం పోలవరం కుడి కాలువకు వెళ్లారు. ఒకరి వెనుక ఒకరుగా నీటిలో దిగి, ప్రమాదవశాత్తు మునిగిపోయారు. ఇద్దరు కుమారులను రక్షించడం కోసం కాలువలో దిగిన వెంకటేశ్వరరావు కూడా జలసమాధి అయిపోయారు. ఒకేసారి భర్త, పిల్లలు దూరం కావడంతో దేవి (36) వారిని తలచుకుంటూ రెండ్రోజులుగా తీవ్ర మానసిక వేదన చెందుతోంది. శుక్రవారం ఉదయం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకుంది. బంధువులు పోలీసులకు సమాచారం అందించారు. కొద్దిరోజుల వ్యవధిలోనే కుటుంబమంతా తనువు చాలించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు.

ఈనాడు

నిజమైన విజయదశమి!

భారతీయ సాంస్కృతిక ఆధ్యాత్మిక చైతన్యానికి బలమైన ఆసరా- దసరా! దసరా- అమ్మవారికి చెందిన తొమ్మిది రోజుల పండుగ. ఆ అమ్మ సృష్టిలోని సకల ప్రాణికోటికీ అమ్మ. అందుకే ఆమెను జగన్మాతగా పిలుస్తారు, కొలుస్తారు. దేవీ రూపంలో దైవాన్ని ఆరాధించడం వేదకాలం నుంచీ ఉన్నదే. వేదాల్లోని అదితి ఉషస్సు పృథ్వి వాగ్దేవి... వంటి దేవీ సూక్తాలన్నీ అమ్మవారికి సంబంధించిన స్తుతులే. బ్రహ్మాండమైన ఈ విశ్వంలో బ్రహ్మ మొదలు- చలిచీమల వరకు ఏ శక్తివల్ల చేతనమవుతున్నాయో- ఆ శక్తి పేరే జగన్మాత. 'అమ్మలగన్నయమ్మ ముగురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ' అనే పోతన స్తుతిలోని మొదటి- పర్వత రాజపుత్రిక, రెండోది- శ్రీ మహాలక్ష్మి శ్రీ మహాకాళి శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల ఆవిర్భావానికి కారణమైన అమ్మమ్మకు చెందిన విశేషణాలు. ఆ ముగురమ్మలనే కాదు, బ్రహ్మ విష్ణు మహేశ్వరులనే త్రిమూర్తులను సృష్టించి- వారితో సృష్టి స్థితి లయకార్యాలను నిర్వహింపజేసే చాల పెద్దమ్మ- జగన్మాత. కావ్యకంఠ గణపతి ముని వేదాల్లోంచి ఉద్ధరించిన దశ మహావిద్యల సహా ఈ మొత్తం శక్తి సంప్రదాయానికి చెందిన ఆరాధనా విధానాన్నే 'శాక్తేయం' అంటారు.

దేశమంతటా వైభవంగా జరిగే తొమ్మిదిరోజుల వేడుకలను దేవీనవరాత్రులనీ, శరదృతువులో వస్తాయి కనుక శరన్నవరాత్రులనీ అంటారు. మన దగ్గర మరింత వైవిధ్యంగా ఉంటాయివి. అంటే ఒకవైపు అమ్మవారి ఆరాధనలు, మరోవైపు బతుకమ్మ సంబరాలు. దుర్గామాతది- మార్మికశక్తిపథం. బతుకమ్మది- పూలరథం. లలితా సహస్రంలోని 'ప్రాణదా' అనే నామానికి బతుకునిచ్చేది, జీవం పోసేదని అర్థం. 'బతుకు-బతకనివ్వు' అనేది బతుకమ్మ సందేశం. పండుగలనేవి మనుషుల్ని కలపడం కోసమే! 'భూసతికిం(భూదేవికి) దివంబునకు(స్వర్గలోకానికి) పొలుపు ఎసగంగ శరత్ సమాగమంబు ఆసకల ప్రమోదకరమై విలసిల్లె... శరదృతువు కలయిక ఎల్లెడలా ఆనందాన్ని నింపుతుంది' అన్నాడు నన్నయ. దుర్గమ్మను ఆకాశలక్ష్మిగా, బతుకమ్మను భూదేవిగా భావన చేస్తే- శరత్ సమాగమం అంటే ఏంటో అర్థమవుతుంది. అపురూప సమైక్య జీవన సరాగ మాలిక గుండెల్లో వెన్నెల పూయిస్తుంది. 'సర్వేజనాః సుఖినోభవంతు' అనే వైదిక ఆకాంక్షలోనూ, 'అమ్మల అవ్వల చేయుచు కాయుచు, బిడ్డల తల్లుల చేయుచు సాకుచు బతకమ్మా! బ్రతుకు' అనే కవి కాళోజీ కాంక్షలోనూ ప్రవహించేది ఒకే జీవధారగా గుర్తించాలంటే ఆ వెన్నెల వికాసం మనకో అవకాశం.

నేడు విజయదశమి! 'అనిమిషారాతి (మహిషాసురుడు) విల్లెత్త- నగజ(దుర్గ) త్రుంచె, శూలమెత్తిన- ఖండించె నీలవేణి' అంటూ కాశీఖండంలో శ్రీనాథుడు మహిషాసురమర్దిని పరాక్రమ వైభవాన్ని పలువిధాల వర్ణించాడు. 'అఖిల ఖడ్గ విద్యా కుశలత్వంబు మెరయ రాక్షసకోటి నరికె నరికెనే అమ్మ రాక్షస సంహారక్రీడా నైపుణ్యాన్ని మారనకవి చెప్పాడు. తొమ్మిది రోజులుగా దుర్గాదేవి దుష్టశిక్షణ పూర్తిచేసి విజయోత్సాహంతో వేడుక జరుపుకొనే పదోరోజు విజయదశమి అయ్యింది. నిజానికి పురాణ గాథలన్నీ ప్రతీకాత్మకాలు. 'నరకుడనువాడు ఎక్కడో నక్కి లేదు' అన్నట్లుగా ఈ రక్కసి మూకలన్నీ మన మధ్యనే సంచరిస్తుంటాయి. దైవాన్ని అమ్మరూపంలో ఆరాధించే మన సమాజంలో ఆడబిడ్డలపై కామాంధుల రూపాల్లో హత్యాచారాలకు సైతం తెగబడే మూకలన్నీ రాక్షస సంతతికి చెందినవే. అంటే ఆ అసురుల ఆకారాలే తప్ప స్వభావాలు మారనేలేదు. స్త్రీలు దుర్గామాతలై వారి బారినుంచి, చెరనుంచి రక్షణ పొందగల రోజులు వస్తే- అది నిజమైన విజయదశమి!



అసమానత అంటే మనదేశంలో కేవలం వర్గానికి సంబంధించింది కాదు. లైంగికత, రంగు, కులం... ఇలా ఎన్నో రకాల అసమానతలతో మన సమాజం ఒకేసారి పోరాడాల్సి ఉంది. మొదట పేదరికాన్ని అధిగమించగలిగితే మిగతావి వాటంతటవే పోతాయి.

– డా॥ రామ్ మనోహర్ లోహియా

త్రిపురసుందరి విశ్వరూపం

ఆసేతు శీతాచలం ఆశ్వయుజ పాడ్యమి నుంచి నవమి వరకు శరన్నవరాత్రుల మహోత్సవాలు జరిపి, విజయదశమినాడు సంపూర్ణం చేసుకోవడం ఆనవాయితీ. వైవిధ్యభరితమైన మన దేశంలో విభిన్న సంప్రదాయాలతో పరాశక్తిని వివిధ రూపాలలో ఆరాధిస్తారు.

కొన్ని ఆలయాలలో దేవీమూర్తిని ఒక్కొక్కరోజు ఒక్కొక్క స్వరూపంగా అలంకరించి పది రూపాలుగా పూజిస్తారు. అంటే- ఒకే శక్తి అనేక రూపాలతో అనుగ్రహిస్తున్నదనే సత్యం, ఏకమే అనేకమనే తత్త్వం దీనిలో కనిపిస్తాయి. గాయత్రి, సరస్వతి, లక్ష్మి, దుర్గ, బాలాంబ, లలితాదేవి, రాజరాజేశ్వరి, అన్నపూర్ణ, శాకంబరి... మొదలైన మూర్తుల అలంకారాలతో జగన్మాతను అర్చిస్తారు.



అంతర్యామి

విశ్వమంతా వ్యాపించి, విశ్వానికి అతీతమై ఉన్న 'మహాచైతన్యాన్ని' పరమాత్మ(పరబ్రహ్మ) అని సనాతన ధర్మం పేర్కొంది. ఆ మహాచైతన్యమే అణువు మొదలు అనంతం వరకు అన్నిటినుంచి అనేక శక్తులుగా వ్యక్తమవుతోంది. శాశ్వతత్వం(సత్), చైతన్యం(చిత్), ఆనందం... ఈ మూడింటి స్వరూపమే 'పరమాత్మ'. ఈ స్వరూపాన్నే నిజమైన 'సౌందర్యం' అని రుషులు వ్యాఖ్యానించారు.

ఆ సచ్చిదానందశక్తియే 'చిచ్ఛక్తి'(చిత్+శక్తి) అని వేదవచనం. నిరంతరం అంతటా ప్రసరించే ఈ శక్తినే 'సౌందర్యలహరి' అని ఆదిశంకరులు అభివర్ణించారు. సృష్టి స్థితిలయాది విశ్వకృత్యాలన్నింటినీ నిర్వహించే ఈ చిచ్ఛక్తి- బలం, కారుణ్యం, జ్ఞానం, ప్రసన్నత, ప్రతాపం, శాంతం మొదలైన మహిమలన్నిటి సమైక్యరూపం. ఈ సౌందర్యరూపమైన చిచ్ఛక్తినే ఒక మాతృభావనతో ఉపాసిస్తే- అదే 'సుందరీ' ఉపాసన. ఇది మూడు కాలాలలో, మూడు లోకాలలో, స్థూల సూక్ష్మ కారణాలనే మన మూడు దేహాలలో వ్యాపించి ఉంది కనుక 'త్రిపుర సుందరి' అన్నారు. లోకాలను 'లాలించే' శక్తి కనుక 'లలిత' అని మరోనామం. వెరసి 'లలితా త్రిపురసుందరి'. సృష్టించి రక్షించి పోషించడమే 'లాలించుట'. ఈ లాలనలో భాగంగానే ఐశ్వర్యాలనిచ్చే లక్ష్మిగా, విద్యను ప్రసాదించే సరస్వతిగా, బలరూపిణియైన దుర్గగా, అన్నదాయిని అన్నపూర్ణగా అనేక రూపాలతో విశ్వరచన చేస్తోంది.

శక్తిలో తీవ్రతనీ, సౌమ్యాన్నీ దేవతగా భావించడం రుషి సంప్రదాయం. చండి, కాళి, భైరవి, ప్రత్యంగిరా వంటి ఉగ్రమూర్తులు; గౌరి, లక్ష్మి, వాణి, రాధ వంటి సౌమ్యాకృతులు... కూడా ఒకే శక్తిలోని విభిన్న సౌందర్యాలు. వెలుగు ఎంత అవసరమో, చీకటి కూడా అంత ముఖ్యమే. భయం గొలిపే అగ్నిజ్వాలలు, దారిచూపే దీపజ్యోతులూ... రెండూ నిప్పు రూపాలే కదా! ఈ అద్భుత భావనతోనే దేవతలు, రుషులు అమ్మవారిని స్తుతిస్తూ ఇలా అంటారు. 'ఓ పరాశక్తీ! ఈ మూడు లోకాలలో ఉన్న నీ సౌమ్యరూపాలు నీ ఘోరతీవ్ర స్వరూపాలు... రెండూ మమ్ములను, ఈ భువనాలను కాపాడుగాక!' ఇందులో సౌమ్యతని మాత్రమేకాక తీవ్రతని కూడా జగన్మాత స్వరూపంగా చూడటం ఒక అద్భుతం! ప్రళయ కాల కాళీమాత, ప్రపంచ రక్షక పరమేశ్వరి- ఏక శక్తి వ్యక్తీకరణలే.

ఈ విశాల, విస్తృత భావనతోనే అనేక మూర్తుల ఆదిశక్తిని, సచ్చిదానంద సౌందర్యంగా శరన్నవరాత్రులలో ఉపాసిస్తారు. లోకంలోని పరస్పర విరుద్ధాలు సైతం భక్తుడికి జగన్మాత సౌందర్య రూపాలుగా సాక్షాత్కరిస్తాయి. దుష్టత్వంపై కన్నెర్రచేసి, శిష్టత్వాన్ని కనికరించి చూసే సర్వసమర్థతయే శక్తి సౌందర్యం. జగతికి ఉపకారమే జగన్మాత చేసే లీల.

– సామవేదం షణ్ముఖశర్మ

స.హ. చట్టానికి విలువేదీ?

ప్రభుత్వం నుంచి జవాబుదారీతనం, పారదర్శకత కోరుకునే ప్రజలకు గొప్ప వరం సమాచార హక్కు(సహ) చట్టం. అమలులో లోపాల వల్ల ఇది క్రమంగా నీరుగారిపోతోంది. ప్రజలకు సహ చట్టంపై నమ్మకం పూర్తిగా సన్నగిల్లే ప్రమాదం పొంచి ఉంది.



సమాచార హక్కు(సహ) చట్టం అమలులోకి వచ్చి నేటికి 19 ఏళ్లు పూర్తయ్యాయి. ప్రజాస్వామ్యంలో ప్రజలే ప్రభువులు. అయితే, ఒక సాధారణ పౌరుడు ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినప్పుడు అక్కడ న్యాయం దక్కక ఆవేదనకు, అవమానానికి గురయ్యే పరిస్థితులు సాధారణమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో సమాచార హక్కు చట్టం దేశంలో మొట్టమొదటిసారి ప్రశ్నించే హక్కును సామాన్యుడి చేతికి ఆయుధంగా అందించింది. వ్యక్తి గౌరవాన్ని పెంపొందించింది. ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగుల కర్తవ్యమని అది ఉద్ఘాటించింది. ప్రభుత్వం గుప్పిట్లో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందించాల్సిందేనని తేల్చి చెప్పింది. దేశ పౌరులు సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించుకుని తమ సమస్యల్ని పరిష్కరించుకోవడమే కాక అవినీతిని ఎండగట్టగలిగారు కూడా.

పునరావాస కేంద్రాలుగా..

ప్రజలకు ఏ అంశాలకు సంబంధించిన సమాచారం నిరాకరించవచ్చో చిన్న మినహాయింపుల జాబితాను సహ చట్టం పేర్కొంది. అవి మినహా మిగిలిన ఏ విషయంపైన అయినా పౌరుడు సమాచారం పొందగలిగే హక్కును కల్పించింది. పారదర్శకతను పెంపొందించే విషయంలో ప్రపంచంలోనే అత్యుత్తమమైందని మన సహ చట్టం ఖ్యాతి పొందింది. అయితే, అమలులో లోపాలు దీన్ని సుపరిపాలన సాధనంగా తీర్చిదిద్దడంలో అడ్డంకిగా మారాయి. చట్ట నిర్మాతలు ఆశించిన ఫలితాలు సాధించకుండా నిరోధిస్తున్నాయి. పౌరుడు కోరిన ప్రభుత్వ సంబంధ సమాచారం ఏదైనా అతడికి పూర్తిగా అందించాలని సహ చట్టం నిర్దేశిస్తోంది. దరఖాస్తుదారు కోరిన సమాచారాన్ని సరైన కారణం చూపకుండా 30 రోజుల్లోగా అందించని అధికారి వ్యక్తిగతంగా జరిమానా చెల్లించాలనీ చెబుతోంది. ఒక ప్రభుత్వ విభాగం నుంచి కోరిన సమాచారం అందనప్పుడు, అదే విభాగానికి చెందిన ఉన్నతాధికారికి అప్పీలు చేసుకునే వెసులుబాటు ఉంది. అప్పీలేట్ అధికారీ సంతృప్తికరమైన సమాచారం అందించని పక్షంలో రెండో అప్పీలు చేసుకునేందుకు సమాచార కమిషన్లు ఏర్పాటయ్యాయి. తమ ఆదేశాలు అమలయ్యేందుకు వీలుగా కమిషన్‌కు తగినన్ని అధికారాలనూ సహ చట్టం దఖలుపరిచింది.


ప్రధానమంత్రి, లోక్‌సభలో ప్రతిపక్ష నేతతోపాటు మరో మంత్రితో కూడిన కమిటీ కేంద్ర సమాచార కమిషనర్లను ఎంపిక చేస్తుంది. ముఖ్యమంత్రి, శాసనసభలో ప్రతిపక్ష నేత, మరో మంత్రి రాష్ట్ర స్థాయిలో సమాచార కమిషనర్లను ఎంపిక చేస్తారు. ఈ విధానమే సహ చట్టం సమర్థ అమలుకు ప్రతిబంధకంగా మారిందన్నది చేదు నిజం. సమాచార కమిషనర్ల నియామకంలో పారదర్శకత లోపించింది. అనేక సందర్భాల్లో ప్రభుత్వానికి అనుకూలురైన వారిని, రిటైరైన ఉన్నతోద్యోగులను ఈ పదవిలో కూర్చోబెడుతున్నారు. దాంతో పరిపాలనలో పారదర్శకతపై సరైన అవగాహన, ఆసక్తి లేని అనేకులు సమాచార కమిషనర్లు అవుతున్నారు. సర్వీసులో ఉండగా ప్రభుత్వ పెద్దలకు అనుకూలంగా వ్యవహరించిన ఉన్నతోద్యోగులు, రాజకీయ నాయకులకు పునరావాస కేంద్రాలుగా సమాచార కమిషన్లు దిగజారిపోయాయన్న అపవాదూ ఉంది. సమాచారం కోరుతున్నందుకు గల కారణాలను పౌరుడు వెల్లడించాల్సిన అవసరం లేదని చట్టం స్పష్టంగా చెబుతోంది. దాన్ని గాలికొదిలేసి 'నీకు సమాచారం ఎందుకు కావాల'ని సమాచార కమిషన్లు- పౌరుణ్ని అడగటం ప్రారంభించాయి. పౌరుడి సమాధానం రుచించనప్పుడు సమాచారం అందించేందుకు నిరాకరిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో పౌరులు సమాచార హక్కు చట్టం అమలుపై ఆసక్తి కోల్పోయే ప్రమాదం ఉంది. ప్రభుత్వాధికారులూ ఈ చట్టాన్ని తేలిగ్గా తీసుకోవడం మొదలుపెట్టారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే పౌరులు సహ చట్టంపై నమ్మకాన్ని పూర్తిగా కోల్పోతారు.

వ్యక్తిగత గోప్యత పేరుతో..

సాధారణంగా ప్రభుత్వ రికార్డుల్లోని సమాచారం ప్రజా సంబంధ కార్యకలాపాల గురించే ఉంటుంది. అలాంటి సమాచారం పౌరుడి వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తుందా లేదా అన్నది సంబంధిత పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ నిర్ణయించాలి. గోప్యత అంటే వ్యక్తి ఇంటి వ్యవహారాలు, దేహానికి సంబంధించిన సమాచారం, లైంగిక ఇష్టాయిష్టాలను గురించింది. అనేక కేసుల్లో వ్యక్తిగత గోప్యత పేరుతో పలువురు అధికారులు, సమాచార కమిషనర్లు పౌరుడికి సమాచారం అందకుండా నిరోధిస్తున్నారు. ఇది న్యాయ, రాజ్యాంగ సమ్మతం కాదు. ఈ ధోరణి 19(1)(ఏ) అధికరణం కింద పౌరులకు సంక్రమించిన మౌలిక హక్కులకు విఘాతం కలిగిస్తోంది. పౌరులు, మీడియా సహ చట్టాన్ని కాపాడుకోవడానికి పూనుకోవాలి. లేకపోతే ఈ శాసనం సమాచార నిరోధ చట్టంగా మారిపోయే రోజు ఎంతో దూరంలో లేదు.

పెండింగ్ కేసుల కొండ


దేశంలో పలువురు సమాచార కమిషనర్లు వారానికి 40 గంటలూ పనిచేయడం లేదు. చాలా వరకూ కేసుల పరిష్కారం ఆమోదయోగ్యంగా ఉండటం లేదు. కమిషనర్లలో అత్యధికులు నెలకు 50 నుంచి 100 కేసులు మాత్రమే పరిష్కరిస్తున్నారు. నిజానికి ఒక్కొక్క కమిషనర్ నెలకు 400 నుంచి 500 వరకూ కేసులను పరిష్కరించాల్సి ఉంది. మనదేశంలోని హైకోర్టుల్లో అధికభాగం నెలకు 200 వరకూ కేసుల వాదనలు వింటున్నాయి. వాటి మాదిరిగా కనీసం నెలకు 200 కేసులు పరిష్కరించాలన్న లక్ష్యాన్ని సమాచార కమిషనర్లు ప్రమాణంగా నిర్ణయించుకోవాలి. సహ కమిషన్లలోనూ కోర్టుల్లో మాదిరిగా పెండింగ్ కేసులు పేరుకుపోతున్నాయి. ఆర్నెల్ల నుంచి నాలుగేళ్ల వరకూ పెండింగ్‌లో ఉన్న అర్జీలు అనేకం!



శైలేష్ గాంధీ
కేంద్ర సమాచార మాజీ కమిషనర్

కల... నిజమవుతుంది!

'మనం ఏదైనా సంకల్పించుకుంటే దాన్ని నెరవేర్చడానికి విశ్వమంతా ఒక్కటవుతుంది... కాబట్టి గట్టిగా కోరుకో' అంటాడు ఒక సినిమాలో షారుక్ ఖాన్. ఎంతో ప్రాచుర్యం పొందిన ఆ మాట 'ది ఆల్కెమిస్ట్' అనే పుస్తకంలోది. స్వయంగా రచయితే తాను రాసిన మాట ఎంతవరకూ నిజమవుతుందో చూద్దామని ప్రయత్నించిన నేపథ్యం ఈ నవలది. అసలు కథేంటంటే...



కథానాయకుడు శాంటియాగో టీనేజ్ కుర్రాడు. మంచి చదువరి. అయితే తండ్రి కోరిక ప్రకారం మత ప్రచారకుడు కాకుండా ప్రపంచ పర్యటన చేసి జీవితపాఠాలు నేర్చుకోవాలనుకుంటాడు. గొర్రెల్ని మేపుతూ వాటి ఉన్నిని అమ్మి వచ్చిన డబ్బునే దారి ఖర్చులకోసం వినియోగిస్తూ పర్యటన ప్రారంభిస్తాడు. ఈజిప్టు పిరమిడ్ల దగ్గర నిధి ఉన్నట్లు అతడికి తరచూ ఒక కల వచ్చేది. దాన్ని నిజం చేసుకోవాలనుకుంటాడు. ఆ ప్రయాణంలో అతడికి చిత్రమైన వ్యక్తులతో విచిత్రమైన అనుభవాలెన్నో ఎదురవుతాయి. కొత్త ప్రదేశంలో తన భాష మాట్లాడిన వ్యక్తిని నమ్మినందుకు ఉన్న డబ్బంతా పోగొట్టుకుంటాడు. అయినా వెనుదిరగడు. ఒక పింగాణీ దుకాణంలో పనిచేస్తూ, యజమానికి వ్యాపారం అభివృద్ధి చేసుకోవడానికి మంచి సలహాలిస్తాడు. ఆయనిచ్చిన డబ్బు దాచుకుని తిరిగి ప్రయాణం ప్రారంభిస్తాడు. దారిలో ఒక రసవాది పరిచయమవుతాడు. రసవాదానికి సంబంధించి అతడి దగ్గరున్న పుస్తకాలన్నీ చదువుతాడు. శాంటియాగోకి ప్రకృతి సంకేతాలను గమనించడం అలవాటు. ఎడారిలో ఒయాసిస్సు దగ్గర మజిలీ చేసినప్పుడు తమ మీద దాడి జరగబోతోందని తోటివారిని హెచ్చరిస్తాడు. అది నిజం కావడంతో వారంతా అతణ్ని గౌరవిస్తారు. ఓ అమ్మాయితో ప్రేమలో పడి, ఆమె కోసం అక్కడే ఉండిపోతానంటాడు శాంటియాగో. ప్రేమా పెళ్లీ ఎప్పుడైనా చేసుకోవచ్చు. కలల్ని నెరవేర్చుకునే అవకాశం మళ్లీ మళ్లీ రాదు, వెళ్లమంటుంది ఆ అమ్మాయి. మొత్తానికి పిరమిడ్ల దగ్గరికి చేరుకుంటాడు. అక్కడ నిధి కోసం తవ్వబోతుంటే స్థానికులు అడ్డుకుంటారు. తానెక్కడినుంచి వచ్చిందీ, కలలో నిధి సంగతీ చెబుతాడు శాంటియాగో. అప్పుడు వాళ్లలో ఒకరు 'నాకు మీ దేశంలోనే పాడుబడ్డ చర్చిలో నిధి ఉన్నట్లు కల వచ్చింద'ంటాడు. తనకు కల వచ్చిందీ ఆ చర్చిలో పడుకున్నప్పుడే. దాంతో శాంటియాగో తిరిగి వెళ్లి నిజంగానే అక్కడున్న నిధిని సొంతం చేసుకుంటాడు. ప్రియురాలిని పెళ్లి చేసుకుంటాడు.

చదవడానికి మామూలు జానపద కథలా ఉన్నప్పటికీ కథనం మాత్రం ప్రతీకాత్మకంగా సాగుతూ పలురకాలుగా అన్వయించుకునే వీలు కల్పిస్తుంది. కలలను నిజం చేసుకోవడం మన చేతుల్లో పనేననీ, చాలాసార్లు మనం వెతుకుతున్నది మన సమీపంలోనే ఉంటుందనీ, నమ్మకమూ ధైర్యమూ వదలవద్దనీ... ఇలా ఎన్నో సందేశాలను ఇస్తుందీ నవల. పాలో కొయిలో 'ది ఆల్కెమిస్ట్'ని ప్రచురించాక ఏడాదైనా సరిగా అమ్ముడుపోలేదు. రచయితగా తన కెరీర్ ముగిసిందేమోనని ఆందోళన చెందుతున్నప్పుడు తాను పుస్తకంలో రాసింది ఎందుకు ఆచరించకూడదన్న ఆలోచన వచ్చింది. దాంతో పట్టువదలకుండా ప్రయత్నించి విజయం సాధించాడు. కాబట్టే ఈ పుస్తకం పలు భాషల్లో బెస్ట్ సెల్లర్‌గా నిలిచింది. రచయితకు ప్రపంచ ఖ్యాతి తెచ్చిపెట్టింది.

– మిహిర



ఆహార శుద్ధికి జై


వృథాను అరికట్టడంతో పాటు పోషకాల జోడింపునకు ఆహార శుద్ధి అవకాశం కల్పిస్తుంది. ప్రజల ఆహార అలవాట్లు, జీవన విధానంలో ఇటీవల ఎన్నో మార్పులొచ్చాయి. ఈ క్రమంలో శుద్ధి చేసిన ఆహారానికి డిమాండ్ పెరుగుతోంది. దాంతో దేశీయంగా ఆహార శుద్ధి కర్మాగారాల సంఖ్య అధికమవుతోంది. ఆయా రాష్ట్రాల్లో అవి ఎన్ని నమోదయ్యాయి, మొత్తం యూనిట్లలో వాటి వాటా (శాతం) ఎంతంటే...

ఆంధ్రప్రదేశ్	5348	14శాతం
తమిళనాడు	4764	13శాతం
తెలంగాణ	3598	10శాతం
పంజాబ్	3200	9శాతం
మహారాష్ట్ర	2509	7శాతం
గుజరాత్	2338	6శాతం
కర్ణాటక	2249	6శాతం
ఉత్తర్ ప్రదేశ్	2083	6శాతం
ఇతర రాష్ట్రాలు	11,379	30శాతం

(ఆధారం: కేంద్ర గణాంకాలు, పథకాల అమలు మంత్రిత్వ శాఖ వార్షిక సర్వే 2021-22)

పండుగ కొను 'గోల'

అయినా.. 'ఏంటి, మూడ్ బాలేదా? పద, సరదాగా షాపింగ్‌కి వెళ్దాం!' అనేవారిని.. పండుగనాడు పొద్దున, అంతకు ముందు రోజు సాయంత్రం మార్కెట్లో ఒంటరిగా నిలబెట్టేయాలి! పద్మవ్యూహం లాంటి ఆ ట్రాఫిక్‌ను తప్పించుకుని ఇంటికొచ్చేసరికి నిజంగా ఒక యుద్ధం చేసినట్లే ఉంటుంది! అసలు ఎవరండీ షాపింగ్ చేయడం హాయి అన్నది? ప్రపంచంలో సగానికి పైగా పురుషుల జుట్టు స్టాక్‌మార్కెట్లా లాస్‌లో ఉండటానికి కారణం.. వారి అయినవారి షాపింగ్ అని 'ఊసుపోని సర్వేలు' అనే సంస్థ తాజా అధ్యయనంలో, కల్తీ టీపొడిలో ఇటుకపొడి తేలినంత స్పష్టంగా తెలిసిపోయింది! గజిబిజి రోడ్లు, ఇరుకిరుకు సందులు, ఇసకేస్తే రాలనంత జనం, ఎప్పుడూ ఏదో ఉచితంగా ఇస్తున్నారేమో అన్నట్లు దుకాణాల మీద దాడి.. ఇవన్నీ ఒకెత్తయితే, కుర్చీలకు మొహం వాచిపోయేలా మాల్‌లో నిలువుకాళ్ల మీద నిలబడి చేసే షాపింగ్ మరొకెత్తు!



మామూలుగా వారాంతాల్లో మార్కెట్ అంటేనే ఒళ్లుహూనం అనుకుంటే.. ఇక పండుగ వేళల్లో ఆ కష్టం చెప్పేది కాదు! శత్రుదేశాల మీద క్షిపణి దాడిలా, తేనెపట్టు చుట్టూ ఈగల మాదిరిగా.. అదో ఉద్యమస్థాయిలో, అదోరకమైన మానసిక స్థితిలో కొనుగోళ్లు జరుగుతుంటాయి. ఈ సమయంలో షాపులవాళ్లిచ్చే 'ప్రత్యేక ఆఫర్ల'కు భలే తమాషా నిర్వచనాలు చెప్పుకోవచ్చు! ఉన్న ధరను పెంచి, మళ్లీ సగానికి తగ్గిస్తే అదే డిస్కౌంటు! రెండింటి వెలకు ఒక్కటే అమ్మి.. రెండోది ఉచితం అంటే వన్ ప్లస్ వన్! పాతవి వదిలించుకోవాలంటే.. కిలో సేల్! ఇక షాపుల వాళ్ల ప్రచార హోరైతే.. ఈ ఆఫర్లలో కొనకపోతే జీవితమే వ్యర్థం అనేంతగా ఆశపెట్టి, కంగారుపెట్టి, షోరూములకు పరుగులు పెట్టిస్తుంది. ఈ పరుగులపై ఇళ్లలో ఏకాభిప్రాయం కుదిరితే ఫర్వాలేదు. లేదంటేనా.. పెట్టేబేడా సర్దుకొని దొరికిన రైలెక్కేసే ప్రమాదాలు గట్రా పొంచి ఉంటాయి!

అయినా.. గంటలు గంటలు షాపింగ్ చేస్తారని భార్యలను పురుషపుంగవులు ఆడిపోసుకుంటారుగానీ.. మగవాళ్ల షాపింగ్ కొంత కామెడీగా ఉంటుందనడంలో సందేహం లేదు! ఎప్పుడు చూసినా ఒకటే రంగు తీసుకోవడంలో వారికున్న కమిట్మెంట్‌కు తిరుగేలేదు! షాపతను ఎంత చెబితే అంత ఇచ్చేయడం తప్ప.. అదంత ఖరీదు చేస్తుందా అని ఆలోచించడానికి మహా బద్ధకం! కంటికి ఏది కనిపిస్తే అది తీసుకోవడమేగానీ.. కనీసం ఓ డజనైనా చూద్దామనే ధ్యాస ఉండని గొప్ప మనసు వారిది. చూసి కొనకుండా వచ్చేస్తే ఆ షాపు వ్యక్తికి తీరని ద్రోహమేదో చేసినట్లు నాలుగురోజులు ఫీలయ్యే దయార్ద్ర హృదయులు. అందుకే భార్యాభర్తలు కలిసి షాపింగ్‌కు వెళ్తే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందని ఏఐ చాట్‌బోట్ చెబుతోంది!

జనాల రద్దీలో తోసుకుంటూ దుకాణంలో వెళ్తుంటే కలుగులోకి ఎలక ప్రయాణం గుర్తుకొస్తుంది. ఆ కోలాహలంలో గొంతు బొంగురుపోయేలా కావాల్సినదేంటో అరిచి చెబుతాం. అది అర్థమయ్యాక అవతలి వ్యక్తి ఏదోటి మొహానకొడితే, అటుతిప్పి ఇటుతిప్పి, అంత రద్దీలోనూ కనీసం ఒక పాతిక ముప్పై చూసి, చివరాఖర్లో మొదట చూసిందే సెలెక్ట్ చేస్తాం. ఆ తరవాత జనాల్ని తోసుకుంటూ ముందుకెళ్తే.. అక్కడ పంచదారకు పట్టిన చీమల్లా బిల్‌కౌంటర్ చుట్టూ లెక్కలేనంత జనం! కౌంటర్ దగ్గర పడిగాపులుకాసి, కార్డో క్యాషో ఇచ్చేసి వేల రూపాయల బిల్లు కడుతుంటే.. పేపర్‌బ్యాగ్ కోసం ఇరవై రూపాయలు అడిగినప్పుడు గుండె మండిపోతుంది.

ఇక ఆ బరువులన్నీ మోసుకుంటూ బండి వరకూ రావడం అదో ప్రయాస. ట్రాఫిక్‌లో అందరినీ కసురుకుంటూ ఇంటికి చేరి ఆ బ్యాగ్‌లు పక్కన పడేసి కూలబడితే తప్ప షాపింగ్ అలసట ఏంటో తెలీదు! ఈ మధ్యలో ఏది ఎక్కడ తక్కువకు దొరుకుతుందో అనే డైలమాలు, చేతిలో ఉన్నది బాగుందా లేదా అన్న సందేహాలు... ఎన్నని! 'ఇది ఎలా ఉంది' అని పక్కవాళ్లను అడిగినప్పుడు వాళ్లు సరిగ్గా చెప్పకపోతే వచ్చే కోపం, ఆ బాధ వర్ణనాతీతం.

ఇంతా కష్టపడి కొన్న కొత్త డ్రెస్సును పండక్కి ఎంతో ఇష్టంగా వేసుకుంటే.. మనకు అస్సలు నచ్చని ఎదురు క్యూబికల్ అమ్మాయి అచ్చం మనలాంటి డ్రెస్సే వేసుకొచ్చి 'హే, వుయ్ ఆర్ ట్విన్నింగ్' అంటుంది! అప్పుడు బయటకు నవ్వినా లోపల లావాలా పెల్లుబికే బాధను ఎలా వర్ణించగలం? సరేలెండి, ఈ కష్టాలు ప్రతి పండక్కీ ఉండేవేగానీ.. అందరికీ విజయదశమి శుభాకాంక్షలు!!!

– చంద్రమౌళిక సాపిరెడ్డి

మనమూ జయిద్దాం!

దసరా పండుగ అనగానే మనకు ముందుగా గుర్తొచ్చేది సెలవులు, ఎంచక్కా స్నేహితులతో కలిసి ఆడుకోవడం.. ఇంకా అమ్మమ్మ వాళ్ల ఊరెళ్లడం అంతే కదా! కానీ అసలు ఈ పండుగ ఎందుకు చేసుకుంటాం అనేది మాత్రం చాలామందికి తెలియదు! ఆ సందేహమే వచ్చింది మన కిట్టూకి. దాంతో వెంటనే వెళ్లి తాతయ్యని అడిగాడు.



అప్పుడు ఆయన.. 'రాక్షసుడైన రావణుడిని.. రాముడు అంతం చేసిన రోజు, దుర్గాదేవి.. మహిషాసురుడిని చంపి రాక్షసపీడను దూరం చేసిన రోజన్నమాట' అని వివరించారు. ఆ మాటలు విని.. 'ఏంటి తాతయ్యా?' అంటూ అర్థంకానట్లుగా అడిగాడు కిట్టు. 'అంటే.. చెడు మీద మంచి గెలిచిన రోజును దసరా పండుగగా చేసుకుంటాం' అని వివరంగా చెప్పారు. 'హో..! చెడును తొలగించి, మంచిని వేడుకగా చేసుకోవడమే ఈరోజు ప్రత్యేకత కదా తాతయ్యా!' అన్నాడు కిట్టు. 'అవును! దీని నుంచి మనం చాలా విషయాలు తెలుసుకోవాలి. మనలోనూ కొన్ని చెడు లక్షణాలు ఉంటాయి. ఆలస్యంగా నిద్ర లేవడం, పనులు వాయిదా వేయడం, ప్రతి చిన్న విషయానికి ఇతరుల మీద ఆధారపడటం.. ఇలా చాలానే. ముందు మనం వాటిని జయించాలి. దూరం చేసుకోవడానికి ప్రయత్నించాలి. మంచి మార్గంలో నడవాలి. అప్పుడే మనం కూడా విజయం సాధించగలం... అర్థమైందా?' అన్నారు తాతయ్య. 'చాలా బాగా తెలిసింది తాతయ్యా!' అంటూ బదులిచ్చాడు కిట్టు.

- అవధూత హరిప్రియ

చెప్పుకోండి చూద్దాం!

ఇక్కడ ఆంగ్లంలో ఒకే అక్షరంతో ప్రారంభమయ్యే కొన్ని అంశాల పేర్లు తెలుగులో ఉన్నాయి. కానీ అందులో కొన్ని వేరేవి కూడా కలిసిపోయాయి. అవేంటో చెప్పుకోండి చూద్దాం.

దుప్పటి, ఒంటె, కాగితాలు, మేఘాలు, టోపీ, పిల్లి, పెన్సిల్, ఇల్లు, గాలిపటం



లోకేశ్‌కు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్, సుబ్బారెడ్డి తదితరులు

దాతల ఔదార్యం.. విరాళాల వెల్లువ

ఈనాడు, అమరావతి: విజయవాడ వరద బాధితుల్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో దాతలు స్పందిస్తున్నారు. ఉండవల్లి నివాసంలో మంత్రి నారా లోకేశ్‌కు శుక్రవారం విరాళాల చెక్కుల్ని అందజేశారు. వారిని లోకేశ్ అభినందించారు. సంతనూతలపాడు నియోజకవర్గంలో వివిధ మండలాలు, మహిళా సంఘాలు సేకరించిన, వివిధసంస్థలు అందజేసిన సుమారు రూ.1.27 కోట్ల విరాళాల్ని ఎమ్మెల్యే బి.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో లోకేశ్‌కు అందజేశారు. ఇందులో చీమకుర్తిలోని గెలాక్సీ గ్రానైట్ ఓనర్స్ అసోసియేషన్ తరఫున అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ప్రతినిధులు బద్రీనారాయణ, రవి, కృష్ణ నాన్‌వాణి రూ.60 లక్షల విరాళాన్ని ఇచ్చారు. ★ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్య సంఘం తరఫున రూ.31.50 లక్షల విరాళం అందజేశారు. ★ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ.20.36 లక్షలు, మదనపల్లి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ తరఫున విజయ్‌భాస్కర్ రూ.19 లక్షలు, వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ తరఫున వాసిరెడ్డి విద్యాసాగర్ రూ.10 లక్షలు, కేకేఆర్ అండ్ కేఎస్ఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ తరఫున రూ.10లక్షల చెక్కుల్ని లోకేశ్‌కు అందజేశారు. ★ ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ రూ.8.81 లక్షలు, కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు రూ.4.65 లక్షలు, కంచెర్లపల్లి సతీష్ రూ.లక్ష, నందిపాటి జోగారావు రూ.1.92 లక్షలు, చెరుకూరి నారాయణరావు రూ.10,116ను విరాళంగా అందజేశారు.



లోకేశ్‌కు చెక్కు ఇస్తున్న ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలల యాజమాన్య సంఘం ప్రతినిధులు

రాకియా అప్పీల్‌పై తుది విచారణ

లండన్ వెళ్లనున్న కేంద్ర, ఏపీ ప్రభుత్వాల అధికారులు

ఈనాడు, అమరావతి: బాక్సైట్ తవ్వకాల కేసుకు సంబంధించి యూఏఈకి చెందిన రస్ అల్ ఖైమా ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ (రాకియా).. లండన్‌లోని ఆర్బిట్రేషన్ కోర్టులో అప్పీల్ దాఖలు చేయగా, దీనిపై ఈ నెల 14 నుంచి 16 వరకు జరిగే తుది విచారణకు కేంద్ర, ఏపీ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు హాజరుకానున్నారు. కేంద్ర ఆర్థిక వ్యవహారాలశాఖ, విదేశీ వ్యవహారాలశాఖ, గనుల శాఖ అధికారులు, రాష్ట్రం నుంచి ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ (ఏపీఎండీసీ) ఎండీ ప్రవీణ్‌కుమార్, స్పెషల్ జీపీ ఎస్.ప్రణతి హాజరుకానున్నారు. ఈ మేరకు ప్రవీణ్‌కుమార్, ప్రణతి లండన్ వెళ్లేందుకు అనుమతిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు.

భారత్‌కు అనుకూలంగా వచ్చిన తీర్పుపై అప్పీల్: అనకాపల్లి జిల్లా (గతంలో ఉమ్మడి విశాఖ జిల్లా)లోని ఏజెన్సీ ప్రాంతంలో లభించే బాక్సైట్ ఖనిజాన్ని వినియోగించి, అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటు కోసం రస్ అల్ ఖైమా ప్రభుత్వం, ఏపీ ప్రభుత్వం మధ్య 2007లో ఒప్పందం జరిగింది. దీంతో రాకియా, పెన్నా సిమెంట్స్ జాయింట్ వెంచర్‌గా అన్‌రాక్ పేరిట కంపెనీ ఏర్పాటు చేసి అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. ఈ పరిశ్రమకు అవసరమైన బాక్సైట్‌ను ఏపీఎండీసీ ద్వారా సరఫరా చేసేలా ఒప్పందం చేసుకున్నారు. ఇందులో భాగంగా ఏపీఎండీసీకి చింతపల్లి, అనంతగిరి మండలాల్లోని ఆరు బాక్సైట్ లీజులు కేటాయించారు. అన్‌రాక్‌లో తొలుత రాకియా 30 శాతం, పెన్నా సిమెంట్స్ లిమిటెడ్ 70 శాతం పెట్టుబడికి అంగీకరించాయి. తర్వాత రాకియా వాటా 12 శాతానికి తగ్గింది. మరోవైపు చింతపల్లి, అనంతగిరి మండలాల్లోని బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా పెద్దఎత్తున ఉద్యమాలు జరగడంతో.. ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. తర్వాత 2015లో అప్పటి తెదేపా ప్రభుత్వం అన్‌రాక్‌కు, ఏపీఎండీసీకి మధ్య గతంలో జరిగిన బాక్సైట్ సరఫరా ఒప్పందాన్ని రద్దు చేసింది. దీంతో భారత్, యూఏఈల మధ్య ఉన్న ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందాన్ని ఆసరాగా చేసుకొని 2016లో రాకియా లండన్ ఆర్బిట్రేషన్ కోర్టులో కేసు వేసింది. అప్పటికే అల్యూమినియం పరిశ్రమ కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని, దీనివల్ల ఆర్థికంగా నష్టం కలిగిందని, ఇందుకు నష్టపరిహారంగా 273 మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేసింది. దీనిపై ఏపీ ప్రభుత్వం మధ్యవర్తిత్వం ద్వారా కేసు పరిష్కారానికి ప్రయత్నించి, రాకియా ప్రతినిధులతో సంప్రదింపులు జరిపినా ఫలితం కనిపించలేదు. చివరకు బాక్సైట్ సరఫరా ఒప్పందం ఎందువల్ల రద్దు చేయాల్సి వచ్చింది, అక్కడ నెలకొన్న పరిస్థితులను.. అధికారులు కోర్టులో వివరించారు. వీటిని పరిగణనలోకి తీసుకొని, భారత వాదనలతో ఏకీభవిస్తూ, ఇది తమ పరిధిలోకి రాదని కేసు కొట్టివేస్తూ ఆర్బిట్రేషన్ కోర్టు 2022, మే 11న తీర్పు చెప్పింది. అయితే ఈ తీర్పుపై రాకియా కొంతకాలం కిందట అక్కడే అప్పీల్ దాఖలు చేసి, ఈ కేసు ఎవరి పరిధిలోకి వస్తుందో తేల్చాలని కోరింది.

మాజీ మంత్రితో పాటు వైకాపా నాయకులపై కేసు

నెల్లూరు (నేర విభాగం), న్యూస్‌టుడే: అనుమతి లేకుండా రోడ్డుపై నిరసన కార్యక్రమం నిర్వహించి ట్రాఫిక్‌కు అంతరాయానికి కారణమై సామాన్య ప్రజలకు ఇబ్బంది కలిగించినందుకు వైకాపా నాయకులపై దర్గామిట్ట పోలీసులు కేసు నమోదుచేశారు. వారి కథనం మేరకు.. నెల్లూరులో వైఎస్ విగ్రహం వద్ద వైకాపా ఆధ్వర్యంలో గురువారం భవన నిర్మాణ కార్మికులకు సంఘీభావంగా ఆందోళన చేశారు. ముందుస్తు అనుమతులు లేకుండా ఈ కార్యక్రమం చేపట్టారు. వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడంతో పోలీసులు శుక్రవారం రాత్రి వైకాపా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి, వైకాపా నేత ఆనం విజయ్‌కుమార్‌రెడ్డితో పాటు మొత్తం 26 మందిపై కేసు నమోదుచేశారు.

నాసిక్‌లో ఇద్దరు 'హైదరాబాద్' అగ్నివీరుల మృతి



గోహిల్ విశ్వరాజ్ సింగ్, సైఫత్

నాసిక్: మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో చోటుచేసుకున్న పేలుడు ఘటనలో హైదరాబాద్ ఆర్టిలరీ కేంద్రానికి చెందిన ఇద్దరు అగ్నివీరులు ప్రాణాలు కోల్పోయారు. ఫైరింగ్ సాధన చేస్తుండగా ఇండియన్ ఫీల్డ్ గన్‌లోని షెల్ పేలడంతో వారు మృతి చెందారని పోలీసులు శుక్రవారం తెలిపారు. నాసిక్ రోడ్డు ప్రాంతంలోని ఆర్టిలరీ కేంద్రంలో గురువారం మధ్యాహ్నం ఇండియన్ ఫీల్డ్ గన్‌తో కొంతమంది అగ్నివీరుల బృందం ఫైరింగ్ సాధన చేసింది. ఆ సమయంలో ఒక షెల్ పేలిపోయింది. దీంతో హైదరాబాద్ ఆర్టిలరీ కేంద్రానికి చెందిన అగ్నివీరులు గోహిల్ విశ్వరాజ్‌సింగ్(20), సైఫత్(21) గాయపడ్డారు. వెంటనే వారిని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారని అధికారులు తెలిపారు.



పండగపూట మీ ఇంట్లో ఇది చర్చించండి

మన తల్లులు, కుమార్తెలు, సోదరీమణులు సహా మహిళల గురించి పురుష సమాజం ఆలోచించే విధానం మారాలి. వారిని మనతో సమానంగా భావించి గౌరవించాలి తప్ప వస్తువుల్లాగా పరిగణించకూడదు. నిజమైన మార్పునకు అదే పునాది. మహిళలకు విలువిస్తూ అవసరమైనప్పుడు వారి కోసం పోరాడేలా అబ్బాయిలకు తల్లిదండ్రులు బోధించాలి. అలాగే అమ్మాయిలకు ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్పించాలి. పండగపూట పూజలతోపాటు మహిళల ఆత్మగౌరవం గురించి మీ ఇంట్లో చర్చించండి.

– సోనాల్ గోయల్, ఐఏఎస్ అధికారిణి

గూడ్స్ రైలును ఢీకొన్న భాగమతి ఎక్స్‌ప్రెస్

పట్టాలు తప్పిన 13 కోచ్‌లు

- ఒకదానిపై మరొకటి ఎక్కిన బోగీలు
- ఏసీ కోచ్‌ల్లోని ప్రయాణికులకు గాయాలు





ఎక్స్‌ప్రెస్ బోగీల్లో చెలరేగిన మంటలు ★ ప్రమాద స్థలంలో బోల్తా పడిన గూడ్స్ రైలు బోగీ



ఒకదానిపైకి ఒకటి ఎక్కిన భాగమతి ఎక్స్‌ప్రెస్ కోచ్‌లు

ఈనాడు-చెన్నై, న్యూస్‌టుడే-పొన్నేరి: తమిళనాడులో శుక్రవారం రాత్రి భారీ రైలు ప్రమాదం చోటుచేసుకుంది. ఎంతోమంది ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తోంది. మైసూరు నుంచి తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మీదుగా దర్భాంగా వెళ్లాల్సిన భాగమతి ఎక్స్‌ప్రెస్ (12578) రైలు వేగంగా వచ్చి తమిళనాడులోని తిరువళ్లూరు జిల్లా కవరైపెట్టై రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ రైలును ఢీకొంది. 13 వరకు కోచ్‌లు పట్టాలు తప్పాయి. కొన్ని చెల్లాచెదురుగా పడిపోగా, మరికొన్ని ఒకదాని పైకి మరొకటి ఎక్కాయి. ప్రమాద తీవ్రత భయానకంగా ఉండటంతో సమీప గ్రామాల్లోని ప్రజలు, వివిధ శాఖల సహాయక సిబ్బంది పరుగున వచ్చి సహాయక చర్యలు చేపట్టారు. ప్రయాణికులెవరూ మరణించలేదని దక్షిణ రైల్వే ప్రకటించింది. గూడ్స్ రైలును ఢీకొన్నప్పుడు ముందుభాగంలో అన్నీ ఏసీ కోచ్‌లే ఉండటంతో వాటిలో ఉండే ప్రయాణికులు గాయపడ్డారని తెలుస్తోంది. వారందరినీ సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు.

మళ్లీ అదే తప్పు జరిగింది : గతేడాది ఒడిశా పరిధిలో మూడు రైళ్లు ఢీకొన్న ప్రమాదంలో వందలమంది ప్రయాణికులు మృతి చెందారు. అప్పట్లో గ్రీన్ సిగ్నల్స్ పడటం, రైలు ట్రాక్ మారడం వంటి తప్పిదాలు జరిగాయి. సరిగ్గా అదే తీరులో భాగమతి ఎక్స్‌ప్రెస్ ప్రమాదానికి గురైంది. రాత్రి 8.27 సమయంలో ఈ రైలు పొన్నేరి స్టేషన్ దాటింది. కవరైపెట్టై స్టేషన్‌కు వస్తున్న సమయంలో ప్రధాన లైనుపై నుంచి కాకుండా లూప్‌లైన్‌లోకి వెళ్లడం, ఆ లైన్‌లో ఆగి ఉన్న గూడ్స్ రైలును ఢీకొట్టడం క్షణాల్లో జరిగిపోయాయి. ఈ సమయంలో ఎక్స్‌ప్రెస్ రైలుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా రైల్వే అధికారులు వెల్లడించారు. ప్రమాద సమయంలో రైలు వేగం గంటకు 75 కి.మీ. ఉన్నట్లు తెలిపారు.

ప్రయాణికుల రోదనలు.. : గూడ్స్ రైలును వేగంగా వచ్చి ఢీకొనడంతో భాగమతి ఎక్స్‌ప్రెస్‌లోని లోకోతో పాటు సుమారు 12, 13 ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఇంజిన్ తర్వాత ముందుభాగంలో లగేజీ కోచ్‌తో పాటు 10 ఏసీ కోచ్‌లే ఉన్నాయి. లోకో, ఈవోజీ ఇంజిన్‌తో పాటు హెచ్1, ఏ2, ఏ1, బీ6, బీ5, బీ4, బీ3, బీ2, బీ1, ఎం1, ప్యాంట్రీకారు కోచ్‌లు ఇందులో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రయాణికులున్న హెచ్1, ఏ2 కోచ్‌లు ఏపీ నుంచి కర్ణాటక, తమిళనాడు వైపు వెళ్లే ప్రధాన మార్గంలోని పట్టాల పైకి ఎగిరి పడ్డట్లు సాక్షులు చెబుతున్నారు. పార్సిల్ వ్యానులో మంటలు చెలరేగాయి. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉందని, ప్రయాణికులు చాలామంది గాయపడ్డారని స్థానికులు చెబుతున్నారు. ప్రమాద సమయంలో బోగీల్లోంచి రోదనలు వినిపించాయని స్థానికులన్నారు.

అందరూ సురక్షితం: రైల్వే

భాగమతి ఎక్స్‌ప్రెస్‌లోని ప్రయాణికులు సురక్షితంగా ఉన్నట్లు రైల్వే అధికారులు ప్రకటించారు. గాయపడినవారు సమీపంలోని పలు ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, బయటపడిన వారికి ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లు చేశామని తెలిపారు. వైద్య బృందాలు, ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖల సిబ్బంది సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. చెన్నై రైల్వే డివిజన్ 044 2535 4151, 044 2435 4995 ఫోన్ నంబర్లతో హెల్ప్‌లైన్లను ఏర్పాటుచేసింది.

విశాఖను టాప్-5 నగరాల్లో నిలుపుతాం

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు మంత్రి లోకేశ్ హామీ




మంత్రి లోకేశ్‌తో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

ఈనాడు, అమరావతి: విశాఖపట్నానికి అంతర్జాతీయ స్థాయి గుర్తింపు తేవడానికి విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ కృషి చేస్తున్నారని మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కొనియాడారు. ఉండవల్లి నివాసంలో లోకేశ్‌తో శుక్రవారం ఆయన భేటీ అయ్యారు. విశాఖకు టీసీఎస్ డెవలప్‌మెంట్ సెంటర్ తెచ్చినందుకు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. విశాఖ నగరం, పరిసర ప్రాంతాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. 'బీచ్ రోడ్డును వివిధ జోన్లుగా అభివృద్ధి చేస్తే వేలాది మందికి ఉపాధి కలుగుతుంది. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం సిద్ధమయ్యే నాటికి ఎలివేటెడ్ కారిడార్లు, ఫ్లైఓవర్లు సమాంతరంగా అభివృద్ధి చేయాలి. నగరంలో ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు రూపొందించాలి. త్వరగా మెట్రో ప్రాజెక్టు కార్యరూపం దాల్చేలా చూడండి' అని లోకేశ్‌ను గంటా కోరారు. విశాఖను దేశంలోనే టాప్-5 నగరాల్లో ఒకటిగా నిలపనున్నట్టు ఈ సందర్భంగా లోకేశ్ తెలిపారు. వచ్చే నెల నుంచి పూర్తిస్థాయిలో ఇసుకను అందుబాటులోకి తెస్తామని హామీ ఇచ్చారు.

ప్రతి మహిళా.. శక్తికి ప్రతిరూపమే

- స్వీయశక్తిని గుర్తిస్తేనే మహిళలకు విజయం
- 'నారీ శక్తి విజయోత్సవం'లో నారా భువనేశ్వరి



'నారీ శక్తి విజయోత్సవం' సందర్భంగా డ్రోన్ షోలో భాగంగా ఆకాశంలో అమ్మవారి దివ్యరూప ప్రదర్శన

ఈనాడు, అమరావతి: మహిళలు అన్ని రంగాల్లో సత్తా చాటుతున్నా.. ఇప్పటికీ కొన్ని విషయాల్లో ఇంకా వివక్ష కొనసాగుతోందని, కొన్ని అపోహల వల్ల సమాజంలో మహిళా శక్తిని పూర్తిస్థాయిలో వినియోగించుకోవడం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మహిళలు బాగుంటేనే.. కుటుంబం, సమాజం బాగుంటాయని వివరించారు. విజయవాడ పున్నమిఘాట్‌లో రాష్ట్ర పర్యాటకశాఖ ఆధ్వర్యంలో 'నారీ శక్తి విజయోత్సవం' కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమ ప్రారంభోత్సవానికి భువనేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మంత్రులు వంగలపూడి అనిత, ఎస్. సవిత, కందుల దుర్గేశ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ.. దసరా అంటేనే మహిళా శక్తికి నిదర్శనమన్నారు. పండగ రోజు మహిళలు అందరినీ గౌరవించేందుకు నారీ శక్తి విజయోత్సవం పేరుతో ప్రభుత్వం తరపున కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. 'ప్రతి మహిళ శక్తికి ప్రతిరూపమే. మహిళలు తమ శక్తిని గుర్తించాలి. ప్రస్తుతం ఎంతోమంది మహిళలు సర్పంచి నుంచి స్థాయి రాష్ట్రపతి స్థాయి పదవుల వరకూ ఎదుగుతున్నారు. మన దేశానికి ఓ గిరిజన బిడ్డ ద్రౌపదీ ముర్ము రాష్ట్రపతిగా ఉండడం గర్వకారణం. సమాజంలో అనేక అడ్డంకులు, సవాళ్లు ఎదురవుతూనే ఉంటాయి.. వాటిని తట్టుకుని ముందుకెళ్లాలి. హెరిటేజ్ విషయంలో నేనూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని నిలబడ్డాను' అని భువనేశ్వరి వివరించారు. రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు వారంలో ఒక్కరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని, చేతి వృత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఆమె పిలుపునిచ్చారు.

మహిళలను గౌరవించుకునే వేదిక..

రాష్ట్ర మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ.. మహిళలను ఎలా గౌరవించుకోవాలో తెలియజేసే వేదిక ఇదని పేర్కొన్నారు. 'స్త్రీని ఎలా గౌరవించాలనేది భావి తరాలకు తెలియజేస్తుందన్నారు. ఆడపిల్లల విషయంలో గౌరవంగా ఎలా మెలగాలో ప్రతి తల్లీ పిల్లలకు నేర్పించాలి. అప్పుడే అమ్మాయిలపై జరిగే అఘాయిత్యాలకు అడ్డుకట్ట పడుతుందని వివరించారు. మంత్రులు సవిత, కందుల దుర్గేష్‌లు మాట్లాడుతూ.. 'రాష్ట్రంలో మహిళలు, బాలికల హక్కులను రక్షించే బాధ్యతను మా ప్రభుత్వం తీసుకుంది. మహిళలను కాపాడతామని ఈ విజయదశమికి ప్రతిఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలి' అని సూచించారు.



నారా భువనేశ్వరికి పెయింటింగ్ అందజేస్తున్న మంత్రులు అనిత, సవిత, దుర్గేశ్



తిరుమలలో కుటుంబసభ్యులతో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి

శ్రీవారి సేవలో జస్టిస్ రవినాథ్ తిల్హారి

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం జరిగిన అశ్వవాహన సేవలో కుటుంబసభ్యులతో కలిసి ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ రవినాథ్ తిల్హరి పాల్గొన్నారు. ఆయన స్వామివారిని దర్శించుకున్నారు.

జరిమానా విధించేందుకు కారణాలు నమోదు చేయాలి

ఆదాయపు పన్నుశాఖ అధికారులకు స్పష్టం చేసిన హైకోర్టు

ఈనాడు, అమరావతి: అసెస్‌మెంట్ ఉత్తర్వుల్లో సంతృప్తికరమైన కారణాలను నమోదు చేయకుండా ఆదాయపు పన్ను చట్టం ప్రకారం జరిమానా విధించడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. ఓ వ్యాపారికి రూ.6.65 కోట్ల జరిమానా విధిస్తూ సంయుక్త కమిషనర్ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ జి.నరేందర్, జస్టిస్ ఎం.కిరణ్మయితో కూడిన ధర్మాసనం ఇటీవల ఉత్తర్వులిచ్చింది. ఆదాయపు పన్ను చట్టంలోని ఓ సెక్షన్ నిబంధనలకు విరుద్ధంగా అమరేందర్ అనే వ్యాపారి రూ.6.65 కోట్లను నగదు రూపంలో రుణంగా తీసుకున్నారని.. అంతే మొత్తంలో అధికారులు జరిమానా విధించారు. ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఆ వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ తరపు న్యాయవాది వాదనలతో ఏకీభవించిన ధర్మాసనం.. జరిమానా విధిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది.

గర్భస్థ శిశువులకు ఉష్ణ గండం

- చిన్నారుల ఎదుగుదలకు భూతాపం ప్రతిబంధకం
- లాన్సెట్ జర్నల్ కథనం వెల్లడి



జ్ఞాన నేత్రం

దిల్లీ: పర్యావరణ మార్పులు ఆహార భద్రతకు ముప్పు కలిగించడంతో పాటు పౌష్టికాహార లోపానికీ దారి తీసి చిన్నారుల ఎదుగుదలపై దుష్ప్రభావాన్ని చూపుతున్నాయని పరిశోధకులు తెలిపారు. అందులోనూ ముఖ్యంగా అధిక ఉష్ణోగ్రతలు గర్భస్థ శిశువులు మొదలు రెండేళ్ల చిన్నారుల వరకు నేరుగా వారి ఎదుగుదలలో లోపానికి కారణమవుతున్నాయని లండన్ స్కూల్ ఆఫ్ హైజీన్ అండ్ ట్రోపికల్ మెడిసిన్ (ఎల్ఎస్‌హెచ్‌టీఎం) పరిశోధకులు వెల్లడించారు. పశ్చిమ ఆఫ్రికా దేశమైన గాంబియాలో 668 మంది చిన్నారులపై వీరు కొనసాగించిన అధ్యయనం వివరాలను లాన్సెట్ ప్లానెటరీ హెల్త్ జర్నల్ ప్రచురించింది. అధిక ఉష్ణోగ్రతల ప్రభావం మహిళలు గర్భం దాల్చిన తొలి త్రైమాసికం నుంచే మొదలై చిన్నారులకు రెండేళ్ల వయసు వచ్చే వరకూ ఉంటోందని పరిశోధకులు వెల్లడించారు. పొట్టిగా, తక్కువ బరువుతో పుట్టడంతో పాటు నెలలు నిండకుండానే కాన్పుకావడం వంటి సమస్యలను వీరు గుర్తించారు. అధిక ఉష్ణోగ్రత ఒత్తిడిని తల్లి శరీరం నియంత్రించుకునే స్థాయిని బట్టి గర్భస్థ శిశువుపై ప్రభావం ఉంటుందన్నారు. ఉష్ణోగ్రతల వల్ల కలిగే దుష్ఫలితాల ప్రభావం గర్భస్థ శిశువుల కన్నా 6 నుంచి 18 నెలల వయసు చిన్నారులపై ఎక్కువగా ఉంటుందని అధ్యయన నివేదికను రచించిన అసిస్టెంట్ ప్రొఫెసర్ అనా బొనెల్ తెలిపారు. ఉష్ణోగ్రతల ప్రభావం గాంబియాలో మాదిరిగా ఇతర ప్రాంతాల్లోనూ ఇదే విధమైన దుష్ఫలితాలకు దారితీస్తుందా లేదా అనేది నిర్ధారించుకోవాల్సి ఉందని పేర్కొన్నారు.

కిరీటం దొంగలను త్వరగా పట్టుకోండి

బంగ్లాదేశ్‌కు భారత్ విజ్ఞప్తి



దిల్లీ: బంగ్లాదేశ్ పర్యటనలో భాగంగా 2021లో జెశోరేశ్వరి కాళీమాత ఆలయానికి ప్రధాని మోదీ బహూకరించిన కిరీటం చోరీకి గురైంది. దీనిపై తాజాగా బంగ్లాదేశ్‌లోని భారత హైకమిషన్ స్పందించింది. నిందితులను వెంటనే పట్టుకుని శిక్షించాలని కోరింది. "కిరీటం చోరీ వార్తలు మా దృష్టికి వచ్చాయి. బంగ్లా ప్రభుత్వం దీనిపై విచారణ జరిపించి కిరీటాన్ని తిరిగి స్వాధీనం చేసుకోవాలని, దొంగలను శిక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నాం" అని దౌత్య కార్యాలయం ఎక్స్ వేదికగా పోస్టు పెట్టింది. బంగ్లాలోని సత్ఖీరా జిల్లా ఈశ్వరీపుర్‌లోని ఈ కాళీ ఆలయం 51 శక్తి పీఠాల్లో ఒకటి.

పాకిస్థాన్‌లో రాకెట్ లాంచర్లతో ముష్కరుల దాడి

20 మంది గని కార్మికుల మృతి

కరాచీ: పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో ముష్కరులు శుక్రవారం దాడులకు తెగబడ్డారు. ఓ ప్రైవేటు బొగ్గు గని వద్ద రాకెట్ లాంచర్లు, ఆటోమేటిక్ ఆయుధాలతో జరిపిన దారుణ దాడుల్లో కనీసం 20 మంది గని కార్మికులు మృతి చెందారు. ఎనిమిది మంది గాయపడ్డారు. మృతుల్లో కొందరు అఫ్గానిస్థాన్‌కు చెందిన వారు కూడా ఉన్నారు. ప్రావిన్స్‌లోని దుక్కి సమీపంలో గల జునైద్ బొగ్గు గని వద్ద ఉన్న వారిని కొందరు సాయుధులు ఒక్కసారిగా చుట్టుముట్టి కాల్పులు జరిపారని, అనంతరం సమీపంలోని కొండల్లోకి పారిపోయారని పోలీసు అధికారులు తెలిపారు. ఉగ్రమూకలు దాడి జరిపిన సమయంలో బొగ్గు గని వద్ద సుమారు 50 మంది కార్మికులు ఉన్నారు. దాడితో ఉలిక్కిపడిన కొందరు సమీపంలోని కొండల్లోకి పరుగెత్తారు. మరికొందరు బొగ్గు గనిలో దాక్కొని ప్రాణాలను కాపాడుకున్నారు. ముష్కరులు హ్యాండ్ గ్రనేడ్లు, రాకెట్ లాంచర్లతో దాడులకు పాల్పడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఈ దాడికి ఇంతవరకు ఏ సంస్థా బాధ్యత ప్రకటించుకోలేదు.



మూస విధానాలతో జీవితం మారదు

మీరు ఎప్పటినుంచో
కోరుకుంటున్న
కలల జీవితాన్ని పొందాలంటే,
ఇప్పటివరకూ చేస్తున్న పనులను,
అలవాట్లను అదే విధంగా
కొనసాగించడం వల్ల ఉపయోగం
లేదు. వాటిని ఎప్పటికప్పుడు
సమీక్షించుకొని, లోపాలను
సరిదిద్దుకొని, వ్యూహాలను
మార్చుకుంటేనే క్రమంగా మార్పు
కనిపిస్తుంది.

– కోరీ విల్సన్, బిజినెస్ కన్సల్టెంట్

యురేసియా, పశ్చిమాసియాలో శాంతి నెలకొనాలి

- సవాళ్లకు పరిష్కారాలు యుద్ధక్షేత్రంలో దొరకవు
- తూర్పు ఆసియా సదస్సులో ప్రధాని మోదీ వ్యాఖ్యలు



తూర్పు ఆసియా సదస్సులో ప్రధాని మోదీతో థాయ్‌లాండ్ ప్రధానమంత్రి పేటోంగ్టార్న్ షినవత్ర

వియంటియాన్: ప్రపంచంలోని వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలు దక్షిణాది దేశాలపై అత్యంత ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయని ప్రధాని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. యురేసియా, పశ్చిమాసియాల్లో వీలైనంత త్వరగా శాంతి, సుస్థిరత నెలకొనాలని పిలుపునిచ్చారు. లావోస్ రాజధాని వియంటియాన్‌లో జరిగిన 19వ తూర్పు ఆసియా సదస్సులో శుక్రవారం ఆయన ప్రసంగించారు. సమస్యలకు పరిష్కారాలు యుద్ధక్షేత్రాల నుంచి రాబోవని స్పష్టం చేశారు. ఆసియా ప్రాంతంలో చైనా దూకుడు పెరుగుతుండటంపై మోదీ స్పందిస్తూ..యావత్తు ప్రాంతంలో శాంతి, పురోగతి సాధించేందుకు స్వేచ్ఛాయుత, బహిరంగ, సమీకృత, సుసంపన్న, నియమాల ఆధారిత ఇండో-పసిఫిక్ కీలకమని పేర్కొన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంత ప్రయోజనాలకు దక్షిణ చైనా సముద్ర ప్రాంతంలో శాంతి, భద్రత, సుస్థిరతలు ఆవశ్యకమన్నారు. "సముద్ర జలాల్లో నిర్వహించే కార్యక్రమాలు యూఎన్‌సీఎల్‌వోఎస్ నిబంధనలకు అనుగుణంగా ఉండాలని మేం విశ్వస్తాం. నావిగేషన్, గగనతల స్వేచ్ఛ నిర్ధారణ అవసరం. ఇందుకు ప్రభావవంతమైన నియమనిబంధనలను రూపొందించాలి. అవి ప్రాంతీయ దేశాల విదేశీ విధానాలపై ఆంక్షలకు దారితీయకూడదు. విస్తరణవాదంపై కాకుండా అభివృద్ధిపై దృష్టిసారించాలి' ' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

'నేను బుద్ధుడి బోధనలను అనుసరించే దేశం నుంచి వచ్చాను. ఇది యుద్ధాల యుగం కాదు. ప్రపంచ శాంతిభద్రతలకు ఉగ్రవాదం సైతం తీవ్రమైన సవాలుగా మారింది. దీన్ని ఎదుర్కొనేందుకు మానవత్వంపై విశ్వాసమున్న శక్తులన్నీ కలసికట్టుగా పనిచేయాలి. సైబర్, సముద్ర, అంతరిక్ష రంగాలలో పరస్పర సహకారాన్ని బలోపేతం చేసుకోవాలి. సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత, అంతర్జాతీయ చట్టాలను అందరూ గౌరవించాలి. సమస్యల పరిష్కారానికి చర్చలకు, దౌత్యానికి ప్రాధాన్యమివ్వాలి' అని మోదీ సూచించారు. భారత సంస్కృతి, వారసత్వాలను ప్రతిబింబించే పలు బహుమతులను లావోస్, థాయ్‌లాండ్, న్యూజిలాండ్, జపాన్ దేశాల నేతలకు మోదీ బహూకరించారు. బిహార్‌లోని నలంద వర్సిటీలో త్వరలో నిర్వహించే మొట్టమొదటి ఉన్నత విద్య అధిపతుల సదస్సుకు హాజరు కావాలని తూర్పు ఆసియా దేశాల ప్రతినిధులను ప్రధాని మోదీ ఆహ్వానించారు.

థాయ్‌లాండ్ ప్రధానితో వాణిజ్యంపై చర్చలు

ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలను మెరుగుపరిచేందుకు, సాంస్కృతిక సంబంధాలకు ఊతమిచ్చేందుకు చేపట్టాల్సిన చర్యలపై థాయ్‌లాండ్ ప్రధాని పేటోంగ్టార్న్ షినవత్రతో ప్రధాని మోదీ శుక్రవారం లావోస్‌లో చర్చలు జరిపారు. షినవత్రతో మోదీ భేటీ కావడం ఇదే తొలిసారి. అదేవిధంగా లావోస్ ప్రధాని సోనెక్సే సిఫాన్‌డన్‌తో చర్చల సందర్భంగా ఇరుదేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని నిర్ణయించారు. కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో, అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్‌తో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కొద్దిపాటి చర్చలు జరిపారు. అనంతరం రెండు రోజుల పర్యటన పూర్తి చేసుకున్న ఆయన భారత్‌కు బయలుదేరారు.


సెంట్రల్ బీరుట్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్

వైమానిక దాడుల్లో 22 మంది మృత్యువాత

బీరుట్: లెబనాన్ రాజధాని బీరుట్‌పై ఇజ్రాయెల్ గురువారం భీకర వైమానిక దాడులతో విరుచుకుపడింది. ఈ దాడుల్లో 22 మంది మృత్యువాతపడ్డారు. 117 మంది గాయపడ్డారు. సెంట్రల్ బీరుట్‌పై జరిపిన ఈ దాడుల తీవ్రతకు 8 అంతస్తుల ఓ భవనం పూర్తిగా నేలమట్టమయిందని స్థానిక అధికార వర్గాలు తెలిపాయి. మరో భవనంలో దిగువ అంతస్తులు తీవ్రంగా దెబ్బతిన్నాయని వెల్లడించాయి. హెజ్‌బొల్లా కీలక నేతల్లో ఒకరైన వఫీక్ సఫాను అంతమొందించడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ తాజా దాడులు చేపట్టిందని ఆ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. అయితే సఫా మరణించలేదని స్పష్టం చేశాయి. దక్షిణ లెబనాన్‌లోని కాఫ్రాలో ఇజ్రాయెల్ శుక్రవారం వైమానిక దాడికి పాల్పడింది. ఈ ఘటనలో ఇద్దరు లెబనాన్ సైనికులు మృతిచెందారు. సెంట్రల్ వెస్ట్‌బ్యాంక్‌లోని నూర్ షమా శరణార్థి శిబిరంపై తాజాగా తాము జరిపిన దాడిలో పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్ (పీఐజే) కీలక కమాండర్ మహమ్మద్ అబ్దుల్లా హతమైనట్లు ఇజ్రాయెల్ తెలిపింది.

- లెబనాన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఐక్యరాజ్య సమితి శాంతిపరిరక్షకులపై ఇజ్రాయెల్ బలగాలు గురు, శుక్రవారాల్లో దాడులకు దిగడం కలకలం సృష్టించింది. గురువారం నాటి దాడుల్లో ఇద్దరు, శుక్రవారం మరో ఇద్దరు శాంతిపరిరక్షకులు గాయపడ్డారు.

పుతిన్‌తో ఇరాన్ అధ్యక్షుడి భేటీ



తుర్క్‌మెనిస్థాన్ రాజధాని అష్గాబాత్‌లో శుక్రవారం ఓ అంతర్జాతీయ సదస్సుకు హాజరైన రష్యా అధ్యక్షుడు పుతిన్, ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ భేటీ అయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల వేళ వీరిద్దరి భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

15న పంచకులలో హరియాణా కొత్త సర్కారు ప్రమాణస్వీకారం!

చండీగఢ్: హరియాణాలో వరుసగా మూడోసారి విజయం సాధించిన భాజపా కొత్త సర్కారు ప్రమాణస్వీకార కార్యక్రమం అక్టోబరు 15న పంచకులలో జరిగే అవకాశముంది. ఈ మేరకు ప్రత్యేక కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు ప్రారంభమైనట్లు పంచకుల డిప్యూటీ కమిషనర్ డాక్టర్ యశ్‌గార్గ్ శుక్రవారం వెల్లడించారు. ఆర్నెల్ల కిందట ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన ఓబీసీ నేత నాయబ్‌సింగ్ సైనీయే తమ తదుపరి సీఎం కూడా అని భాజపా ఇదివరకే ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రమాణస్వీకార మహోత్సవానికి ప్రధాని మోదీతో పాటు పలు భాజపా పాలిత రాష్ట్రాల సీఎంలు హాజరయ్యే అవకాశం ఉన్నట్లు సమాచారం.

రాజ్యసభ నైతిక విలువల కమిటీ ఛైర్మన్‌గా భాజపా ఎంపీ ఘనశ్యామ్



దిల్లీ: రాజస్థాన్‌కు చెందిన భాజపా ఎంపీ ఘనశ్యామ్ తివారీ రాజ్యసభ నైతిక విలువల కమిటీ ఛైర్మన్‌గా నియమితులయ్యారు. కమిటీ పునర్నిర్మాణంలో భాగంగా ఎగువసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఈ నియామకాన్ని చేపట్టారు. ఈ నెల 10 నుంచి ఇది అమలులోకి వచ్చింది. కమిటీలో ప్రమోద్ తివారీ(కాంగ్రెస్), డెరెక్ ఓబ్రియెన్ (టీఎంసీ), తిరుచ్చి శివ(డీఎంకే), సంజయ్ సింగ్ (ఆప్), విజయసాయి రెడ్డి(వైకాపా), సస్మిత్ పాత్రా(బీజేడీ), ప్రేమ్‌చంద్ గుప్తా(ఆర్జేడీ), ఎం.వి.కులకర్ణి, దర్శన్ సింగ్ (భాజపా) సభ్యులుగా ఉన్నారు.

హరియాణా ఎన్నికలపై ఈసీకి కాంగ్రెస్ మరిన్ని ఫిర్యాదులు

దిల్లీ: హరియాణా శాసనసభ ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రా(ఈవీఎం)ల్లో వచ్చాయంటున్న వ్యత్యాసాలపై కాంగ్రెస్ శుక్రవారం ఎన్నికల కమిషన్(ఈసీ)కి మళ్లీ ఫిర్యాదులు చేసింది. ఆ పార్టీకి చెందిన, ఓటమిపాలైన 20 మంది అభ్యర్థులు లిఖితపూర్వకంగా ఈసీకి ఫిర్యాదులు చేశారు. ఈ నెల 8న పలు ఈవీఎంల్లో బ్యాటరీ ఛార్జింగ్ 99 శాతం ఉందని ఆరోపించారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ 'ఎక్స్'లో వెల్లడించారు. తమ ఫిర్యాదులపై ఈసీ తగిన చర్యలు తీసుకుంటుందని భావిస్తున్నామన్నారు.

రొటేషన్ పద్ధతిలో విపక్ష నేత పదవి!

- ఇండియా కూటమిలో ఆ చర్చ జరుగుతోంది: భాజపా



బాంసురీ స్వరాజ్

దిల్లీ: లోక్‌సభలో ప్రతిపక్ష నేత హోదాను రొటేషన్ పద్ధతిలో మార్చుకునే విషయమై ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో చర్చ జరుగుతోందని భాజపా ఎంపీ బాంసురీ స్వరాజ్ తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేత బాధ్యతలను అంకితభావంతో నిర్వర్తించలేకపోతున్నారని ఇండియా కూటమి పక్షాలు భావిస్తే రొటేషన్ పద్ధతిలో ఆ పదవిని చేపట్టడానికి సన్నద్ధం కావాలంటూ ఆమె వ్యంగ్యంగా సూచించారు. దిల్లీలోని భాజపా ప్రధాన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఓ ప్రశ్నకు బదులిస్తూ బాంసురీ స్వరాజ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమి పార్టీల్లో లోక్‌సభ విపక్ష నేత పదవికి అర్హులైన వారు ఎందరో ఉన్నారని పేర్కొన్నారు. రొటేషన్ పద్ధతిపై వారిలో మంతనాలు జరుగుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని తెలిపారు. అయినా ఇది ఇండియా కూటమి అంతర్గత అంశమని చెప్పారు. స్వరాజ్ వ్యాఖ్యలను ఇండియా కూటమిలో భాగస్వామి అయిన ఆరెస్పీ ఎంపీ ఎన్.కె.ప్రేమచంద్రన్ తోసిపుచ్చారు. లోక్‌సభలో అతిపెద్ద విపక్ష పార్టీకి చెందిన వారికే ప్రతిపక్ష నేత హోదా లభిస్తుందని, ఇది ఆమోదనీయమైన విధానమని ప్రేమచంద్రన్ తెలిపారు. రొటేషన్‌పై ఇండియా కూటమి పక్షాల్లో చర్చే లేదని, బాంసురీ స్వరాజ్ వ్యాఖ్యలు నిరాధారమని ఖండించారు.


57 ఏళ్ళ నమ్మకం | 144 షోరూమ్స్ | 20 నగరాలలో
బెస్ట్ ప్రైస్ | బెస్ట్ సర్వీస్
విజయ్ సేల్స్
Shop On www.vijaysales.com
ఉచిత డెలివరీ
₹1* డౌన్ పేమెంట్
షోరూమ్‌లు ఉదయం 9.30 గంటలకు తెరవబడతాయి
దసరా పండుగ సంబరాలు
అంతులేని ఆనందాలు
దసరా శుభాకాంక్షలు
UP TO ₹22,500* CASHBACK
Instant Discount & Cashback on Credit Card / Debit Card & Paper Finance
Pre Book Offer
SANSUI
FOUNDED IN JAPAN | MADE FOR INDIA
100 (254 cm)
4K QLED
Price ₹4,99,900
Pre Book Price
₹2,75,000
CASHBACK UPTO ₹10,000
DOWN PAYMENT ₹91,666 | EMI ₹22,917 x 8 months
Pre Book Offer Valid From 12th to 15th October and Limited Stocks
Delivery Starts From 21st October
Pre-installed Apps
WIDEST RANGE OF AIR CONDITIONERS
STARTING FROM ₹26,990* + UPTO 7.5% CASHBACK*
CHOOSE FROM WIDE RANGE OF TELEVISIONS
RANGE AVAILABLE FROM 32 (80cm) ONWARDS
UPTO 26% CASHBACK UPTO ₹26,000
OLED | QLED | QNED | Neo QLED | NanoCell | Google TV | webOS | TIZEN | XR Mini LED
REDMI NOTE 13 PRO 5G 8GB | 128GB
VSP ₹22,999
CASHBACK ₹3,000*
EFFECTIVE PRICE (AFTER ABOVE CASHBACK) ₹19,999
CMF by NOTHING
NOTHING PHONE 1 5G 8GB | 128GB
VSP ₹16,499
CASHBACK ₹2,000*
EFFECTIVE PRICE (AFTER ABOVE CASHBACK) ₹14,499
ONEPLUS
NORD CE4 LITE 5G 8GB | 256GB
VSP ₹20,999
CASHBACK ₹1,000*
OFFER PRICE ₹19,999
FREE ONEPLUS BULLETS WIRELESS Z2
iPhone
Product | Vijay Sales Price* | Effective Price*
iPhone 16 | ₹79,900 | ₹74,900
iPhone 16 Plus | ₹89,900 | ₹84,900
iPhone 15 | ₹66,500 | ₹62,500
iPhone 15 Plus | ₹75,900 | ₹71,900
iPhone 13 | ₹47,500 | ₹45,500
0 Down Payment & Upto 24 Months No Cost EMI | Cashback Upto ₹5,000 ICICI Bank | SBI card
+ Exchange Bonus Upto ₹8,000 CASHIFY
ASUS
ROG, STRIX, ZENBOOK TUF GAMING, ZEPHYRUS DUO
• Cash Back Upto ₹4,000/-*
• Upto 18 Months EMI Options
• Asus Wireless Silent Mouse MW103 @ ₹99*
• Asus CW101 Keyboard+Mouse @ ₹999*
• Asus KW100 Marshmallow Keyboard @ ₹1,599*
Lenovo
LENOVO GAMING, YOGA SERIES, SLIM 5 & FLEX 5, LOQ
• YOGA 9, Yoga Pro, Yoga Slim 7X and Legion: 10% upto ₹10,000/- Cash Back
• Yoga 7/ Slim 7 (Ultra 7) and IP Pro 5: 10% upto ₹8,000/- Cash Back
• Yoga (others), Slim 5, Flex 5 and LOQ: 5% upto ₹5,000/-
• Exchange Bonus upto ₹25,000/-*
DELL Technologies
INSPIRON, INSPIRON GAMING, XPS, ALIENWARE
• Cash Back Upto ₹10,000/-*
• Upto 9 Months No Cost EMI Option*
• 1 Year Additional Dell Warranty @ ₹499/-*
• 1st Year ADP @ ₹99/-*
• Dell Wireless Keyboard and Mouse Combo @ ₹199/-*
hp
PAVILION, VICTUS, SPECTRE, OMEN, ENVY
• Cash Back Upto ₹8,000/- (Terms & Conditions Apply)
• Exchange Bonus Upto ₹10,000/-
• Extended Warranty on select SKU @ ₹365/-
acer
ASPIRE, SWIFT, SPIN, NITRO, PREDATOR
• Upto ₹5,000/-* Cash Back (On Select Cards/ Paper Finance)
• No Cost / Low Cost EMI
• 2 Year Acer Gaming Warranty Starting @ ₹1,999/-
WIDE RANGE OF REFRIGERATORS
UPTO 20% Cashback* UPTO ₹20,000* on Side by Side
UPTO 20% Cashback* UPTO ₹15,000* on Frost Free
UPTO 10% Cashback* UPTO ₹2,500* on Direct Cool
WIDE RANGE OF WASHING MACHINES
UPTO 20% Cashback* UPTO ₹8,000* on Top Load
UPTO 20% Cashback* UPTO ₹9,000* on Front Load
UPTO 5% Cashback* UPTO ₹2,000* on Semi Automatic
WIDE RANGE OF KITCHEN APPLIANCES
WIDE RANGE OF ACCESSORIES & SMART WATCHES
PLAYSTATION 5 DEALS
₹49,990/-
JBL HARMAN
2.1 Channel SOUNDBAR CINEMA SB190
UPTO 45% OFF*
CONVECTION MICROWAVE OVENS
STARTING FROM ₹9,490
LED TVs | Large Appliances | Air Conditioners
Mobiles | Laptops | Accessories
Kitchen Appliances
HDFC BANK
INSTANT DISCOUNT UPTO ₹4,500*
WITH EASYEMI ON HDFC BANK DEBIT / CREDIT CARDS
Buy a Television & Get upto ₹5,000 Flight Voucher*
paytm Card Machine No Cost EMI
Valid on BRAND Full Swipe & EMI on TVs above ₹30,000
Upto ₹22,500/- Cashback Instant Discount & Cashback on Credit Card / Debit Card & Paper Finance
WE ACCEPT EMI CARDS
విజయ్ సేల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
ఆంధ్ర ప్రదేశ్ | హైదరాబాద్ | వరంగల్ | ముంబయి | పూణే | అహ్మదాబాద్ | సూరత్ | వడోదర | ఢిల్లీ | గురుగ్రామ్ | నోయిడా | ఇందిరాపురం | ఫరీదాబాద్ | ఘజియాబాద్
విజయవాడ - ఎం జి రోడ్ రజనీ కుమార్ - 96665 03755 ప్రసన్న - 70362 15153
విజయవాడ - ఎన్‌టిఆర్ సర్కిల్ ఈశ్వర్ - 88866 53042 చక్రపాణి - 91333 16947
రాజమండ్రి - జె ఎల్ ఎన్ రోడ్ గౌతం - 91549 03693 అనంత్ - 73373 76206
రాజమండ్రి - ఇన్నీస్‌పేట్ సతీష్ - 88866 74548 నారాయణ - 73373 76253
తిరుపతి - ఎం ఆర్ పల్లి కిరణ్ - 99482 28111 లోకేష్ - 91543 16624
తిరుపతి - లీలా మహల్ రాము - 99480 30111 వెంకటేష్ - 91543 85029
కాకినాడ - అపోలో హాస్పిటల్ ప్రక్కన శివ గంగాధర్ - 91543 16627 నాగశ్రీ - 73373 76220
వైజాగ్ - దొండపర్తి రమేష్ - 99482 41112 కిరణ్ కుమార్ - 91549 03528
SCAN FOR STORES
Scan to Shop Online www.vijaysales.com
*Conditions apply. This offer includes all other discounts also. No other offer can be clubbed with this offer. Images shown are for illustrative purpose only. Offer till stocks last. Finance offer applicable at the sole discretion of Financier. #Processing Fees and other charges is applicable as per Financier. For Paper Finance: Please bring Aadhaar Card, Pan Card, Electric Bill & Cancelled Cheque. Offer is based on minimum transactions slabs defined by Finance company. Kindly speak to our store sales staff for the "Terms and Conditions" of all the bank offers, and for the respective Instant Discount/Cashback amounts applicable on each Bank. No Cibil means new to credit. Valid on BRAND FULL SWIPE / EMI & Bank EMI on Purchase of Television above ₹30,000. For corporate bookings or bulk orders, please mail us at corporatesales@vijaysales.com.

ఛాంపియన్

బ్యాటింగ్‌లో అదరగొడుతూ.. బౌలింగ్‌తో విజృంభిస్తూ.. జోరుమీదున్న కుర్రాళ్లు. అవకాశాలను అందుకుంటూ బంగ్లాను ఆడుకుంటున్నారు. ఇప్పటికే సిరీస్ టీమ్ ఇండియా సొంతమైంది. ఇక క్లీన్‌స్వీప్ లక్ష్యంగా శనివారం చివరిదైన మూడో టీ20లో భారత్ బరిలో దిగుతోంది. ఉప్పల్ స్టేడియంలో ప్రత్యర్థిని ఊడ్చేయాలన్నదే లక్ష్యం. మరి దసరా రోజు మన యువ ఆటగాళ్లు ఎలాంటి పండగ విందు అందిస్తారో చూడాలి.

రాత్రి 7 గంటల నుంచి



ఉప్పల్‌లో టీ20 పండగ

- నేడు బంగ్లాతో చివరి మ్యాచ్
- క్లీన్‌స్వీప్‌పై భారత్ దృష్టి

ఈనాడు - హైదరాబాద్

బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో చివరి మ్యాచ్‌కు టీమ్ఇండియా సిద్ధమైంది. యువ రక్తంతో నిండిన సూర్యకుమార్ సేన ఇప్పటికే వరుసగా రెండు మ్యాచ్‌ల్లో విజయదుందుభి మోగించిన సంగతి తెలిసిందే. ఇప్పుడు హైదరాబాద్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో విజయదశమి రోజు విజయాల జోరు కొనసాగించేందుకు కుర్రాళ్లు సై అంటున్నారు. దూకుడు మీదున్న యువ భారత్‌ను అడ్డుకోవడం బంగ్లాకు అంత సులువు కాదు. ఇప్పటికే సిరీస్ గెలిచిన నేపథ్యంలో ఈ మ్యాచ్ కోసం టీమ్ఇండియా తుది జట్టులో కొన్ని మార్పులు చోటుచేసుకునే ఆస్కారముంది.



సాధన సందర్భంగా భారత ఆటగాళ్లు

నితీశ్‌పై దృష్టి



నితీశ్

భారత్ అన్ని విభాగాల్లోనూ పటిష్ఠంగా కనిపిస్తోంది. ముఖ్యంగా గత మ్యాచ్‌లో పవర్‌ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయినప్పటికీ జట్టు 222 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించిందంటే బలమైన బ్యాటింగ్ లైనప్ కారణం. ఆ మ్యాచ్‌లో తెలుగు కుర్రాడు నితీశ్ కుమార్ రెడ్డి వీరవిహారం చేశాడు. మెరుపు అర్ధశతకం (34 బంతుల్లో 74 పరుగులు)తో జట్టును ఆదుకున్నాడు. ఏడు సిక్సర్లు బాదాడు. బౌలింగ్‌లోనూ రాణించాడు. ఇప్పుడు తెలుగు గడ్డపై తొలి అంతర్జాతీయ మ్యాచ్ ఆడబోతున్న 21 ఏళ్ల ఈ విశాఖ కుర్రాడు ఎలాంటి ప్రదర్శన చేస్తాడన్నది ఆసక్తికరం. ఈ ఏడాది ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ తరపున ఉప్పల్ స్టేడియంలో అతను సత్తాచాటాడు. ఇక యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఐపీఎల్‌లో సన్‌రైజర్స్‌కు ఆడుతూ మెరుపు ఇన్నింగ్స్‌లతో అలరించాడు. 249.12 స్ట్రైక్‌రేట్‌తో 284 పరుగులు చేశాడు. ఈ మ్యాచ్‌లో అతను కూడా రెచ్చిపోతే అభిమానులకు పండగే. రింకు సింగ్, హార్దిక్, పరాగ్ కూడా మంచి ఫామ్‌లో ఉన్నారు. మరోవైపు బౌలింగ్‌లోనూ టీమ్ఇండియా ఆకట్టుకుంటోంది. పేసర్లు అర్ష్‌దీప్, మయాంక్‌కు తోడు స్పిన్నర్లు వరుణ్, సుందర్ కూడా రాణిస్తున్నారు. గత మ్యాచ్‌లో భారత్ ఏడుగురు బౌలర్లను ప్రయోగించగా ప్రతి ఒక్కరూ కనీసం ఒక వికెట్ పడగొట్టారు. అంతర్జాతీయ టీ20ల్లో ఇలా జరగడం అదే మొదటిసారి. చివరి టీ20 కోసం జట్టులో కొన్ని మార్పులు జరగొచ్చు. రవి బిష్ణోయ్, తిలక్ వర్మ, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాలకు అవకాశమిస్తారేమో చూడాలి.

తుది జట్లు (అంచనా).. భారత్: శాంసన్, అభిషేక్, సూర్యకుమార్, నితీశ్ కుమార్, రింకు సింగ్, హార్దిక్, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి/రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, మయాంక్ యాదవ్/హర్షిత్ రాణా.
బంగ్లాదేశ్: పర్వేజ్, లిటన్ దాస్, శాంటో, తౌహిద్, మహ్మదుల్లా, మెహిదీ హసన్ మిరాజ్, మెహిదీ హసన్, రిషద్, తస్కిన్, తంజిమ్, ముస్తాఫిజుర్

వర్షం పడుతుందా?

ఉప్పల్‌లో మ్యాచ్ కోసం ఎదురు చూస్తున్న తెలుగు అభిమానులను వరుణుడు కాస్త కలవరపెడుతున్నాడు. శనివారం జల్లులు కురిసే అవకాశముందని వాతావరణ విభాగం సూచిస్తోంది. కానీ మ్యాచ్ పూర్తిగా తుడిచిపెట్టుకుపోయే ప్రమాదం లేదనే చెప్పొచ్చు. ఇక పిచ్ విషయానికి వస్తే ఇది బ్యాటింగ్‌కు అనుకూలం. ఐపీఎల్‌లో ఇక్కడ సన్‌రైజర్స్ ఆటగాళ్లు ప్రత్యర్థి బౌలింగ్‌ను ఊచకోత కోసిన సంగతి తెలిసిందే. ముంబయితో మ్యాచ్‌లో సన్‌రైజర్స్ 277 పరుగులతో రికార్డు సృష్టించింది. ఏడు ఇన్నింగ్స్‌ల్లో కనీసం 200 పరుగులు నమోదయ్యాయి. ఇక్కడ ఆడిన రెండు టీ20ల్లోనూ భారత్ గెలిచింది. చివరగా 2022లో ఆస్ట్రేలియాను 6 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఆ మ్యాచ్‌లో 187 పరుగుల లక్ష్యాన్ని టీమ్ఇండియా మరో బంతి మిగిలి ఉండగా ఛేదించింది. ఇక్కడి పరిస్థితుల నేపథ్యంలో టాస్ గెలిచిన జట్టు ఫీల్డింగ్ ఎంచుకునే ఆస్కారముంది.

ఈ ఒక్కటైనా..



శాంటో

భారత పర్యటనలో ఒక్క మ్యాచూ గెలవని బంగ్లా.. చివరి టీ20 ఆడబోతున్న మహ్మదుల్లాకు విజయంతో వీడ్కోలు పలకాలని భావిస్తోంది. హైదరాబాద్ మ్యాచ్‌తో టీ20లకు రిటైర్మెంట్ ప్రకటిస్తానని మహ్మదుల్లా ముందే వెల్లడించాడు. 140 టీ20లు ఆడిన అతను 2436 పరుగులు సాధించాడు. గత మ్యాచ్‌లో బంగ్లా జట్టులో అతనిదే అత్యధిక స్కోరు (41). కానీ టీమ్ఇండియాను ఓడించడం బంగ్లాకు కత్తిమీద సామే. బ్యాటింగ్, బౌలింగ్‌లో భారత్ ధాటి ముందు ఆ జట్టు తేలిపోతోంది. బౌలర్లలో తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ మాత్రమే కాస్త ప్రభావం చూపుతున్నారు. స్పిన్నర్లను మన బ్యాటర్లు అసలు లెక్క చేయడం లేదు. బ్యాటింగ్‌లోనూ కెప్టెన్ శాంటోతో సహా లిటన్ దాస్ తదితర ఆటగాళ్లు విఫలమవుతున్నారు.

అమ్మాయిలకు అగ్నిపరీక్ష

రేపు ఆస్ట్రేలియాతో భారత్ కీలక పోరు

ఆదివారం రాత్రి 7.30 నుంచి



హర్మన్‌ప్రీత్

షార్జా: ప్రమాదంలో సెమీస్ అవకాశాలు.. రేసులో నిలవాలంటే కచ్చితంగా గెలవాల్సిందే.. ఇలాంటి స్థితిలో భారత అమ్మాయిల జట్టు కఠిన పరీక్షకు సిద్ధమైంది. టీ20 ప్రపంచకప్‌లో ఆదివారం ఆస్ట్రేలియాను ఢీ కొట్టనుంది. తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్ చేతిలో 58 పరుగుల తేడాతో ఓడటం హర్మన్‌ప్రీత్ సేనకు చేటు చేసింది. ఆ తర్వాత పాకిస్థాన్‌పై 6 వికెట్ల తేడాతో గెలిచిన టీమ్ఇండియా.. గత మ్యాచ్‌లో 82 పరుగుల తేడాతో శ్రీలంకను చిత్తుచేసి సెమీస్ అవకాశాలను మెరుగుపర్చుకుంది. ఇప్పుడు అదే ఉత్సాహంతో ఆస్ట్రేలియాను మట్టికరిపించాలని చూస్తోంది. అందుకు భారత్ పూర్తిస్థాయిలో సత్తాచాటాల్సిందే. టీ20 ప్రపంచకప్‌లో ఆసీస్‌తో ఆడిన అయిదు మ్యాచ్‌ల్లోనూ భారత్ ఓడింది. ఈ సారి ఆ రికార్డును సవరించాల్సిన అవసరం ఉంది.

సెమీస్ చేరాలంటే..: ప్రస్తుతం గ్రూప్-ఎలో భారత్ రెండో స్థానంలో ఉంది. ఆస్ట్రేలియా అగ్రస్థానంలో కొనసాగుతోంది. టాప్-2లో నిలిచిన జట్లు నేరుగా సెమీస్ చేరతాయి. ఆడిన మూడు మ్యాచ్‌ల్లో రెండు గెలిచి, ఒకటి ఓడిన టీమ్ఇండియా ఖాతాలో 4 పాయింట్లున్నాయి. ఆసీస్ 6 పాయింట్లతో ఉంది. ఆసీస్‌పై గెలిస్తే భారత్ పాయింట్లు 6కు పెరుగుతాయి. మరోవైపు శ్రీలంక, పాకిస్థాన్‌తో ఆడాల్సిన న్యూజిలాండ్ రెండూ గెలిస్తే ఆ జట్టు పాయింట్లు ఆరుకు చేరతాయి. అప్పుడు మెరుగైన రన్‌రేట్ ఉన్న రెండు జట్లు సెమీస్ చేరతాయి. ఒకవేళ ఆస్ట్రేలియా చేతిలో ఓడినా భారత్‌కు అవకాశం ఉంటుంది. కాకపోతే.. కివీస్ తన చివరి రెండు మ్యాచ్‌ల్లో గెలవకూడదు. లేదంటే ఒక దాంట్లో చిత్తుగా ఓడి.. రన్‌రేట్‌లో భారత్ కంటే కింద ఉండాలి. అప్పుడూ ఇతర మ్యాచ్‌ల ఫలితాలపై సెమీస్ బెర్తు ఆధారపడివుంటుంది.

కంగారూల జోరు

- టీ20 ప్రపంచకప్‌లో హ్యాట్రిక్ విజయం
- ఆష్లీ గార్డ్‌నర్ విజృంభణ.. పాక్ చిత్తు



గార్డ్‌నర్

దుబాయ్: మహిళల టీ20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియా దూసుకెళ్తోంది. ఆ జట్టు వరుసగా మూడో విజయంతో సెమీస్ బెర్తును దాదాపుగా ఖాయం చేసుకుంది. శుక్రవారం ఆసీస్ 9 వికెట్ల తేడాతో పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఆష్లీ గార్డ్‌నర్ (4/21) విజృంభించడంతో మొదట పాక్ 19.5 ఓవర్లలో 82 పరుగులకే కుప్పకూలింది. ఆలియా రియాజ్ (26) మినహా ఎవ్వరూ చెప్పుకోదగ్గ స్కోర్లు చేయలేకపోయారు. కంగారూ బౌలర్లలో అనాబెల్ సదర్లాండ్ (2/15), జార్జియా వేర్‌హామ్ (2/16), మెగాన్ షట్ (1/7), సోఫీ మోలనూ (1/19) కూడా సత్తా చాటారు. అనంతరం ఓపెనర్ అలీసా హీలీ (37 రిటైర్డ్ హర్ట్; 23 బంతుల్లో 5×4), ఎలీస్ పెర్రీ (22; 23 బంతుల్లో 2×6) రాణించడంతో లక్ష్యాన్ని ఆసీస్ 11 ఓవర్లలో ఒక్క వికెట్టే కోల్పోయి ఛేదించింది. మూడు మ్యాచ్‌ల్లో రెండు ఓటములు చవిచూసిన పాకిస్థాన్‌కు సెమీస్ దారులు దాదాపు మూసుకుపోయినట్లే!

సంక్షిప్త స్కోర్లు... పాకిస్థాన్: 82 (ఆలియా రియాజ్ 26, సిద్రా అమిన్ 12, ఇరమ్ జావెద్ 12; ఆష్లీ గార్డ్‌నర్ 4/21, అనాబెల్ సదర్లాండ్ 2/15, జార్జియా వేర్‌హామ్ 2/16, మెగాన్ షట్ 1/7, సోఫీ మోలనూ 1/19); **ఆస్ట్రేలియా:** 11 ఓవర్లలో 83/1 (అలీసా హీలీ 37 రిటైర్డ్ హర్ట్, ఎలీస్ పెర్రీ 22, బెత్ మూనీ 15; సాదియా ఇక్బాల్ 1/17)

పాయింట్ల పట్టిక — గ్రూప్-ఎ

జట్టు	మ్యా	గె	ఓ	ఫ.తే	పా	నె.రన్‌రేట్
ఆస్ట్రేలియా	3	3	0	0	6	2.786
భారత్	3	2	1	0	4	0.576
న్యూజిలాండ్	2	1	1	0	2	-0.050
పాకిస్థాన్	3	1	2	0	2	-0.488
శ్రీలంక	3	0	3	0	0	-2.564

మ్యా: మ్యాచ్‌లు, గె: గెలిచినవి, పా: పాయింట్లు, ఫ.తే: ఫలితం తేలనివి

నాకు వ్యక్తిగత కోచ్ కావాలి: నిఖత్

దిల్లీ: బాక్సర్‌గా మరింత మెరుగయ్యేందుకు వ్యక్తిగత కోచ్ ఉండాలని కోరుకుంటున్నట్లు భారత స్టార్ బాక్సర్ నిఖత్ జరీన్ తెలిపింది. "నాకు శిక్షణ ఇవ్వడానికి వ్యక్తిగత కోచ్ కావాలి. కొంతకాలంగా ఇన్‌స్పైర్ ఇన్‌స్టిట్యూట్‌లో శిక్షణ తీసుకుంటున్నా. బాక్సర్‌గా మరింత మెరుగయ్యేలా శిక్షణనిచ్చే మంచి వ్యక్తిగత కోచ్ కోసం అన్వేషిస్తున్నా. ఎవరైనా దొరికితే తెలియజేస్తా. మార్పు ఎల్లప్పుడూ మంచిదే. అందుకే విదేశాల్లో శిక్షణ తీసుకోవాలని అనుకుంటున్నా. అంతర్జాతీయ బాక్సర్‌గా రాణించాలంటే మెరుగైన ప్రాక్టీస్ అవసరం. భిన్న శైలి కలిగిన బాక్సర్లతో కలిసి శిక్షణ తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితుల్లోనైనా విభిన్న బాక్సర్లతో పోరాడే సత్తా ఉండాలి" అని నిఖత్ వివరించింది.

పాక్ సెలక్షన్ కమిటీలో అంపైర్ అలీం దార్

లాహోర్: పాకిస్థాన్ జట్టు పేలవ ప్రదర్శన నేపథ్యంలో ఆ దేశ క్రికెట్ బోర్డు సెలక్షన్ కమిటీ మొత్తాన్ని మార్చేసింది. కొత్త కమిటీలోకి మాజీ అంపైర్ అలీం దార్‌ను చేర్చడం విశేషం. 20 ఏళ్ల కెరీర్లో 448 అంతర్జాతీయ మ్యాచ్‌లకు అంపైరింగ్ చేసిన దార్.. అగ్రశ్రేణి అంపైర్లలో ఒకడిగా పేరు తెచ్చుకున్నాడు. 56 ఏళ్ల దార్ ఈ సీజన్లోనే అంపైరింగ్ బాధ్యతల నుంచి తప్పుకొన్నాడు. సెలక్షన్ కమిటీలో మాజీ ఆటగాళ్లు అకిబ్ జావెద్, అజహర్ అలీ, అసద్ షఫీక్‌లతో పాటు క్రికెట్ విశ్లేషకుడు హసన్ చీమా ఇతర సభ్యులు. సొంతగడ్డపై ఇటీవలే బంగ్లాదేశ్ చేతిలో టెస్టు సిరీస్ వైట్‌వాష్‌కు గురైన పాక్.. తాజాగా ఇంగ్లాండ్‌తో తొలి టెస్టులో ఇన్నింగ్స్ ఓటమి చవిచూసింది.



రూట్ బ్రూక్

556 చేసినా ఇన్నింగ్స్ ఓటమి

- తొలి టెస్టులో పాక్ చిత్తు
- ఇంగ్లాండ్ ఘన విజయం

1 టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 500కు పైగా పరుగులు చేసినా ఇన్నింగ్స్ తేడాతో ఓటమి పాలైన తొలి జట్టు పాకిస్థాన్.

ముల్తాన్: టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో 500కు పైగా పరుగులు చేసిన జట్టు ఇన్నింగ్స్ తేడాతో ఓడిపోతుందా? శుక్రవారం ముందువరకూ సుదీర్ఘ టెస్టు క్రికెట్ చరిత్రలో ఒక్కసారి కూడా అలా జరగలేదు. కానీ అనిశ్చితికి మారుపేరైన పాకిస్థాన్ తాజాగా ఆ పరాభవాన్ని మూటగట్టుకుంది. రోజురోజుకూ ఆట ప్రమాణాల్లో దిగజారుతున్న ఆ జట్టు ఇప్పుడు చెత్త రికార్డును ఖాతాలో వేసుకుంది. ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో 556 పరుగులు చేసినప్పటికీ.. ఇన్నింగ్స్, 47 పరుగుల తేడాతో పాక్ చిత్తయింది. ఓవర్‌నైట్ స్కోరు 152/6తో చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన పాక్ 220 పరుగులకు ఆలౌటైంది. 115 పరుగుల లోటుతో బ్యాటింగ్‌కు దిగిన ఆ జట్టు మరో 68 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఓవర్‌నైట్ బ్యాటర్లు సల్మాన్ ఆఘా (63; 84 బంతుల్లో 7×4), ఆమిర్ జమాల్ (55 నాటౌట్; 104 బంతుల్లో 5×4) అర్ధశతకాలతో పోరాడినా జట్టుకు ఇన్నింగ్స్ ఓటమి తప్పించలేకపోయారు. సల్మాన్ (ఓవర్‌నైట్ స్కోరు 41), జమాల్ (ఓవర్‌నైట్ స్కోరు 27) ఏడో వికెట్‌కు 109 పరుగులు జోడించారు. సల్మాన్‌ను లీచ్ (4/30) వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో పాక్ పతనం దిశగా సాగింది. ఓవైపు జమాల్ నిలిచినా.. లీచ్ స్పిన్‌కు షహీన్ షా అఫ్రిది (10), నసీం షా (6) దాసోహమన్నారు. ఆఖరి బ్యాటర్ అబ్రార్ అహ్మద్ జ్వరం కారణంగా బ్యాటింగ్‌కు రాకపోవడంతో పాక్ ఇన్నింగ్స్ ముగిసింది. తొలి ఇన్నింగ్స్‌లో పాక్ 556 పరుగులు చేయగా.. ఇంగ్లాండ్ 823/7 స్కోరు వద్ద డిక్లేర్ చేసిన సంగతి తెలిసిందే. త్రిశతకం సాధించిన హ్యారీ బ్రూక్ 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

ఫైనల్లో అలాస్కన్‌తో త్రివేణి ఢీ

లండన్: గ్లోబల్ చెస్ లీగ్ తుది అంకానికి చేరింది. శనివారం టైటిల్ పోరులో అలాస్కన్ నైట్స్‌తో త్రివేణి కాంటినెంటల్ కింగ్స్ పోటీపడనుంది. 10 మ్యాచ్‌ల్లో 24 పాయింట్లతో అలాస్కన్ ఫైనల్ చేరగా.. శుక్రవారం చివరి మ్యాచ్‌లో అల్పైన్ ఎస్‌జీ పైపర్స్‌ను 9-7తో ఓడించిన త్రివేణి (10 మ్యాచ్‌ల్లో 18 పాయింట్లు) కూడా ఆఖరి పోరుకు అర్హత సాధించింది. పైపర్స్ సైతం 18 మ్యాచ్ పాయింట్లే సాధించినా.. ఎక్కువ గేమ్ పాయింట్లు ఖాతాలో ఉన్న త్రివేణికి ఫైనల్ బెర్తు దక్కింది. మరోవైపు గ్యాంజెస్ గ్రాండ్‌మాస్టర్స్ విజయంతో టోర్నీని ముగించింది. ఆ జట్టు 12-4తో అప్‌గ్రేడ్ ముంబా మాస్టర్స్‌ను ఓడించింది. దీంతో గతేడాది రన్నరప్ ముంబా అట్టడుగు స్థానంతో టోర్నీని ముగించింది.


ఆటగాళ్లకు ఎంత ఇవ్వాలన్నది ఫ్రాంఛైజీల ఇష్టమా?

దిల్లీ: ఐపీఎల్ వేలానికి ముందు ఆటగాళ్లను అట్టిపెట్టుకునే విషయంలో బీసీసీఐ నుంచి మరింత వివరణ కోసం ఫ్రాంఛైజీలు ఎదురు చూస్తున్నాయి. ఆటగాళ్లను అట్టిపెట్టుకోడానికి ఈ నెల 31 తుది గడువు. ఫ్రాంఛైజీలకు బీసీసీఐ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం ఆటగాళ్ల కొనుగోలు కోసం ఒక్కో ఫ్రాంఛైజీ గరిష్ఠంగా రూ.120 కోట్లు వెచ్చించొచ్చు. అందులో నుంచి అట్టిపెట్టుకునే అయిదుగురు అంతర్జాతీయ ఆటగాళ్లకు రూ.75 కోట్లు ఖర్చు చేయాలి. అయిదుగురు ఆటగాళ్లకు వరుసగా రూ.18 కోట్లు, రూ.14 కోట్లు, రూ.11 కోట్లు, రూ.18 కోట్లు, రూ.14 కోట్లుగా బీసీసీఐ పేర్కొంది. అయితే అట్టిపెట్టుకునే ఆటగాళ్లకు చెల్లించే సొమ్ముపై బీసీసీఐ పేర్కొన్న నిబంధన గందరగోళానికి గురిచేస్తోంది. ఒకవేళ ఆటగాళ్లకు చెల్లించే సొమ్ము 75 కోట్ల రూపాయలకు మించినా.. గరిష్ఠంగా వెచ్చించగలిగే రూ. 120 కోట్ల పర్సు నుంచి 75 కోట్ల రూపాయలను తగ్గిస్తారు. ఒకవేళ ఫ్రాంఛైజీ అయిదుగురు ఆటగాళ్లను తిరిగి తీసుకునేందుకు రూ. 75 కోట్ల కంటే తక్కువ ఖర్చు చేసినా నిబంధన ప్రకారం రూ. 75 కోట్లను కోత పెడతామని బోర్డు పేర్కొంది. "ఆటగాళ్లను అట్టిపెట్టుకునేందుకు ఫ్రాంఛైజీలకు స్వేచ్ఛ ఉంటే రూ.18 కోట్లు, రూ.14 కోట్లు అని ప్రత్యేకంగా పేర్కొనడం ఎందుకు? ఆటగాళ్లకు తక్కువ ఖర్చైనా.. రూ.75 కోట్లుగానే పరిగణించడం దేనికి?" అన్న ప్రశ్నలు ఫ్రాంఛైజీలను తొలుస్తున్నాయి.

వైస్ కెప్టెన్‌గా బుమ్రా

కివీస్‌తో టెస్టులకు భారత జట్టు

దిల్లీ: న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్‌కు బీసీసీఐ భారత జట్టును ప్రకటించింది. ఇటీవలే బంగ్లాదేశ్‌తో రెండు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన జట్టునే దాదాపుగా సెలక్టర్లు కొనసాగించారు. పేసర్ యశ్ దయాళ్ గాయపడడంతో అతణ్ని జట్టు నుంచి తప్పించారు. మిగతా జట్టంతా అలాగే కొనసాగనుంది. రెండో టెస్టు ముంగిట దులీప్ ట్రోఫీ కోసం విడుదలైన సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ తిరిగి జట్టుతో కలవనున్నారు. ఈ సిరీస్‌కు ఫాస్ట్‌బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రాను వైస్ కెప్టెన్‌గా ప్రకటించారు. బంగ్లాతో సిరీస్‌కు ఉప సారథిగా ఎవరినీ నియమించలేదు. వచ్చే నెలలో మొదలయ్యే బోర్డర్-గావస్కర్ ట్రోఫీని దృష్టిలో ఉంచుకునే బుమ్రాను వైస్ కెప్టెన్‌గా ప్రకటించినట్లు తెలుస్తోంది. ఆ సిరీస్ తొలి మ్యాచ్‌కు వ్యక్తిగత కారణాలతో రోహిత్ శర్మ దూరం కానున్నట్లు వార్తలొస్తున్నాయి. ఆ మ్యాచ్‌కు నాయకత్వ బాధ్యతలు చేపట్టడం కోసం ముందే బుమ్రాను వైస్ కెప్టెన్‌గా నియమించినట్లు సమాచారం. కివీస్‌తో టెస్టు సిరీస్ తొలి మ్యాచ్ ఈ నెల 16న బెంగళూరులో మొదలవుతుంది. తర్వాతి రెండు టెస్టులకు పుణె, ముంబయి ఆతిథ్యమిస్తాయి.



బుమ్రా

భారత జట్టు: రోహిత్ శర్మ (కెప్టెన్), జస్‌ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషబ్ పంత్, ధ్రువ్ జురెల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్.

సెమీస్‌లో శ్రీవల్లి

మైసూరు: ఐటీఎఫ్ మహిళల ప్రపంచ టూర్ టెన్నిస్ టోర్నీలో తెలుగమ్మాయి భమిడిపాటి శ్రీవల్లి రష్మిక సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. శుక్రవారం సింగిల్స్ క్వార్టర్స్‌లో టాప్ సీడ్ శ్రీవల్లి 6-2, 6-3తో ఆకాంక్షపై విజయం సాధించింది. సెమీస్‌లో నాలుగో సీడ్ రియా భాటియాతో శ్రీవల్లి తలపడనుంది.

మనన్ అజేయ శతకం

- గుజరాత్ 334/8
- హైదరాబాద్‌తో రంజీ

ఈనాడు, హైదరాబాద్: గుజరాత్‌తో రంజీ ట్రోఫీ ఎలీట్ గ్రూప్-బి పోరులో హైదరాబాద్ బౌలర్లు సత్తా చాటినా.. కీలక సమయాల్లో విఫలమై ప్రత్యర్థికి పుంజుకునే అవకాశాన్నిచ్చారు. దీంతో తొలి రోజు శుక్రవారం ఆట చివరికి గుజరాత్ తొలి ఇన్నింగ్స్‌లో 334/8తో మెరుగైన స్థితిలో నిలిచింది. మనన్ హింగ్రజియా (174 బ్యాటింగ్; 259 బంతుల్లో 24×4, 2×6) అజేయ శతకంతో సత్తా చాటాడు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్.. ఆరంభంలో హైదరాబాద్ బౌలర్ల ధాటికి తడబడింది. ఖాతా తెరవకముందే తొలి వికెట్ కోల్పోయిన ఆ జట్టు.. 38కే 3 వికెట్లు కోల్పోయి ఇబ్బందుల్లో పడింది. ఈ స్థితిలో ఉమాంగ్ (28), ఉర్విల్ పటేల్ (60)తో కలిసి మనన్ ఇన్నింగ్స్ నిలబెట్టాడు. ఈ క్రమంలోనే సెంచరీ పూర్తి చేసుకున్న అతడు.. ద్విశతకానికి చేరువయ్యాడు. ఆట చివరికి మనన్‌తో పాటు రింకేశ్ (24 బ్యాటింగ్) క్రీజులో ఉన్నాడు. హైదరాబాద్ బౌలర్లలో చామా మిలింద్ (3/51), నిశాంత్ (2/46), తనయ్ త్యాగరాజన్ (2/62) రాణించారు.

విజృంభించిన ఆంధ్ర బౌలర్లు: విదర్భ 118 ఆలౌట్



షేక్ రషీద్

నాగ్‌పూర్: ఆంధ్ర బౌలర్లు శశికాంత్ (3/31), స్టీఫెన్ (2/43), సత్యనారాయణ రాజు (2/26), లలిత్ మోహన్ (2/18) విజృంభించడంతో రంజీ ట్రోఫీ ఎలీట్ గ్రూప్-బి పోరులో విదర్భ తొలి ఇన్నింగ్స్‌లో 118 పరుగులకే కుప్పకూలింది. 47కే సగం వికెట్లు కోల్పోయిన విదర్భ ఆ తర్వాత కోలుకోలేకపోయింది. కెప్టెన్ అక్షయ్ వాద్కర్ (46 నాటౌట్), ఉమేశ్ యాదవ్ (20) నిలవకపోతే ఆ జట్టు స్కోరు వంద కూడా దాటేది కాదు. స్టార్ బ్యాటర్ కరుణ్ నాయర్ (12) విఫలమయ్యాడు. బదులుగా ఆంధ్ర తొలి రోజు ఆట చివరికి మొదటి ఇన్నింగ్స్‌లో 114/1తో నిలిచింది. హనుమ విహారి (1) తొలి ఓవర్లోనే ఔటైనా.. అభిషేక్ రెడ్డి (62 బ్యాటింగ్), షేక్ రషీద్ (49 బ్యాటింగ్) ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లారు. ఈ జోడీ అభేద్యమైన రెండో వికెట్‌కు 112 పరుగులు జత చేసింది.

భారత్‌తో కివీస్ స్వేచ్ఛగా ఆడాలి




లేథమ్

క్రైస్ట్‌చర్చ్: సొంతగడ్డపై తిరుగులేని టీమ్ఇండియాను సమర్థంగా ఎదుర్కోవాలంటే నిర్భయంగా, స్వేచ్ఛగా ఆడటమే మార్గమని న్యూజిలాండ్ టెస్టు జట్టు నూతన సారథి టామ్ లేథమ్ అన్నాడు. టిమ్ సౌథీ సారథ్యం వదులుకోవడంతో.. లేథమ్ కెప్టెన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. భారత్, న్యూజిలాండ్ మధ్య మూడు టెస్టుల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ ఈనెల 16న బెంగళూరులో ఆరంభమవుతుంది. "భారత్‌లో ఉత్తేజకరమైన సవాల్ ఎదురవుతుంది. సొంతగడ్డపై భారత్‌ను నిలువరించాలంటే నిర్భయంగా, స్వేచ్ఛగా ఆడాలి. గతంలో భారత్‌లో మంచి ప్రదర్శన చేసిన జట్లు దూకుడుగా వ్యవహరించడం చూశాం. ముఖ్యంగా బ్యాటింగ్‌లో! అయితే కొన్ని షాట్లు ఆడే ప్రయత్నంలో ఒత్తిడిలో పడిన జట్లూ ఉన్నాయి" అని లేథమ్ పేర్కొన్నాడు.

నకిలీ షాపింగ్ వెబ్‌సైట్లతో ఘరానా మోసాలు

పండగ సీజన్లో సైబర్ కేటుగాళ్ల టోకరా

- 'భారీ తగ్గింపు' అంటూ వినియోగదారులకు వల
- డెలివరీ అయ్యాక చూస్తే...పాత దుస్తులు
- పనిచేయని కస్టమర్ కేర్ నంబర్లు, ఈ-మెయిళ్లు



మంగళగిరికి చెందిన రమణ యూట్యూబ్‌లో 'ఫార్మల్‌షాప్' వెబ్‌సైట్ పేరుతో ఓ యాడ్ చూశారు. 'రూ.పది వేలు ఆ పైన విలువ చేసే బ్రాండెండ్ దుస్తులు అతితక్కువ ధరకు అందిస్తున్నాం. స్టాక్ ఉన్నంత వరకే అమల్లో ఉంటుంది. త్వరపడండి' ఇది ఆ యాడ్‌లోని సారాంశం. అన్ని షాపులు, వెబ్‌సైట్లలానే వీరూ భారీ తగ్గింపు ధరకు అమ్ముతూ ఉండవచ్చని భావించిన రమణ....ఆ లింక్‌ను క్లిక్ చేశారు. వెబ్‌సైట్‌లో రూ.8 వేల నుంచి రూ.పది వేల విలువైన దుస్తుల్ని కేవలం రూ.899, రూ.999, రూ.1499కి ఇస్తున్నట్లు ఉంది. 7 రోజుల రిటర్న్ పాలసీ కూడా ఉన్నట్టు పేర్కొన్నారు. దీంతో నాలుగు చొక్కాల కాంబో ప్యాక్‌ను 'క్యాష్ ఆన్ డెలివరీ' పద్ధతిలో రమణ బుక్ చేశాడు. పార్శిల్ వచ్చిన తరవాత చూస్తే...ఓ పాత, చినిగిపోయిన ప్యాంట్ ఉంది. వెంటనే రిటర్న్ పాలసీలో పంపాలని చూస్తే ఆ ఆప్షన్ పనిచేయలేదు. కస్టమర్ కేర్ నంబర్ కలవలేదు. ఈ మెయిల్‌కు స్పందన లేదు. డెలివరీ చేసిన సంస్థను సంప్రదిస్తే...లోపల ఉన్న వస్తువులతో తమకు సంబంధం లేదని పేర్కొంది. దీంతో తాను మోసపోయినట్టు రమణకు అర్థమైంది.

కేటుగాళ్లకూ పండగే

పండుగల సీజన్ కావడంతో అన్ని వర్గాల ప్రజలనూ ఆకట్టుకొనేలా ఆఫర్ల జోరుసాగుతోంది. అన్ని పేరుమోసిన షాపింగ్‌సైట్లూ ఆఫర్లు ప్రకటించాయి. ఇదే అదనుగా సైబర్ కేటుగాళ్లు కూడా చెలరేగిపోతున్నారు. నకిలీ వెబ్‌సైట్లు రూపొందించి....కళ్లు చెదిరే ఆఫర్లంటూ సామాజిక మాధ్యమాల్లో ప్రకటనలు ఇస్తూ వాట్సప్‌కు లింక్‌లు పంపుతున్నారు. వినియోగదారుడికి ఏ మాత్రం అనుమానం రాకుండా అత్యంత ఆకర్షణీయంగా నకిలీ వెబ్‌సైట్లను సైబర్ మోసగాళ్లు రూపొందిస్తున్నారు. వెబ్‌సైట్ కింద చూస్తే..సంస్థ చిరునామా, కాంటాక్ట్ నంబర్లు, ఈ-మెయిల్ అడ్రస్, టోల్‌ఫ్రీ నంబర్లు కూడా ఉంటాయి. రిఫండ్ పాలసీ, షిప్పింగ్ పాలసీ ఇలా అన్నీ ఉంటాయి. ఆర్డర్ చేశాక ..ట్రాకింగ్ ఐడీ కూడా ఇస్తారు. కానీ ఇవన్నీ వినియోగదారుల్ని నమ్మించి మోసం చేయడానికే.

మొత్తం నగదు కాజేస్తారు..!

నమ్మి ఆన్‌లైన్ పేమెంట్ చేస్తే..అసలు పార్శిల్ వచ్చే అవకాశమే ఉండదు. బ్యాంకింగ్ వివరాల్ని ట్రాక్ చేసి మొత్తం ఖాతాలో సొమ్మును కాజేసే ప్రమాదం కూడా ఉంది.


ఈ జాగ్రత్తలు తీసుకోండి..

- అధికారిక పోర్టల్స్, పేరు ప్రఖ్యాతులున్న సైట్లు, యాప్‌ల లోనే ఆన్‌లైన్ షాపింగ్ చేయండి
- ప్రతి వెబ్‌సైట్‌లో 'కాంటాక్ట్ అజ్' అనే పేజీ ఉంటుంది. అందులో వాళ్ల చిరునామా, ఈమెయిల్ ఐడీలు ఉన్నాయా లేదా అని చూసుకోవాలి. ఇవి లేని వాటిలో షాపింగ్ చేయొద్దు.
- కొన్నింటికి ఉన్నా...అవీ ఫేక్ అయ్యే ప్రమాదం ఉంది. ఈ అడ్రస్‌ను మీరు నెట్‌లో వెతికితే సంబంధిత చిరునామాలో వెబ్‌సైట్ కార్యాలయం ఉన్నదీ.. లేనిదీ తెలుస్తుంది. అదే అడ్రస్‌తో ఒకటి కంటే ఎక్కువ వెబ్‌సైట్లు ఉంటే అది కచ్చితంగా నకిలీదే.
- వెబ్‌బైట్‌లోకి వెళ్లినప్పుడు అడ్రస్ బార్‌లో యూఆర్‌ఎల్‌కు ఎడమవైపున ఉన్న ప్యాడ్‌లాక్ చూడండి. ఈ ప్యాడ్‌లాక్ టీఎల్ఎస్/ఎస్ఎస్ఎల్ సర్టిఫికేట్‌తో సైట్ సేఫ్ అని సూచిస్తుంది. ఒకవేళ ఈ సర్టిఫికెట్లు లేకపోతే (!) గుర్తు వస్తుంది. అంటే ఇది సురక్షితం కాదని అర్థం.
- స్పెల్లింగ్‌లు తప్పుగా ఉన్నా...వెబ్‌సైట్ డిజైనింగ్ తేడాగా అనిపించినా అది సరైంది కాదని అర్థం.
- 'క్యాష్ ఆన్ డెలివరీ' విధానంలోనే ఆర్డర్ బుక్‌చేసుకోవాలి. డెలివరీ బాయ్ ఉన్నప్పుడే పార్శిల్‌ను ఓపెన్ చేసేలా చూసుకోండి.
- పార్శిల్ తెరిచేటప్పుడు కచ్చితంగా వీడియో రికార్డు చేయండి. ఇది మనకు ఆధారంగా ఉంటుంది.
- 'స్కామ్ అడ్వైజర్.కాం' లాంటి సైట్లు...నకిలీలను గుర్తించడానికి సహకరిస్తాయి. వీటిలో మనం షాపింగ్ చేయాలనుకునే వెబ్‌సైట్ యూఆర్‌ఎల్ కోడ్‌ను నమోదు చేస్తే...ఇది ఎంతవరకు శ్రేయస్కరమో తెలియజేస్తాయి.
- మోసం జరిగితే consumerhelpline.gov.in కు వెళ్లి ఫిర్యాదు చేయవచ్చు. 1800-11-4000 లేదా 14404 నంబర్‌లకు (ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 5.30 మధ్య) ఫోన్ చేయవచ్చు. 8130009809కు ఎస్ఎంఎస్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చు. నేషనల్ కన్స్యూమర్ హెల్ప్‌లైన్ (ఎన్‌సీహెచ్) యాప్ ద్వారా కూడా జరిగిన మోసాన్ని తెలియజేయవచ్చు.

\- ఈనాడు, అమరావతి

వరద విషాదంలో.. విరాళాలే వరాలు

నానిన ఇళ్లు.. తడిసిపోయిన నిత్యావసరాలు.. నీటిపాలైన వ్యాపారాలు.. ఒక్కటేమిటి? నెలన్నర కిందటి వరదకు బాధితులు సర్వం కోల్పోయారు. వరద కష్టం నుంచి ఆ బాధితులు గట్టెక్కాలంటే దాతలు గట్టిమేలు తలపెట్టాలి. విరాళాలే వరాలుగా బాధితులకు బాసటగా నిలవాలి.



ఆర్.వి.ఎస్.కె.కె. రంగారావు (బేబి నాయన), బొబ్బిలి ఎమ్మెల్యే, విజయనగరం జిల్లా
విరాళం: రూ.1,11,111



మాదల రత్నగిరిబాబు, గుంటూరు
విరాళం: రూ.1,00,000

తెలుగు రాష్ట్రాల్లోని వరద బాధితులకు అండగా నిలిచేందుకు రామోజీ గ్రూపు తరఫున రూ.5 కోట్లతో ఏర్పాటు చేసిన 'ఈనాడు సహాయనిధి'కి ఉదారంగా విరాళాలు ఇస్తున్న దాతలకు కృతజ్ఞతలు. ఈనాడు పిలుపు అందుకొని స్పందిస్తున్న సహృదయుల వివరాలు..

ఈనాడు సహాయనిధికి విరాళాలిచ్చిన దాతలు

వ్యక్తులు / సంస్థలు	సాయం (రూ.లలో)
శ్రీ వెంకటేశ్వర బాలకుటీర్ యాజమాన్యం, అధ్యాపక బృందం, విద్యార్థులు, శ్యామలానగర్, గుంటూరు	1,50,000
సూరపనేని విమల, గుంటూరు	50,000
జ్యోతిర్మయి ఛారిటబుల్ ఫౌండేషన్, హైదరాబాద్	25,000
బలభద్రపాత్రుని వినయ్ కుమార్ (బబ్బి), హైదరాబాద్	10,116
నూతలపాటి వెంకట్రావు, హైదరాబాద్	10,002
కోనేరు నరేంద్రబాబు, విజయవాడ	10,000
కోగంటి రామశేషయ్య, హైదరాబాద్	10,000
యలమంచిలి యోగేశ్వరరావు, హైదరాబాద్	10,000
గజ్జల జయశ్రీ, హైదరాబాద్	5,116
మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, సిబ్బంది, పల్లావారిపాలెం, డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా	5,010
ధర్మవరపు వెంకట రమణ, విజయవాడ	5,001
ఎం.ప్రవీణ్‌కుమార్, గోరంట్ల, అన్నమయ్య జిల్లా	5,001
మల్లం సిద్ధప్రసాద్, నెల్లూరు	5,001
పిలకా వెంకట్రావు, విశాఖపట్నం	5,001
పొడపాటి గోపాలనాయుడు, హైదరాబాద్	5,001
వైట్ల లక్ష్మి, నిడదవోలు, తూర్పుగోదావరి జిల్లా	5,000
విజేత టాలెంట్ ఇంగ్లిష్ మీడియం స్కూల్, పెద్ద హరివనం, కర్నూలు జిల్లా	5,000
ప్రగడ రామ్మోహన్, విశాఖపట్నం	5,000
శ్రీ చౌడేశ్వరి మహిళా సమాజం, చినరాజుపేట, అనకాపల్లి జిల్లా	5,000
మన్యం సుధాకర్, హైదరాబాద్	5,000
ఎ.రామ్‌ప్రసాద్, హైదరాబాద్	5,000
రాయలి సూర్యనారాయణమూర్తి, పోలవరం, ఏలూరు జిల్లా	5,000
యర్రంశెట్టి మురళీ హరనాథబాబు, హైదరాబాద్	5,000

ఆపదలో ఉన్నారు.. ఆసరా అవుదాం

RAMOJI GROUP

విరాళాలు పంపవలసిన ఎకౌంట్ వివరాలు

ఈనాడు రిలీఫ్ ఫండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సైఫాబాద్ బ్రాంచి, SB A/C No: 370602010006658 IFSC: UBIN0537063

దాతలకు ముఖ్య సూచన: మీరిచ్చే విరాళాలకు రసీదులు పొందేందుకు ఈ వివరాలు పంపవలసిందిగా మనవి. 1. దాత పేరు 2. పూర్తి చిరునామా 3. పాన్‌కార్డు నంబరు.

- ఈ వివరాలను 9154990933 నంబరుకు లేదా relieffund@eenadu.in ఈ మెయిల్ ఐడీకి పంపగలరు.

కాకినాడ డీఎఫ్‌వో రవీంద్రనాథ్‌రెడ్డిపై విచారణ

ఆదేశించిన ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్

ఈనాడు, అమరావతి: కాకినాడ డీఎఫ్‌వో డి.రవీంద్రనాథ్‌రెడ్డిపై ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ విచారణకు ఆదేశించారు. శ్రీసత్యసాయి జిల్లాలో పనిచేస్తూ ఇటీవలే బదిలీపై కాకినాడ వచ్చిన ఆయన ఉప ముఖ్యమంత్రి కార్యాలయం, పవన్‌కల్యాణ్ పేరు వాడుతూ మైనింగ్ వ్యవహారాల్లో తలదూరుస్తున్నట్లు ఫిర్యాదులు అందాయి. ఈ నెల 8న కాకినాడ డీఎఫ్‌వోగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఆ వెంటనే అధికారులతో సమావేశమై....తనకు తెలియకుండా మైనింగ్‌కు సంబంధించిన వాహనాలేవీ కదలటానికి వీల్లేదంటూ ఆదేశాలు జారీ చేశారని, ఆయనకు సంబంధం లేకపోయినా ఈ అంశాల్లో జోక్యం చేసుకుంటున్నారని ఉప ముఖ్యమంత్రికి ఫిర్యాదులు వచ్చాయి. పవన్‌కల్యాణ్ ఆదేశాల మేరకే ఇదంతా చేస్తున్నట్లు రవీంద్రనాథ్‌రెడ్డి ప్రచారం చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని పవన్‌కల్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులను శుక్రవారం ఆదేశించారు. తన పేరు, ఉపముఖ్యమంత్రి కార్యాలయం పేరును దుర్వినియోగం చేసేలా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ప్రభుత్వం మారినా ఆయనదే హవా

- వైకాపా హయాంలో కర్నూలు జలవనరులశాఖలో చక్రం తిప్పిన డీఈఈ సుబ్రహ్మణ్యంరెడ్డి
- ఇప్పుడూ అదే పట్టు
- పూర్తి అదనపు బాధ్యతలతో పక్క జిల్లాల్లోనూ విధులు

ఈనాడు, కర్నూలు: వైకాపా నేత, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డికి అత్యంత సమీప బంధువైన డీఈఈ సుబ్రహ్మణ్యంరెడ్డి గత ప్రభుత్వ హయాంలో కర్నూలు జలవనరులశాఖలో చక్రం తిప్పారు. ఇప్పుడు ప్రభుత్వం మారినా ఆయన హవా ఏ మాత్రం తగ్గకపోవడం, పైగా పూర్తి అదనపు బాధ్యతలతో పక్కా జిల్లాల్లో కూడా ఆయనకు కీలక బాధ్యతలు అప్పగిస్తుండటం ఆ శాఖలో చర్చనీయాంశంగా మారింది. జలవనరుల శాఖ ఈఎన్‌సీగా ఇటీవల వరకు బాధ్యతలు నిర్వర్తించిన నారాయణరెడ్డితో ఆయనకు అత్యంత సన్నిహిత సంబంధాలున్నాయి. ఓపక్క రాజకీయ అండదండలు, మరోపక్క ఉన్నతాధికారులతో బలమైన సంబంధాలతో గత ఐదేళ్లూ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జలవనరుల శాఖలో ఆయన చెప్పిందే వేదమన్నట్లు నడిచింది. పైస్థాయి అధికారులను కూడా ఆయన శాసించేవారని చెబుతారు. వైకాపా హయాంలో జలవనరులశాఖలో బదిలీలు, కావల్సిన చోటికి పోస్టింగుల కోసం చాలామంది ఆయన చుట్టూ తిరిగేవారంటే ఆయన ఏ స్థాయిలో చక్రం తిప్పేవారో అర్థమవుతోంది.

బదిలీ లేదు.. పైగా అదనపు బాధ్యతలు

తెదేపా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సుబ్రహ్మణ్యం రెడ్డి అంతే హవా సాగిస్తున్నారు. జలవనరులశాఖలో ఇటీవల పలువురికి బదిలీలు జరిగాయి. వైకాపాతో అత్యంత సన్నిహితంగా ఉన్న కొందరు అధికారులను గుర్తించి ప్రభుత్వం బదిలీ చేసింది. సుబ్రహ్మణ్యంరెడ్డిని మాత్రం బదిలీ చేయలేదు. పైపెచ్చు ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు. నంద్యాలలోనే ఉన్న మైనర్ ఇరిగేషన్ సబ్ డివిజన్ ఇన్‌ఛార్జిగా, మైదుకూరులోని కేసీ కెనాల్ సబ్‌డివిజన్ ఇన్‌ఛార్జిగా, కర్నూలులోని కేసీ కెనాల్ సబ్‌డివిజన్ ఇన్‌ఛార్జిగా మూడు కీలక బాధ్యతలు అప్పగించారు. ఆయా జిల్లాల్లో పలువురు డీఈఈ స్థాయి అధికారులున్నప్పటికీ వారిని కాదని పక్క జిల్లా నుంచి వైకాపా అనుకూల అధికారికి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశంగా మారింది. సుబ్రహ్మణ్యంరెడ్డిని బదిలీ చేయాలని ఓ ఎమ్మెల్యే గట్టిగా కోరుతున్నప్పటికీ పట్టించుకోకుండా.. ఆ అధికారికి మరిన్ని కీలక బాధ్యతలు అప్పగించడంలో ఆంతర్యమేంటో అంతుబట్టడంలేదు.

వైకాపా హయాంలో ఆయన సబ్‌డివిజన్‌కు రూ.వందల కోట్ల పనులు

★ గత ప్రభుత్వం.. సుబ్రహ్మణ్యంరెడ్డి డీఈఈగా విధులు నిర్వర్తిస్తున్న నంద్యాల కేసీ కెనాల్ సబ్ డివిజన్‌కు ఎస్సార్బీసీ డివిజన్-4కు సంబంధించిన రూ.1300 కోట్ల విలువైన రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులను బదిలీ చేసింది. ఆ డివిజన్లో సిబ్బంది తక్కువగా ఉంటేనో, చేయాల్సిన పనులు ఎక్కువగా ఉంటేనో బదిలీ చేయవచ్చు. ఎస్సార్బీసీ డివిజన్లో ఆ పనులు తప్ప వేరే ఏమీ లేకపోయినా ఏకపక్షంగా మరో డివిజన్‌కు బదిలీ చేశారు. కేసీ కెనాల్ సబ్‌డివిజన్‌కు అప్పటికి సుమారు రూ.1,200 కోట్ల విలువైన కుందూ విస్తరణ పనులు ఉన్నప్పటికీ దానికి అదనంగా రూ.1,300 కోట్ల విలువైన పనులను బదిలీ చేయడం గమనార్హం.

★ గత ఐదేళ్లలో కేసీ కెనాల్ డివిజన్లో నంద్యాల పరిధిలో సుమారు రూ.300 కోట్ల 'కాడా' (కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ) నిధులతో పెద్ద ఎత్తున పనులు చేపట్టారు. ఆపనుల్లో నాణ్యతలేదన్న విమర్శలు ఉన్నాయి. జలవనరులశాఖ నంద్యాల సబ్‌డివిజన్ పరిధిలో జరిగిన పనులపై విజిలెన్స్ విచారణ చేస్తే వాటి బండారం బయటపడుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

పేరుకే ట్రిపుల్ ఐటీ.. పాఠాలు చెప్పేవారేరీ?

- వేధిస్తున్న అధ్యాపకుల కొరత
- కనిపించని ప్రయోగశాలల జాడ
- నూజివీడు ప్రాంగణం పరిస్థితి ఇదీ

ఈనాడు, ఏలూరు: నూజివీడు ట్రిపుల్ ఐటీని గత వైకాపా సర్కారు ఊరు గొప్ప పేరు దిబ్బ అన్నట్లు మార్చింది. విద్యా సంస్థలో మెరుగు పడాల్సిన విద్యా ప్రమాణాలు అంతకంతకూ దిగజారాయి. కీలకమైన ఈసీఈ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో అధ్యాపకుల కొరత వేధిస్తోంది. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో అధికారులు విఫలమయ్యారు. ఫలితంగా ఈ ప్రభావం సిలబస్ మొదలు విద్యా ప్రమాణాలు, ప్రాంగణ ఎంపికలు ఇలా.. అన్నింటిపైనా పడుతోంది.

20 మందితోనే నెట్టుకొస్తున్నారు

ట్రిపుల్ ఐటీలో మొత్తం 7 గ్రూపులున్నాయి. దాదాపు 6 వేల మంది వరకు విద్యార్థులున్నారు. ఏఐసీటీఈ నిబంధనల ప్రకారం ప్రతి 20 మందికి ఒక అధ్యాపకుడు ఉండాలి. అంటే వెయ్యి మంది విద్యార్థులకు 50 మంది అధ్యాపకులుండాలి. ప్రస్తుతం అన్ని గ్రూపులకు కలిపి శాశ్వత అధ్యాపకులు 28 మంది మాత్రమే ఉన్నారు. వీరిలో ఎనిమిది మంది స్టడీలీవ్ పేరుతో అందుబాటులో లేరు. దీంతో ఇప్పుడున్నది 20 మందే. నియామకాలు చేపట్టకుండా అర్హత లేని ఒప్పంద సిబ్బందితో యాజమాన్యం బండి నడిపిస్తోంది. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఎంటెక్ విద్యార్హత కలిగిన అధ్యాపకులే బోధించాల్సి ఉంది. ఇక్కడ మాత్రం అర్హత, అనుభవం లేని ఐటీ మెంటార్లతో పాఠాలు చెప్పిస్తుండటం గమనార్హం.

బోధపడటం లేదు

ఈసీఈ, కంప్యూటర్ సైన్స్‌లో చివరి మూడు సంవత్సరాల విద్యార్థులు 2 వేల మంది ఉన్నారు. అధ్యాపకుల కొరతతో అన్ని సబ్జెక్టుల సిలబస్ పూర్తి కావటం లేదని, చెప్పిన పాఠ్యాంశాలు సరిగా బోధపడటం లేదని విద్యార్థులు వాపోతున్నారు. ఇక్కడ ట్రిపుల్‌ఈ గ్రూపు నాలుగేళ్ల కిందట ప్రవేశపెట్టినా.. ఇప్పటి వరకు ప్రయోగశాల లేదు. ల్యాబ్ పరికరాలూ లేవు. 2023-24 విద్యా సంవత్సరంలో రెండో సెమిస్టర్‌లో ఒక్క ప్రయోగం కూడా విద్యార్థులు చేయకపోవడం బట్టి పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

పడిపోతున్న ప్రమాణాలు

అధ్యాపకుల కొరత, సౌకర్యాల లేమితో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయి. గతంలో ఒక్క సీఎస్‌సీ నుంచే గేట్ ఫలితాల్లో ఆలిండియా స్థాయిలో మొదటి పది ర్యాంకుల్లో కనీసం ముగ్గురుండేవారు. గతేడాది ఈసీఈ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో 600 మందికి అర్హత సాధించిన వారు నలుగురే. ప్రాంగణ ఎంపికలు సైతం 60 నుంచి 30 శాతానికి పడిపోయాయి. ఈ అంశంపై ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ అమరేంద్రకుమార్‌ను వివరణ కోరగా.. అధ్యాపకుల కొరత విషయం ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు.





ల్యాండైన విమానం

తిరుచ్చి-షార్జా విమానంలో సాంకేతికలోపం

- లోనికి ముడుచుకోని చక్రాలు
- 2 గంటలు ఆకాశంలో

చక్కర్లు కొట్టి సురక్షితంగా ల్యాండింగ్

చెన్నై (ఆర్కేనగర్), న్యూస్‌టుడే: తిరుచ్చి నుంచి షార్జాకు బయలుదేరిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. తిరుచ్చి విమానాశ్రయం నుంచి ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానం 141మంది ప్రయాణికులతో శుక్రవారం సాయంత్రం 5.40గంటలకు షార్జా బయలుదేరింది. గాల్లోకి ఎగిరిన కాసేపటికే హైడ్రాలిక్స్‌లో సమస్య కారణంగా చక్రాలు లోనికి ముడుచుకోలేదు. ల్యాండ్ చేయలేని పరిస్థితి నెలకొనడంతో 2 గంటలకుపైగా ఆకాశంలోనే చక్కర్లు కొట్టింది. విషయం తెలిసిన వెంటనే తమిళనాడు రాష్ట్ర సీఎం స్టాలిన్ సంబంధిత అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటుచేసి విమానం సురక్షితంగా ల్యాండ్ అయ్యేందుకు చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు. ఈ క్రమంలో విమానంలో ఇంధనం తగ్గిన తర్వాత ల్యాండ్ చేయాలని పైలట్లు నిర్ణయించారు. రాత్రి 8.15 గంటలకు తిరిగి తిరుచ్చి విమానాశ్రయంలోనే సురక్షితంగా దించారు. ముందు జాగ్రత్తగా ఇక్కడి విమానాశ్రయంలో 20కుపైగా అంబులెన్స్‌లు, అగ్నిమాపక వాహనాలను అధికారులు సిద్ధంగా ఉంచారు. విమానం సురక్షితంగా కిందకు దిగడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. చాకచక్యంతో వ్యవహరించిన విమాన పైలట్, ఇతర సిబ్బందిని సీఎం స్టాలిన్ 'ఎక్స్' వేదికగా అభినందించారు.

ఆయన అవినీతి రూ.50 కోట్లు!

- విశాఖ జీఎస్టీ అధికారి శ్రీనివాసరావుపై చర్యల నివేదికను తొక్కిపెట్టిన వైకాపా ప్రభుత్వం
- ఎన్డీయే ప్రభుత్వ చర్యలపై ఉత్కంఠ

ఈనాడు, అమరావతి: విశాఖలో వాణిజ్య పన్నుల శాఖ ఏపీ వ్యాట్ అప్పీలేట్ ట్రైబ్యునల్ (రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి) ఎన్.శ్రీనివాసరావు అవినీతికి పాల్పడినట్లు నిర్ధారణ అయింది. ఆయన విశాఖలో జాయింట్ కమిషనర్ హోదాలో ఉన్నప్పుడు జీఎస్టీఎన్ అధికారిక వెబ్‌సైట్‌కు సమాంతరంగా అనుమతి లేని ప్రైవేటు వెబ్‌సైట్ నిర్వహించి 2019 సెప్టెంబరు 20 నుంచి 2020 జులై 18వ తేదీల మధ్య అవకతవకలకు పాల్పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. తొలి విచారణలో రూ.96.70 కోట్ల వరకు శ్రీనివాసరావు బృందం అక్రమాలకు పాల్పడ్డారని గుర్తించారు. ఆధారాలు లేకుండా చేయడంతో చివరకు రూ.50 కోట్ల అవినీతిని తేల్చారు. అందిన ఫిర్యాదుల మేరకు విశాఖలోని వాణిజ్య పన్నుల శాఖకు చెందిన వందల దస్త్రాలను (2017-18 నుంచి 2021-22 మధ్య ఉన్నవి) ప్రత్యేక విచారణ కమిటీ పరిశీలించింది. అధికారి అవినీతిపై ఈ ఏడాది మార్చిలోనే వైకాపా ప్రభుత్వానికి నివేదిక అందింది. తదుపరి చర్యలపై అప్పట్లో నిర్లక్ష్యం వహించారు. ప్రభుత్వ చర్యలనుంచి తప్పించుకునేందుకు ఇప్పటికీ శ్రీనివాసరావు బృందం విశ్వప్రయత్నాలు చేస్తోంది. దీంతో అధికారులు సంయమనం పాటిస్తున్నారన్న ఆరోపణలొస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ చర్యలపై ఉత్కంఠ నెలకొంది. విధులనుంచి తొలగించేందుకు అవకాశమున్న ఈ అవినీతి బాగోతంపై ఏసీబీ, విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాల ఉత్తర ప్రత్యుత్తరాలూ కొనసాగాయి. అక్రమాల వ్యవహారంలో 10 నుంచి 15 మంది ఉద్యోగుల భాగస్వామ్యం ఉంది.

అవినీతికి పకడ్బందీ ప్రణాళిక

ప్రభుత్వ అనుమతి లేకుండా రూపొందించిన సొంత వెబ్‌సైట్‌లో డీసీ, ఏసీ, డిప్యూటీ ఏసీ, ఇతర హోదాల్లో ఉన్న అధికారుల పేర్లతో సుమారు 38 కొత్త ఐడీలను సృష్టించారు. వీటి ఆధారంగా 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాల్లో వ్యాపారులకు సెక్షన్ 67 (దుకాణాలు, వ్యాపార ప్రాంగణాల్లో తనిఖీలు, సీజ్ చేయడం, ఇతర కఠిన చర్యలు) సెక్షన్ 71 ప్రకారం (దుకాణాలు, వ్యాపార సంస్థల్లో రికార్డుల పరిశీలన) తనిఖీలను కింది స్థాయి సిబ్బందితో చేయించారు. అనధికార వెబ్‌సైట్‌తోపాటు తనిఖీ అధికారుల జీమెయిల్స్ నుంచి జాయింట్ కమిషనర్ (ఎస్టీ) మెయిల్‌కు వివరాలు వెళ్లేలా ఏర్పాట్లు చేయించారు. రూ.లక్షల్లో ఇచ్చిన పన్ను నోటీసుల్లో మార్పు చేస్తూ రూ.వేలల్లోనే తీసుకున్నారు. అక్రమాలకు పాల్పడిన వ్యాపారుల వద్ద పట్టుకున్న వస్తువులకు తగ్గట్టు డిమాండ్ నోటీసులిచ్చి ఆమ్యామ్యాలు సమర్పించిన వారిని మాత్రం నామమాత్రపు వసూళ్లతో వదిలేశారు. ఈ వ్యవహారంలో అవినీతికి పాల్పడ్డారన్న ఆరోపణలున్నాయి. పన్ను కట్టలేదని ఓ కేసులో 35 కిలోల బంగారాన్ని సీజ్ చేయడంతో పాటు వ్యాపారికి డిమాండ్ నోటీసునిచ్చారు. అనంతరం దశలవారీగా ఈ బంగారం విడుదల కావడంపై వచ్చిన ఆరోపణలు వాణిజ్యశాఖలో చర్చనీయాంశమయ్యాయి.

ఆధారాలు దొరకకుండా..

66 కేసుల్లో డీలర్ల వ్యాపార సంస్థల్లో తనిఖీలు చేసి పన్ను మదింపు వివరాలను నమోదు చేయలేదు. మరో 66 కేసుల్లో జీఎస్టీవోలకు అధికారం లేకున్నా చిన్నవాల్తేరు, గాజువాక సర్కిళ్లకు పంపారు. 82 కేసుల్లో చట్టప్రకారం 73, 74 సెక్షన్ల కింద జరిమానా, వడ్డీలను వసూలు చేయలేదు. తన అక్రమాలకు ఉపయోగపడే సెక్షన్లనే జోడించి కొన్ని వ్యాపార సంస్థల్లో తనిఖీలను చేయించారు.

ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగించేలా చూడండి

ముఖ్యమంత్రికి ముగ్గురు ఐఏఎస్‌ల వినతి

ఈనాడు, అమరావతి: తెలంగాణ క్యాడర్‌కు వెళ్లాల్సిందేనంటూ కేంద్ర సిబ్బంది వ్యవహారాలశాఖ నుంచి ఆదేశాలు అందుకున్న ముగ్గురు ఐఏఎస్ అధికారులు సృజన, హరికిరణ్, శివశంకర్ శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబును సచివాలయంలో కలిశారు. ఈ నెల 16 లోగా తెలంగాణ ప్రభుత్వానికి రిపోర్టు చేయాలని డీఓపీటీ ఆదేశించిన విషయాన్ని ఆయన దృష్టికి తెచ్చారు. సివిల్ సర్వీసెస్‌కు హైదరాబాద్ చిరునామాతో దరఖాస్తు చేయడంతో తమను అప్పట్లో తెలంగాణ క్యాడర్‌కు కేటాయించారని సృజన, శివశంకర్ ముఖ్యమంత్రికి వివరించారు. తాను జనరల్ క్యాటగిరీలో ఎంపికైతే... తనను రిజర్వేషన్ క్యాటగిరీలో చూపించి తెలంగాణకు కేటాయించారని హరికిరణ్ పేర్కొన్నారు. తమను ఆంధ్రప్రదేశ్‌లోనే కొనసాగించేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడతానని ముఖ్యమంత్రి వారికి చెప్పినట్లు తెలిసింది.



విజేతలకు, పరాజితులకు తేడా అదే..

విజేతల లక్షణమేంటంటే తాము ఏ పని తలపెట్టినా కష్టాలు, నష్టాలు, అడ్డంకులు, బాధలు, వైఫల్యాలు, తిరస్కరణలు, అవమానాలు ఇలా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా వెరవక లక్ష్యాన్ని చేరుకునేవరకూ విశ్రమించరు. ఈ క్లిష్ట ప్రయాణంలో ఎక్కడో ఒకచోట ఇబ్బందులను సాకులుగా చూపుతూ ఆగిపోయేవారు పరాజితులుగా మిగిలిపోతారు.

\- మోతీలాల్ ఓస్వాల్, వ్యాపారవేత్త



ఉల్లిపాయల విక్రయాలను పరిశీలిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

ప్రభుత్వ ధరలకే నిత్యావసర సరకుల విక్రయం

పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ(పటమట), న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే రైతుబజార్లలో వంట నూనెలు, ఉల్లి, టమాటాలు విక్రయించాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. శుక్రవారం విజయవాడ పటమట, గురునానక్ కాలనీలోని రైతు బజార్లను ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. నిత్యావసరాల ధరలు పెరగడంతో ప్రజలపై భారం పడకుండా ప్రభుత్వం కొంత ఖర్చు భరించి రాయితీపై వాటిని అందిస్తోందని వెల్లడించారు. ఉల్లి, టమాటాల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పామాయిల్ లీటరు రూ.110కి, సన్‌ఫ్లవర్ ఆయిల్ రూ.124కు విక్రయించాలని, వినియోగదారులకు కనబడేలా బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు.


వాలంటీర్లతో సాక్షి పత్రిక కొనిపించడంపై విచారణ

గృహనిర్మాణ శాఖ మంత్రి పార్థసారథి

ఈనాడు, అమరావతి: వైకాపా హయాంలో నెలకు రూ.200 చొప్పున ప్రభుత్వ ధనాన్ని వాలంటీర్లు, గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది చెల్లించి సాక్షి పత్రికను కొనాలని అనధికారికంగా నిర్దేశించినట్టు సమాచారం ఉందని, దీనిపై విచారణ జరుగుతోందని గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఇప్పటికే సంబంధిత జీఓను రద్దుచేశామని తెలిపారు. కక్షపూరిత ధోరణితో వ్యవహరించి కొన్ని పత్రికలకు ప్రకటనలు ఇవ్వలేదని, మరికొన్ని పత్రికలకు చెల్లింపులు చేయకుండా వారే ప్రకటనలు తీసుకోకుండా వెనక్కి తగ్గేలా చేశారని, దీనిపైనా విచారణ చేయిస్తున్నామని పేర్కొన్నారు. సచివాలయంలోని కొత్త ఛాంబర్‌లోకి ఆయన శుక్రవారం ప్రవేశించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 'త్వరలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కార్యక్రమం ప్రారంభం కానుంది. పేదల ఇళ్ల నిర్మాణానికి యూనిట్ వ్యయాన్ని పెంచేందుకు కేంద్రంతో చర్చిస్తున్నాం. జర్నలిస్టులకు ఇళ్లస్థలాలే కాకుండా వారికి ఎలా మేలుచేయాలనే దానిపై ప్రతిపాదనలు పంపాలని సీఎం సూచించారు' అని తెలిపారు.

ఇంధన పాలసీపై కసరత్తు పూర్తి

- వచ్చే మంత్రివర్గ సమావేశానికి దస్త్రం
- ఒకటే పాలసీ పరిధిలోకి 11 రకాల ప్రాజెక్టులు
- ఇంధన పాలసీ.. లక్ష్యాలపై సీఎం చంద్రబాబు సుదీర్ఘ సమీక్ష



ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా తీసుకురాబోతున్న ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ (ఐసీఈ) పాలసీపై తుది కసరత్తు పూర్తయింది. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు లక్ష్యంగా పాలసీ విధివిధానాలను ప్రభుత్వం రూపొందించింది. ఐదేళ్ల పాటు అమలులో ఉండే పాలసీలో గతంలో ఇస్తున్న రంగాలతో పాటు.. కొత్త సాంకేతికతల ఆధారంగా ఏర్పాటుచేసే ప్రాజెక్టులకూ చెల్లించే ప్రోత్సాహకాలపై స్పష్టత ఇవ్వనుంది. వచ్చే మంత్రిమండలి సమావేశంలో చర్చించి. . పాలసీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. పాలసీలోని కీలకాంశాలు, వాటి అమలు ద్వారా పెట్టుబడుల లక్ష్యం.. ప్రాజెక్టులు ఏర్పాటుచేసే సంస్థలకు చెల్లించే ప్రోత్సాహకాల వల్ల ప్రభుత్వంపై పడే ఆర్థిక భారం తదితర అంశాలపై ఇంధనశాఖ ప్రత్యేక ప్రధానకార్యదర్శి విజయానంద్‌తో సీఎం చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. పాలసీ నిబంధనల్లో ముఖ్యమైన అంశాలపై సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. పాలసీ నిబంధనలపై పరిశ్రమలు, ఆర్థిక, ఇతర శాఖల అధికారుల అభిప్రాయాలను ప్రభుత్వం తీసుకుంది.

కీలక లక్ష్యాలపై ఆరా

విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులతో పాటు.. విడిభాగాల తయారీ ప్రాజెక్టులకూ ప్రోత్సాహకాలు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. పాలసీ వ్యవధిలో ఏర్పాటు చేసే సౌరవిద్యుత్ ఫలకాల తయారీ, బ్యాటరీ స్టోరేజి యూనిట్ల విడిభాగాల తయారీ, పవన విద్యుత్ ప్రాజెక్టుల్లో వినియోగించే విడిభాగాలు తయారుచేసే ప్రాజెక్టులకూ ఇచ్చే రాయితీలపై స్పష్టత ఇవ్వనుంది.

- ఐదేళ్లలో ఫైనాన్షియల్ క్లోజర్ చేసిన ఆర్ఈ (పునరుత్పాదక ఇంధన) ప్రాజెక్టులు, తయారీ రంగంలోని ప్రాజెక్టులకు పాలసీ వర్తిస్తుంది.
- గత పాలసీ నిబంధనల ప్రకారం కేటాయించిన ప్రాజెక్టులు ఇప్పటికీ గ్రౌండింగ్/కమిషనింగ్ కాకున్నా ప్రస్తుత పాలసీ నిబంధనలను వర్తించేలా ఉత్పత్తి సంస్థలు ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉంటుంది.
- విద్యుత్ బ్యాంకింగ్ విధివిధానాలపై స్పష్టత. సోలార్ టైం, పీక్ టైం, నార్మల్ టైం ఆధారంగా బ్యాంకింగ్ చేసిన విద్యుత్ వినియోగించుకోడానికి నిబంధనలు.
- గ్రీన్ ఎనర్జీ రంగంలో వస్తున్న సాంకేతికతపై అవగాహన కల్పించేందుకు వీలుగా 'గ్లోబల్ యూనివర్సిటీ ఫర్ గ్రీన్ ఎనర్జీ అండ్ సర్క్యులర్ ఎకానమీ' పేరిట క్లీన్ ఎనర్జీ నాలెడ్జ్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ (సీఈకేఎస్‌డీసీ) ఏర్పాటు.

కొత్త ఆర్ఈ సాంకేతికతలకూ ప్రాధాన్యం

ప్రస్తుతం ఈవీ పాలసీ, పునరుత్పాదక విద్యుత్ ఎగుమతి విధానం, పంప్డ్ స్టోరేజి ప్రాజెక్టులకు (పీఎస్‌పీ) వేర్వేరు పాలసీలు ఉన్నాయి. వాటిని పక్కనపెట్టి.. విద్యుత్ రంగంలో ఏర్పాటుచేసే ప్రాజెక్టులన్నింటినీ ఒకే పాలసీ పరిధిలోకి ప్రభుత్వం తీసుకురాబోతోంది. జియో థర్మల్, టైడల్, టైడల్ ఎనర్జీ, బయో ఫ్యూయల్, బయో గ్యాస్, ఇథనాల్ బ్లెండింగ్, స్టోరేజి, కార్బన్ క్యాప్చర్ సాంకేతికతల ఆధారంగా ఏర్పాటు చేసే ప్రాజెక్టులకూ ప్రోత్సాహకాలను అందించనుంది. ప్రస్తుతం రాష్ట్రంలో సౌర, పవన, పీఎస్‌పీ, ఈవీ, విద్యుత్ ఎగుమతి పాలసీలే అమల్లో ఉన్నాయి. వాటితో పాటు కొత్త సాంకేతికత ఆధారంగా ఏర్పాటు చేసే ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలను ముందుగా ప్రకటించడం ద్వారా భారీ ఎత్తున పెట్టుబడులు ఆకర్షించాలని లక్ష్యంగా నిర్దేశించింది. చర్చించిన ప్రధానాంశాలు ఇలా..

- సౌరవిద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసే సంస్థలు మెగావాట్‌కు చెల్లించాల్సిన ఛార్జీలు, వాటికి కేటాయించే భూములకు లీజు, గ్రీన్ ఎనర్జీ డెవలప్‌మెంట్ ఛార్జీలు, రియాక్టివ్ పవర్ ఛార్జీల కింద చెల్లించాల్సిన మొత్తం.. ఆ సంస్థకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలు. సోలార్ పార్కులు, డిస్ట్రిబ్యూటెడ్ సోలార్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసే సంస్థలు చెల్లించాల్సిన ఛార్జీలు.. రాష్ట్రంలో ఏర్పాటుచేసే ప్రాజెక్టులకు కేంద్రం నుంచి వచ్చే రాయితీలు. సోలార్ మాడ్యూల్స్, విడిభాగాల ఉత్పత్తి యూనిట్లకు వర్తించే రాయితీలు.. ఇతర ఫీజులు
- పవన విద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసే సంస్థలు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ఛార్జీలు.. వాటికి ప్రభుత్వం నుంచి అందించే ప్రోత్సాహకాలు. గాలిమరల ఉత్పత్తి యూనిట్లకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు
- పవన-సౌర హైబ్రిడ్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసే సంస్థలకు మార్గదర్శకాలు
- మినీ, చిన్న హైడ్రో యూనిట్లకు ప్రభుత్వం ఇచ్చే రాయితీలు
- గ్రీన్ హైడ్రోజన్, వాటి అనుబంధ ఉత్పత్తుల తయారీ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు. ఎలక్ట్రోలైజర్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్లు
- హైడ్రోజన్ వాహనాలు/రీఫ్యూయలింగ్ స్టేషన్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రోత్సాహకాలు (మొదటి 10 యూనిట్లకు క్యాపిటల్ సబ్సిడీ) వర్తింపు
- బయోఫ్యూయల్ ప్రాజెక్టులకు ప్రోత్సాహకాలు
- పంప్డ్ స్టోరేజి పవర్ (పీఎస్‌పీ) ప్రాజెక్టులకు అందించే రాయితీలు
- బ్యాటరీ ఎనర్జీ స్టోరేజి సిస్టం (బీఈఎస్ఎస్).. బ్యాటరీ తయారీ యూనిట్లు
- ఈవీ ఛార్జింగ్ కేంద్రాల ఏర్పాటుకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించే సంస్థలు



బొర్రా గుహల సందర్శనలో విద్యార్థులు

విజన్ 2047.. విజ్ఞానం అనంతం!

- 'ఆంధ్రప్రదేశ్ దర్శిని' యాత్రలో విద్యార్థులు

ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు ప్రతిభా పరీక్ష నిర్వహించి ఎంపికైన 500 మంది విద్యార్థులను 'ఆంధ్రప్రదేశ్ దర్శిని' కార్యక్రమంలో భాగంగా విజ్ఞాన, విహార యాత్రకు తీసుకెళ్లే కార్యక్రమాన్ని కడప జిల్లా విద్యాశాఖ చేపట్టింది. స్వర్ణాంధ్ర విజన్-2047 కార్యక్రమంలో భాగంగా అక్టోబరు 4 నుంచి 11 వరకు విద్యార్థులు అమరావతి, విజయవాడ, పోలవరం, రిషికొండ, అరకు, శ్రీహరికోట, యానాం తదితర ప్రాంతాలను సందర్శించారు. చివరి రోజు శుక్రవారం విజయవాడ, ప్రకాశం బ్యారేజి, దుర్గమ్మ సన్నిధికి వచ్చారు. యాత్రలో అమరావతి, కొండవీటి రాజుల చరిత్ర, పోలవరం డ్యాం ప్రాధాన్యం, బొర్రా గుహల విశిష్టత, వైజాగ్, అరకు ప్రాంతాల గురించి తెలుసుకున్నట్లు విద్యార్థులు తెలిపారు.

– ఈనాడు, అమరావతి

16న మంత్రివర్గ సమావేశం

ఈనాడు, అమరావతి: రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ఈ నెల 16న ఉదయం 11 గంటలకు సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరగనుంది. సమావేశంలో చర్చించి, ఆమోదించాల్సిన అంశాలపై సోమవారం సాయంత్రం 4 గంటల్లోగా ప్రతిపాదనలు పంపాలని వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు. గురువారం ఉదయం జరిగిన మంత్రివర్గ సమావేశాన్ని పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటా మృతికి నివాళులు అర్పించి ముగించారు. ఎజెండాలోని అంశాలపై చర్చించలేదు. ఈ నేపథ్యంలో 16న మళ్లీ మంత్రివర్గం సమావేశమవుతోంది. వైకాపా హయాంలో ప్రవేశపెట్టిన జ్యుడిషియల్ ప్రివ్యూ చట్టం, దానికి అనుబంధంగా వివిధ శాఖలు జారీ చేసిన జీవోల రద్దు, గత ప్రభుత్వంలో ఆన్‌లైన్‌లో ఉంచని జీవోలన్నింటినీ జీవోఐఆర్ వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయడం, స్వర్ణకారుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, చెత్త పన్ను రద్దు చేస్తూ చట్ట సవరణ వంటి అంశాలపై మంత్రివర్గ సమావేశంలో చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

పండుగ స్ఫూర్తితో అభివృద్ధికారక సమాజం కోసం కృషి చేద్దాం

- విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన సీఎం చంద్రబాబు

ఈనాడు, అమరావతి: దుష్ట సంహారం తర్వాత శాంతి, సౌభ్రాతృత్వంతో ప్రజలంతా కలిసిమెలిసి జీవించాలన్నదే దసరా పండుగ సందేశమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో శాంతియుత, అభివృద్ధికారక సమాజం కోసం కృషి చేద్దామని పిలుపునిచ్చారు. దేశ, విదేశాల్లోని తెలుగు ప్రజలకు ఆయన విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు.

రాష్ట్రానికి భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

ఈనాడు, విశాఖపట్నం: బంగాళాఖాతంలో ఆదివారం నాటికి అల్పపీడనం ఏర్పడనుంది. ఇది 14వ తేదీ వరకు నేరుగా వాయుగుండంగా, 15 నాటికి తీవ్ర తుపానుగా మారనుందని భారత వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. 15వ తేదీన తమిళనాడులో తీరం దాటే అవకాశం ఉందని వెల్లడించింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా 14, 15, 16 తేదీల్లో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది.

రూ.90 వద్దు.. రూ.36 ఇస్తే చాలు

- ఇదే ధరకు.. టన్ను ఇసుక కూలీలతో తవ్వించి, లోడ్ చేసేస్తారట
- టెండర్లలో అతి తక్కువ ధరలు కోట్ చేసిన గుత్తేదారులు
- ఇదెలా సాధ్యమంటూ అధికారుల ఆశ్చర్యం

ఈనాడు, అమరావతి: నదిలో కూలీలతో ఇసుక తవ్వించి, దానిని ట్రాక్టర్‌లో లోడ్ చేసి.. సమీపంలోని ఒకటి, రెండు కి.మీ. దూరంలో ఉన్న పాయింట్‌లో అన్‌లోడ్ చేసి, మళ్లీ అక్కడ లారీలో లోడ్ చేసినందుకు. . మెట్రిక్ టన్నుకు కేవలం రూ.36 ఇస్తే చాలంటూ కొందరు గుత్తేదారులు పేర్కొనడంపై గనులశాఖ అధికారులు ఆశ్చర్యపోతున్నారు. వివిధ జిల్లాల్లో ఇసుక తవ్వకాలకు టెండర్లు పిలిస్తే.. తూర్పుగోదావరి జిల్లాలో ఊహించని విధంగా అతి తక్కువ ధరలను గుత్తేదారులు కోట్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 108 రీచ్‌ల్లో మాన్యువల్‌గా(కూలీలతో) ఇసుక తవ్వకాలను ఈ నెల 16 నుంచి ప్రారంభించనున్నారు. ఈ రీచ్‌ల్లో ఇసుక తవ్వకాల కోసం ఆయా జిల్లాల్లోని రీచ్‌ల వారీగా టెండర్ల ప్రక్రియ నిర్వహిస్తున్నారు. సమయం తక్కువగా ఉండటంతో కొన్ని జిల్లాల్లో 3 రోజుల వ్యవధితో, మరికొన్ని జిల్లాల్లో వారం వ్యవధితో టెండర్లు పిలిచారు. తూర్పుగోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, కర్నూలు జిల్లాల టెండర్లు శుక్రవారం తెరిచారు. ఇందులో కొన్ని రీచ్‌ల్లో గుత్తేదారులు కోట్‌చేసిన ధరలు చర్చనీయాంశంగా మారాయి.

కనిష్ఠం రూ.35.99.. గరిష్ఠం రూ.77

- తూర్పుగోదావరి జిల్లాలో మాన్యువల్‌గా ఇసుక తవ్వకాలకు 17 రీచ్‌లను ఎంపిక చేశారు. వీటికి టెండర్ల దాఖలు గడువు గురువారం రాత్రితో ముగిసింది. శుక్రవారం 14 రీచ్‌ల బిడ్లు తెరవగా.. గుత్తేదారులు పోటీపడి తక్కువ ధరలు కోట్ చేశారు.
- ములకల్లంక రీచ్‌లో మెట్రిక్ టన్నుకు రూ.35.99, వేమగిరి రీచ్‌లో రూ.36 చొప్పున కోట్ చేశారు.
- ఇంకా వివిధ రీచ్‌ల్లో టన్నుకు రూ.45, రూ.52, రూ.59, రూ.69 కోట్ చేయగా.. అత్యధికంగా రూ.77 కోట్ చేశారు.
- తూర్పుగోదావరి జిల్లాలో ఇసుక తవ్వి, లోడ్ చేసినందుకు గరిష్ఠంగా టన్నుకు రూ.90 వరకు ఇవ్వాలని జిల్లా స్థాయి ఇసుక కమిటీ ప్రకటించింది. టెండరులో ఇదే ధరను పేర్కొంది. గుత్తేదారులు మాత్రం చాలా తక్కువ మొత్తానికే తవ్వేస్తామని ముందుకొచ్చారు.
- కర్నూలు జిల్లాలో కౌతాళం మండలం మరళి రీచ్‌లో ఇసుక తవ్వకాలకు టన్నుకు రూ.110 వరకు చెల్లిస్తామని అధికారులు ప్రకటించగా.. ఒకే గుత్తేదారు టెండరు వేసి, టన్నుకు రూ.109.50 ధర కోట్ చేశారు.

అక్రమాలు చేసేందుకే తక్కువ ధరలు?

2019-20లో ఏపీ ఖనిజాభివృద్ధి సంస్థ(ఏపీఎండీసీ) ద్వారా నదుల్లో ఇసుక తవ్వకాలు జరిపించినప్పుడు మెట్రిక్ టన్నుకు రూ.90-100 చొప్పున చెల్లించారు. ఇప్పుడు దాదాపు అదే ధరలతో టెండర్లు పిలిచారు. ప్రస్తుతం కూలీలతో ఇసుక తవ్వి, లోడ్ చేయించేందుకు టన్నుకు రూ.120-150 వరకు చెల్లిస్తేగానీ గిట్టుబాటు కాదని ఇసుక వ్యాపారులు చెబుతున్నారు. కానీ తూర్పుగోదావరిలో అతి తక్కువ ధరలు కోట్ చేయడం వెనుక దురుద్దేశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. అధికారులకు మస్కా కొట్టి.. నిత్యం కొన్ని లారీల ఇసుక లోడ్లు దారి మళ్లించి, అక్రమంగా అమ్ముకోవాలనే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. అందువల్లే తక్కువ ధరలు కోట్ చేశారనే వాదన వినిపిస్తోంది.

22 రంగాలపై త్వరలో కొత్త విధానాలు

- 30లోగా సిద్ధం చేయాలని సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశం
- ఇప్పటికే ఇసుక, మద్యం పాలసీలను ప్రకటించిన ప్రభుత్వం



ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలకు సంబంధించిన కొత్త విధానాలను వీలైనంత త్వరగా అందుబాటులోకి తెచ్చేందుకు విస్తృత కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఇసుక, మద్యం విధానాలను ప్రకటించిన ప్రభుత్వం మరో 22 కొత్త పాలసీలను త్వరలో తీసుకురానుంది. ఇంధన రంగానికి సంబంధించిన విధాన రూపకల్పన దాదాపు కొలిక్కి వచ్చింది. ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం దానిపై సమీక్షించారు. దీనిని వచ్చే మంత్రివర్గ సమావేశంలో ఆమోదించే అవకాశం ఉంది. ఇంకా పర్యాటక, పారిశ్రామిక, ఐటీ వంటి రంగాలకు సంబంధించిన కొత్త విధానాలను కూడా ప్రభుత్వం ప్రకటించబోతోంది. వాటిని వెంటనే సిద్ధం చేయాల్సిందిగా వివిధ శాఖల ముఖ్య కార్యదర్శులకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ విధానాలను అక్టోబరు 30లోగా మంత్రివర్గం ముందు ఉంచాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వం కొత్తగా తీసుకురానున్న పాలసీలు ఇవీ..!

1. ఇంధన రంగం 2. ఉన్నత విద్య 3. బ్లూ ఓషన్ ఎకానమీ 4. మారిటైమ్ 5. టెక్స్‌టైల్ 6. ఫార్చ్యూన్ 500 కంపెనీలపై ప్రత్యేక దృష్టి పెడుతూ నూతన పారిశ్రామిక విధానం 7. పారిశ్రామిక పార్కులు 8. ఫుడ్ ప్రాసెసింగ్ 9. ఎంఎస్ఎంఈ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ 10. లాజిస్టిక్స్ 11. సెమికండక్టర్ అండ్ డిస్‌ప్లే ఫ్యాబ్ 12. స్టార్టప్ 13. హార్డ్‌వేర్ అండ్ ఎలక్ట్రానిక్స్ 14. ఐటీ 15. ఆర్ అండ్ డి అండ్ డీప్‌టెక్ 16. పీ4 అండ్ హెచ్ఎన్ఐ 17. రహదారులకు సంబంధించి పీపీపీ విధానం 18. వాటర్ పాలసీ 19. పర్యాటక 20. యువత 21. క్రీడలు 22. ఇ-స్పోర్ట్స్ పాలసీ

ఆర్థికేతర అంశాల అమలుపై ప్రత్యేక దృష్టి

రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిన 49 ఆర్థికేతర అంశాల విషయంలో 100 రోజుల కార్యక్రమంలో భాగంగా అమలు చేయనివాటిపై తక్షణం దృష్టి పెట్టాలని ఆయా శాఖల ముఖ్య కార్యదర్శుల్ని సీఎస్ ఆదేశించారు. వాటిలో మంత్రివర్గం ఆమోదం పొందాల్సిన అంశాలేమైనా ఉంటే... వచ్చే వారంలో జరిగే మంత్రివర్గ సమావేశంలో చర్చించేందుకు ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కేబినెట్ ఆమోదం అవసరంలేనివాటి అమలుకు ఆయా శాఖలు వెంటనే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్వర్ణకారులు, మాజీ సైనికులు, నూర్‌బాషా కార్పొరేషన్ల ఏర్పాటు, వెనుకబడిన తరగతుల రక్షణ చట్టం, క్రిస్టియన్ మిషనరీస్ ప్రాపర్టీస్ డెవలప్‌మెంట్ బోర్డు ఏర్పాటు, వాహనాలపై హరిత పన్ను తగ్గించడం, ఎంఎస్ఎంఈ రంగానికి ప్రోత్సాహకాలు, విశాఖపట్నాన్ని ఆర్థిక రాజధానిగా ప్రకటించడం, వ్యవసాయానికి సోలార్ పంప్‌సెట్‌లు, కాపు భవనాలను పూర్తి చేయడం, భవన నిర్మాణ కార్మికుల బోర్డు పునరుద్ధరణ, డ్రైవర్లకు సాధికార సంస్థ ఏర్పాటు, డ్రగ్స్, గంజాయి నియంత్రణకు కఠిన చర్యలు వంటి అంశాలున్నాయి.

5 నెలల్లో రూ.2,348 కోట్లు ఖర్చుపెట్టగలరా!

- పోలవరం ప్రాజెక్టులో సరికొత్త సవాళ్లు
- డిజైన్ల ఆమోదమూ, నిర్మాణ పనులూ ప్రధానం
- పునరావాస పనుల వేగమూ ముఖ్యమే



ఈనాడు–అమరావతి: పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం డీపీఆర్ ఆమోదించి, ముందస్తు నిధులిచ్చి 2026 మార్చి నెలనాటికి పూర్తి చేయాలని షరతు పెట్టి సవాల్ విసిరింది. అధికారులు దానికి సన్నద్ధం కావాల్సి ఉంది. 5 నెలల్లో రూ. 2,384 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉంది. గతంలో ప్రాజెక్టును పరుగులు పెట్టించిన అనుభవం ఉన్న సీఎం చంద్రబాబు ఇక్కడ కొన్ని అంశాలను సరిదిద్ది వేగం పెంచేలా అడుగులు వేయాల్సి ఉంది. 'డీపీఆర్ ఆమోదించడం లేదు, నిధులు ఇవ్వడం లేదు.. పనులు ఎలా చేయాలంటూ' ఇన్నాళ్లూ జలవనరుల అధికారులు ప్రశ్నిస్తూ వచ్చారు. ఇక వారికి ఆ అవకాశం లేదు.

కేంద్ర ప్రభుత్వం: ఇంతవరకు పోలవరం ప్రాజెక్టుపై రూ. 21,492.45 కోట్లు ఖర్చు చేసింది. తాజా విడుదలతో కలిపి రూ.18,000 కోట్లు నిధులిచ్చింది. ఆ ఖర్చు వల్ల సాధించిన ఆయకట్టూ లేదు. తాగునీటి వసతి లేదు. తాజాగా కేంద్రం ప్రాజెక్టు తొలిదశ ప్రయోజనాలు, ఆయకట్టుకు నీళ్లు పొందేలా లక్ష్యం నిర్దేశించి రూ. 30,926 కోట్లకు డీపీఆర్ ఆమోదించింది. అడ్వాన్సు రూ. 2,384 కోట్లు ఇచ్చింది. 2026 మార్చి నాటికి తొలిదశ పూర్తి చేయాలని ఒకవేళ సాధ్యం కాకపోతే మరో ఏడాది గడువు పెంచుతామని తేల్చి చెప్పింది. ఆ లోపు ప్రాజెక్టు పూర్తి చేయకపోతే ఇక నిధులు ఇవ్వబోమని అల్టిమేటం జారీ చేసింది. చేతిలో నిధులూ ఉన్నాయి. అవి ఖర్చు చేస్తే మళ్లీ వస్తాయనే భరోసా ఉంది. ఇక పని చేయడమే ముఖ్యం.

రాష్ట్ర ప్రభుత్వం: చంద్రబాబు అధికారంలోకి వచ్చిన వెంటనే పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. సాధ్యమైనంత త్వరగా పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో ఆయన హయాంలోనే పనిని విభజించి రెండు మూడు గుత్తేదారు కంపెనీలకు అప్పజెప్పి పరుగులు పెట్టించారు. ఇప్పుడు ప్రధాని మోదీతో మాట్లాడి డీపీఆర్‌కు ఆమోదం సాధించారు. అడ్వాన్సు నిధులూ తెచ్చారు. ఇక సరైన బృందాన్ని నియమించి పనుల్లో వేగం పెంచడమే ప్రధానాంశం.

5 నెలల్లో ఇవన్నీ చేయాల్సిందే

- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో నవంబరు నుంచి మార్చి నెలాఖరు వరకు ప్రధాన డ్యాంలో రూ. 1,183 కోట్ల విలువైన పనులు పూర్తి చేయాల్సి ఉంది.
- కొత్త డయాఫ్రం వాల్ నిర్మాణం ప్రారంభించాలి. నవంబరులో నిర్వహించే వర్క్‌షాప్‌లో డిజైన్ ఖరారవుతుంది. ఒకే సీజన్‌లో అంటే జూన్ నెలాఖరు లోపు ఈ కట్టడం పూర్తి కావాలి. నిర్మాణ కంపెనీ నవంబరు వరకు సమయం పడుతుందనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఒకవేళ ఒక సీజన్‌లో పూర్తి చేయకపోతే వరద ఉన్నా సరే పనులు కొనసాగించేలా ఏర్పాట్లు చేసుకోవాలి.
- భూసేకరణ, పునరావాసం కోసం రూ. 1,165 కోట్లు 5 నెలల్లోనే ఖర్చు చేయాలి. తొలిదశలో మిగిలి ఉన్న నిర్వాసితులకు అవసరమైన కాలనీలు నిర్మించాలి. పునరావాస ప్యాకేజీ ఇవ్వాలి. భూసేకరణకు అవసరమైన అవార్డులు ఆమోదం పొందాలి.

సరైన బృందం ముఖ్యం

సకాలంలో పనులు పూర్తి కావాలంటే సరైన అధికారుల బృందం ముఖ్యం. ప్రస్తుతం ఎస్ఈ పోస్టు, చీఫ్ ఇంజినీరు పోస్టులో ఒకే అధికారి పని చేస్తున్నారు. ఒక పోస్టును తక్షణమే భర్తీ చేయాల్సి ఉంది. ఇటీవల ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లను వేరే చోట్లకు బదిలీ చేశారు. ఆ స్థానాల్లో సమర్థులైన అధికారులను నియమించాలి. రాజకీయాల వల్ల అక్కడి నుంచి సమర్థులను ఇతర చోట్లకు పంపిన ఉదంతాలూ ఉన్నాయి. సివిల్ ఇంజినీరింగ్‌లో మంచి అనుభవం ఉండి, గతంలో పోలవరంలో సేవలు అందించిన వారిని గుర్తించి తీసుకురావాలి. ఏ పోస్టు ఖాళీ లేకుండా చూడాలి. ఈ ప్రాజెక్టులో పని చేసే వారికి ఇతర బాధ్యతలు లేకుండా చూడాలి. పోలవరంలో ముందు నుంచి పని చేస్తూ కేంద్ర జల సంఘం, పోలవరం అథారిటీ, కేంద్ర జల్‌శక్తితో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ ఇటు నిర్మాణ పనులూ, అటు దిల్లీతో అనుసంధాన పనులు సక్రమంగా నిర్వహించిన వారి సేవలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలి. వారికి కీలక బాధ్యతలూ అప్పగించాలి.

రత్నకుమార్‌కు జలవనరులశాఖ ఈఎన్‌సీగా అదనపు బాధ్యతలు

ఈనాడు, అమరావతి: రాష్ట్ర జలవనరులశాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ (పాలన)గా చీఫ్ ఇంజినీర్ టి.వి.ఎన్.ఎ.రత్నకుమార్‌కు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ప్రస్తుతం హైడ్రాలజీ చీఫ్ ఇంజినీర్‌గా ఉన్న ఆయనకు ఈ బాధ్యతలు కూడా ఇచ్చారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఆయన ఈఎన్‌సీగా కొనసాగుతారు.



జీవితంలో ఇవి లేకపోతేనే మంచిది

మనం ఏవైనా పొందినప్పుడే జీవితం సుఖప్రదంగా ఉంటుందనుకోవద్దు. కొన్ని మన జీవితంలో లేకపోతేనే సుఖంగా జీవించగలం. అవేంటంటే.. ఆరోగ్య సమస్యలు, అప్పుల భారం, వివాదాలు, అంతులేని కోరికలు. ఆడంబరాలు, అత్యాశలకు దూరంగా సాధారణ జీవితాన్ని గడిపితే అవి మన దరికి చేరవు.

– మార్క్ మాన్సన్, రచయిత

డ్వాక్రా ఎస్సీ మహిళలకు బొనాంజా

స్వయం ఉపాధికి రూ.50వేల రాయితీతో రుణాలు ● మూడేళ్లలో రూ.500 కోట్లు ఖర్చు చేసేలా ప్రణాళిక

ఈనాడు, అమరావతి: డ్వాక్రా సంఘాల్లో ఎస్సీ మహిళల స్వయం ఉపాధి కల్పనకు రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఉపాధి యూనిట్ ఏర్పాటుకు, ఇప్పటికే ఉన్న యూనిట్ల విస్తరణకు రూ.50వేల రాయితీతో రూ.లక్ష నుంచి రూ.5లక్షల వరకు రుణాలు అందించనుంది. తీసుకున్న రుణంలో రాయితీ పోను మిగతా మొత్తంపై వడ్డీ ఉండదు. రాయితీ రుణాలకు మూడేళ్లలో రూ.500 కోట్లు ఖర్చు చేయనున్నారు. ఇందులో రాయితీ రూ.180 కోట్లు. మిగతా రూ.320 కోట్లు వడ్డీలేని రుణంగా అందిస్తారు. ఇప్పటికే తొలివిడతగా రూ.8కోట్ల రాయితీని ప్రభుత్వం జమచేసింది. నవంబరు నుంచి లబ్ధిదారుల ఎంపిక చేపట్టనున్నారు.

తొలిసారిగా డ్వాక్రా పరిధిలో రాయితీ

ఇప్పటివరకు సెర్ప్ ద్వారా మహిళలకు బ్యాంకు లింకేజి రుణాలు, సున్నావడ్డీ రుణాలు అందిస్తున్నారు. రాయితీ విధానం లేదు. తొలిసారిగా డ్వాక్రా పరిధిలో రాయితీ రుణాలు ఇస్తున్నారు. దీనికి ఎస్సీ కార్పొరేషన్‌కు కేంద్రం ఇచ్చే నిధుల్ని సెర్ప్ పరిధిలోని ఉన్నతి పథకానికి అనుసంధానిస్తున్నారు. ఇప్పటివరకు రాయితీ రుణాలకు అధికారులు బ్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. దీనికి బ్యాంకర్లు ఆసక్తి చూపట్లేదు. ప్రభుత్వం రాయితీ విడుదల చేసినా దానికి తగినట్టు బ్యాంకర్లతో రుణాలు ఇప్పించడం ఎస్సీ కార్పొరేషన్ అధికారులకు తలకు మించిన భారంగా ఉంది. దీంతో కేంద్రప్రభుత్వ నిధుల్ని సెర్ప్‌కు అనుసంధానించి అక్కడి నుంచి రుణాలు మంజూరు చేయించేలా ప్రణాళిక సిద్ధం చేశారు.

మూడు విభాగాల్లో రుణాలు

ఉన్నతి పథకం కింద ఈ ఏడాదికి ఎస్సీలకు రూ.150 కోట్ల రుణాలు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రప్రభుత్వ నిధుల విడుదలతో సంబంధం లేకుండా ఇప్పటికే సెర్ప్ పరిధిలో నిధులు ఉన్నాయి. ఈ పథకం కింద ఎంపిక చేసిన లబ్ధిదారులు క్రమం తప్పకుండా రుణ వాయిదాలు చెల్లిస్తున్నారు. దీంతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా అందే రాయితీని వీరికి వర్తింపచేస్తే ఆదాయాన్ని మరింత పెంచుకునే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది. రాయితీ మొత్తాన్ని మొదట విడుదల చేయకుండా రుణ వాయిదాల్లో చివరలో మినహాయించేలా అధికారులు ఆలోచన చేస్తున్నారు. వ్యాపారం, తయారీ రంగం, చిన్నతరహా కుటీర పరిశ్రమలు, సేవారంగాల్లో ఉన్నవారికి రాయితీ రుణాలు అందించనున్నారు. తీసుకున్న రుణంలో రాయితీ పోను మిగతా మొత్తాన్ని లబ్ధిదారులు 24-60 నెలల్లో వాయిదా పద్ధతిలో చెల్లించాలి.

వైకాపా నేతల అసత్య ప్రచారాలపై లోకేశ్ ఆగ్రహం

ఈనాడు, అమరావతి: వైకాపా అధినేత జగన్ నుంచి ఆ పార్టీ కార్యకర్తల వరకు అందరూ అసత్య ప్రచారమే ఆయుధంగా రాజకీయాలు చేస్తున్నారని విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ మండిపడ్డారు. ఆరోగ్యశ్రీ (ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్టు) కింద అందిస్తున్న చికిత్సల్ని ఎన్డీయే ప్రభుత్వం తగ్గించాలని చూస్తున్నట్టు వైకాపా ఎంపీ గురుమూర్తి ఎక్స్‌లో తప్పుడు పోస్టు చేశారని దుయ్యబట్టారు. ఫేక్‌కి ఫ్యాక్ట్‌కి తేడా తెలియని ఎంపీ గారూ.. మీ హయాంలో పెట్టిన ఆరోగ్యశ్రీ బకాయిల్ని కూడా మేం చెల్లిస్తున్నామంటూ శుక్రవారం ఎక్స్ వేదికగా హితవు పలికారు.

మాజీ ఎంపీ నందిగం సురేష్‌కు అస్వస్థత

- గుంటూరు జీజీహెచ్‌లో పరీక్షలు
- ఎలాంటి ఇబ్బంది లేదని వైద్యుల నివేదిక



వైద్య పరీక్షల అనంతరం మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను జిల్లా జైలుకు తరలిస్తున్న పోలీసులు

గుంటూరు (నగరంపాలెం), న్యూస్‌టుడే: రిమాండ్ ఖైదీ అయిన మాజీ ఎంపీ నందిగం సురేష్ తనకు ఛాతీ నొప్పి, భుజం నొప్పి వస్తోందని చెప్పడంతో జిల్లా జైలు అధికారులు శుక్రవారం ఉదయం 11 గంటల సమయంలో గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు గుండె, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, ఈసీజీ వంటి పరీక్షలు నిర్వహించారు. జీజీహెచ్ సీనియర్ వైద్యుల పర్యవేక్షణలో సుమారు నాలుగు గంటల పాటు ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహించి ఎలాంటి ఇబ్బంది లేదని నివేదిక అందజేశారు. దీంతో మధ్యాహ్నం మూడు గంటల సమయంలో అధికారులు ఆయన్ను తిరిగి జిల్లా జైలుకు తరలించారు.

EENADU Vol: 51, Iss: 63 | Printed and Published by M Nageswara Rao on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Survey No. 239/3, 240/3B & 240/4, Gudavalli Village, Vijayawada Rural Mandal, NTR District - 521 104, Andhra Pradesh. Editor: M Nageswara Rao. Phones: 0866-2494900, 2862111. Regd. No. VJ/013/2024-26. RNI No.32238/1978. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00. | Founder Ramoji Rao



దసరా సూపర్ సేల్
Bank Offers
upto ₹5000* Instant Cash Back
FEDERAL BANK Debit / Credit Card
HDFC BANK Debit / Credit Card
IDFC FIRST Bank Credit Card
YES BANK
HSBC
RBL BANK
Gold Coin FREE
for purchases ₹50000 & above
Assured GIFT
SATHYA
SPREADING HAPPINESS
BAJAJ FINSERV
Scan this QR CODE to check Pre-approved offer
₹10000 Cash Back
2 EMI FREE* 15000 Reward Points
upto ₹15000 IDFC FIRST Bank Cash Back
upto ₹21000 HDB Financial Services Cash Back
upto ₹5000 Cash Back kotak HDFC BANK TVS CREDIT
LG OLED
LG 55" 139 cms OLED ₹184990 46% OFF 3 Years Warranty
SONY BRAVIA 8 OLED
SONY 55" 139 cms OLED ₹299900 71% OFF 3 Years Warranty
SAMSUNG 55" 139 cms QLED ₹95900 76% OFF 3 Years Warranty
QLED Google TV
Haier 65" 164 cms QLED ₹130990 62% OFF 3 Years Warranty
75" 189 cms Smart TV ₹105990 onwards upto 59% OFF 3 Years Warranty
65" 164 cms Smart TV ₹74550 onwards upto 71% OFF 3 Years Warranty
32" 80 cms Smart TV ₹7490 onwards upto 36% OFF
43" 108 cms Smart TV ₹19490 onwards upto 50% OFF
55" 139 cms Smart TV ₹29990 onwards upto 41% OFF
Fixed EMI ₹1999 onwards
1 EMI FREE*
upto ₹26000* Cash Back
SONY SAMSUNG LG Haier Panasonic LLOYD BPL TCL HappyU ONIDA impex
Buy Any Mobile Phone worth ₹10,000 - ₹20,000 & Get Swiss Military Power Bank or Swiss Military Neckband FREE
Buy Any Mobile Phone worth ₹20,001 - ₹30,000 & Get Hapipola Earbuds FREE
Buy Any Mobile Phone worth ₹30,000 & above & Get Calling Smartwatch FREE
Buy 1+1 Combo Calling Smartwatch & Get ₹12000 worth ₹1999 only
iPhone16 (128) EMI ₹3329 EMI Per Day ₹107
CASH BACK ₹5000 EXCHANGE BONUS ₹6000 TRADE IN VALUE ₹30000
Flat 30%* off on Protect+ with AppleCare Service
iPhone16 Plus (128) EMI ₹3746 EMI Per Day ₹121
CASH BACK ₹5000 EXCHANGE BONUS ₹6000 TRADE IN VALUE ₹30000
Flat 30%* off on Protect+ with AppleCare Service
SAMSUNG Galaxy S24 5G (8+256 GB)
19% OFF
EMI ₹2708 0 Down Payment
₹12000 Cash Back
Per Day EMI ₹90
oppo F27 Pro Plus 5G (8+128 GB)
EMI ₹1749
Cash Back ₹2099
Per Day EMI ₹58
Authorised Reseller SAMSUNG vivo oppo xiaomi realme
1.5 Ton 3 Star Inverter AC ₹28990 onwards
1.5 Ton 5 Star Inverter AC ₹36990 onwards
EMI ₹1999 onwards
upto ₹4000 Cash Back
VOLTAS LG BLUE STAR DAIKIN Haier Carrier GENERAL SAMSUNG Godrej Panasonic HITACHI LLOYD IFB ONIDA
Side by Side Dios Fridge ₹45990 onwards upto 45% OFF EMI ₹2999 onwards
Double Door Fridge ₹19990 onwards upto 47% OFF
Single Door Fridge ₹8990 onwards upto 44% OFF
LG SAMSUNG Haier Whirlpool Godrej IFB BOSCH VOLTAS beko BPL
Chimney ₹16470 onwards upto 39% OFF
Water Heater ₹2999 onwards EMI ₹2749 onwards
Convention Oven ₹6990 onwards upto 48% OFF
Top Load Washing Machine ₹12990 onwards upto 58% OFF EMI ₹2999 onwards
Front Load Washing Machine ₹19990 onwards upto 53% OFF EMI ₹1499 onwards 1 EMI FREE
LG SAMSUNG Haier Whirlpool Godrej IFB BOSCH VOLTAS beko BPL
Mixer Grinder ₹2050 onwards upto 38% OFF
2 Burner LPG Stove ₹2050 onwards upto 27% OFF
2 Burner LPG Stove ₹4185 onwards upto 35% OFF
Morphy Richards 5 LTR AIR FRYER ₹11199 ₹5490 only
*Select models only. Conditions apply
Scan to find our Showroom Locations
Scan to know Prices, Offer details & to Shop Online www.sathya.store
Whatsapp: 99166 98985 or Call: 88805 98985
For corporate bookings or bulk orders mail us: corporatesales@sathya.email
Naidupeta 8754469985 | Sulurpeta 91501 75985 | Chittoor 9003179985 | Tirupathi 7845229985 | Tirupathi Air Byepass Road 78453 63985 | Venkatagiri 7338740985 | Pileru 78453 45985 | Tadipatri 95001 21985 | Chilkulurpeta 73583 80985 | Palamnar 73387 96985 | Bapatla 9043916985 | Koduru 9789778985 | Tenali 9866865813 | Nellore 9043976985 | Rajampeta 98402 66985 | Vijayawada 73860 34465 | 81060 84659 | Guntur 9092038985 | 92878 79985 | Ongole 97439 00659 | Nandyala 98408 57985 | Kurnool 99403 54985 | 9092608985 | Machilipatnam 90259 15985 | Badvel 9087774985 | Narasaraopet 90879 65985 | Srikalahasti 9952352985 | Ananthapur 9789959985 | Puttur 89255 93985 | Punganur 98403 78985 | Kadapa 97897 78985 | Rayachoti 9092444985 | Tadepalli 90921 44985 | Kakkinada 78455 93985 | Adoni 63038 15540 | Eluru 89255 70985 | Bhimavaram 78455 71985
Now 37 Showrooms



కలల కల్యాణ రాగానికి..
కరిగిపోని కమనీయ అనురాగానికి..
రెండు మనసుల్ని, నిండు జీవితాల్ని కలిపి, మల్లెల మాలలు
అల్లె మనోహరమైన అధ్యాయం, వివాహం!
అపురూపమైన కల్యాణ ఘట్టానికి మీ కలల తొలి మెట్టు ఈనాడు పెళ్ళి పందిరి!!
దశాబ్దాలుగా లక్షలాది తెలుగు లోగిళ్ళలో మంగళవాద్యాలు పలికించిన
ఈనాడు పెళ్ళి పందిరి ఇప్పుడు ఆన్‌లైన్‌లో సరికొత్తగా
www.eenadupellipandiri.net
✆ 800 800 1686, 800 800 2165
ఈనాడు పెళ్లిపందిరి.నెట్
శీఘ్రమేవ కల్యాణ ప్రాప్తిరస్తు



విజయ దశమి శుభాకాంక్షలతో
25వ వార్షికోత్సవం మరియు దసరా సంబరాలు
Cell Point
25th Anniversary Celebrations
MOBILES & ELECTRONICS
₹10,000 DIRECT DISCOUNT
₹12,500 INSTANT CASHBACK
60% OFF ON ACCESSORIES
10% DISCOUNT
WIN ₹10 LAKHS
Pay Zero! Worry Zero!
ANY EMI CARD ACCEPTED
vivo V40 Series
10% DISCOUNT
LUCKY DRAW
Buy any vivo phone to get Amazing Gifts
Redmi Note 13 Pro+
realme C67 5G
₹1500 Flat Discount
iPhone 16 series
PRO
₹108 EMI PER DAY
₹5,000 INSTANT CASHBACK
₹6,000 EXCHANGE BONUS
ZERO DOWN PAYMENT
24 MONTHS NO COST EMI
SAMSUNG S24 Series
₹94 EMI PER DAY
₹12,000 INSTANT CASHBACK
₹12,000 UPGRADE OFFER
ZERO DOWN PAYMENT
24 MONTHS NO COST EMI
ATTRACTIVE OFFERS ON
ELECTRONICS
BUY NOW PAY LATER
xiaomi X Pro QLED TV
Starting at ₹29,999 ₹34,999
Xiaomi Smart TV A 32
₹14,999 OFFER PRICE ₹10,849
LG
SAMSUNG
SONY
acer Google TV
OFFER PRICE ₹9,999 EMI ₹999
OFFER PRICE ₹22,999 EMI ₹1642
SMART INVERTER
UP TO ₹20,000 CASHBACK
Whirlpool
SAMSUNG
Haier
LG
LLOYD
Triple Dhamaka Offer worth ₹9,999 get ₹1,999
విజయవాడ ● M.G. రోడ్ 8664050450 ● BSNL ఎదురుగా, బందర్ రోడ్ 0866 6629888
● మ్యూజియం రోడ్, ఏలూరు రోడ్ 0866 6647789 ● మసీదు వీధి, ఏలూరు రోడ్ 0866 6672888
● యూనియన్ బ్యాంకు ఎదురుగా, హైస్కూల్ రోడ్డు దగ్గర 81250 52079
హనుమాన్ జంక్షన్ ● పోలీస్ అవుట్‌పోస్ట్ ప్రక్కన, విజయవాడ రోడ్డు 0865 6242635
*T&C Apply



ఆసియాలోనే భారీ
ఫర్నిచర్ అమ్మకం
63% వరకు తగ్గింపు
త్వరపడండి! చివరి 2 రోజులు!
ఉచితం
హోండా యాక్టివా 6G
₹99,999 ఫర్నిచర్ కొనుగోలుపై
ఈరోజు మాత్రమే! CC Discount ₹7,000 Effective Price ₹92,999
త్వరపడండి! చివరిగా కొన్ని బైకులే మిగిలినవి!!
ఈ దశాబ్దపు డీల్
ప్రీమియం క్వాలిటీ బెడ్‌రూమ్ సెట్: డబుల్ బెడ్ + బెడ్ సైడ్ టేబుల్ + 6 డోర్ వార్డ్ రోబ్ + డ్రెస్సింగ్ టేబుల్ + స్టూల్
MRP ₹82,999 Sale ₹39,999 PER DAY EMI ₹43
సఫారి సోఫా సెట్: 3+2 దివాన్
MRP ₹51,999 Sale ₹23,222 PER DAY EMI ₹25
రిక్లైనర్ సోఫా సెట్: 3 రిక్లైనర్స్‌తో 3 సీటర్ + 2 రిక్లైనర్స్‌తో 2 సీటర్
MRP ₹1,61,999 Sale ₹69,999 PER DAY EMI ₹75
టేక్ ఉడ్ సోఫా సెట్: 3+1+1
MRP ₹47,499 Sale ₹20,999 PER DAY EMI ₹23
ప్రీమియం క్వాలిటీ ఉడెన్ డైనింగ్ టేబుల్‌తో 6 కుర్చీలు
MRP ₹42,999 Sale ₹24,999 PER DAY EMI ₹27
రాకీ సోఫా 3+2+1
MRP ₹51,499 Sale ₹23,999 PER DAY EMI ₹26
ఎల్ టైప్/ కార్నర్ సోఫా సెట్ (7 సీటర్)
MRP ₹48,499 Sale ₹21,999 PER DAY EMI ₹24
హైడ్రాలిక్ బెడ్
MRP ₹47,499 Sale ₹21,999 PER DAY EMI ₹24
ఉచితం రూ.9,000 విలువ గల పరుపు
వెరోనా: ఆర్ట్ లెదర్ రిక్లైనర్ సోఫాసెట్: 3+1 రిక్లైనర్
ఉచితం రూ.15,000 విలువగల సెంటర్ టేబుల్ + వాల్ యూనిట్
MRP ₹91,499 Sale ₹39,999 PER DAY EMI ₹43
ఆల్ మోటరైజ్: 2 ఎలక్ట్రిక్ రిక్లైనర్స్‌తో 3 సీటర్ + 2 ఎలక్ట్రిక్ రిక్లైనర్స్‌తో 2 సీటర్ + ఎలక్ట్రిక్ రిక్లైనర్‌తో 1 సీటర్
MRP ₹2,91,499 Sale ₹99,999 PER DAY EMI ₹108 CC Discount up to ₹7,000 Effective Price ₹92,999
హేజ: టేక్‌ఉడ్ క్వీన్ సైజ్ బెడ్
MRP ₹45,999 Sale ₹19,999 PER DAY EMI ₹21
ఉచితం రూ.15,000 విలువ గల పరుపు
మార్బుల్ డైనింగ్ టేబుల్ 6 సీటర్
MRP ₹62,999 Sale ₹29,999 PER DAY EMI ₹32
బ్రెజిల్: సోఫా సెట్ 3+2 + సెంటర్ టేబుల్
ఉచితం రూ.7,000 విలువ గల సెంటర్ టేబుల్
MRP ₹39,499 Sale ₹17,999 PER DAY EMI ₹19
యాంటియోచ్: సాలిడ్ ఉడెన్ డైనింగ్ టేబుల్ 6 సీటర్ (4 కుర్చీలు+1 బెంచ్)
MRP ₹42,999 Sale ₹24,999 PER DAY EMI ₹27
An ISO-9001:2015 Certified Company
BANTIA Furnitures
Scan to know more!
Affordable Lifestyles Since 1955
న్యూబ్రిడ్జి, బెంజ్ సర్కిల్, విజయవాడ
ఎ.ఎస్.రావు నగర్ ● అత్తాపూర్ ● బోడుప్పల్ ● చందానగర్ ● దిల్‌సుఖ్‌నగర్ ● హైటెక్ సిటీ ● కర్మన్‌ఘాట్ ● కొంపల్లి ● కూకట్‌పల్లి ● నాగోల్ ● సికింద్రాబాద్ ● వరంగల్ ● విజయవాడ ● www.bantia.in ✆ 79950 00930, 040-27841562 79933 33351

ఆరంభమే ఆరోగ్యానికి కీలకం!

మంచి బ్యాక్టీరియాతో సాఫీగా పిల్లల జీవనం

- ఇవి శిశువులకు దక్కడంలో తల్లిదే ప్రధాన పాత్ర
- యూకేలో నవజాత శిశువుల జీర్ణకోశంపై అధ్యయనం
- సహజ ప్రసవాలతో పూర్తి ప్రయోజనం
- సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ రాకేశ్ కలపాల వెల్లడి

ఈనాడు – హైదరాబాద్



మహిళ గర్భం దాల్చినప్పటి నుంచి బిడ్డకు జన్మనివ్వడం వరకు, ప్రసవం తర్వాత మూడు నెలల దాకా... ఆమె తీసుకునే ఆహారం, నివసించే ప్రదేశం, కొనసాగించే అలవాట్లపై మన వద్ద అనాది నుంచి కొన్ని నిర్దిష్ట పద్ధతులను అనుసరిస్తారు. వాటిని తూచా తప్పకుండా అనురించడం తల్లీబిడ్డల ఆరోగ్యానికి ఎంత మేలు చేస్తాయో.. ఇటీవల యూకేలో జరిగిన ఒక అధ్యయనం స్పష్టం చేసింది. నవజాత శిశువులకు తల్లి నుంచి సంక్రమించే, వారిలో తొలి మూడు నెలల్లో అభివృద్ధి చెందే మంచి బ్యాక్టీరియానే పిల్లల జీవన ఆరోగ్య గమనాన్ని నిర్దేశిస్తుందని ఆ పరిశోధన వెల్లడించింది. శిశువుల జీర్ణకోశంలోని మూడు కీలక బ్యాక్టీరియాలు.. వారికి వచ్చే వ్యాధులకు మెరుగైన చికిత్స విధానాలు కనుగొనడంలో మార్గం చూపుతున్నాయంది. ఈ నేపథ్యంలో పిల్లలు ఆరోగ్యంగా ఎదగడంలో కీలక భూమిక పోషించే గుడ్ బ్యాక్టీరియా వారికి సంక్రమించడానికి... గర్భిణిగా, బాలింతగా తల్లి తీసుకునే ఆహారం, తల్లిపాలు, ఆమె అలవాట్లు, వేసుకునే మందుల పాత్ర తదితర అంశాలపై సీనియర్ కన్సల్టెంట్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ రాకేశ్ కలపాల 'ఈనాడు'తో మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే...

నవజాత శిశువుల్లో బ్యాక్టీరియాపై పరిశోధనలు ఎందుకు?

మంచి బ్యాక్టీరియా జీవితాంతం మన ఆరోగ్యాన్ని నిర్దేశిస్తుంది. వ్యాధులను నిరోధిస్తుంది. అందుకే బ్యాక్టీరియాల స్థితిగతులపై ఎల్లప్పుడూ పరిశోధన జరగాలి. వాటితో శిశువులకు ప్రత్యేక చికిత్సా విధానాలను రూపొందించొచ్చు. ఈ క్రమంలో యూకేలో జరిగిన అధ్యయనంలో... అక్కడి నవజాత శిశువుల్లో మూడు కీలక బ్యాక్టీరియాలను గుర్తించారు. మన పిల్లల జీర్ణకోశం/పొట్ట(గట్)లోని బ్యాక్టీరియా ప్రొఫైల్... పాశ్చాత్య దేశాల వారితో పోలిస్తే భిన్నంగా ఉంటుంది. ఎందుకంటే మన ఆహార అలవాట్లు ప్రాంతాల వారీగా మారుతూ ఉంటాయి. ఇప్పటివరకు మన శిశువుల్లో గట్ బ్యాక్టీరియాకు సంబంధించి నిర్ధారిత సమాచారం లేదు. మనం బయోబ్యాంక్ ప్రొఫైల్ సృష్టించుకుంటే ఎన్నో ప్రయోజనాలు ఉంటాయి. పిల్లలకు తరచూ వచ్చే ఎలర్జీలు, ఇన్‌ఫెక్షన్ల సమస్యను అధిగమించవచ్చు. వారి రోగ నిరోధకశక్తిని పెంపొందించవచ్చు. మంచి బ్యాక్టీరియా లోపం ఉంటే మందులు, పోషకాల రూపంలోనూ ఇవ్వొచ్చు. మనవద్ద ఈ పరిశోధనలకు సంబంధించి ఇంకా డేటా సేకరణ, విశ్లేషణ దశలోనే ఉంది.

యూకేలో జీనోమ్ సీక్వెన్స్‌ల విశ్లేషణ

యూకేలో యూసీఎల్ వెల్‌కం శాంగర్ ఇన్‌స్టిట్యూట్, బర్మింగ్‌హామ్ యూనివర్సిటీల సంయుక్త పరిశోధనలో ఆసక్తికర అంశాలు వెలుగు చూసినట్లు నేచర్ మైక్రోబయాలజీ ప్రత్యేక పరిశోధన పత్రాన్ని ప్రచురించింది. 1,288 ఆరోగ్యవంతమైన నెలలోపు శిశువుల నమూనాలను జీనోమ్ సీక్వెన్సులను విశ్లేషించగా ఆసక్తికర అంశాలు వెలుగు చూసినట్లు పేర్కొంది.

■ నవజాత శిశువులంతా బి.లాంగమ్, బి.బ్రీవ్, ఇ.ఫెకాలిస్ అనే మూడు రకాల బ్యాక్టీరియాలతో జన్మిస్తారు. వీటిలో బి.లాంగమ్, బి.బ్రీవ్‌లు ఇతర ప్రయోజనకర సూక్ష్మజీవుల స్థిరమైన సమీకరణను ప్రోత్సహిస్తూ ప్రయోజనకరంగా ఉంటాయి. బి.బ్రీవ్ తల్లిపాలలోని పోషకాలను పూర్తిగా ఉపయోగించుకోవడానికి దోహదపడుతుంది. శిశువులో మైక్రోబియమ్ వృద్ధి చెందడానికి తోడ్పడుతుంది. ఈ బాక్టీరియా వ్యాధికారకాలు శిశువుల జీర్ణకోశంలో చేరకుండా నిరోధిస్తుంది. ఇది సహజ ప్రోబయాటిక్‌గా వ్యవహరిస్తుంది. మూడో బాక్టీరియా ఇ.ఫెకాలిస్... యాంటీబయాటిక్-నిరోధక బ్యాక్టీరియాకు నష్టం కలిగిస్తుంది.

■ ఈ మూడు బ్యాక్టీరియాలతో ప్రతిశిశువుకు ప్రత్యేకమైన చికిత్స విధానం రూపొందించేందుకు అవకాశం దక్కింది. తదుపరి విస్తృత పరిశోధనల ద్వారా ఈ బ్యాక్టీరియాలు ఆరోగ్యం, వ్యాధులను ఎలా ప్రభావితం చేస్తుందో గుర్తించాల్సి ఉంది.

గట్ బ్యాక్టీరియా కాలక్రమంలో మార్పులకు గురవుతుందా?

జీర్ణకోశంలో ఉండే బ్యాక్టీరియాను గట్ మైక్రోబియమ్ అంటారు. ఇది మిలియన్ల కొద్దీ ఉండే సూక్ష్మజీవుల సంక్లిష్ట పర్యావరణ వ్యవస్థ. బిడ్డకు పుట్టుకతో, పుట్టిన మొదటి మూడు నెలల్లో వచ్చే ఈ బ్యాక్టీరియానే ఆరోగ్యానికి అత్యంత ప్రధానమైనవి. ఇది మూడు వారాల నుంచి నుంచి 14 వారాల్లో మార్పులకు గురవుతుంది. అనంతరం 15 నుంచి 30 వారాల తర్వాత స్థిరపడుతుంది. ఆరు నెలల తర్వాత స్థిరంగా ఉండిపోతుంది. అంటే... గట్ మైక్రోబియమ్ ఆరు నెలల్లోనే నిర్ధారణ అయిపోతుంది.

పిల్లల బ్యాక్టీరియాలో తల్లుల పాత్ర ఏమిటి?

శిశువులకు ఉత్తమ బ్యాక్టీరియా లభించడమనేది తల్లుల చేతుల్లోనే ఉంటుంది. అందుకే గర్భిణిగా ఉన్నప్పటి నుంచి ప్రసవం, ఆ తర్వాత కూడా వారు అప్రమత్తంగా ఉండాలి. గర్భం దాల్చినప్పటి నుంచి తీసుకునే ఆహారం, ఆమె అలవాట్లు గట్ బ్యాక్టీరియాను ప్రభావితం చేస్తాయి. ఎల్లప్పుడూ పోషకాహారానికి ప్రాధాన్యమివ్వాలి. పెరుగు, ఆకుకూరలు లాంటి బ్యాక్టీరియా రిచ్‌ఫుడ్ తింటే బిడ్డకు అమిత ప్రయోజనం కలుగుతుంది. గర్భంతో ఉన్నప్పుడు వచ్చే ఇన్‌ఫెక్షన్లకు ఎక్కువ మంది యాంటీబయాటిక్స్ వాడుతుంటారు. వాటితో పిల్లల గట్ దెబ్బతింటుంది. వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండాలి. గర్భిణులు పొగతాగొద్దు. సిగరెట్లు తాగే వారి వద్ద కూర్చోవడమూ ప్రమాదకరమే. గర్భిణిగా ఉన్నప్పుడు అధిక ఒత్తిడిని ఎదుర్కోవడమూ మంచి బ్యాక్టీరియాకు నష్టం కలిగిస్తుంది.

సహజ ప్రసవం, సిజేరియన్‌ల ప్రభావమెంత...?


తల్లి నుంచి బిడ్డకు ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా రావాలంటే వీలైనంత వరకు సహజ ప్రసవానికి ప్రాధాన్యం ఇవ్వాలి. సిజేరియన్ చేస్తే శిశువుకు మంచి బ్యాక్టీరియా పూర్తిగా అందకపోవచ్చు. సిజేరియన్ చేసినప్పుడు యాంటీబయాటిక్స్ వాడతారు. వీటి ప్రభావం కూడా ఉంటుంది. తల్లి మైక్రోబియమ్‌లో సరిపడా ఐజీఏ లెవల్స్ ఉంటే పుట్టే పిల్లల వ్యాధి నిరోధక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపుతాయి. అప్పుడు పిల్లలు ఇన్‌ఫెక్షన్లను సమర్థంగా ఎదుర్కొంటారు. సహజ ప్రసవంతో ఇతర ప్రయోజనాలూ ఉన్నాయి. సహజ ప్రసవంతో జన్మించిన పిల్లలతో పోలిస్తే... సిజేరియన్‌తో పుట్టిన పిల్లల్లో 64% మంది ఊబకాయానికి గురయ్యే అవకాశముందని, వారికి ఎలర్జీ, ఆస్తమా వంటివి సమస్యలూ ఎక్కువగా రావచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. సహజ ప్రసవంతో జన్మించిన వారిలో పెద్ద వయసులో గ్లూకోజ్ శోషణం మెరుగ్గా ఉంటుంది. డయాబెటీస్‌కు అవకాశాలు తక్కువగా ఉంటాయి.

తల్లిపాల పాత్ర ఏమిటి?

శిశువుల్లో మంచి బ్యాక్టీరియా అభివృద్ధిలో తల్లిపాల పాత్ర అత్యంత కీలకం. బిడ్డకు సాధారణంగా ఆరు నెలల నుంచి ఏడాదిదాకా తల్లిపాలను ఇస్తారు. తల్లిపాల మైక్రోబియమ్‌లో ఉండే మంచి బ్యాక్టీరియాతో పిల్లల్లో రోగనిరోధక శక్తి బలంగా తయారవుతుంది. ఇన్‌ఫెక్షన్లపై పోరాడే సామర్థ్యం పెరుగుతుంది. అందుకే వీలైనంత ఎక్కువ కాలం తల్లిపాలను ఇవ్వగలిగితే బిడ్డకు మంచిది.

పుట్టిన తర్వాత ఎలా స్నానం చేయించాలి?

నవజాత శిశువుల చర్మంలోనూ గుడ్ బ్యాక్టీరియా ఉంటుంది. అందుకే శిశువులను బాగా రుద్దుతూ, ఎక్కువసార్లు స్నానం చేయించడం కూడా మంచిది కాదు. మొదటి మూడు నెలలు ఎక్కువ రుద్దకుండా స్నానం చేయించాలి.



సావారిగూడెం సెంటు స్థలాల లేఅవుట్

నాటి నిర్లక్ష్యం.. నేడు చిట్టడవై!

వైకాపా పాలనలో పేదలకు కేటాయించిన సెంటు స్థలాల దుస్థితి ఇది. కృష్ణా జిల్లా గన్నవరం మండలం సావారిగూడెంలో రైల్వే ట్రాక్ పక్కన 17 ఎకరాల్లో 2 లే అవుట్లు వేశారు. 578 మంది విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ లబ్ధిదారులకు స్థలాల పట్టాలిచ్చారు. ఒక లేఅవుట్లో అక్కడక్కడ ఇళ్లు కట్టినా.. ఇంకో దాంట్లో ఒక్క నిర్మాణమూ చేపట్టలేదు. అప్పటి పాలకులూ నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇప్పుడా ప్రాంతం పిచ్చి మొక్కలు, కంప చెట్లతో చిట్టడవిని తలపిస్తోంది. వేసిన కరెంటు స్తంభాలు కొన్ని విరిగిపడిపోయాయి. లేఅవుట్ ఊరికి దూరంగా ఉండడంతో అక్కడ నివాసాల ఏర్పాటుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. – ఈనాడు, కృష్ణా



తిరుమలలో కుటుంబ సభ్యులతో ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి

శ్రీవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

తిరుమల, న్యూస్‌టుడే: హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో ఆలయం వద్దకు చేరుకున్న న్యాయమూర్తికి తితిదే అధికారులు స్వాగతం పలికి మూలమూర్తి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు ఆశీర్వచనం, తితిదే అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం న్యాయమూర్తి కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారి రథోత్సవంలో పాల్గొని శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారిని దర్శించుకున్నారు.

మానవ హక్కులకు మరణ శాసనం

- వైకాపా నిర్వాకంతో పది వేల కేసులు పెండింగ్
- హెచ్ఆర్సీ ఛైర్మన్ లేక విచారణలో తీవ్ర జాప్యం

ఈనాడు, కర్నూలు: రాష్ట్రంలో మానవ హక్కులకు వైకాపా ప్రభుత్వం మరణ శాసనం రాసింది. కమిషన్ ఛైర్మన్, ఇద్దరు సభ్యుల పదవీ కాలం ఈ ఏడాది మార్చిలో ముగిసింది. వారి స్థానంలో కొత్తవారిని నియమించేందుకు అనుసరించాల్సిన భర్తీ ప్రక్రియ చేపట్టకుండా కాలయాపన చేసింది. హెచ్ఆర్సీ ఛైర్మన్, సభ్యుల పదవులు ఖాళీ అయితే 90 రోజుల వ్యవధిలో భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం పట్టించుకోలేదు. సార్వత్రిక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన రోజే ఛైర్మన్, సభ్యుల నియామకాలకు ప్రకటన ఇచ్చినప్పటికీ నియామక ప్రక్రియ పూర్తి చేయలేదు. తమ హక్కులకు భంగం కలుగుతోందంటూ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి హెచ్ఆర్సీకి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నా ఆ కార్యాలయంలో పట్టించుకునేవారే కరవయ్యారు. ఛైర్మన్, సభ్యుల పదవీ విరమణ అనంతరం గత ఆరు నెలల కాలంలో సుమారు 1200 కేసులు హెచ్ఆర్సీలో నమోదైనా వాటిని విచారణ చేసేవారే కరవయ్యారు.

కేసుల బదిలీ ఎప్పుడో..: వైకాపా ప్రభుత్వం సుమారు పది వేల కేసుల విచారణలను గాలికొదిలేసింది. రాష్ట్ర విభజనకు ముందు ఉమ్మడి హెచ్ఆర్సీలో ఏపీకి చెందిన వేల మంది ఫిర్యాదులు చేశారు. అలాంటి కేసులన్నీ ఏపీ హెచ్ఆర్సీకి అప్పగించాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ఉమ్మడి కమిషన్‌లోని ఉద్యోగులు, రికార్డులు, కేసులు, ఆస్తుల విభజన ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉండగా గత ప్రభుత్వం ఆ బాధ్యతను పూర్తిగా విస్మరించింది. ఐదేళ్ల వైకాపా పాలనలో కమిషన్ రాష్ట్ర కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటుచేసినా దానికి అవసరమైన ఉద్యోగులు, కేసులను తెలంగాణ నుంచి సాధించలేకపోయింది. ఫలితంగా తెలంగాణ హెచ్ఆర్సీలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన సుమారు 10 వేల కేసులు గత ఐదేళ్లుగా ఎలాంటి విచారణకు నోచుకోకుండా పెండింగులో ఉండిపోయాయి. హైదరాబాద్‌లో ఉన్న ఉమ్మడి మానవహక్కుల కమిషన్ నుంచి సుమారు 47 మంది ఉద్యోగులను ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించాలి. రాష్ట్రానికి కేటాయించాల్సిన ఉద్యోగులకు సంబంధించిన జీతాలను ఏపీ ప్రభుత్వమే భరిస్తోంది. ఉద్యోగుల విభజన ప్రక్రియను పూర్తిచేసి ఉద్యోగులను ఏపీకి రప్పించి వారి సేవలను వినియోగించుకోవడంలో గత వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. ఈ నేపథ్యంలో ప్రస్తుత ప్రభుత్వమైనా దీనిపై దృష్టి సారించాల్సి ఉంది.

వసుంధర

vasundhara@eenadu.in



కుంకుమ దిద్ది... మిఠాయిలు పంచి!

దేవీ నవరాత్రుల్లో చివరి రోజున బెంగాల్‌లో 'సింధూర్ ఖేలా' వేడుక జరుపుకొంటారు. ఆ రోజు పెళ్లైన ఆడవారంతా ఎరుపురంగు అంచుతో ఉన్న తెల్లని చీరలు ధరిస్తారు. ఒకరికొకరు నుదుట కుంకుమ దిద్దుకుంటూ... భర్త, పిల్లలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించుకుంటారు. మిఠాయిలు పంచుకుంటారు. దశమి రోజున ఈ కార్యక్రమం లేకుండా అక్కడ దుర్గాపూజ పూర్తవదట. స్త్రీత్వం, ప్రేమలకు ప్రతీకగా ఈ వేడుకను భావిస్తారు వాళ్లు.

దీని వెనక...

దుర్గామాత ఏటా తన అత్తింటి నుంచి పుట్టింటికి పిల్లలతో కలిసి వస్తుందని భక్తుల నమ్మకం. పెళ్లైన అమ్మాయి తన పుట్టింటికి వచ్చిన సందర్భంగా... అమ్మవారినీ అలానే భావించి నైవేద్యాలు సమర్పిస్తారు. సంతోషంతో నాట్యం చేస్తూ సంబరంగా జరుపుకొంటారు. తొమ్మిది రోజుల తరవాత ఆమె తిరిగి అత్తింటికి వెళ్లేటప్పుడు మిఠాయిలు పంచుకుంటూ, కుంకుమ పెట్టి సాగనంపుతారట. ఈ సంప్రదాయం నాలుగు వందల ఏళ్ల నుంచీ బెంగాలీలు పాటిస్తున్నారు. ఒకరకంగా మహిళలంతా ఒకరికొకరు స్నేహపూర్వకంగా, సంతోషంగా ఉండాలన్నది దీని వెనుక ఆంతర్యమంటారు.

ఓ పురాణ కథనం ప్రకారం జగన్మాత రాక్షసులను సంహరించటానికి తొమ్మిది రోజుల పాటు యుద్ధం చేసింది. ఆ సమరంలో మూడు రోజుల చొప్పున మహాకాళి అంటే దుర్గాదేవిగా... మహాలక్ష్మిగా... మహాసరస్వతిగా ఆవిర్భవించి, రాక్షసులను తుదముట్టించింది. పదోరోజు విజయోత్సవాల్లో అపరాజితగా నిలిచింది. అందుకే ఈ ముగ్గురు దేవతామూర్తుల్లో నవదుర్గల శక్తి దాగుందని చెబుతారు. దసరా వేళ వీరి విజయ ప్రస్థానం మనకీ ఓ వ్యక్తిత్వవికాస పాఠమే!



మీలోనూ అపరాజిత!

అతివ జీవితంలో అపరాజితగా సాగిపోవాలంటే... దుర్గ, లక్ష్మీ, సరస్వతీలా ఒక్కో దశలో ఒక్కో దేవిని ఆవాహన చేసుకోవాలి అంటారు ఆధ్యాత్మికవేత్తలు. ఇందుకు తొలుత దుర్గగా ఆత్మన్యూనత, పరాధీనత అనే మధుకైటభులను దునుమాడి... ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం అనే శుభలక్షణాలను మేల్కొల్పాలి. ఆపై మహాలక్ష్మిగా ఇంట్లో ఆర్థికభారం, లేమితనం అనే మహిషాసురుడినీ, రక్తబీజుడినీ తుదముట్టించాలి. ఐశ్వర్యం, ఆర్థిక స్వాతంత్ర్యాలనే వరాలను ప్రాప్తించుకోవాలి. ప్రగతికి ఆటంకమైన అవిద్య, అజ్ఞానాలనే శుంభనిశుంభులను పారదోలడానికి సరస్వతిగానూ మారాలి. విద్య, ప్రజ్ఞలతో భాసించాలి. అప్పుడు ప్రతి మహిళా అపరాజితే! మహిషాసురుడనే రాక్షసుణ్ణి వధించటానికి ఆదిపరాశక్తి సింహం మీద బయలుదేరింది. అందుకే ఆమెను 'సింహవాహిని'గా పిలుస్తారు. సింహం ధీశక్తికీ, గంభీర్యానికీ, ఒంటరి పోరాటానికీ చిహ్నం. దానిలా జీవన సమరంలో మహిళలూ బేలగా కుంగిపోకుండా, గంభీరంగా ఉండగలగాలి. ఎవరి భుజంపైనో వాలి సాంత్వన పొందాలి అనుకోకుండా, ఒంటరిగానైనా పోరాడగలగాలి. ఆ అమ్మలగన్నయమ్మ సింహాన్ని వాహనం చేసుకోవటంలోని అంతరార్థమిదే!

పోలికతో, పోటీతో కాదు...

దేవీ మహాత్మ్యం' దుర్గాదేవిని 'సర్వకారిణ్యై...' అంటే అన్ని పనులనూ సమర్థంగా నిర్వహించగలిగే కార్యశీలి అని కొనియాడింది. అమ్మ స్ఫూర్తితో మనమూ కుటుంబం, కార్యాలయం... బాధ్యత ఏదైనా సమర్థంగా నిర్వహించాలి. అతివలకు అసాధ్యమన్న రంగాల్లోనూ అడుగుపెట్టి, మన సామర్థ్యాన్ని నిరూపిస్తున్నాం. భూతలమే కాదు గగనంలోనూ మన కీర్తిపతాకాలను ఎగురవేస్తున్నాం. అంటే మనమూ 'సర్వకారిణ్యై' అన్న సంబోధనకు ఏ మాత్రం తీసిపోమనే కదా! దాన్ని కొనసాగించే ధైర్యాన్నీ, ఆత్మవిశ్వాసాన్నీ వదలకుండా ఉండగలగాలి. ఇన్ఫోసిస్ ఫౌండేషన్ వ్యవస్థాపక ఛైర్‌పర్సన్ సుధామూర్తి ఓ ముఖాముఖిలో... 'ఇంజినీరింగ్ చదవడం దగ్గర్నుంచి యంత్రాల మధ్య పనిచేయటం వరకు నేను ఎక్కడా నా సామర్థ్యాన్ని శంకించే అవకాశం నేనెవరికీ ఇవ్వలేదు. కార్యదక్షత ఒకరి సొత్తు కాదని తెలిసేలా మనం కృషి చేయాలి. ఆ పట్టుదలతోనే ఎంత కఠినమైన పనినైనా చేయగలనని నలుగురు అంగీకరించేలా కష్టపడ్డాను' అన్నారు. అందుకే ప్రారంభంలో సంశయించిన వారే సుధామూర్తి జీవన సాఫల్యాలకు ఆశ్చర్యపోయారు, వందనాలు చేశారు. ఇది మనకీ వర్తిస్తుంది. ఎవరితోనో పోల్చుకుని, పోటీపడి నిరూపించుకోవాల్సిన అవసరం లేదు. అయితే స్త్రీ అన్న పక్షపాతంతో పక్కవారు మన ప్రతిభాపాటవాలను తక్కువగా అంచనా వేయకుండా, శక్తిసామర్థ్యాలను మాత్రం ఆవిష్కరించుకోవాలి.

'శ్రద్ధ' పెడితే సాధ్యమే...

ఆ జగజ్జననిని 'శ్రద్ధా రూపేణ సంస్థితా' అని కీర్తించింది దుర్గా సప్తశతి. అంటే శ్రద్ధరూపంలో ఉన్న పరదేవత అని అర్థం. కుటుంబ నిర్వహణలోనైనా, కార్యక్షేత్రంలోనైనా మీరు చూపించే శ్రద్ధను బట్టే మీ ఫలితం ఆధారపడి ఉంటుంది. శ్రద్ధతో గృహిణిగా బాధ్యతలు నిర్వర్తించినా గౌరవనీయ మహిళగా వెలుగుతారు. ఉద్యోగంలో నలుగురిలో ప్రత్యేకంగా రాణిస్తారు. ప్రాకృతికంగా స్త్రీలకు శ్రద్ధ, ఏకాగ్రతలు ఎక్కువని ఆధునిక మానసిక శాస్త్రవేత్తలూ అభిప్రాయపడుతున్నారు. అది అమ్మవారి దైవిక లక్షణం. ఇలాంటి ఎన్నో గుణాలతో, దుర్గాదేవిలా మన జీవితాల్లో విజయ పరంపర కొనసాగాలని ఈ విజయదశమి పర్వదినాన ఆకాంక్షిద్దాం. ఆ దేవి ఆశీస్సులతో, దివ్యశక్తులతో ఎదురేలేకుండా ఎదగాలని ఆశిద్దాం!

– చైతన్య, రామకృష్ణ మఠం

బామ్మ మాట... రతన్ బాట!



రతన్ టాటా ప్రపంచం మెచ్చిన పారిశ్రామికవేత్తే కాదు... గొప్ప మానవతావాది కూడా. అంతటి వ్యక్తికి స్ఫూర్తినిచ్చింది, వెన్నుతట్టి నడిపించింది... ఆయన వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దింది మాత్రం వాళ్ల నానమ్మ నవాజ్‌బాయి. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా ఎన్నోసార్లు వెల్లడించారు. ఆ స్త్రీమూర్తి ఔన్నత్యాన్ని కొనియాడారు.

ఓర్పు, నేర్పు కలిగిన స్త్రీ మూర్తి నవాజ్‌బాయి. సంపన్నులైన టాటా కుటుంబంలో కోడలిగా అడుగుపెట్టారు. వైవాహిక జీవితం సంతోషంగా సాగిపోతున్నా.. సంతానం లేకపోవడం మాత్రం వెలితిగా భావించేవారు. ఆపై కొన్నాళ్లకే భర్తనూ కోల్పోయారు. ఆ బాధ తనని నిలువునా దహించేస్తున్నా... ఎక్కడా నిబ్బరాన్ని కోల్పోలేదామె. కుటుంబానికి వారసత్వం అందించడానికి నావల్ అనే ఓ పార్శీ చిన్నారిని దత్తత తీసుకున్నారు. భర్త సర్ రతన్ టాటా వ్యాపార బాధ్యతల్ని అందిపుచ్చుకుని జంషెడ్‌జీ టాటా సూత్రాలు, ఆదర్శాలకు అనుగుణంగా ముందుకు నడిపించారు. ఇలా టాటా సన్స్ కంపెనీకి మొదటి మహిళా డైరెక్టర్‌గా, టాటా ట్రస్ట్ ఛైర్‌పర్సన్‌గా నవాజ్ విధులు నిర్వర్తించారు.

స్త్రీలకు చేయూతనిస్తూ...

వ్యాపార నిర్వహణే కాదు... సామాజిక పురోగతికి సేవా కార్యక్రమాలూ చేపట్టాలని భావించారామె. ముఖ్యంగా ఆర్థికంగా వెనకబడిన స్త్రీలకు చేయూతనిచ్చేందుకు 1928లో భర్త పేరున సర్ రతన్ టాటా ఇన్‌స్టిట్యూట్‌ని స్థాపించారు. దీని ద్వారా పేద మహిళలకు కుకరీ, హ్యాండ్ ఎంబ్రాయిడరీ, టైలరింగ్ అండ్ లాండ్రీ వంటి జీవనోపాధి విభాగాలలో శిక్షణ అందించారు. తల్లిదండ్రులు విడిపోవడంతో ఒంటరైన మనవళ్ల బాధ్యతలు తీసుకుని వారికి వ్యాపార దక్షతనూ, మెలగాల్సిన తీరునూ, జీవితంలో పాటించాల్సిన విలువలనూ నేర్పించారు. వాటిని అందిపుచ్చుకునే రతన్ టాటా కడదాకా నడిచారు. నవాజ్‌బాయికి లలిత కళలు, హస్త కళాకృతులంటే ఆసక్తి ఎక్కువ. పర్యటనలకు ఎక్కడికి వెళ్లినా వాటిని సేకరించేవారట. మూగజీవాలపై ప్రేమా ఎక్కువే. ఆయనా కళలను ఆదరించారు. ధార్మిక, సేవాకార్యక్రమాలకు భూరి విరాళాలు ఇచ్చారు. తాజ్‌హోటల్ లోపలికి వీధి కుక్కలకి ప్రవేశం కల్పించడంలోని దయ, జాలి... ఆయన తన నాయనమ్మ నుంచి అందిపుచ్చుకున్నవే.

బంగారం-వెండి



11న ముగింపు-క్రితం

తమిళనాడు (రూ.లలో)		
ఆర్నమెంట్ (గ్రా)	7,095	7,025
వెండి (గ్రా)	102.00	100.00

	హైదరాబాద్		విజయవాడ		ప్రొద్దుటూరు		రాజమహేంద్రవరం		విశాఖపట్నం	
బంగారం (24క్యా)	78,170	77,400	75,570	74,200	77,550	77,350	77,900	77,300	77,120	76,360
ఆర్నమెంట్	71,750	71,050	70,950	70,250	71,860	71,630	71,750	71,050	70,950	70,250
వెండి (కిలో)	93,427	91,807	92,900	90,800	92,700	91,000	93,000	90,800	92,000	92,000

ఇంటి నుంచి పనిచేస్తున్నారా?

రాగిణికి వర్క్ ఫ్రం హోమ్ అవకాశం పిల్లలకు సెలవులిచ్చే ముందు రోజు వరకు అదృష్టంగానే సాగింది. స్కూల్ లీవ్స్‌తో ఆమెకిప్పుడు ఇంటి నుంచి పని కత్తిపై సాములా మారింది. ఇలా ఆఫీసుపని, ఇంటిపనితోపాటు పిల్లల బాధ్యతలను ఎలా సమన్వయం చేయొచ్చో చూద్దాం!



ఇంటిపని, పిల్లల సంరక్షణతో పాటు వర్క్‌ఫ్రమ్ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించలేం. దీంతో తీవ్ర ఒత్తిడి, ఆందోళనకు గురి అవుతాం. చివరకు ఇవన్నీ మన ముందు సవాళ్లుగా నిలుస్తాయి. ఈ ప్రభావంతో బాధ్యతలన్నీ మనకు మోయలేని బరువుగా మారి తెలియని నిరాసక్తత మొదలవుతుంది. ఇలాకాకుండా ఉండాలంటే ముందుగా ఆఫీసు, ఇంటి పనికంటూ స్పష్టమైన సరిహద్దులు గీసుకోవాలి. ఏ పనికెంత సమయం అని కేటాయించుకోవడమే కాకుండా వాటికి సమయపాలన పాటించి పూర్తి చేయడం అలవరుచుకోవాలి. అలాగే నలుగురి మధ్య కాకుండా ఆఫీసు పనికి ఇంట్లో ప్రత్యేక స్థలం కేటాయించుకోవాలి. అక్కడ మన మెదడు ఆఫీస్ మోడ్‌లోనే ఉంటుంది. దీంతో ఈ బాధ్యతలను సక్రమంగా పూర్తిచేయగలుగుతాం.

విభజనతో...

ఇంటి పనులను ప్రాముఖ్యతమేరకు ముందుగా విభజించాలి. వాటిలో మనం పూర్తిచేసేవే కాకుండా భాగస్వామికి అప్పగించగలిగేవీ ఉండాలి. అలాగే పిల్లలకూ వాళ్ల స్థాయినిబట్టి పని పంచాలి. దీంతో వాళ్లకూ బాల్యం నుంచి బాధ్యతలు అలవడతాయి. మొత్తం మనమే కాకుండా ఇంటిల్లిపాది పని పంచుకోవాలి. ఈ ఆదా అయిన సమయం కుటుంబమంతటికీ కలిసి గడపడానికి ఉపయోగపడుతుంది. ఈ పని విభజన విధానం అందరిమధ్యా అనుబంధాలను పెంచుతుంది. వ్యక్తుల విలువలను మాత్రమే కాకుండా, పని విలువనూ తెలిసేలా చేస్తుంది. ఇలా పని విభజనతో ఆఫీసు పనినీ త్వరగా పూర్తిచేయొచ్చు.


అభిరుచి...

పిల్లలకు సమయం విలువపై అవగాహన కలిగించాలి. సెలవుల్లో అభిరుచులకు పెద్దపీట వేయించాలి. పుస్తకపఠనం, చిత్రలేఖనం, మనసుకు నచ్చిన క్రీడలు, క్విజ్ పూర్తిచేయడం వంటివాటిని ప్రోత్సహించాలి. ఆఫీసు పనిలో నిమగ్నమైన అమ్మను డిస్టర్బ్ చేయకుండా సమయాన్ని సమర్థంగా వినియోగించుకుంటారు. అలాగే వర్క్ ఫ్రమ్ హోమ్ పేరుతో మొత్తం రోజంతా పనిలోనే మునగకుండా కుటుంబం కోసం, స్వీయ సంరక్షణకు అంటూ కొంత సమయాన్ని కేటాయించుకోవడం మంచిది. ఇలా ప్రణాళికగా అడుగులు వేస్తే పని-జీవిత సమతుల్యతనూ సాధించగలం.



అమ్మవారు... కృష్ణుడి చెల్లెలు!

నవరాత్రుల్లో అమ్మవారిని ఒక్కోరోజు ఒక్కో రూపంలో కొలవడం మనకు ఆనవాయితీ. విజయదశమినాడు సంప్రదాయాలకు అనుగుణంగా దుర్గాదేవిని ఆరాధించడమూ మనకు తెలిసిందే! కానీ కేరళలోని ఇరింగోలేకావు గుడిలో దుర్గాదేవిని శ్రీకృష్ణుడి చెల్లెలిగా భావించి కొలుస్తారు. చెల్లెలు దేవకీకి కలిగే సంతానంతో తనకు మరణం వస్తుందని తెలుసుకుంటాడు కంసుడు. దీంతో దేవకీ, వసుదేవులను చెరసాలలో బంధిస్తాడు. వాళ్లకు బిడ్డ జన్మించడం ఆలస్యం... చంపేస్తుంటాడు. ఎనిమిదోసారి పుట్టిన బిడ్డనైనా కాపాడాలనుకుని వసుదేవుడు కృష్ణుడిని బృందావనానికి చేరుస్తాడు. తమ బిడ్డ స్థానంలో యశోదకు పుట్టిన ఆడశిశువును ఉంచుతారు. చెల్లెలికి పుట్టిన మగశిశువు చేతిలో మరణం ఉంటుంది, ఆడశిశువుతో ప్రమాదం ఉండదని తెలిసినా కంసుడు ఆ బిడ్డనీ వదలాలనుకోడు. ఎప్పటిలాగే బిడ్డని గాల్లోకి విసిరి కత్తిని ఎత్తుతాడు. కానీ ఆ పాప ఓ వెలుగులా మారి అంతర్ధానమవుతుంది. ఆ వెలుగు ఏర్పడిన చోటే 'ఇరునాల్' అనీ... అదే కాలక్రమేణా 'ఇరింగోలే'గా మారిందని చెబుతారు. ఆ పాప ఇక్కడ దుర్గాదేవిగా వెలిసిందంటారు. ఇక్కడ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తారు. తొమ్మిదిరోజులూ పిల్లల చేత గాన, నృత్య ప్రదర్శనలిప్పిస్తారు. విజయదశమి నాడు 'విద్యారంభం' ఏర్పాటు చేస్తారు. మనకు పిల్లలను పాఠశాలకు పంపేముందు అక్షరాభ్యాసం చేస్తాం కదా... దాన్నే ఇక్కడ విద్యారంభంగా జరిపిస్తారు. పెద్దలు పిల్లలను ఒళ్లో కూర్చోబెట్టుకుంటారు. అరిటాకులో గోధుమలు లేదా బియ్యం పోసి పూజ చేశాక... వాటిలో పిల్లల వేలితో అక్షరాలు దిద్దిస్తారు.





గుండె ఆరోగ్యానికి వీరభద్రాసనం

శరీర మొత్తం బరువును ఒక కాలిపై సమతుల్యం చేయడం వీరభద్రాసనంలో ప్రధానం. విశ్రాంతిగా నిల్చొని ఈ ఆసనాన్ని ప్రారంభించండి. నెమ్మదిగా రెండు కాళ్లను భుజాలకు సమాంతరంగా చాచి ఉంచండి. ఇప్పుడు కుడి పాదాన్ని కుడి పక్కకు తిప్పి కాలి వేళ్లు, పాదాలను నేలపై అదిమిపెట్టి శరీరాన్ని బ్యాలెన్స్ చేయండి. చేతులను పైకి సాగదీస్తూ నమస్కార ముద్రలో ఉంచి బరువును కుడి పాదంలోకి మార్చి, ఎడమ కాలిని నెమ్మదిగా పైకి లేపండి. తర్వాత శరీరాన్ని నేలకి సమాంతరంగా వచ్చేలా చేయండి. ఇప్పుడు కుడికాలిని నిటారుగా ఉంచండి. అదే సమయంలో ఎడమ పాదాన్ని చిత్రంలో చూపిన విధంగా ఎత్తడం ద్వారా బరువును సమతుల్యం చేయండి. మెడనూ వెన్నునూ విశ్రాంతిగా ఉంచండి. ఆపై సాధారణ శ్వాస తీసుకుంటూ 10-15 సెకన్లు ఉండే ప్రయత్నం చేయండి. తర్వాత అదే పద్ధతిని అనుసరిస్తూ యథాస్థానానికి వచ్చి, నిల్చొని రెండు చేతులు, కాళ్లు దూరంగా చాచి విశ్రాంతి తీసుకోండి.

ఈ ఆసనం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. సయాటికాకు మంచిది. జ్ఞాపకశక్తిని పెంచుతుంది. శరీరంలో కొవ్వుని తగ్గిస్తుంది. శరీరం దిగువ భాగంలో కండరాలను బలంగా ఉంచుతుంది. మోకాళ్ల సర్జరీ అయిన వాళ్లు చేయకూడదు. తల తిరుగుడు, వర్టిగో సమస్యలున్న వారు డాక్టర్ సలహాతో చేయాలి. ఆహారంలోనూ మార్పులు అవసరం. రోజూ ఆకుకూరలు, నట్స్, తాజా పండ్లను తీసుకోండి. అవకాడో, బీన్స్, బాదం, వెల్లుల్లి, టొమాటోలను ఆహారంలో ఎక్కువగా చేర్చుకోండి.

- శిరీష, యోగ గురు



కళ తెచ్చే... ముక్కుపుడక

పండగ రోజు ముఖంలో కళ కనిపించాలంటే... పట్టు దుస్తులే కాదు, నిండుగా నగలూ వేసుకోవాలి. అలాంటప్పుడు ముక్కుపుడక లేకపోతే ఎలా? ఆధ్యాత్మిక శోభనూ, అందాన్నీ తెచ్చిపెట్టే దీన్ని కచ్చితంగా ధరించాల్సిందే.

నగా నటా

అమ్మ, అమ్మమ్మల తరంలో దీన్ని ధరించడం సంప్రదాయమనేవారు... కాలం తిరిగే సరికి దీన్నే ఫ్యాషన్‌గానూ భావిస్తున్నారు. మరి వారిని మెప్పించాలంటే... అవి కాస్త ఆధునికంగానూ కనిపించాలి. అందుకోసమే నయా డిజైన్లు ఎన్నో తీసుకొచ్చారు డిజైనర్లు. బంగారంతో చేసిన దిద్దుల్లానే కాదు, పచ్చలు, పూసలు, ముత్యాలు వంటి వాటిని పొదిగిన రకాలెన్నో వచ్చేశాయి. ప్రాంతాలతో సంబంధం లేకుండా అన్ని శైలుల్నీ ఇముడ్చుకుని అదరగొట్టేస్తున్నాయి. అలాంటివే ఈ నాసికాభరణాలన్నీ. మీరూ చూసేయండి.



ఈనాడు
అమరావతి
ఎన్టీఆర్

విజయదశమికి రాజరాజేశ్వరీదేవి రూపం..

ఇంద్రకీలాద్రి, చిట్టినగర్ : దసరా శరన్నవరాత్రుల్లో నేడు దుర్గమ్మ రాజరాజేశ్వరీదేవిగా భక్తులకు దర్శనమివ్వనుంది. రాజరాజేశ్వరీదేవి దివ్యదర్శనంతో జీవితం ధన్యమవుతుంది.

దర్శన వేళలు

వేకువజామున 4 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు

అన్నీ ఉచిత దర్శనాలే..

విజయదశమి రోజు వీఐపీ, వీవీఐపీ, టిక్కెట్ల దర్శనాలు లేవు. అన్ని లైన్లు ఉచిత దర్శనమే.



మహిషాసురమర్దినికి కుంకుమార్చన



నృత్య నీరాజనం

విశ్వవినోదిని.. విష్ణువిలాసిని

ఇంద్రకీలాద్రి శోభాయమానమైంది. శరన్నవరాత్రి ఉత్సవాల తొమ్మిదో రోజు జగన్మాత.. మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చింది. అమ్మ దర్శనంతో సకల శుభాలు చేకూరతాయనీ... ధైర్యం, స్థైర్యం, విజయం సిద్ధిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. శుక్రవారం వేకువజామున 4 గంటల నుంచి రాత్రి 11 వరకూ భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.



విద్యుత్తు కాంతుల్లో హంసవాహనం

దుర్గగుడిలో దసరా ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి.

మద్యం దుకాణాలకు దరఖాస్తుల వరద

జిల్లాలో అత్యధికంగా 5,784

రుసుం రూపంలో రూ.115.68 కోట్ల రాబడి

తెలంగాణ సరిహద్దు మండలాల షాపులకు ఎక్కువ గిరాకీ



ఎన్టీఆర్ జిల్లాలో మద్యం దుకాణాల దరఖాస్తుల వివరాలివీ..
(శుక్రవారం రాత్రి 7.30 గంటల వరకు..)

నోటిఫై చేసిన మద్యం దుకాణాలు 113	వచ్చిన దరఖాస్తులు 5,784
సగటున అందిన దరఖాస్తులు 51.18	దరఖాస్తుల ద్వారా వచ్చిన రాబడి ... రూ. 115.68 కోట్లు

ఈనాడు - అమరావతి

ఎన్టీఆర్ జిల్లాలో మద్యం దుకాణాలకు దరఖాస్తులు కుప్పలుతెప్పలుగా వచ్చాయి. శుక్రవారం రాత్రి 7 గంటలకు గడువు ముగిసే సమయానికి రాష్ట్రంలోనే అత్యధికంగా ఈ జిల్లాలో దరఖాస్తులు అందాయి. జిల్లా కేంద్రం విజయవాడతోపాటు తెలంగాణ రాష్ట్రానికి సరిహద్దున ఉన్న మండలాల్లోని షాపులకు అత్యధిక గిరాకీ ఏర్పడింది. ఈ మండలాల్లో అంచనాలకు మించి స్పందన వచ్చింది. తెలంగాణకు చెందిన వారు కూడా ఆసక్తి చూపించడంతో భారీగా దరఖాస్తులు వచ్చాయి. దీని వల్ల ఇబ్బడిముబ్బడిగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చింది. కృష్ణా జిల్లాలో మాత్రం ఇందుకు విరుద్ధంగా ఉంది. సిండికేటుదే పైచేయిగా కనిపించింది. ప్రధాన ప్రాంతాల్లోనూ చాలా తక్కువ దరఖాస్తులే అందాయి. జిల్లా కేంద్రం మచిలీపట్నం నగరంతోపాటు రెండు, మూడు మండలాలు మినహా మిగిలిన చోట్ల స్పందన నామమాత్రంగా ఉంది. అర్ధరాత్రి తర్వాత కానీ సంఖ్యపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

వచ్చిన దరఖాస్తుల నుంచి సోమవారం డ్రా తీయనున్నారు. ఎన్టీఆర్ జిల్లాకు సంబంధించి విజయవాడలోని గురునానక్ కాలనీలోని ఎన్ఏసీ కల్యాణమండపంలో, కృష్ణా జిల్లాకు సంబంధించి మచిలీపట్నంలోని హిందూ కళాశాలలో డ్రా తీసి ఎక్సైజ్ అధికారులు లైసెన్సు అందజేయనున్నారు. 16వ తేదీ నుంచి దుకాణాలు ఏర్పాటు కానున్నాయి.

సగటున షాపునకు 51.18 దరఖాస్తులు

జిల్లాలోని మొత్తం 113 దుకాణాలకు.. శుక్రవారం రాత్రి 7.30 గంటల సమయానికి 5,784 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఒక్కో షాపునకు సగటున 51.18 దరఖాస్తులు దాఖలయ్యాయి. ఆన్‌లైన్‌తో పాటు విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమ, విజయవాడ, మైలవరం, నందిగామ, కంచికచర్ల, జగ్గయ్యపేట, తిరువూరు ఎక్సైజ్ స్టేషన్లలో ఆఫ్‌లైన్ విధానంలోనూ దరఖాస్తు చేసుకున్నారు. భారీగా స్పందన రావడంతో ప్రభుత్వానికి ఇంతే స్థాయిలో రాబడి సమకూరింది. దరఖాస్తుల రుసుం ద్వారా రూ.115.68 కోట్లు వచ్చింది. విజయవాడ నగరంలో నోటిఫై చేసిన 39 దుకాణాలలో 9వ షాపునకు అధికంగా 57, 31వ దుకాణానికి అత్యల్పంగా 37 దరఖాస్తులు వచ్చాయి. జిల్లా మొత్తం మీద అధికంగా వత్సవాయి మండలంలోని షాపునకు 132, అత్యల్పంగా విజయవాడ గ్రామీణ మండలంలోని 44 షాపునకు 32 వచ్చాయి.

వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో అధికం

జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లోని దుకాణాలకు ఇబ్బడిముబ్బడిగా దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణలోని మధిర నియోజకవర్గానికి సరిహద్దు కలిగిన ఈ ప్రాంతాల్లో షాపుల కోసం ఎక్కువ మంది పోటీపడ్డారు. వత్సవాయి మండలంలో రెండు షాపులు నోటిఫై చేయగా.. 96వ షాపునకు అత్యధికంగా 132, 97వ షాపునకు 120 వచ్చాయి. పెనుగంచిప్రోలు మండలంలోని నాలుగు షాపులకు కూడా ఇదే స్పందన వచ్చింది. 81వ దుకాణానికి 110 వచ్చాయి. 83, 84 దుకాణాలకు 86 మంది చొప్పున దరఖాస్తు చేశారు. కొండపల్లి పట్టణంలోని రెండు దుకాణాలకు 70 పైగా వచ్చాయి. గంపలగూడెం, ఎ.కొండూరు, మైలవరం మండలాల్లోని దుకాణాలకు విపరీతంగా దరఖాస్తులు అందాయి.

కలెక్టర్ బదిలీపై ఉత్కంఠ..!

క్యాట్‌లో స్టే కోసం ప్రయత్నాలు


సృజన


హిమాన్షు శుక్లా

ఈనాడు, అమరావతి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన బదిలీపై ఉత్కంఠ నెలకొంది. కొత్త కలెక్టర్ ఎవరనే దానిపై ఆసక్తి నెలకొంది. కలెక్టర్‌గా వచ్చిన జి.సృజనను తెలంగాణ రాష్ట్రానికి డీఓపీటీ (డిపార్టుమెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్) ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనెల 16లోగా తెలంగాణ రాష్ట్రంలో రిపోర్టు చేయాల్సి ఉంది. దీంతో కొత్త కలెక్టర్ ఎవరనే దానిపై చర్చ జరుగుతోంది. మరోవైపు ఆంధ్రా క్యాడర్‌లోనే కొనసాగేందుకు ఐఏఎస్ అధికారిణి జి.సృజన ప్రయత్నాలు ప్రారంభించారు. కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్(క్యాట్)ను ఆశ్రయించనున్నట్లు తెలిసింది. స్టే ఉత్తర్వులు పొందేందుకు అవకాశాలు ఉన్నాయని అధికార వర్గాల ద్వారా తెలిసింది.

నేపథ్యం అంతా ఆంధ్రాలోనే..

2014 రాష్ట్ర విభజన నేపథ్యంలో అధికారుల కేటాయింపులో భాగంగా సృజనను తెలంగాణ రాష్ట్రానికి కేటాయించారు. 2013-14 బ్యాచ్‌కు చెందిన ఆమె శాశ్వత నివాసం హైదరాబాద్‌గా ఉండటంతో ఆమెకు అక్కడ కేటాయించారు. దీనిని ఆమె వ్యతిరేకిస్తున్నారు. విశ్రాంత ఐఏఎస్ బలరామయ్య కుమార్తె అయిన సృజన.. పాఠశాల విద్య కడపలో సాగింది. డిగ్రీ, ఉన్నత విద్య హైదరాబాద్‌లో అభ్యసించారు. పీహెచ్‌డీ ఎస్వీయూలో పూర్తి చేశారు. విజయవాడ సబ్ కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వహించారు. విశాఖ నగర పాలక సంస్థ కమిషనర్‌గా పనిచేసి 2023లో ఏప్రిల్‌లో తన తండ్రి పనిచేసిన జిల్లా కర్నూలు కలెక్టర్‌గా వెళ్లారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వెంటనే జూన్ 26న ఎన్టీఆర్ జిల్లాకు వచ్చారు. తెలంగాణకు కేటాయించడంపై శుక్రవారం సీఎం చంద్రబాబును కలిసి వివరించినట్లు తెలిసింది.

హిమాన్షు శుక్లాకు అవకాశాలు..?

ఎన్టీఆర్ జిల్లాకు కొత్త కలెక్టర్‌గా హిమాన్షు శుక్లా వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ఆయన పేరు పరిశీలనలో ఉన్నట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. కలెక్టర్ సృజనకు క్యాట్‌లో స్టే రాని సమక్షంలో తప్పనిసరిగా తెలంగాణ ప్రభుత్వానికి రిపోర్టు చేయాల్సి ఉంటుంది. దీంతో ఎన్టీఆర్ జిల్లాకు చురుకైన అధికారిని నియమించాలని ఆలోచించినట్లు సమాచారం. ప్రస్తుతం హిమాన్షు సమాచార శాఖ డైరెక్టర్‌గా ఉన్నారు.

రాష్ట్ర డెఫ్ టీ20 క్రికెట్ జట్టు సారథిగా యశ్వంత్‌నాయుడు



విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: బిహార్ రాష్ట్రం పట్నాలో ఈ నెల 13 నుంచి 19వ తేదీ వరకు జరిగే 8వ జాతీయ డెఫ్ టీ20 క్రికెట్ ఛాంపియన్‌షిప్‌లో తలపడే రాష్ట్ర జట్టుకు నగరానికి చెందిన రావూరి యశ్వంత్‌నాయుడు సారథిగా వ్యవహరిస్తాడు. జట్టులో పవన్‌కుమార్ (వైస్ కెప్టెన్), రఘు, వేణు సెలివర్, శామ్యూల్, సుబ్రహ్మణ్యం, లిఖిత్, ఎస్‌కే ఎండీ నాగూర్, నెహేమియా, మోహన్, సాయి కృష్ణ, లారెన్స్, భూపాల్, కె.శ్రీకాంత్ సభ్యులు కాగా.. కోచ్‌గా శ్రీనివాస్, మేనేజరుగా గోపీనాథ్ నియమితులయ్యారు. రాష్ట్ర జట్టు తొలి మ్యాచ్ తమిళనాడుతో ఈ నెల 13న తలపడనుంది.



ఆలపాటి రాజా విజయానికి కృషి చేయాలి


మాట్లాడుతున్న నెట్టెం రఘురాం, పక్కన ఎంపీ శివనాథ్, ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, రాజేంద్రప్రసాద్ తదితరులు

గొల్లపూడి, న్యూస్‌టుడే: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం తథ్యమని, ప్రతి ఒక్కరూ ఆయన విజయానికి కృషి చేయాలని తెదేపా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం పేర్కొన్నారు. గొల్లపూడిలోని ఓ కల్యాణమండపంలో రాజేంద్రప్రసాద్ పరిచయ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా నెట్టెం రఘురాం మాట్లాడుతూ.. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలు అభివృద్ధి చెందకుండా మాజీ సీఎం జగన్ అడ్డుకుంటున్నారని, అమరావతిని రాజధానిగా చేయడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైకాపాకు ఓటు అడిగే అర్హత లేదన్నారు. ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధి తెదేపాతో సాధ్యమన్నారు. శాసనమండలి సభ్యుడు అశోక్‌బాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని మాజీ సీఎం జగన్ అధోగతి పాలు చేశారని, అన్ని విధాలుగా రాష్ట్రం వెనుకబడిందన్నారు. మైలవరం ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో హామీని అమలు చేస్తున్నారన్నారు. మొదట పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాకు నాయకులు మౌనం వహించి నివాళులర్పించారు. నాయకులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, అక్కలగాంధీ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

అధిక వడ్డీ చెల్లించాలని వేధింపులు

ప్రజా దర్బార్‌లో మంత్రికి వినతి

తాడేపల్లి, న్యూస్‌టుడే: గుంటూరు జిల్లా ఉండవల్లి నివాసంలో విద్య, ఐటీ శాఖల మంత్రి లోకేశ్ శుక్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో అధిక వడ్డీ వసూళ్లతో తీవ్రంగా నష్టపోయామని విచారించి న్యాయం చేయాలని విజయవాడకు చెందిన జక్కా వీరాస్వామి ప్రజా దర్బార్‌లో మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం అందజేశారు. స్థానికంగా ఉండే జాస్తి రమణి వద్ద నాలుగేళ్ల కిందట రూ.2లక్షలు అప్పు తీసుకున్నామని దానికి పది రూపాయల వడ్డీ అంటూ బెదిరించి ఇప్పటి వరకు రూ.7.5 లక్షలు వసూళ్లు చేశారని తెలిపారు. మరో రూ.4 లక్షలు చెల్లించాలంటూ వేధిస్తున్నారని మంత్రి లోకేశ్ వద్ద వాపోయారు.

వరద బాధితులకు రామోజీ గ్రూప్ అండ

1000 మందికి నూతన వస్త్రాల పంపిణీ


మహిళకు దుస్తులు అందిస్తున్న మార్గదర్శి మేనేజర్లు సోంపల్లి వెంకటేష్, కృష్ణమోహన్, కళాంజలి మేనేజరు వెంకటేష్


నూతన వస్త్రాల కోసం బారులు

అంబాపురం(రామవరప్పాడు), న్యూస్‌టుడే : బుడమేరు ఉగ్రరూపంలో సర్వం కోల్పోయిన వరద బాధితులకు రామోజీ గ్రూప్ అండగా నిలిచింది. విజయదశమి సందర్భంగా కృష్ణాజిల్లా విజయవాడ రూరల్ మండలం అంబాపురం గ్రామంలో శుక్రవారం 1000 మంది బాధితులకు 'మార్గదర్శి' ఆధ్వర్యంలో నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది దసరాకు నూతన వస్త్రాలు కొనుగోలు చేసేవారమని, కానీ గత నెలలో వచ్చిన వరదలతో ఇళ్లన్నీ మునిగిపోయి ఆర్థికంగా నష్టపోయామని బాధితులు వాపోయారు. పండగ రోజున రామోజీ గ్రూప్ తరఫున తమకు వీటిని అందజేయడం ఆనందంగా ఉందని గ్రామస్థులు పేర్కొన్నారు. రామోజీ గ్రూప్‌నకు కృతజ్ఞతలు తెలిపారు. మార్గదర్శి మేనేజర్లు వెంకటేష్, కృష్ణమోహన్, కళాంజలి మేనేజరు వెంకటేష్, ఈనాడు, మార్గదర్శి, కళాంజలి సిబ్బందితో పాటు స్థానికులు గొడ్డళ్ల చిన రామారావు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



జగన్మాత సేవలో ప్రముఖులు


ఆశీర్వచన మండపంలో డీజీపీ ద్వారకా తిరుమలరావు కుటుంబం


ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు ప్రసాదం అందజేత


ఆశీర్వచన మండపంలో నటి అనన్య


పట్టువస్త్రాలు తీసుకువస్తున్న తితిదే బృందానికి స్వాగతం పలుకుతున్న ఈవో రామారావు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దసరా వేడుకల్లో భాగంగా ఇంద్రకీలాద్రిపై మహిషాసురమర్దినీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను పలువురు ప్రముఖులు శుక్రవారం దర్శించుకున్నారు. రాష్ట్ర డీజీపీ ద్వారకా తిరుమలరావు, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర(తెలంగాణ), సినీ నటి అనన్య నాగళ్ల వేర్వేరుగా అమ్మవారిని దర్శించుకున్నారు. వారికి వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం ఈవో రామారావు, వేదపండితులు వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

తితిదే తరఫున పట్టువస్త్రాల సమర్పణ

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : దసరా వేడుకలను పురస్కరించుకొని ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మకు తితిదే తరఫున పట్టు వస్త్రాలను శుక్రవారం సమర్పించారు. తితిదే ఏఈవో దొరస్వామి నేతృత్వంలో పట్టు వస్త్రాలు తీసుకువచ్చిన బృందానికి ఈవో రామారావు, వైదిక కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. వైదిక కమిటీ సభ్యులు వాటిని స్వీకరించారు. విజయకీలాద్రి నుంచి జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్టు తరఫున పట్టువస్త్రాలను అమ్మవారికి సమర్పించారు.


జీయర్ ట్రస్టు తరఫున పట్టువస్త్రాలు తీసుకొస్తున్న బృందం


రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఉత్సవాల పర్యవేక్షణ ప్రత్యేకాధికారి రామచంద్రమోహన్

రాష్ట్రంలో ఆలయాలు, పర్యాటకం అభివృద్ధికి చర్యలు

చిట్టినగర్, న్యూస్‌టుడే : రాష్ట్రంలోని ఆలయాలు, పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరభ్‌కుమార్ ప్రసాద్ అన్నారు. శుక్రవారం మహిషాసురమర్దినీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మను ఆయన సతీసమేతంగా దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనం అనంతరం నీరభ్‌కుమార్‌ప్రసాద్ దంపతులకు వేదపండితులు ఆశీర్వచనం చేశారు. ఉత్సవాల పర్యవేక్షణ ప్రత్యేక అధికారి రామచంద్రమోహన్ అమ్మవారి చిత్రపటం, ప్రసాదం అందించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ దసరా ఉత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చక్కటి ఏర్పాట్లు చేశామన్నారు. ఇప్పటి వరకు అమ్మవారిని 8 లక్షల మంది భక్తులు దర్శించుకున్నారని వివరించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరిపై అమ్మవారి కరుణాకటాక్షాలు ఉండాలని వేడుకున్నట్లు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో ఒక్కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -125 రిటైల్ ధర 147 చికెన్ విత్ స్కిన్ - 213, చికెన్ స్కిన్‌లెస్ - 243.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 254 చికెన్ స్కిన్‌లెస్ - 264.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం- గేటు గుడ్డు ధర 100 గుడ్లకు రూ. 525 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.95/-.

మెడపట్టి గెంటేశారు!

తెదేపా కార్పొరేటర్‌పై పోలీసుల జులుం

వైకాపా నాయకులకు మాత్రం రెడ్ కార్పెట్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే : వైకాపా నాయకులకు రెడ్ కార్పెట్ పరిచి లిఫ్టుమార్గంలో తీసుకెళ్లి దుర్గమ్మ అంతరాలయ దర్శనం చేయించిన పోలీసులు.. అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధిని బయటకు నెట్టేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ నెల 9వ తేదీన మూలా నక్షత్రాన్ని పురస్కరించుకొని సరస్వతీదేవి అలంకారంలో ఉన్న దుర్గమ్మ వారికి ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పించారు. తమ అధినేతకు అమ్మవారి చిత్రపటం ఇద్దామని స్థానిక 52వ డివిజను కార్పొరేటరు ఉమ్మడి వెంకటేశ్వరరావు దంపతులు దుర్గగుడి ప్రాంగణంలో స్వాగతం పలికే నృత్య కళాకారులతోపాటు వేచి ఉన్నారు. అదే సమయంలో అటువచ్చిన పోలీసు అధికారులు వెంకటేశ్వరరావును బయటకు వెళ్లమన్నారు. తాను స్థానిక తెదేపా కార్పొరేటర్‌నని చెప్పినా క్షేత్ర స్థాయి పోలీసులు వినిపించుకోలేదు. అక్కడి నుంచి కార్పొరేటర్‌ను మెడపట్టి గెంటినంత పని చేశారు. బలవంతంగా లాగి వెనక్కు పంపారు. ఈ ఘటన సోషల్ మీడియాలో శుక్రవారం వైరల్ అయ్యింది. కాగా అదే రోజు వైకాపా నాయకుడు దేవినేని అవినాష్‌కు పోలీసులు రాచమర్యాదలు చేసి లిఫ్టుమార్గంలో తీసుకెళ్లి అంతరాలయం దర్శనం చేయించారు. మూలానక్షత్రం రోజున జరిగిన ఈ ఘటనలు క్షేత్రస్థాయిలో పోలీసుల సహకారం అధికార పార్టీ వారికంటే ప్రతిపక్ష వైకాపా నాయకులకే ఎక్కువగా ఉందన్న విషయం స్పష్టం చేస్తోందని తెదేపా నాయకులు పేర్కొంటున్నారు.



తెదేపా కార్పొరేటరు ఉమ్మడి వెంకటేశ్వరరావును దుర్గగుడిలో నెట్టి వేస్తున్న పోలీసులు





పోలీసుల అదుపులో హత్య కేసు నిందితుడు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విజయవాడ రైల్వేస్టేషన్‌లో సంచలనం సృష్టించిన రైల్వే లోకో పైలెట్ హత్య కేసు నిందితుడు రైల్వే పోలీసులకు చిక్కాడు. గుడివాడ సెక్షన్‌లోని ఎల్‌సీ గేటు నంబరు 41 వద్ద శుక్రవారం ఉదయం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గురువారం తెల్లవారుజామున లోకో పైలెట్‌ను ఇనుప రాడ్డుతో దాడి చేసి హత్య చేయడంతో పాటు అదే రోజు మరో ముగ్గురిపై దాడి చేసి తప్పించుకు తిరుగుతున్నాడు. కేసును ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న పోలీసులు నిందితుడు రైల్వే పరిసరాల్లోనే తిగుతున్నట్లు నిర్ధారణకు వచ్చి అప్రమత్తం అయ్యారు. ఇతర స్టేషన్ల వారిని కూడా అప్రమత్తం చేశారు. ఈ క్రమంలో గుడివాడ రైల్వే స్టేషన్‌లో సీసీ కెమెరాల దృశ్యాల ఆధారంగా నిందితుడిని గుర్తించి చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలుస్తోంది. కాగా పోలీసులు దర్యాప్తులో కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. గంజాయి మత్తులో దాడులకు పాల్పడుతున్నట్లు బయటపడింది. నిందితుడు ఇతర రాష్ట్రానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. మతిస్థిమితం లేదా నటిస్తున్నాడా అనే దానిపై కూడా విచారణ చేస్తున్నారు. నిందితుడిపై గతంలో ఏమైనా పాత కేసులు ఉన్నాయా అని వాకబు చేస్తున్నారు. ఇటీవల పక్క రాష్ట్రంలోని ఓ రైల్వేస్టేషన్‌లోనూ ఇదే తరహాలో ఇద్దరి వ్యక్తులపై దాడికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో బయటపడింది. అక్కడి నుంచి విజయవాడ వచ్చినట్లు తెలుస్తోంది. త్వరలో నిందితుడిని రైల్వే పోలీసులు మీడియా ముందు హాజరు పరిచే అవకాశం ఉంది.


లెవల్ క్రాసింగ్ గేటు దగ్గర నిందితుడు



నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

☛ వి.అన్నవరం ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయని గ్రామస్థుడు నూకవరపు గోపి పంచాయతీ కార్యదర్శి నారాయణకు ఫిర్యాదు చేయగా, స్పందించిన ఆయన సిబ్బందితో వ్యర్థాలను తీయించారు.

☛ జయంతి ఎస్సీ కాలనీలోని చర్చి వీధిలో రహదారి పక్కనే స్థానికులు చెత్త వేస్తున్నారని, దుర్వాసన, దోమలతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థుడు పేరం ఐదయ్య పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన సిబ్బందితో చెత్తను తొలగించారు.

☛ చెన్నారావుపాలెం ఎంపీపీ పాఠశాల వద్ద వీధి దీపం పని చేయక రాత్రి రాకపోకలకు ఇబ్బందిగా ఉందని గ్రామస్థుడు పి.రామారావు విద్యుత్తు ఇన్‌ఛార్జి ఏఈ కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేయగా, స్పందించిన ఆయన సిబ్బందితో వీధి దీపాన్ని మార్పించారు.

☛ అల్లూరు పాత ఎస్సీ కాలనీలో తాగు నీటి పైపు లైను పగిలి నీరు కలుషితమవుతోందని కాలనీకి చెందిన జ్యోతిలాల్ ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కృష్ణకిషోర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పైపులైనుకు మరమ్మతులు చేయించారు. - వీరులపాడు, న్యూస్‌టుడే

కార్మికుల సమస్యలు పరిష్కరించండి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట ఆర్టీసీ డిపోలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలంటూ ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు, కార్మికులు శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాంతాతయ్యకు వినతిపత్రం అందించారు. 1963లో ప్రారంభమైన జగ్గయ్యపేట డిపో 60 ఏళ్లు పూర్తి చేసుకుందని 125 బస్సులు, 700 కార్మికులతో కళకళలాడిన డిపో నేడు దయనీయంగా ఉందని తెలిపారు. అంతర్రాష్ట్ర డిపోగా ఉన్న జగ్గయ్యపేటకు పూర్వ వైభవం కల్పించాలని కోరారు. కల్యాణం కృష్ణారావు, పసుపులేటి శ్రీనివాసరావు సహా నాయకులు పాల్గొన్నారు.

కుంకుమపువ్వు సాగు పరిశీలన

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వాతావరణానికి అనుకూలమైన కొత్త రకం పంటలను మన ప్రాంతంలోనూ సాగుచేయాలని ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సూచించారు. బలుసుపాడు గ్రామానికి చెందిన రైతు నిమ్మగడ్డ రవీంద్రబాబు చేపట్టిన కుంకుమ పువ్వు సాగును ఆయన శుక్రవారం పరిశీలించారు. కశ్మీర్‌లో సాగు చేసే కుంకుమపువ్వు జూన్ నుంచి డిసెంబరు వరకు పువ్వు వస్తుందని రైతు తెలిపారు. అక్కడి ఉండేలా కృత్రిమ వాతావరణం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఖర్చుతో కూడుకున్న కుంకుమ పువ్వు దుంపలను కశ్మీర్ నుంచి ప్రత్యేకంగా తెప్పించినట్లు, ప్రత్యేకమైన ట్రైనర్ సాగు చేస్తున్నట్లు, డిసెంబరు కల్లా పువ్వులు రావచ్చని తెలిపారు.


సాగు వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

తాగునీటి పైపులైన్‌కు లీకులు

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు పంచాయతీకి చెందిన తాగునీటి పైపులైన్‌కు మరోసారి లీకులు ఏర్పడ్డాయి. గత నెలలో మునేరుకు వచ్చిన వరదలకు ఏటిలో ఉన్న పైపులైన్ ధ్వంసమైన విషయం తెలిసిందే. పంచాయతీ అధికారులు, సిబ్బంది నెల రోజులు శ్రమించి వాటిని సరిచేసి మంగళవారం నుంచి తాగునీటిని విడుదల చేశారు. రెండు రోజులు గడవకముందే ఏటిలో మరోచోట పైపులైన్‌కు లీకులు ఏర్పడడంతో సరఫరాకు అంతరాయం కలిగింది. లీకులు ఏర్పడిన పైపులైన్‌కు యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నామని, త్వరలోనే సరఫరా పునరుద్ధరిస్తామని పంచాయతీ కార్యదర్శి శ్యాంకుమార్ తెలిపారు.


మరమ్మతులు చేస్తున్న కార్మికులు

ప్రకృతి కరుణిస్తుందని.. సిరులు కురిపిస్తుందని..!

వరద ప్రభావిత పొలాల్లో మళ్లీ రైతుల సాగు

చందర్లపాడు, న్యూస్‌టుడే

భారీ వర్షాలు, కృష్ణా, మునేరు, వాగులు పొంగి ప్రవహించి రైతులను కోలుకోలేని దెబ్బతీశాయి. అనేక కష్టాలకోర్చి సాగు చేసిన పైర్లు ప్రకృతి వైపరీత్యానికి నామరూపాలు లేకుండా పోయాయి. మండలంలో 6449 మంది రైతులకు చెందిన 3833 హెక్టార్లలో పంటలు దెబ్బతిన్నాయి. వరద మిగిల్చిన గాయం నుంచి కోలుకోవడానికి అన్నదాతలు నష్ట నివారణ చర్యలకు ఉపక్రమించారు. అరువులు పెట్టుబడి భారంగా మారినప్పటికీ పుడమి తల్లి కరుణించక పోతుందా, ప్రభుత్వ సహకరించక పోతుందా అనే ఆశతో సాగుకు సన్నాహాలు చేస్తున్నారు. కూటమి ప్రభుత్వం సకాలంలో నష్ట పరిహారం అందించడంతో కర్షకులకు ఆర్థికంగా కొంత వెసులుబాటు కలిగింది. మరికొంత అప్పు చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు.

వరదకు నష్టపోయిన పంటల వివరాలు (హెక్టార్లలో)

పంట	రైతులు	విస్తీర్ణం
వరి	1737	832
పత్తి	4300	2752
మిర్చి	331	174
పెసర	15	20
మినుము	05	10
ఇతర పంటలు	61	45


తోటరావులపాడులో మరోసారి వరి నాట్లు వేసిన పొలం

పొలాలు సిద్ధం..

పత్తి, వరి, మిర్చి తదితర పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులు కుళ్లిపోయిన పైర్లను పూర్తిగా తొలగించారు. దెబ్బతిన్న పంటలకు సస్యరక్షణ చర్యలు చేపట్టారు. కలుపు తీసివేయించారు. కోతకు గురైన, గండ్లు పడిన భూములను పొక్లెయిన్, కూలీలతో చదును చేయించుకున్నారు. నర్సరీల్లో నారు కొని మిర్చి మొక్కలు మరోసారి నాటించారు. పత్తి పైరు తొలగించి రబీ పంటలు వేసుకుంటున్నారు. మొక్కజొన్న రైతులు దుక్కులు దున్నించి ఉంచారు. వర్షం కురిస్తే అనుకూలమైన పైరు వేయడానికి సన్నద్ధంగా ఉన్నారు.

☛ తోటరావులపాడు, చింతలపాడు తదితర గ్రామాల్లో మునేరు వరదకు వరి పైరు పూర్తిగా కుళ్లి పెట్టుబడి పోయింది. ఆ పొలాలను దున్ని తొక్కించి సుమారు ప్రాంతం కాకుండా వెళ్లి వేలాది రూపాయలు వెచ్చించి నారు కొని తెచ్చి నాట్లు వేయిస్తున్నారు. ఆర్థిక వెసులుబాటు లేని రైతులు మళ్లీ నారుమళ్లు పోసుకున్నారు. బావులు, బోర్లు కింద సాగు చేసే పంట కోల్పోయిన అన్నదాతలు రబీలో మాగాణి సాగు చేయాలని భావిస్తున్నారు.

నారు కొని నాట్లు వేయించా



పదెకరాల్లో మాగాణి సాగు చేపట్టాను. ఎకరాకు రూ.15 వేలు పెట్టుబడి పెట్టా. మునేరు వరదకు పైరు కొట్టుకుపోయింది. పొలాన్ని దమ్ము తొక్కించి నారు కొని ఐదెకరాల్లో మళ్లీ నాట్లు వేశాను. మరో ఐదు ఎకరాల్లో వేయాలి. నారుమడి పోసే సమయం లేక నారు కొన్నా. ఎకరాకు అదనంగా రూ.15 వేల వరకు పెట్టుబడి పెట్టాను. ప్రభుత్వ సహకరిస్తే మంచి దిగుబడి వస్తుంది.
- కొమ్మూరి భాస్కరరావు, రైతు, తోటరావులపాడు

శక్తి స్వరూపిణి.. ముక్తి ప్రదాయిని

దేవీ శరన్నవరాత్రుల్లో భాగంగా శుక్రవారం అమ్మవార్లు మహిషాసుర మర్దినిగా దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కొన్ని చోట్ల చండీ హోమాలు నిర్వహించారు. కుంకుమార్చనలు చేశారు. ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. **- న్యూస్‌టుడే బృందం**


బలుసుపాడు శ్రీగురుధామ్‌లో ....


కంచికచర్లలో వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు..


గొట్టుముక్కలలో అంకమ్మతల్లి...


చందర్లపాడు : రామన్నపేటలో...


బలుసుపాడు గ్రామంలో..


పెనుగంచిప్రోలు తూర్పు బజారులో..


వత్సవాయిలో మహిషాసురమర్దినిగా..


నవాబుపేటలో..


నందిగామ శివాలయంలో..


నందిగామ శ్రీపురంలో..


దుర్గాపురంలో..


జగ్గయ్యపేట: విశ్వబ్రాహ్మణ వీధిలో..


నందిగామ మరిడీ మహాలక్ష్మి ఆలయంలో...


ఎన్ఎస్‌పీ కాలనీ మండపంలో ఎమ్మెల్యే తాతయ్య


మునగచర్లలో నవదుర్గల వేషధారణలో బాలికలు


అనాసాగరంలో ..


రేణుకాపరమేశ్వరి ఆలయంలో బతుకమ్మ

అమ్మవారికి బోనాల సమర్పణ

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బలుసుపాడు గ్రామంలో శ్రీకోదండరామస్వామి దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన అమ్మవారికి శ్రీదేవీ శరన్నవరాత్రుల్లో 9వ రోజు బోనాలు సమర్పణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గ్రామంలో మహిళలందరూ మేళతాళాల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి మండపం వద్ద ప్రతి రోజూ మహిళలు కుంకుమార్చన, బతుకమ్మ కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు.

ఇసుక ట్రాక్టర్ల స్వాధీనం

కంచికచర్ల, న్యూస్‌టుడే : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడుతున్న రెండు ట్రాక్టర్లను కంచికచర్ల పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎస్సై బోనగిరి రాజు వివరాల ప్రకారం... ఇబ్రహీపట్నం మండలం దాములూరు నుంచి రెండు ట్రాక్టర్లలో కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని క్వారీ దారిలోకి ఇసుక అక్రమంగా రవాణా చేస్తుండగా, సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేసి నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో యువకుడి మృతి

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట పట్టణం నాగమయ్యబజార్‌కి చెందిన గుగ్గిళ్ల శ్రీను (35) శుక్రవారం రాత్రి అనుమానాస్పద స్థితిలో మృతి చెందారు. ఎస్సై వెంకటేశ్వరరావు కథనం ప్రకారం... పట్టణ శివారు జేఎల్ఎం టౌన్‌షిప్‌లోని నీటి ప్లాంట్‌లో ఉద్యోగం చేసే శ్రీను పని ప్రదేశంలోనే ఉరేసుకొని మృతి చెందాడు. శ్రీనుకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టామని, మృతికి కారణాలు తెలియాల్సి ఉందని ఎస్సై తెలిపారు.

ఎన్నాళ్లీ ట్రాఫిక్ అవస్థలు?

జగ్గయ్యపేట, న్యూస్‌టుడే

జగ్గయ్యపేటలో ట్రాఫిక్ సమస్య దశాబ్దాలుగా వీడటం లేదు. పట్టణానికి రెండేళ్ల కిందట ప్రత్యేక ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌ను ఏర్పాటు చేసినా ఇంకా పలు వీధులు, కూడళ్లలో నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతూనే ఉన్నాయి. పురపాలక సంఘంగా ఏర్పడి 40 ఏళ్లయినా పరిష్కారం కాకపోవడంపై ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా ఈ సమస్యకు పరిష్కారం చూపాలని వారు కోరుతున్నారు.


ముందుకు కదలని వాహనాలు


జగ్గయ్యపేట నెహ్రూచౌక్‌లో పరిస్థితి ఇదీ...

సరిపోని సిబ్బంది..

ఎస్సై సహా 10 మంది సిబ్బంది ఉండాల్సిన స్టేషన్‌లో ఏడుగురు మాత్రమే ఉండడం, వారిని కూడా నెలలో 20 రోజులు ఏదో ఒక ప్రాంతానికి అదనపు విధులకు పంపించడం వల్ల కేవలం పరిమితమైన కూడళ్లలో మాత్రమే ట్రాఫిక్ నియంత్రణ జరుగుతోంది. కమలా థియేటర్ సెంటర్ నుంచి ముక్త్యాల కూడలి వరకు, బలుసుపాడు కూడలి, రాజీవ్‌చౌక్, నెహ్రూచౌక్, బంగారు కొట్ల సెంటర్, కోదాడ రోడ్డులోని పలు కూడళ్లు రోజూ ఉదయం సాయంత్రం రద్దీగా ఉంటాయి.

ఎమ్మెల్యే వాహనానికీ తప్పని తిప్పలు

ఎమ్మెల్యే వాహనానికీ నెహ్రూచౌక్‌లో ఈ ఇబ్బంది తప్పలేదు. నిషేధిత సమయాల్లో భారీ వాహనాలు రావడం, రోడ్డుమీద తిరిగే వాహనాలు నిబంధనలు పాటించకపోవడం వంటి అతిక్రమణలతో కనీసం ద్విచక్ర వాహనం కదిలే పరిస్థితి కూడా లేనంతగా రద్దీ పెరుగుతోంది. ట్రాఫిక్ సిగ్నల్స్ లేకపోవడం, సీసీ కెమెరా వ్యవస్థ నిర్వీర్యం కావడం, సిబ్బంది కొరత వంటి లోపాలు అధిగమిస్తే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

చర్యలు తీసుకుంటాం: ఎస్సై శ్రీనివాస్

ఉన్న సిబ్బందితో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పుడైనా పండగ సమయాల్లో మాత్రమే ఇలాంటి పరిస్థితి ఏర్పడుతుంది. కొందరు సిబ్బంది ఇంద్రకీలాద్రి బందోబస్తులో ఉండడం ట్రాఫిక్ సమస్యకు మరో కారణమై ఉండవచ్చు. పరిస్థితిని సమీక్షించి అవసరమైన చర్యలు చేపడతాం.

వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా చిన్నా

జగ్గయ్యపేట: వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా మాజీ మున్సిపల్ ఛైర్మన్ ఇంటూరి చిన్నాను నియమిస్తూ పార్టీ అధ్యక్షుడు ఇంటూరి చిన్నాను నియమిస్తూ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. తన నియామకంపై పార్టీ అధినేత వైఎస్ జగన్‌కి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపిన చిన్నా పార్టీకి పూర్వ వైభవం తెచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

పేదలకు నిత్యావసర సరకులు

నందిగామ: నందిగామలో దసరా పండగ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పేద ఆర్యవైశ్యులకు నిత్యావసర సరకులు పంపిణీ చేశారు. ఆరు కుటుంబాలకు శుక్రవారం మండల ఆర్యవైశ్య సంఘ నాయకుడు పారేపల్లి సాయిబాబు, రాధారాణి దంపతులు రూ.మూడు వేలు విలువ చేసే సరకులు అందజేశారు.

రక్త దానం అభినందనీయం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రక్తదానంలో ప్రాణదాతలుగా మారాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. శుక్రవారం నందిగామ రజక బజారులో దేవీ శరన్నవరాత్రులను పురస్కరించుకుని అనింద్య దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత రక్తదాన శిబిరం నిర్వహించారు. రక్తదానం చేసిన యువకులకు ఎమ్మెల్యే ధ్రువీకరణ పత్రాలు, పండ్ల రసాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్సవ కమిటీ రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఉత్సవ కమిటీ మహిళలు ఎమ్మెల్యేను సత్కరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు రమేష్, మురళి, తిరుపతిరావు, రాము, వెంకటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ అమరయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


రక్తదాతకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

రాష్ట్రాభివృద్ధికి అందరం కలిసి పని చేద్దాం

నందిగామ, న్యూస్‌టుడే: ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితుడినై జనసేన పార్టీలో చేరినట్లు ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను తెలిపారు. నందిగామలోని వస్త్రలత కల్యాణ మండపంలో శుక్రవారం టీం పవన్ ఆర్మీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా రక్తదాన శిబిరాన్ని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తంబళ్లపల్లి రమాదేవితో కలిసి ఉదయభాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పార్టీలో చేరాక తొలిసారి రక్తదాన శిబిరంలో పాల్గొనడం ఆనందంగా ఉందని చెప్పారు. పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధికి అందరం కలిసి పని చేద్దామని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు, అత్యవసర శస్త్ర చికిత్సల సమయంలో రక్తం అందుబాటులో లేక చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. ఈ పరిస్థితుల్లో అందరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు. రమాదేవి మాట్లాడుతూ... పవన్‌కల్యాణ్ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించాల్సి ఉన్నా.. వరదల వల్ల ఆగిపోయిందని, మళ్లీ ఇప్పుడు ఏర్పాటు చేస్తే.. భారీగా యువకులు హాజరై రక్తదానం చేయడం ఆనందంగా ఉందన్నారు. జనసేన నాయకులు, పవన్ ఆర్మీ సభ్యులు పాల్గొన్నారు.


రక్తదాన శిబిరం ప్రారంభంలో ఉదయభాను, రమాదేవి

మద్యం దుకాణాలు 16 దరఖాస్తులు 906

నందిగామ, న్యూస్‌టుడే: నందిగామ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 16 మద్యం దుకాణాలకు 906 దరఖాస్తులు వచ్చినట్లు సీఐ బంగారురాజు వెల్లడించారు. శుక్రవారం సాయంత్రం వరకు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో దరఖాస్తులు వచ్చాయని, రాత్రికి ఆన్‌లైన్‌లో ఇంకా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. స్టేషన్ పరిధిలోని నందిగామ, పెనుగంచిప్రోలు, చందర్లపాడు మండలాల్లో దుకాణాలకు ఆఫ్‌లైన్‌లో శుక్రవారం రాత్రి ఏడు గంటల వరకు దరఖాస్తులు స్వీకరించారు. ఆన్‌లైన్‌లో కూడా భారీగా దరఖాస్తులు వచ్చాయి. పెనుగంచిప్రోలు మండలంలోని ఐదు మద్యం దుకాణాలకు 437 దరఖాస్తులు రావడం విశేషం. అందులో 81 దుకాణానికి అత్యధికంగా 110 వచ్చాయి. దుకాణం నెంబరు 80కి 75, 82కి 79, 83కి 87, 84 దుకాణానికి 86 దరఖాస్తులు వచ్చాయి. చందర్లపాడు మూడు షాపులు ఉన్నాయి. అందులో 85కి 49, 86కి 52, 87కి 54 దరఖాస్తులు వచ్చాయి. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని ఆరు దుకాణాలు ఉండగా.. 72వ షాపునకు 39, 73కి 34, 74కి 35, 75కి 35, 76కి 37, 77కి 39 దరఖాస్తులు వచ్చాయి. నందిగామ గ్రామీణ మండలంలో రెండు దుకాణాలకు గాను 78కి 46, 79కి 49 వచ్చాయి. ఈనెల 16న విజయవాడలో అందరి సమక్షంలో లాటరీ పద్ధతిలో వచ్చిన దరఖాస్తుల నుంచి లైసెన్స్‌దారుడిని ఎంపిక చేస్తామని సీఐ వెల్లడించారు.

16 వరకు భాజపా సభ్యత్వాల నమోదు

నందిగామ, న్యూస్‌టుడే: భాజపా సభ్యత్వాల నమోదుకు ఈనెల 16వ తేదీ వరకు అవకాశం ఉందని ఆ పార్టీ సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌ఛార్జి కాకాని తరుణ్ తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో శుక్రవారం సభ్యత్వాల నమోదుపై పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నందిగామ నియోజకవర్గంలో ఇప్పటి వరకు మూడు వేల సభ్యత్వాలు నమోదు చేసినట్లు చెప్పారు. ఇంకా ఐదు రోజులు గడువు ఉన్నందున మరో మూడు వేల సభ్యత్వాలు నమోదు చేయాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరిపాలనను దేశ వ్యాప్తంగా ప్రజలు మెచ్చుకుంటున్నారని తెలిపారు. ఫలితంగా ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా... భాజపా ఘన విజయం సాధిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, పారదర్శక పాలన అందిస్తోందని వివరించారు. కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తొర్లికొండ సీతారామయ్య, సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జి పోరుగంటి నరసింహారావు, నాయకులు గుత్తా బాలకృష్ణ, గంటా వెంకట్రావు, ముక్కపాటి నరసింహారావు, కొత్త సాంబశివరావు, రావూరి రమేష్, గోనెల సత్యనారాయణ, కటుకూరి సుందరరావు, రమాదేవి, రమణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తరుణ్ తదితరులు

EENADU eClassifieds

AUTO

VEHICLES FOR SALE

2017 మోడల్ (August) Toyota Fortuner, High-end మోడల్, ఆటోమేటిక్, బండి నెంబర్: AP05 EC 1111, ఫుల్ ఇంటీ, ఫోరామ్ మెయింటెన్స్ ... అమ్మకమునకు కలదు. ✆ 94418 19973, 93951 33359.

AUTO FINANCE

పాత వాహనాలపై ఫైనాన్స్ సౌకర్యం
2015 పైన మోడల్ గల ట్రాక్టర్లకు అతి తక్కువ వడ్డీ మరియు సులభ పద్ధతి డాక్యుమెంటేషన్‌తో ఫైనాన్స్ సౌకర్యం కలదు. సంప్రదించండి.
సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ విజయవాడ.
8985966475
8500667217
7901677793

పాత వాహనాలపై ఫైనాన్స్ సౌకర్యం
2014 పైన మోడల్ బస్సు, పాత లారీలు, కార్లు, మినీవేన్‌లపై అతి తక్కువ వడ్డీ మరియు సులభ పద్ధతి డాక్యుమెంటేషన్‌తో ఫైనాన్స్ సౌకర్యం కలదు. సంప్రదించండి.
సుందరం ఫైనాన్స్ లిమిటెడ్ విజయవాడ.
9440909723
9440909805
9440909722

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

WANTED
DEALERS AND DISTRIBUTORS
BHARAT ASSAM TEA
వారి దసరా శుభాకాంక్షలు



SP AGENCIES
Cell: 98661 44985, 79815 30158

Wanted CSA, SS, ASM, SO, Chennai Base Edible Oils, Basmati Rice Products Sri Krishna Foods. Ph: 8919478977.

విజయవాడలో గల నెల్లూరు గోలీ సోడా కంపెనీకి క్రింది ఇచ్చిన ఏరియాలలో డీలర్స్ కావలెను. ఏలూరు, రేపల్లె, అవనిగడ్డ, నూజివీడు, నందిగామ, గుడివాడ, మచిలీపట్నం. ✆ 94919 75554, 90909 19029

BUSINESS OFFER

Godrej Jersy Dairy వారి పాలు, పాలపదార్థములు డిస్ట్రిబ్యూషన్ చేయుటకు మరియు పార్లర్ పెట్టుటకు ఆసక్తి గలవారు సంప్ర. ✆ 98489 91419.

WANTED

విజయవాడ కరెన్సీనగర్‌లో నిర్మాణం పూర్తి అయిన లేడీస్ హాస్టల్‌కు 50 Ac లు, 50 సీలింగ్ ఫ్యాన్‌లు, 8 వాషింగ్‌మెషీన్‌లు మరియు CC కెమెరాలు మంచి క్వాలిటి కలవి కావలెను హోల్‌సేల్ డీలర్లు మాత్రమే సంప్ర ✆ 9701731479.

PACKERS & MOVERS

Tirumala Packers & Movers an ISO 9001:2015 Certifed Co. House Hold Goods Shifting any Time any Where. ✆ 97043 64389, 92900 87673.

SOLAR PRODUCTS

Surya Ghar పథకము ద్వారా సబ్సిడీ, తక్కువ ధరలో బ్యాంక్ లోన్ సౌకర్యంతో నాణ్యమైన Solar Project చేయబడును. వివరాలకు సంప్ర: 81792 39699.

BUILDING CONSTRUCTION

గుడివాడ SN పురం బస్టాండ్ ఎదురుగా నందమూరిబాబు గెస్ట్‌హౌస్ Opp 825 చ||గ|| వెస్ట్ 27 1/2 చ.గ. 30 చ.గ.లో గ్రౌండ్ ఫ్లోర్ 5 వేలు చ||అ|| 1st ఫ్లోర్. Fre Fadricate Structure అనుమతుల ప్రకారం నిర్మించి అద్దెకు ఇవ్వబడును. సెల్ నెం. 94406 72752.

Raghava Constructions. We do Building contracts on Turn Key Basis for VMC/APCRDA Approvals, Vasthu, Plans, Elevations & Structural Designs ✆ 98851 12999

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు చుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎటువంటి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సంజయ్‌రామ్ కన్‌స్ట్రక్షన్స్: అతి తక్కువ ధరలో ఇండ్లు, ఇతర ... అమ్మబడును. ... వర్క్స్ కలవు. ✆ 90002 17513.

సూర్య కన్‌స్ట్రక్షన్స్: ఇండ్లు, అపార్ట్‌మెంట్స్, మెటీరియల్ కాంట్రాక్ట్ మరియు డెవలప్‌మెంట్ ... సంప్రదించండి. ✆ 94402 42092.

WATER PROOFING

Sri Kanakadurga Water Proofing. Slabs, Tanks, Bathrooms, All Leakage Works with Chemical Salve. Ph: 9666223481.

EDUCATION

Spot Admissions: BA Rs. 5000, B.Com. 6000, BSc. CSE/ Elec 7000, M.Com/ MA English Just Rs. 12,000, PLNM Degree College, Opp. ANU, 91774 08565.

HOME TUITIONS

C.K.R (ఆన్‌లైన్ & హోమ్) ఆల్ ట్యూషన్స్ Olympiads, జెఇఇ MPC, BiPC, EAMCET, Neet మెయిన్స్, IIT ... ✆ 94924 83175, 89853 57002.

ప్రత్యూష (ఆన్‌లైన్ & హోమ్) ట్యూషన్స్ LKG to PG, NEET, IIT, EAMCET, B.Tech. CA-CPT, BITSAT ఆల్ ట్యూటర్స్ కావాలన్నా. ✆ 92900 05677, 74165 35749.

FINANCIAL SERVICES

మీకు అవసరమైన అన్ని రకముల లోన్స్ ఆంధ్రప్రదేశ్‌లో ఏ జిల్లాలోనైనా ఎక్కడైనా లోన్స్ ఇప్పించబడును మరియు లోన్స్ ఇప్పించుటకు ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. సంప్ర|| శ్రీ సంతోషిమాత లోన్స్ కన్సల్టింగ్ సర్వీసెస్, చిన్నబజార్ రోడ్, కత్తెరవీధి జం||, శ్రీకాకుళం. ✆ 9701157111, 9063568887.

HOME NEEDS

PEST CONTROL

Priyanka Pest: 25 Yrs. Exp. 5 Yrs. Warranty Smell Less Bayer Chemicals (Pest and Other Insects Control). ✆ 94924 82494, 93932 30136.

INDUSTRY

MACHINERY FOR SALE

GEN Samrat హార్వెస్టింగ్ మెషీన్లు, హైడ్రాలిక్, పంపులు, గేర్ బాక్స్‌లు, మోటార్లు, వరికోత మెషీన్లు, విడి భాగాలు. కియరెన్సు సేల్ 50% Dis. Ph:9246249543, 9000688888

PERSONAL CLASSIFIEDS

MISSING

కనబడుటలేదు



మోరా కోటిరెడ్డి గారు
(లేటు మోరా నరసారెడ్డి) పాములూరు
ది. 5-5-2021 నుండి కనిపించడంలేదు. విచారించగా ఎక్కడకు వెళ్ళినది తెలియరాలేదు. తదుపరి 21-7-2021 పాములూరు పోలీసువారికి ఫిర్యాదు చేయగా ది. 23-7-2021 FIR No: 256/2021గా మిస్సింగ్ కేసు నమోదు చేసియున్నారు. నేటికి ఆయన ఆచూకి తెలియరాలేదు. కావున ఎవరికైనా తెలిసినయెడల ఈ క్రింది వీరి కుమార్తె: సరిపల్లి జయలక్ష్మి గారికి తెలియపరచిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.
ఇట్లు: సరిపల్లి జయలక్ష్మి W/o. బాలాజీ రెడ్డి. ఫోన్: 99490 51872

PEOPLE CARE

OLD AGE HOME

శ్రీ వైష్ణవి హోమ్‌కేర్ సర్వీసెస్ విజయవాడ. వృద్ధులకు, పేషెంట్లకు (మంచాన ఉన్నవారికి) అన్నిరకముల సేవలు 24గం||లు చేయడానికి కేర్‌టేకర్స్‌ను, నర్సులను మీ ఇంటి వద్దకు పంపబడును. అమౌంట్: 18,000 to 19,000/- ✆ 99856 48484, 99856 49494

REAL ESTATE

పటమట NTR సర్కిల్ SBI-MED-PLUS, బందర్‌రోడ్ నుండి 5th ఇల్లు చ||గ|| 222 లు, మరియు దుర్గా మహల్ వెనుక రోడ్ 3bhk కొత్త ఫ్లాట్ అమ్మకమునకు కలదు. 63000 65270.

300 చ||గ|| స్థలం + ఇల్లు (సూర్యనారాయణ వీధి, సూర్యారావు పేట) & 3BHK ఫ్లాట్ (2400 చ||అ|| కస్తూరిబాయిపేటలోని పాత అపార్ట్‌మెంట్) అమ్మకమునకు కలవు. విజయవాడ. 98855 55888.

గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, రెడ్డిపాలెం, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కొప్పురావూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర|| జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. A1 రియల్‌ఎస్టేట్, 73823 96677.

దసరా శుభాకాంక్షలతో... గుంటూరు జిల్లాలో శ్రీ భ్రమరాంబపురం కాలనీ & జనచైతన్య ప్లాట్స్ & UDA అప్రూవ్డ్ ప్లాట్స్ & పొలములు. అ/కొ. స్పాట్ రిజిస్ట్రేషన్. మన్నెం లతీష్ గౌడ్. Ph: 98489 86831.

బెంజిసర్కిల్ నుండి పటమట, కానూరు, తాడిగడప, పోరంకి, ఈడుపుగల్లు, కంకిపాడు ఏరియాలో ప్లాట్లు అమ్మలన్నా కొనాలన్నా సంప్రదించగలరు. ✆ 88857 66889.

FLAT FOR SALE

KANURU

కానూరు కెనడీస్కూల్ ఎదురుగా 3BHK ఫ్లోర్ వైజ్ ఫ్లాట్స్ మరియు తాడిగడప మనోజ్‌నగర్‌లో 155 గ||ల G+1 ఇండిపెండెంట్ హౌస్‌లు అమ్మకానికి కలవు. ✆ 70750 17255.

Ready to Occupy, SR ప్యారడైజ్, విజయవాడ - కానూరు - మురళీనగర్ మెయిన్ రోడ్‌లో 2&3BHK ప్రీమియం ఫ్లాట్స్, బెంజిసర్కిల్‌కి 5KM, NTR హెల్త్‌యూనివర్సిటీకి 2KM, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం. ✆ 82977 01800.

PENAMALURU

గృహప్రవేశంకు సిద్ధముగా విజయవాడ, పెనమలూరులో, MRO ఆఫీస్ వద్ద New DLX 2 BHK (1346 S.Ft) ఫ్లాట్స్ - Bank Loan సౌకర్యాలతో 43 లక్షలు. ✆ 97014 83087.

TADEPALLI

గృహప్రవేశమునకు సిద్ధముగా విజయవాడ - గుంటూరు హైవేకి దగ్గరలో తాడేపల్లి టౌన్‌లో, రెయిన్‌బో విల్లాస్‌కి సమీపంలో, నవోదయా కాలనీ నందు 25 ఫ్లాట్స్‌తో, తూర్పు, పడమర ఫేసింగ్‌తో 3 BHK లగ్జరీ ఫ్లాట్స్ (1750 S.Ft.) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

తాడేపల్లి / AIIMS దగ్గరలో 3BHK తేజాస్ రెసిడెన్సీ S.Ft 3,100/- Only. (Including Cupboards & Ceiling) Ready to Occupy. ✆ 82977 01800.

GENERAL

Brindavan Colony beside Siris Rajus House, Spacious Deluxe 3BHK 2285 Sft., E/F Flat 3rd Floor (Rate 1.8 Cr.) Ready to Occupy. ✆ 9440304304.

4BHK Ready to Occupy Luxury Flats for Sale at Vijayacon Square Gurunanak Nagar Colony, Behind Ushodaya. ✆ 94404 96840, 63037 51835.

విజయవాడ, రామవరప్పాడు, బళ్ళెంవారివీధిలో, ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ చొప్పున నిర్మించిన, 3 BHK ఫుల్లీ ఫర్నిష్డ్ ఫ్లాట్ (1900 Sft) అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 92469 77999.

3 BHK, 2 BHK సూపర్ లగ్జరీ ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలవు. ట్రెండ్‌సెట్ మెడోస్ గేటెడ్ కమ్యూనిటీ వెనుక, GVR నగర్, 3వ లైన్, పందిరి రోడ్, VJA. ✆ 98492 44328, 97047 83727.

2 BHK Flat అమ్మకం. మైమార్ట్ ప్రక్కరోడ్, బల్లెంవారి వీధి (మహానాడు రోడ్‌కి దగ్గరలో) St. Anns స్కూల్‌రోడ్ వసతి క్లానిక్, 3rd ఫ్లోర్‌లో 2BHK 1200 S.Ft కబోర్డ్స్‌తో అమ్మకం. (3 బాల్కనీస్ రోడ్ ఫేస్). ✆ 98484 76499.

విజయవాడ, NTR కాలనీలో అన్ని సౌకర్యములతో గృహప్రవేశమునకు సిద్ధముగా ఉన్న నార్త్ & ఈస్ట్ ఫేసింగ్ 3BHK Flat అమ్మకమునకు కలదు. ✆ 93946 26067 / 94903 53541.

VJA, గాయత్రీనగర్, కంచుకోట వారి వీధి, మధువనం, 101, 1st ఫ్లోర్, తూర్పు ఫేస్, ఫర్నిషెడ్ 3 BHK, 1800 S.Ft., 70 గ||, కార్ పార్కింగ్‌తో ఫ్లాట్ అమ్మకు. 88851 23459/ 96426 85017.

3BHK లగ్జరీ ఫ్లాట్ అమ్మకము 3rd ఫ్లోర్ తూర్పుఫేసింగ్ 2,600 S.Ft. లిఫ్ట్, 2 కార్ల పార్కింగ్ సౌకర్యంతో. శ్రీ రామచంద్రనగర్, ఆయుష్ హాస్పిటల్ వద్ద. ✆ 92488 68272, 91418 56789.

3 BHK డీలక్స్ ఫ్లాట్స్ 1450 Sft. గృహప్రవేశానికి సిద్ధంగా విజయవాడ అయ్యోధ్యనగర్ సాయిబాబాగుడి రోడ్డులో అమ్మకంనకు కలవు. ✆ 99590 10777.

VJA, మధురానగర్, గద్దెవారి పొలాలు ప్రక్కన వినాయకనగర్‌లో గృహప్రవేశానికి సిద్ధంగా వున్న 2B/R ఫ్లాట్స్ (1008 చ||అ||) ఈస్ట్ - నార్త్ ఫేసింగ్ తో అమ్మకం. ✆ 92962 05727.

Fortune Homeland 3BHK Luxury Flat in Gated Community 1980 Sq.Ft. with Car Parking, Trendset Meadows, Madhura Nagar, VJA. ✆ 98481 54222

VJA, Eluru Road, BSNL Near, Maruti Nagar, Sri Ramulu Street, Lane BP Bunk, 2 BHK (850 S.Ft) Flat Sale. 2nd Floor, UDS 50 Sq. Yards. ✆ 98851 12999.

3BHK 1800 Sq.ft New Luxury Flats at Vijaya Lakshmi Colony Mahanadu Road with Wood Work and all Amenities. ✆ 94405 28023.

2BHK -39 Lakhs, 3BHK -58Lakhs ఫ్లాట్స్ AT- సెమిగేటెడ్ కమ్యూనిటీ నందు. 1170 S.Ft., & 1560 S.Ft., ఈడ్పుగల్లు, విజయవాడ - మచిలీపట్నం హైవేకు అతి సమీపముగా కలవు. ✆ 94944 76303, 98480 55344.

గన్నవరం సెంట్ జాన్స్ స్కూల్ ప్రక్కన శ్రీ నగర్ కాలనీలో భాను ఎంపైర్ నందు న్యూగా ఉన్న 2BHK, 3BHK ఫ్లాట్స్ రెడీ ఆక్యూపెన్సికి అమ్మకమునకు కలవు. సంప్ర: ✆ 98481 47485.

3 BHK ఇండివిడ్యువల్ లగ్జరీ ఫ్లాట్ (CRDA) Ready to Occupy బందరురోడ్డు టైం హాస్పిటల్ వెనుక వరలక్ష్మిపురంలో (బ్యాంక్ లోన్‌తో) ✆ 76719 22845.

గృహప్రవేశమునకు సిద్ధముగా 2 BHK & 3BHK ఫ్లాట్స్ ప్రసాదంపాడు వివేకానంద స్కూల్ రోడ్ లో, నేషనల్ హైవేకి 100. మీ దూరంలో ఎకరం స్థలంలో 75 ఫ్లాట్స్‌తో బొప్పన వారి సంకల్ప్ కాసా అపార్ట్‌మెంట్ నందు A/C, జిమ్, చిల్డ్రన్ ప్లే ఏరియా, పార్క్ మొ || సౌకర్యములతో అమ్మకమునకు కలవు. ✆ 99088 45511, 99088 45111.

3BHK 1850 Sq ft ఫుల్లీ ఫర్నిష్డ్ లగ్జరీయస్ ఫ్లాట్స్ ఫ్లోర్‌కి ఒక్క ఫ్లాట్ రెడీ టు ఆక్యుపై ప్రైమ్ లొకేషన్, ఆయుష్ హాస్పిటల్ దగ్గర, కరెన్సీనగర్. ✆ 90524 13111, 93901 11339.

నందిగామ రైతుపేట సెంటర్ LP థియేటర్ ప్రక్కన నిర్మించిన విఘ్నేష్ ప్లాజా నందు కమర్షియల్ షాప్స్ మరియు 2BHK ఫ్లాట్స్ గృహప్రవేశమునకు సిద్ధంగా కలవు. ✆ 76800 70510.

బందరురోడ్డు అశోక్ నగర్ పప్పులమిల్లు సెంటర్‌కు అతిసమీపమున నిర్మించిన 3 BHK (ఫ్లోర్‌కి 2 ఫ్లాట్స్) గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. ✆ 94940 51157.

VJA, సూర్యారావుపేట, గోవిందరాజులు నాయుడు స్ట్రీట్, రేకుల షెడ్ స్కూల్ ప్రక్కన, శ్రీచక్ర అపార్ట్‌మెంట్‌లో, 5th ఫ్లోర్, ఈస్ట్ ఫేస్ 2 B/R ఫ్లాట్ అమ్మకం. ✆ 93474 32499, 98491 85739.

VJA భవానీపురం నేషనల్ హైవే ప్రక్కన Caliber Utsav Apt., 1st ఫ్లోర్ W/F 2BHK Flat, E/F 3BHK Flat అన్ని సౌకర్యాలతో అమ్మబడును. ✆ 98481 10246.

ప్రశాంతినగర్, లయోల కాలేజ్, కళాదర్శిని ప్రక్కన శ్వేత ఎంక్లేవ్ నందు 1150 S.Ft, W/F, లిఫ్ట్, కార్ పార్కింగ్ గల 2 BHK ఫ్లాట్ అమ్మబడును. సంప్ర: ✆ 94949 58888.

యనమలకుదురు, రామలింగేశ్వరనగర్‌లో GK Towers, Flat No-2. బ్యాంకువారు ద్వారా అమ్మకమునకు కలదు. ✆ 9550195135, 9959831538.

ప్రసాదంపాడులోని వికాస్ పబ్లిక్ స్కూల్ ఎదురు సందులో 2BHK ఫ్లాట్, కారు పార్కింగ్‌తో అమ్మబడును. బ్యాంక్ లోన్ సౌకర్యం ✆ 93927 08230, 99088 74037.

హిమాలయ బిల్డర్స్. కానూరు మన కళ్యాణ మండపం దగ్గర, 3rd ఫ్లోర్‌లో, న్యూ 3BHK ఫ్లాట్ (1938 Sft.) గృహప్రవేశమునకు సిద్ధముగా కలదు. డెవలప్‌మెంట్‌కు సైట్స్ కావలెను. ✆ 99483 64836.

విజయవాడ, సిద్ధార్థ నగర్, SBI కాలనీ-2లో, ఫ్లోర్‌కి 1 ఫ్లాట్ చొప్పున నిర్మించిన 3 BHK డీలక్స్ ఫ్లాట్స్ (2450 S.Ft.) ★ భారతీనగర్‌లో 3500 S.Ft. సూపర్ డీలక్స్ ఫ్లాట్, 3 కార్ల పార్కింగ్‌తో అమ్మకం. ✆ 94406 61789.

నున్న D.Mart ఎదురుగా గల అపార్ట్‌మెంట్స్‌లో 2BHK (875) S.Ft., 2,700/-కు, 3BHK (1134) S.Ft. 3,000/-కి అమ్మకానికి కలవు. లిఫ్ట్, కార్ పార్కింగ్‌తో. ✆ 90005 02222.

దుర్గాపురం రాజీవ్‌గాంధీ వీధిలో TVR మునిసిపల్ High School దగ్గర ఉత్తరం రోడ్ తూర్పు ఫేసింగ్ 2BHK ఫ్లాట్స్ (1170S.Ft) అమ్మకం మీ స్థలములో మెటీరియల్ కాంట్రాక్టుపై వర్కచేయబడును. ✆ 94403 20398, 93943 24991, 92945 61111.

మారుతీనగర్ ప్రకాశరావు వీధిలో 4BHK, లోటస్ సెక్టార్ 4లో 3BHK 4వ ఫ్లోర్, మహానాడురోడ్ గణేష్ నగర్ కాలనీ, 1వ రోడ్‌లో ఫ్లోర్‌కి 1 చొప్పున 3BHK, పైపుల రోడ్‌లో (గ్రౌండ్ & ఫస్ట్ ఫ్లోర్ కమర్షియల్ బిల్డింగ్ (102 చ||గ||) అమ్మకం. ✆ 93953 01959, 93943 24991, 92945 61111.

పోరంకి, ప్రియాఫుడ్స్ ఎదురు రోడ్, 2BHK, 3BHK ప్రీమియం క్వాలిటీ, ఫ్లాట్స్, క్లాస్ లొకేషన్, టాప్ బ్రాండ్స్‌తో నిర్మాణం. గృహప్రవేశానికి సిద్ధం. ✆ 76740 82458.

కంకిపాడు గ్రామంలో NH5 ప్రక్కన నూతనంగా నిర్మించబడుతున్న చెర్రీస్ హైట్స్ అపార్ట్మెంట్ నందు 2BHK ఫ్లాట్స్ అమ్మకానికి కలవు. S.Ft 3000/-లు మాత్రమే. ✆ 98483 33868.

కానూరు సిద్ధార్థనగర్ 1st లైన్ E/F న్యూ 3BHK ఫ్లాట్స్ (ఫ్లోర్‌కి 1 ఫ్లాట్) ఫుల్లీ ఫర్నీష్డ్ విత్ కబోర్డ్స్, కార్‌పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యములతో అమ్మకమునకు కలదు. ✆ 79932 85116.

భవానీపురం HBకాలనీలో Opp: LIC బిల్డింగ్ రోడ్డు, ఓల్డ్ MIG, గ్రౌండ్ మరియు 2nd ఫ్లోర్లో ఫ్లాట్స్ 535 S.Ft, 52 గజాలు రిజిస్ట్రేషన్. @ 22 లక్షలు. ✆ 93929 69028.

విజయవాడ, విశాలాంధ్ర రోడ్డు, మెట్రో ప్రక్కన, మై హోం అపార్ట్‌మెంట్, Bబ్లాక్, ఫస్ట్ ఫ్లోర్, 3BHK ఫ్లాట్ 2 కార్ పార్కింగ్‌లతో అమ్మకం. ✆ 90598 46136, 92464 70758.

విజయవాడ పప్పుల మిల్లు మన కళ్యాణ మండపం నుండి మహదేవపురం మీదుగా కానూరు వెళ్ళే రోడ్డు ఫేసింగ్ ఫ్లోర్‌కి ఒకటి చొప్పున పూర్తి ఇంటీరియర్‌తో న్యూలగ్జరీ 3BHK ఫ్లాట్లు అమ్మకం. ✆ 99898 15888.

పటమట గోల్డెన్ టవర్స్ 4th ఫ్లోర్‌లో 2B/R Flat, కబోర్డ్స్, కారు పార్కింగ్, లిఫ్ట్ సౌకర్యంతో అమ్మకం. 40 లక్షలు, Negotiable. ✆ 94417 91064, 63097 89888.

HOUSE FOR SALE

TADIGADAPA

తాడిగడప డొంకరోడ్డు చెరువు దగ్గర, ఫ్లోర్‌కు 1 ఫ్లాట్ (3BHK) చొప్పున నిర్మించిన New G+3 గ్రూప్ హౌస్ మొత్తంగా / విడిగా అమ్మకు. (నార్త్ & వెస్ట్ రోడ్స్) : ✆ 93921 40089 / 99480 15747.

GENERAL

ఉయ్యూరు - గుడివాడ రూట్‌లో ఊరి మధ్య 50సెంట్లలో గల కొబ్బరితోట & పండ్ల మొక్కలు ఫామ్‌హౌస్‌తో సహా అమ్మకమునకు కలదు. సంప్ర: ✆ 95024 66890.

4 BHK LUXURY VILLAS @ Poranki
★ King Sized Bed Rooms
★ Double Height Living
★ 2 Car Parking
★ Club House with Pool
★ Terrace Garden
★ Premium Gated Community
BHAVISHYA ESHANYARAAGA
✆ 99889 63339, 99889 53339

దసరా అద్భుత ఆఫర్: గోసాల చైతన్య కాలేజీకి దగ్గరలో అతిపెద్ద వెంచర్‌లో.. గేటెడ్ కమ్యూనిటీలో ఇండిపెండెంట్ హౌస్‌లు, విల్లాస్, అపార్ట్‌మెంట్స్, లేఅవుట్ ప్లాట్లు అతి తక్కువ ధరలలో అమ్మబడును. ✆ 70950 59166.

విజయవాడ, పటమటలంకలో 327 చ||గ||ల్లో ఉన్న 2స్టేర్స్ బిల్డింగ్స్ (నార్త్ ఈస్ట్) అమ్మకమునకు కలవు. డోర్ నెం.63-2-14 (నోబ్రోకర్స్). ✆ 90004 29792, 99596 02102.

గుండెమెడ దగ్గర 3 యకరములు & లయోలా కాలేజ్ దగ్గర 267 గజాలు ఇల్లు, పోరంకిలో 168 గ||లు ఇల్లు అమ్మకమునకు కలవు. మరియు 3 ఫ్లోర్ల ఇల్లు అద్దెకు ✆ 98496 33982.

విజయవాడ పైపులరోడ్డు వాంబే కాలనీ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా 125 చ.గ.లలో న్యూ 3 ఫ్లోర్ల బిల్డింగ్ మరియు 2 BHK ఫ్లాట్ ప్రశాంత్ కాలనీ రోడ్ నెం.8లో అమ్మకం. ✆ 80746 23884, 83176 37676.

కానూరు కెనడీ స్కూల్ దగ్గర, అన్నే ఆరుణ కన్వెన్షన్ రోడ్‌లో నార్త్ ఫేస్‌తో 151చ||గ||లలో మాచే నూతనంగా నిర్మించిన G+1 పుల్లీ ఫర్నిష్డ్ ఇండిపెండెంట్ హౌస్ అమ్మకం. రెడీ టు ఆక్యుపై ✆ 99490 57000

విజయవాడ చిట్టినగర్‌లో 690 గజములలో గల పాత బిల్డింగులు అమ్మకమునకు కలవు. సంప్ర: 89785 00936.

LAND FOR SALE

NUNNA ROAD

నున్న Vikas College రోడ్డులో జగనన్న కాలనీ వెనుక 10 సెంట్లు Farm Land కేవలం: రూ. 20 లక్షలకు మాత్రమే లభించును. ✆ 7997800008, 9848665559.

GENERAL

విజయవాడ సిటీ న్యూబైపాస్ రోడ్డుకు అతి దగ్గరలో తూర్పు, ఉత్తరం, పడమర ఫేసింగ్‌తో 30 వేలు గజం ఉన్నచోట 20 వేలకే. 20 సెంట్లు. అర్జెంట్ సేల్. ✆ 62817 46066, 96429 13333.

కోకో, కొబ్బరి, వరి, పామాయిలు తోటలు మరియు ఇండస్ట్రీయల్‌కు ఉపయోగపడే ల్యాండ్స్, అమ్మాలన్నా, కొనాలన్నా సంప్రః ✆ 62810 03074.

గోసాల బందరు రోడ్డుకి 1/2 Km చైతన్య కాలేజ్ దగ్గర, వెస్ట్ ఫేస్ 400 చ||గ||లు ఇళ్ళ స్థలము మరియు కనుమూరు బందరు రోడ్డు ఫేసింగ్‌తో 4 ఎకరముల పొలము అమ్మబడును. సంప్ర: 94911 23645.

తూ||గో||జిల్లా నల్లజర్ల మం|| పోతవరం గ్రామంలో 4 ఎ|| 80 సెం|| లేత పామాయిల్ భూమి & కొయ్యలగూడెం మం|| పొంగుటూరులో కొయ్యలగూడెం రోడ్‌ను ఆనుకొని 2 ఎ|| 09 సెం|| కొబ్బరితోట అమ్మకము. Cont: 98494 38306.

అమరావతి రాజధాని పరిధిలో కంతేరు నుండి తాడికొండ వెళ్ళు రహదారికి సమీపంలో డొంకరోడ్ ఫేసింగ్‌లో 1/2 ఎకరం భూమి అమ్మకమునకు కలదు. సంప్ర|| 99592 43663.

తిరుపతి జిల్లా ఓజిలి మండలం ఆర్మేనుపాడు గ్రామంలో 133 ఎకరముల పండ్ల తోట అమ్మకమునకు కలదు. సంప్ర|| ✆ 94401 83778.

గన్నవరం నుంచి నూజివీడు రోడ్డులో రోడ్డు ఫేసింగ్, కమర్షియల్ 50 సెంట్లు మొత్తంగా గాని, విడివిడిగా గాని అమ్మకం. సెంటు 2.5 లక్షలు. ✆ 63028 86538.

PLOT FOR SALE

KANURU

కానూరు, కామినేని హాస్పిటల్ రోడ్డు, పోరంకి, రాఘవ ఎస్టేట్స్, జనచైతన్య ఈడుపుగల్లు, కంకిపాడు చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచినవారు డైరెక్ట్ పార్టీ సంప్ర: ✆ 98485 87376.

PENAMALURU

గోసాల బందరు రోడ్డుకి & విజయవాడ Airportకి దగ్గరగా CRDA లేఅవుట్ గేటెడ్ కమ్యూనిటీ హౌసింగ్ కాలనీలో ఓపెన్ ప్లాట్లు & హౌసెస్ మీ ప్లాన్ ప్రకారం నిర్మించబడును. ✆ 78936 56445.

TADEPALLI

హ్యాపీక్లబ్ వెనుక, శాంతి హౌసింగ్, అమరావతి టౌన్‌షిప్, రాజధాని, చిన కాకాని, కాజ రామకృష్ణ హౌసింగ్ మంగళగిరి చుట్టుప్రక్కల ప్లాట్లు అమ్మదలచిన వారు సంప్ర. ✆ 98485 87376.

వడ్డేశ్వరంలో DGP ఆఫీసుకు 1 KM పరిధిలో NON లే అవుట్ ప్లాట్లు కలవు. కేవలం 14,000/- చ||గ|| 99636 43786

GENERAL

హరివిల్లు వారి 15వ 5ఎకరాల మెగా హౌసింగ్ ప్రాజెక్ట్ VJA 20 ని|| దూరంలో న్యూ బైపాస్‌కి 1kmలో ఇంటి నిర్మాణానికి అనువైనది. నెప్పలి కంకిపాడులో. ✆ 95507 63551.

పునాదిపాడు గుడివాడ రోడ్‌లో అభినందన హౌసింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో తూర్పు- ఉత్తరం కార్నర్ 355 చ||గ||లు ప్లాటు అమ్మకానికి కలదు. ✆ 94942 87778, 73824 22777.

PLOT FOR SALE
AP రాజధాని అమరావతికి సమీపంలో ORR కి దగ్గరలో CRDA లే అవుట్ లో ప్లాట్స్ చ||గ|| 6,999/- కలది కేవలం 4,999/- కే
ఈ ఆఫర్ 2 రోజులు మాత్రమే
9030956555

దసరా ఆఫర్- నెలకు 10,000/- ఆదాయంతో 10నెలలు 5 మందికి మాత్రమే. అమరావతికి 15KM, HYD హైవేకు 4KM, ORRకు 200మీ||, కుచికచర్ల దగ్గర, ఇళ్ళప్రక్కర, CRDA వెంచర్, స్పాట్ రి||, బ్యాంకు లోన్. ✆ 88018 03689.

దసరా ఆఫర్, 8 గ్రా|| గోల్డ్ & రిజి|| ఫ్రీ. మల్లవల్లి 940 కంపెనీలకు & ఇళ్ళకు దగ్గర్లో, 60 అ|| బస్సు రోడ్డుకు ఆనుకొని, CRDA వెంచర్, బ్యాంకు లోన్ కలదు. ✆ 88018 03689.

VJA, నున్న HP పెట్రోల్ బంక్ ప్రక్కన నూజివీడు హైవే 3వ ప్లాట్ కరెంట్ సౌకర్యం 312గ|| గజం: 25,000/-, పాతపాడు -145గ|| గజం: 9,000/- మాత్రమే. ✆ 96182 82731.

యనమలకుదురు మెగా ట్యాంక్ దగ్గర 36x50 కొలతలతో తూర్పు ఫేసింగ్ ప్లాట్ అమ్మబడును. తాడిగడప, పెదపులిపాక డొంక రోడ్లో సర్వే నెం. 51/3లో గజం 18,000 (60x40 కొ||)లో. ✆ 83339 45222.

విజయవాడ జంక్షన్ నున్న గ్రామం సూరంపల్లి బస్ రోడ్డుకి ఎదురుగా AP CRDA లేఅవుట్ వెంచర్ నందు 204 చ||గ||ల ఓపెన్ ప్లాటు అమ్మకం. చ||గ|| 14,000/- రూ||లకే. ✆ 90322 12829.

HYD హయత్‌నగర్, కోహెడ, మజీద్‌పూర్, బాటసింగారం, పిగ్లిపురం, మల్కాపూర్, లక్కారం, గుండ్రంపల్లి, చౌటుప్పల్, జలల్‌పూర్, పోచంపల్లిలో ప్లాట్లు. అ/కొ. Ph: 95500 66888

విజయవాడ గుణదల ఇన్నర్‌రింగు రోడ్డుకి దగ్గరగా ప్రైమ్ ఎవెన్యూ గేటెడ్ కమ్యూనిటీ నందు తూర్పు ఫేసింగ్‌తో 828 & 828 చ||గ||ల స్థలములు - 2 అమ్మకం (నోబ్రోకర్స్) ✆ 87905 99799.

చోడవరంలో 150 గజాలు, పెనమలూరులో (శ్రీహరి గార్డెన్స్) ముందు 120 గజాలు అమ్మకానికి కలవు. Direct Party No. Contact: 90257 22299

కంచికచర్లకు అతిదగ్గరలో గ||4499/- మరియు 6999/- మరియు గన్నవరంలో గ|| 3200/- ఫిక్స్‌డ్ రేటు. అమరావతి దిడుగులో CRDA గ|| 10,000/-. ✆ 72073 17577.

దసరా కానుక! చ.గ. 13 వేలు. 12 వ తేదీ దసరా లోపు బుక్ చేసుకున్న వారికి గజానికి 1,500/- తగ్గింపు. అమరావతి, ధరణికోట ఔటర్ రింగ్ రోడ్డును ఆనుకొని. CRDA అప్రూవల్. లోన్ సౌకర్యం. 94905 17066.

అమరావతి & గ్రేటర్ విజయవాడలో CRDA అప్రూవ్డ్ గల 200 గజాల ప్లాట్లు తక్కువ ధరలలో అమ్మకమునకు కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్. Ph: 9502822335.

మీ పెట్టుబడికి ఇదే సరైన సమయం! రాజధాని పరిధిలో తాడికొండ, పాములపాడు నందు CRDA ప్లాట్లు సులభ వాయిదాల పద్ధతిలో కలవు. బ్యాంక్ లోన్ సౌకర్యంతో స్పాట్ రిజిస్ట్రేషన్‌తో కూడా. 99082 27609.

VJA, రాజధాని అమరావతి, మంగళగిరి, గన్నవరం, బందరురోడ్డు, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ., నున్న నూజివీడు రోడ్డు, కంచికచర్లలో DTCP & APCRDA ప్లాట్స్ చ||గ|| 1,900/- నుండి 12,900/- సంప్ర: ✆ 93906 65999.

గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండలో హైవేను ఆనుకుని ఇండ్ల స్థలములు మరియు గొడౌన్‌కు అనుకూలమైన 60 సెంట్లు స్థలం అమ్మకు. ✆ 93468 70135, 98482 50305.

VJA, S.N పురంలో 450 గ|| స్థలం ★ గుణదల పడవులరేవు 60 గ||లలో G+2 బిల్డింగ్ ★ అజాపురంలో 55 సెంట్లు భూమి అమ్మబడును. ఆదిత్య. ✆ 89190 50128.

గుడివాడ బైపాస్ రోడ్డులో స్కందా అపార్ట్‌మెంట్స్ ప్రక్కన తూ/ద. రోడ్డు 264 చ||గ|| స్థలం అమ్మకానికి కలదు. ✆ 99663 60356.

విజయవాడ సిటీ బందర్‌రోడ్ CRDA అప్రూవ్డ్ లేఅవుట్ LP RERA ప్రీమియం ఓపెన్ విల్లాస్ ఫుల్ డెవలప్‌మెంట్ ప్లాట్స్ చ||గ|| ఆఫర్ రేట్ 12000/- బ్యాంక్ లోన్ & స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 7893800789.

విజయవాడ ఎయిర్‌పోర్ట్‌కి 10 నిమిషాలు దూరంలో ఫామ్ హౌస్‌కి, రిసార్ట్‌కి అనుకూలమైన తూర్పు, పడమర రోడ్డుల మధ్య 1150 గజాల స్థలం, గజం : 4500/- కి అమ్మకు . ✆ 63028 86538.

మచిలీపట్నంకు 9కి||మీ|| దగ్గరలో మల్లవోలు మెయిన్ సెంటర్‌లో 10 సెంట్ల స్థలం అమ్మబడును. ✆ 89198 40736, 93964 06077.

5 గ్రాముల బంగారం ఉచితం, 5 లక్షలకే 121 గజాల ప్లాట్ కొనండి, బంగారం ఉచితంగా పొందండి. Ph: 8332844579.

COMMERCIAL SPACE FOR SALE

ఏలూరుజిల్లా ద్వారకా తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి గుడి నుండి 1Km. 2 ఎ- 25 సెంట్లు కమర్షియల్ Land for Sale. ✆ 83338 06524, 95336 64222.

COMMERCIAL BUILDING FOR SALE
2.50 P/M Rental Income
C+G+2 (300 sqyds)
at VIJAYAWADA
Near Vijaya Talkies
9491756458
9494959855

LEASE

గూడవల్లిలో మా 2 ఎకరములలో మీరు కోరిన విధముగా స్కూల్స్ & డే స్కాలర్స్ కాలేజీలకు, ఇన్స్టిట్యూషన్‌కు అన్ని సౌకర్యములతో కట్టించి అద్దెకు ఇవ్వబడును. ✆ 93946 26067.

LEASE/ RENT

విద్యా సంస్థలకు / హాస్టల్స్‌కు అనువుగా కానూరు మెయిన్ రోడ్డు మాలెంపాటి వీధిలో ఒకొక్క ఫ్లోరు 1000 S.Ft. తో G+3 బిల్డింగ్ మరియు 350 S.Ft. గల 2 షెడ్లతో అద్దెకు / లీజుకు ఇవ్వబడును
✆ 99491 77788

PROPERTY FOR SALE

5 ఫ్లోర్స్ బిల్డింగ్ అమ్మకం కరెన్సీనగర్‌లో
12000 చ||అ||, 35 రూములు కల్గి ఉన్న 5 ఫ్లోర్స్ బిల్డింగ్ ఆఫీసులకు, హాస్పిటల్స్‌కు, కాలేజీలకు అనుకూలమైన బిల్డింగ్ అమ్మకం
✆ 99124 84646

LEASE/ SALE

GOLLAPUDI

గొల్లపూడి ఒన్ (1) సెంటర్‌లో పుల్లీ ఫర్నిష్డ్ 3BHK అపార్ట్‌మెంట్ ఫ్లాట్ అమ్మకం / అద్దెకు / లీజుకు ఇవ్వబడును. కాంటాక్ట్ సెల్: 83099 13134.

TO LET

3BHK for Rent Abhinav Enclave Ballem Vari Street, Ramavarappadu. Lift, Generator, Car Parking Available. Employees Preferred. ✆ 98480 75914, 99120 25496.

3 BHK for rent, behind AP Mining Corp, 100 Feet Road, Tadigadapa, Mob: 97295 54305.

3BHK Flat East/Face, Near Benzi circle, MG Road, VJA.1800 Sft, Fully Interior, 24/7 Water, Current, Security. Ph: 9885793555

4th Mainroad Plot, Film Colony, 3BHK Independent House for Rent Jayaprakash nagar, Vijayawada. Contact: 94419 29136.

A Spacious and Fully Furnished, Very Good 3BHK Apt, Available in Machavaram, Vijayawada For Rent or Sale. Recent Construction with all Amenities. Prime Location with Easy Access to Eluru Road, Offices, Shopping, Schools, Colleges. Contact: 98661 23491.

Air-Conditioned 2 Bedroom with New Furniture for Rent @ lotus Bhavanipuram,VJA. Contact. ✆ 98481 14399.

తాడిగడప డొంక రోడ్డులో 2BHK ఇండివిడ్యువల్ హౌస్ అద్దెకు కలదు. ఎంప్లాయీస్‌కి మాత్రమే. ✆ 99485 67421.


VJA, మేరీస్టెల్లా కాలేజి దగ్గర 3BHK ఇండిపెండెంట్ ఇల్లు 1st ఫ్లోర్ ఏసీలు, గీజర్లు, 2 కార్ పార్కింగ్‌ల ఇల్లు అద్దెకు కలదు. ఫోన్ : 76750 19123

COMMERCIAL

కానూరు: ఆటోనగర్ రోడ్డు, నవత ట్రాన్స్‌పోర్టు సమీపంలో వైష్ణవి కాంప్లెక్స్ నందు 2000 చ|| అ కమర్షియల్ స్పేస్ గోడౌనులకు, బ్యాంకులకు, ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 95815 22111.

తెనాలి చెంచుపేట మెయిన్ రోడ్‌లో G+5 కమర్షియల్ బిల్డింగ్ 30,000 S.Ft. ఫ్లోర్‌వైజ్‌గా) మొత్తంగా లీజుకు/ అమ్మకం. & 790 గ||లోని డూప్లెక్స్ ఇల్లు అమ్మకం. ✆: 80880 28917.

G+3 For Rent
Each 1,500 S.Ft with Lift



Hanumanpet, VJA-3
✆ 89859 66286

విజయవాడ, ఏలూరురోడ్డు రామవరప్పాడు రింగు కె హోటల్ ప్రక్కన యూనియన్ బ్యాంక్ ఆనుకొని 980 చ||అ||ల గ్రౌండ్‌ఫ్లోర్ బిల్డింగ్ ఆఫీసులకు, షోరూమ్‌లకు అద్దెకు ఇవ్వబడును. ✆ 95154 61626.

విజయవాడ సత్యనారాయణపురం భగత్‌సింగ్ రోడ్, కెనరా బ్యాంక్ ప్రక్కన 2nd ఫ్లోర్ 2,400 S.Ft ఆఫీస్‌కు అద్దెకు కలదు. ✆ 98483 94515.

సూరంపల్లి నూజివీడు రోడ్డులో ALEAP ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లో ప్లాట్ నెం:1 నందు 8400 S.Ft 3 స్టేర్స్ బిల్డింగ్ కమర్షియల్ లిఫ్ట్‌తో గోడౌన్స్‌కు & ఇండస్ట్రీస్‌కు అద్దెకు. ✆ 94401 74206.

TOLET for clinic or labs. 2200 sft ground floor, 4 lp & 3 op rooms, lab, pharmacy with parking. Nakkal road, Vja. 63050 82079, 9381148327.

COMMERCIAL SPACE RENT / LEASE
పోరంకి - నిడమానూరు రోడ్
పోరంకి సెంటర్ నుండి 1K.M VRR శిరోమణి అపార్ట్‌మెంట్స్‌లో రోడ్‌ఫేస్ 1st, 2nd, 3rd, 4th & 5th ఫ్లోర్స్‌లలో
(2200 SFT per Floor)
కమర్షియలల్ స్పేస్ అద్దెకు కలదు.
Contact :
818 592 1111
818 593 1111

Centrally located area of 2000 Sq.Ft in Gannavaram, 100 Mts National Highway, ground floor, besides SBI, suitable for hospitals, showrooms, financial institutions, software, offices, any commercial use. contact:- 9010189888, 8919322073

1) 3060 Sft. G/F Behind Metro for Diagnostic Labs, Medical C&F. 2) 12000 Sft. 1,2,3 Floors MG Road Facing for Schools & Colleges Poranki. ✆ 94411 55799.

కంకిపాడు - గన్నవరం రోడ్‌లో 1000 చ||అ|| (G+1) కమర్షియల్ బిల్డింగ్, బ్యాంక్, ఆఫీసు, క్లాత్‌షాపులకు అద్దెకు కలదు. ✆ 80199 44900.

JOBS

REQUIRE FEMALE Academic Counselors 2 No's in Vijayawada for Nakshatra Abroad Education. Patamata Salary: 18k to 23k. Qual: BE/B.Tech. ✆ 96031 36899.

WANTED
ACCOUNTS MANAGER
A Leading GBS Pvt. Ltd. Company in Kanuru Vijayawada is Seeking an Accounts Manager. Qualifications: CA Inter/ M.Com Minimum 5 Years Experience in Company Operations. Send CV to
gbsplbza@gmail.com

Wanted Telecallers / Counselors for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. ✆ +91 89775 04377

Wanted for Retail Chain in Vijayawada.1) Accountant. Salary Rs.18,000 to 25,000, 2) Experience Accountant. Salary Rs. 22,000 to 30,000. Sonovisionresumes@gmail.com

కావలెను
గుడ్‌విల్ ట్రేడింగ్ కార్పొరేషన్
గొల్లపూడి, విజయవాడ సంస్థ నందు FMCG PRODUCTS అమ్ముటకు అనుభవం కలిగిన
SALES PERSONS-5 Numbers మరియు
అకౌంటింగ్ నాలెడ్జ్ కలిగిన
కంప్యూటర్ ఆపరేటర్స్-2 Numbers కావలెను.
Please Send CV to
73311 77443 Whatsapp only
Email ID
goodwillgollapudi@gmail.com
Walk in on 14-10-2024

హోల్‌సేల్ బట్టల షాప్‌లో 3years అనుభవం గల Tally Full Time Accountant (M/F) కావలెను. జీతం: 20 వేలు, వస్త్రలత, షాప్ నెం.157, VJA. ✆ 96764 27321, 79895 21534.

ప్రింటింగ్ ప్రెస్ నందు పనిచేయుటకు పేజిమేకర్, ఫొటోషాప్ తెలిసిన అనుభవంగల DTP ఆపరేటర్స్ కావలెను. ✆ 99128 99828, 94910 71742.

Tally Prime + GST + TDS Practical Courses & Certification by Tally Education P.Ltd. Please Contact: Veda Computers, Vijayawada-4. ✆ 98485 82191.

Wanted Sales Manager, Sales Executive 10 Nos. Backend 6 Nos. For FMCGs CFA/ Distributor, Gokula Enterprises. Salary : Pay +Inc. G:M/F. Interested Candidates. ✆ 84990 09696 / 83330 31177.

Wanted Operators & Super visors, Fitters, Electricians, Mechanics. ITI / Diploma Holders. Cont : BVS Dist. ✆ 91007 74351, 95502 23741.

కంకిపాడు సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు దగ్గర దస్తావేజు లేఖరి కార్యాలయంలో పనిచేయుటకు అనుభవము గల తెలుగు టైపిస్టు కావలెను. ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్: 9963790140

విజయవాడలో ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థలో పనిచేయుటకు టీంలీడర్స్ మరియు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించవలసిన నెంబరు. ✆ 90307 44999, 90599 33363.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (M) & లేడీ క్లర్క్స్ కావలెను. Qlf. 10th. ప్రియాంక ఫైనాన్స్, కోదండరామిరెడ్డి వీధి, గవర్నరుపేట, విజయవాడ. ✆ 98488 39877.

మహిళలకు ప్రభుత్వరంగ సంస్థలలో కేరిర్ ఏజన్సీ ఇంటివద్ద నుండే చేసుకొనవచ్చును. హౌస్‌లోను వెహికల్ లోను సదుపాయాలు 10th పాస్ 18 సం||లు ఉండాలి. 6000/- నెలకు . ✆ 83745 07999.

హరేకృష్ణ హోంకేర్. విజయవాడ నందు వృద్ధులను / పేషంట్స్ / చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. ✆ 96405 28899, 96406 48899.

విజయవాడ మొగల్‌రాజపురంలో గల స్కూల్ నందు పనిచేయుటకు ఆయా కావలెను. సమయం: ఉ||8.00 గం||ల నుండి సాయంత్రం 6.45 గం||ల వరకు. జీతం: రూ. 14,600/- , సంప్ర: 85230 58441.

మంగళగిరిలోని ప్రముఖ కన్స్ట్రక్షన్ కంపెనీ నందు పనిచేయుటకు టాలీ తెలిసిన అకౌంటెంట్ కావలెను. ✆ 98853 99799, 87900 78465.

ప్రముఖ కంపెనీ యొక్క వెహికల్‌తో పాటు తిరుగుతూ మార్కెటింగ్ చేయుటకు ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (ఆకర్షణీయమైన జీతం). సంప్ర: ✆ 95534 49541.

పంపుబాయ్స్ / గార్ల్స్ కావలెను. విజయవాడ మహానాడు రోడ్డులోని పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు జీతం :12,500 +ESI. సంప్ర: ✆ 98664 71452.

కంకిపాడు అనుభవం కలిగిన DTP ఆపరేటర్ మరియు తెలుగు చదవటం వ్రాయటం వచ్చిన వారు M/F 30Y||rs లోపు వారు కావలెను. కంకిపాడు పరిసర ప్రాంతం వారికి ప్రాధాన్యత. ✆ 99898 15888.

MARKETING/ SALES

Marketing Manager, Marketing Executives with 2+ Yrs Exp & Proven Track Record for Mahatru Media Solutions, VJA . Call: 80966 27999 to Apply.

DRIVERS

డ్రైవర్లు కావలెను. విజయవాడలో పనిచేయుటకు మంచి అనుభవము కలిగిన కారు డ్రైవర్లు కావలెను. సంప్ర: 91141 12233.

40-50 సంవత్సరముల మధ్య వయస్సుతో అనుభవం గల కారు డ్రైవర్ తాడేపల్లిలో పనిచేయుటకు కావలెను. జీతం:18,500/-. సంప్ర: 98664 71452.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. విజయవాడ, ఏలూరు రోడ్డు దగ్గర 12 గం|| డ్యూటీ 45 సం||లోపు వయసు ఉండాలి. మగవారు మాత్రమే. ✆ 72880 04466



All Banks Loans Approved
- 75 UNITS • G+7 FLOORS
- EXTENSIVE LANDSCAPING WITH SPRINKLER SYSTEM
- GRAND DESIGNER ENTRY LOUNGE
- CHILDREN'S PLAY AREA
- SHUTTLE COURT
- JOGGING TRACK ALL AROUND THE MULTI STORIED BUILDING
- WATER BODIES
- 100% GENERATO BACK-UP
- WATER SOFTNER SYSTEM
- CCTV SURVEILLANCE
- FOUR LEVEL AC CLUB
- HOUSE WITH LIFT

- AP RERA APPROVED PROJECT.
- OCCUPANCY CERTIFICATE ISSUED
- NO GST
- TOP GATED COMPLEX IN VIJAYAWADA CITY
- FEW FLATS AVAILABLE
- ALL 3BHK FLATS WITH 2 CAR PARKINGS

NON FLOOD EFFECTED CELLAR PARKING
RELIANCE Island Garden
Sriramachandra Nagar, Vijayawada
Enquiry: 70130 45079, 81438 29108

R3 Promoters Developers
Ananda Lahari
Celebrate Retirement Living At Its Best



EDUPUGALLU
Bandar Road, Vijayawada, Andhra Pradesh
ఉద్యోగ విరమణానంతరం ఉత్తేజభరిత జీవితం..
రిటైర్‌మెంట్ లివింగ్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్
PROJECT HIGHLIGHTS
- 24X7 సెక్యూరిటీ
- CCTV
- 24X7 ఆరోగ్య భద్రత
- ఇంటర్‌కమ్
- ఆంఫిథియేటర్
- వాకింగ్ ట్రాక్స్
- చుట్టూ పచ్చని చెట్లు
- స్విమ్మింగ్ పూల్
- ప్రతీ ఫ్లాటుకు అత్యవసర అలారం సిస్టమ్
- కామన్ కిచెన్ & డైనింగ్
- కామన్ ఏరియా మెయిన్‌టెనెన్స్
- యాక్టివిటీ సెంటర్‌తో జిమ్
- అవుట్‌డోర్ జిమ్
- హౌస్ కీపింగ్ సర్వీస్
- మినీ బాంకెట్ హాల్
- కాఫీ షాప్

2 BHK FLATS FOR SALE
Scan for Location



Call: +91 80961 23123, 98854 63376, 98481 05777

మహిష మర్దిని.. మహిత వర్ధిని




మది నిండా జగన్మాత



పరాశక్తికి ప్రణామాంజలి



ఆది దేవతకు అభినయాంజలి



ఈనాడు, డిజిటల్ - అమరావతి, న్యూస్‌టుడే - ఇంద్రకీలాద్రి, చిట్టినగర్, భవానీపురం, కృష్ణలంక

ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రి వేడుకలు ఆఖరి దశకు చేరాయి. ఉత్సవాల తొమ్మిదో రోజు శుక్రవారం.. మహిషాసురమర్దినిగా దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చింది. ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న దుర్గమ్మ సహజ స్వరూపం ఇదే. అష్టభుజాలతో సింహవాహనంపై కూర్చుని దుష్టుడైన మహిషాసురుడిని సంహరించి.. దేవతలు, రుషులు, మనుషులను కాపాడిన దేవతగా ఆపదలను తొలగించిన అమ్మగా మహిషాసురమర్దిని రూపంలోని దుర్గమ్మను భక్తులు కొలుస్తుంటారు. మహిషాసుర మర్దిని రూపంలోని అమ్మను దర్శించుకుంటే సకలదోషాలు తొలగిపోయి.. ధైర్యం, స్థైర్యం, విజయాలు సిద్ధిస్తాయనేది భక్తుల ప్రగాఢ విశ్వాసం. అందుకే ఉదయం 4 గంటల నుంచి రాత్రి 11 వరకూ భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. దుర్గగుడిలో దసరా ఉత్సవాలు నేటితో ముగియనున్నాయి. నేడు చివరి రోజు దసరా సందర్భంగా దుర్గమ్మ రాజరాజేశ్వరిదేవి రూపంలో భక్తులకు దర్శనమిస్తుంది.

జలవిహారం రద్దు..

విజయదశమి రోజు వైభవంగా నిర్వహించే తెప్పోత్సవంలో కీలక ఘట్టమైన జలవిహారాన్ని అధికారులు రద్దు చేశారు. కృష్ణా నదిలో వరద నీటి ప్రవాహం అధికంగా ఉండడంతో హంస వాహనంపై నదీ విహారం సురక్షితం కాదని తేల్చారు. అందుకే.. శుక్రవారం ట్రయల్ రన్‌ను కూడా రద్దు చేశారు. ఎగువ నుంచి దాదాపు 40 వేల క్యూసెక్కుల వరద నీరు వస్తుండడంతో జలవిహారాన్ని రద్దు చేశారు. కృష్ణా నదిలో దుర్గాఘాట్ వద్ద హంస వాహనాన్ని నిలకడగా ఉంచి.. పూజలు చేస్తారు. హంస వాహనంపై గంగ, పార్వతీ సమేత మల్లేశ్వరస్వామి ఉత్సవ మూర్తుల త్రిలోక సంచారానికి గుర్తుగా కృష్ణా నదిలో మూడుసార్లు చేసే జల విహారం రద్దు చేశారు. శనివారం సాయంత్రం కొండపై ఉన్న మల్లేశ్వరస్వామి ఆలయం నుంచి కనకదుర్గా నగర్ మీదుగా ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా కృష్ణా నది వద్దకు తీసుకొస్తారు.




మహిషాసురమర్దినిగా..

విజయవాడ వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఆయుధపూజ నిర్వహిస్తున్న సీఐ గురుప్రకాష్ దంపతులు



చూసిన కనులదే భాగ్యం




భక్తజన వెల్లువ



కళాంజలి

నేటి అలంకారం శ్రీ రాజరాజేశ్వరీ దేవి

అంబాశాంభవి చంద్రమౌళిరబలాపర్ణా ఉమాపార్వతీ కాళీహైమవతీ శివాత్రినయనీ కాత్యాయనీ భైరవీ సావిత్రీ నవయౌవనా శుభకరీ సామ్రాజ్యలక్ష్మీప్రదా చిద్రూపీ పరదేవతా భగవతీ శ్రీరాజరాజేశ్వరీ



దసరా శరన్నవరాత్రి మహోత్సవాల్లో ఆశ్వయుజశుద్ధ దశమి అమ్మవారిని శ్రీ రాజరాజేశ్వరీదేవిగా అలంకరిస్తారు. స్వరూపిణీ మహాత్రిపురసుందరీ, శ్రీ చక్ర అధిష్ఠాన దేవత ఈ రాజరాజేశ్వరీదేవి. దేవీ నవ రాత్రుల్లో తొమ్మిది రోజులు ముగిసిన తరువాత జరుపుకొనే విజయదశమి, అపరాజితాదేవి పేరుమీద ఏర్పడిందని పండితులంటారు. ఆది ప్రకృతి స్వరూపిణి అయిన దుర్గాదేవి వివిధ కల్పాలలో నానావిధ దుష్టదనుజుల్ని, వివిధ రూపాలు ధరించి సంహరించి లోకానికి ఆనందాన్ని కలిగించింది. ఇలా ఎక్కడా ఆమెకి అపజయమే లేదు కాబట్టి ఆమె అపరాజితా అయ్యింది. ఎప్పుడూ విజయాన్ని సాధించేది కాబట్టి విజయా అని కూడా పిలుస్తాం. అత్యంత మహిమోపేతమైన శ్రీచక్ర అధిష్ఠాన దేవత శ్రీ లలితాదేవే రాజరాజేశ్వరి. శ్రీ మన్మణిద్వీప శ్రీనగరస్థిత చింతామణి గృహం ఆమె నివాసమట. అక్కడ ఆమె సమస్తాంగాయుధావరణ నిత్యామ్నాయ పరివార దేవతా సహితంగా శ్రీ మహాకామేశ్వరుడి అంకాన్ని నిలయంగా చేసుకుని ఉంటుందట. అటువంటి ఆదిపరాశక్తి మహా త్రిపురసుందరి శ్రీ రాజరాజేశ్వరి పరాభట్టారికాదేవి. పరమశాంత స్వరూపంతో చిరునవ్వులు చిందిస్తూ ఇక్షుఖండాన్ని (చెరకుగడ) చేతిలో ధరించి ఒక చేత అభయ ముద్రని చూపిస్తూ ఈ దసరా మహోత్సవాల్లో మనకి దర్శనమిస్తుంది. అపరాజితాదేవి స్వరూపమైన రాజరాజేశ్వరీ దేవిని దర్శిస్తే అపజయమే ఉండదు.



కృష్ణమ్మకు హారతి



హంస వాహనం చెంత వెలుగులు



అపురూపం అమ్మ దర్శనం



సువాసినీ.. నమస్తుభ్యం




అమ్మ స్మరణ.. దీక్ష విరమణ

నవ నారీ.. శక్తి రూపిణి



గగన వీధిలో శక్తి రూపం

- వేడుకగా శక్తి విజయోత్సవం
- అబ్బురపరిచిన డ్రోన్ షో



సంబరం.. అంబరమే..



కోలాటం ఆడుతున్న భువనేశ్వరి, మంత్రులు సవిత, అనిత



భేతాళ నృత్యాల సందడి



వరద బాధిత సింగ్‌నగర్ మహిళకు పసుపు కుంకుమ అందజేస్తున్న భువనేశ్వరి

భవానీపురం, న్యూస్‌టుడే : చల్లని సాయంత్రం వేళ కృష్ణా నదీ తీరాన.. ఆహ్లాదకరమైన వాతావరణంలో శుక్రవారం శక్తి విజయోత్సవం కార్యక్రమం కనుల పండువగా సాగింది. దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పున్నమి ఘాట్ వేదికగా శక్తి విజయోత్సవం పేరుతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కనకదుర్గమ్మ జీవిత చరిత్రను తెలిపే నృత్య రూపకం ఆకట్టుకుంది. అమ్మవారి చరిత్రను తెలిపేలా ఆకాశంలో డ్రోన్ షో అబ్బురపరచింది. జానపద, కూచిపూడి, గిరిజన నృత్యాలు ఆహూతులను ఓలలాడించాయి. ఆకాశంలో మిరిమిట్లు గొలిపేలా బాణసంచా కాల్చారు. దీంతో పున్నమి ఘాట్ ప్రాంతం వెలుగులతో నిండిపోయింది. విజయవాడ వరదల్లో ధైర్య సాహసాలు ప్రదర్శించిన తొమ్మిది మంది మహిళలను పసుపు, కుంకుమ, చీర, గాజులతో భువనేశ్వరి సత్కరించారు. భువనేశ్వరి, మహిళా మంత్రులకు వివిధ శాఖల మహిళా అధికారులు పసుపు, కుంకుమ ఇచ్చారు.



మహిషాసురమర్దిని నృత్య రూపకం



భళా.. కళాభినయం



పోతురాజుల విన్యాసం



అభయప్రదాయని.. డ్రోన్ షో



భళారే బందరు లడ్డూ



బెల్లం గారెలు



గుంత పొంగనాలు, అలసంద వడలు



వేదికపై ముఖ్యమంత్రి సతీమణి భువనేశ్వరి, మంత్రులు సవిత, అనిత, దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ సృజన తదితరులు

కోలాటం ఆడిన భువనేశ్వరి, మంత్రులు..

శక్తి విజయోత్సవ వేదికపై భువనేశ్వరి, మంత్రులు అనిత, సవిత, మహిళ ప్రజాప్రతినిధులు, అధికారులు కోలాటం ఆడారు. దీంతో సభాప్రాంగణం హర్షధ్వానాలతో హోరెత్తింది. ఆహూతులు చప్పట్లతో ప్రోత్సహించారు. వక్తగా సినీనటి ఝాన్సీ వ్యవహరించారు. పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, జిల్లా కలెక్టర్ సృజన, అధికారులు, మహిళా ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. నగర వాసులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. మిరుమిట్లుగొలిపే వెలుగులు, సినీ గీతాలతో ఆహ్లాదంగా గడిపారు.



వేడుకను తిలకిస్తున్న ప్రజలు




అలరించిన గిరిజనుల కళారూపం


Vijaydigital
The Electronics Super Store Since 1982
మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు విజయదశమి శుభాకాంక్షలు
Festival Sales
UPTO 60% OFF
This Dussehra, light up your celebrations with exclusive savings bundles
FOLLOW US ON Instagram
BAJAJ FINSERV
TVS CREDIT
IDFC FIRST Bank
HDB FINANCIAL SERVICES
HDFC BANK We understand your world
benow it's easy
onsitego Expert care for your devices
ICICI Bank 7.5% instant discount on CC Full swipe and CC EMI.
₹1* డౌన్ పేమెంట్‌తో 24 నెలలు* వడ్డీ లేకుండా సులభ వాయిదాలతో*
Cash Backs, No Cost EMI* BAJAJ FINSERV Anywhere EMI* Follow us on
Upto 50% Off
OLED
55 (139 cm)
MRP ₹ 2,20,000/-
Offer Price ₹ 1,14,990/-*
T & C Apply*
LED TV
55 UHD (139 cm) Offer Price ₹ 36,990/-*
43 UHD (108 cm) Offer Price ₹ 26,990/-*
32 HD (80 cm) Offer Price ₹ 11,990/-*
Combo
Special Offers on Sound Bars*
Air Conditioners
1.5 Ton Range Starts from
₹ 29,990/-*
LG
SAMSUNG
BLUE STAR
HITACHI
LLOYD
GENERAL
IFB
Carrier
Panasonic
DAIKIN
Godrej
Whirlpool
Haier
MITSUBISHI
VOLTAS
VESTAR
CASH BACK
190 Ltr Single Door Fridge
Offer Price
₹ 11,990/-*
240 Ltr Double Door Fridge
Offer Price
₹ 20,990/-*
IFB
6 Kg. Front Load
Offer Price
₹ 22,990/-*
LG
8 Kg. Front Load
Offer Price
₹ 33,990/-*
LLOYD
570 Ltr Side by Side Fridge
Offer Price
₹ 44,990/-*
SAMSUNG
653 Ltr Side by Side Fridge
Offer Price
₹ 68,990/-*
Whirlpool
6.5 Kg. Fully Automatic
Offer Price
₹ 12,990/-*
LLOYD
7.5 Kg. Fully Automatic
Offer Price
₹ 14,490/-*
Galaxy A35 5G
Samsung S24 Ultra
Upto ₹12,000* Cash Back
EMI ₹ 5,000/-*
Samsung A35
Upto ₹5,000* Cash Back
EMI ₹ 3,444/-*
Vivo V40E
Upto 10%* Cash Back
EMI ₹ 3,625/-*
Vivo V40E
Upto 10%* Cash Back
EMI ₹ 4,375/-*
Oppo F27 Pro plus
Upto 10%* Cash Back
EMI ₹ 3,500/-*
Reno 12 Pro
Upto 10%* Cash Back
EMI ₹ 4,625/-*
Premium Kitchen Appliances
(₹20,000/- and above Cash Back)
Chimney Range Starts from
₹ 9,990/-*
(₹20,000/- and above Cash Back)
DELL lenovo hp
Range Starts from
₹ 24,990/-*
Upto ₹10,000* Cash Back + Extended Warranty Offers available*
FREE BAG + KEY BOARD MOUSE*
*Conditions Apply
KALYANI ADS
OUR STORES
Our Customer Care ✆ 0863-2268838
GUNTUR : Opp. Incometax Office, Lakshmipuram ✆ 0863-2226463, Mahatma Gandhi Inner Ring Road, ✆ 9246655559, Chandana Brothers Complex, Jinna Tower, ✆ 0863-2226464, Haier Exclusive Showroom, Revenue Complex ✆ 0863-2345559, L.G. Best Shopee, ✆ 0863-2336464, Arundelpet, Main Road ✆ 0863-2217717, 27
VIJAYAWADA : Main Road, Poranki ✆ 0866-2499008, 2499009, Bhavanipuram, Swathi Theatre, Road, Sivalayam Center, ✆ 0866-2414193, 2414194, Eluru Road, Gunadala, VIJAYAWADA, ✆ 0866-2999922
MACHILIPATNAM : Opp. Raithu Bazar ✆ 9182053171,
TIRUVURU : Ganesh Bomma Centre ✆ 8121437111,
NUZIVIDU : Main Road, Near Municipal office, ✆ 7396476111
MANGALAGIRI : RR Towers, Near Old Bus Stand, ✆ 08645-233664
TENALI : Opp. Saibaba Temple Bose Road, ✆ 08644-226337, Gandhi Chowk, ✆ 08644-238827, 47
ONGOLE : Near Power Office, Prasanna Nilayam, Kurnool Road, ✆ 08592-282620, 282621, Old LIC Office Building, G.T. Road, Ramnager, ✆ 08592-282818
CHILAKALURIPET : Sai Karthik Citi Centre, G.T. Road, ✆ 9640755559, 9640855559
NARASARAOPET : Bank Street, Arundelpet, ✆ 08647-222559, 229559,
PIDUGURALLA : Pillutla Road, ✆ 9182053174,
AMARAVATHI : Main Road, Beside Church, ✆ 9182053161,
PONNURU : G.B.C. Road, Beside Sajja Chandramouli Hospital, ✆ 7093335111
BAPATLA : College Road, Bapatla, ✆ 08643 - 220017
JAGGAYYAPETA : Kodhada Road, Jaggayyapeta, ✆ 9642559111, 7396476111

ట్రంప్ స్వార్థపరుడు

- తన అహం, డబ్బు గురించి మాత్రమే ఆలోచిస్తారు
- అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా విమర్శలు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ తరఫున బరిలో ఉన్న ట్రంప్‌పై ఆ దేశ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తీవ్ర విమర్శలు గుప్పించారు. ట్రంప్‌ను స్వార్థపరుడిగా పేర్కొన్నారు. ఆయన తమకు మేలు చేస్తారని కొందరు ఓటర్లు అనుకుంటున్నారో తనకు అర్థం కావడం లేదన్నారు. ట్రంప్ సొంత డబ్బు, అహం గురించే పట్టించుకుంటారని ఆరోపించారు. అధ్యక్ష ఎన్నికల్లో డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థిగా ఉన్న కమలా హారిస్‌కు మద్దతుగా.. పెన్సిల్వేనియా రాష్ట్రంలోని పిట్స్‌బర్గ్ నగరంలో ఒబామా గురువారం ప్రచార సభ నిర్వహించారు. స్వీయ సమస్యలపై కాకుండా ప్రజల సమస్యలపై దృష్టిపెట్టేవారే అమెరికాకు నాయకత్వం వహించాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం హారిస్ మాత్రమే అలా చేయగలరని తాను విశ్వసిస్తున్నట్లు చెప్పారు. ప్రజల జీవితాలను ఆమె మెరుగుపరచగలరని పేర్కొన్నారు. ట్రంప్, హారిస్ మధ్య ఈ దఫా ఎన్నికలు హోరాహోరీగా సాగుతున్నాయని ఒబామా జోస్యం చెప్పారు. హారిస్ అధ్యక్ష పదవిని చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు.



పిట్స్‌బర్గ్ సభలో మాట్లాడుతున్న ఒబామా

ప్రజా సమస్యలను ట్రంప్ పట్టించుకోరు: హారిస్



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తన ప్రత్యర్థిగా ఉన్న రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలా హారిస్ విమర్శలతో విరుచుకుపడ్డారు. ప్రజల సమస్యల గురించి ఆలోచించే, వాటిని పరిష్కరించే ఉద్దేశమేదీ ట్రంప్‌నకు లేదన్నారు. ఆయన తన గురించి తాను మాత్రమే ఆలోచిస్తుంటారని పేర్కొన్నారు. ఆరిజోనాలో గురువారం తన మద్దతుదారులను ఉద్దేశించి హారిస్ ప్రసంగించారు. తనతో మరో చర్చకు ట్రంప్ నిరాకరించడాన్ని ఆమె ఎద్దేవా చేశారు. మరోవైపు- హెలీన్, మిల్టన్ హరికేన్‌ల ప్రభావిత రాష్ట్రాల్లో సహాయక చర్యలు చేపట్టడంలో ఫెడరల్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందంటూ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను కమలా హారిస్ తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయ లబ్ధి కోసం తప్పుడు వాదు కోవాలని చూస్తున్నారంటూ ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. లాస్‌వెగాస్‌లో ఏర్పాటుచేసిన ఓ కార్యక్రమాన్ని ఉద్దేశించి వర్చువల్ విధానంలో ప్రసంగిస్తూ హారిస్ ఈ మేరకు స్పందించారు.


హిస్పానిక్ మహిళల్లో అధిక మద్దతు హారిస్‌కే..

అమెరికాలోని హిస్పానిక్ మహిళల్లో అత్యధికులు (ప్రతి 10 మందిలో ఆరుగురు) కమలా హారిస్‌కే అనుకూలంగా ఉన్నట్లు 'ద అసోసియేటెడ్ ప్రెస్ - ఎన్‌ఓఆర్‌సీ సెంటర్ ఫర్ పబ్లిక్ అఫైర్స్ రీసెర్చ్' పోల్ తేల్చింది. ఆ వర్గం పురుషులు మాత్రం ట్రంప్ వైపు కొంత ఎక్కువగా మొగ్గుచూపుతున్నట్లు నిర్ధారించింది. మొత్తంగా చూస్తే హిస్పానిక్‌లలో ఇద్దరు అభ్యర్థులకు దాదాపు సమాన మద్దతు లభిస్తోందని తెలిపింది.

హారిస్‌కు మద్దతుగా ఎ.ఆర్.రెహమాన్ కచేరీ!

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో కమలా హారిస్‌కు మద్దతు ప్రకటించిన 'ద ఏషియన్ అమెరికన్ పసిఫిక్ ఐలాండర్స్' నిధుల సేకరణ బృందం కీలక ప్రకటన చేసింది. హారిస్‌కు మద్దతుగా త్వరలో నిర్వహించనున్న ఓ సభలో ప్రముఖ సంగీత దర్శకుడు ఎ.ఆర్.రెహమాన్‌తో కచేరీ ఏర్పాటుచేయనున్నట్లు తెలిపింది. తేదీ ఇంకా ఖరారు కాలేదని పేర్కొంది.

భారతీయ ఉత్పత్తులపై అధిక సుంకం విధిస్తా: ట్రంప్



వాషింగ్టన్: అమెరికా ఉత్పత్తులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందంటూ ఆ దేశ మాజీ అధ్యక్షుడు, రిపబ్లికన్ల అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ మరోసారి అసహనం వ్యక్తం చేశారు. తాను అధ్యక్ష ఎన్నికల్లో గెలిస్తే.. భారత్ నుంచి దిగుమతయ్యే ఉత్పత్తులపై సుంకాల భారం పెంచుతానని ప్రకటించారు. డెట్రాయిట్‌లో గురువారం నిర్వహించిన ఓ సదస్సులో ఆయన ప్రసంగించారు. అమెరికాను మళ్లీ సుసంపన్నంగా మార్చడమే తన లక్ష్యమని చెప్పారు. చైనా, బ్రెజిల్ కూడా అమెరికా ఉత్పత్తులపై అధిక సుంకాలు వసూలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. భారత్ సుంకాలు ఎక్కువగానే విధిస్తున్నప్పటికీ.. ఆ దేశంతో అమెరికాకు మంచి బంధం ఉందని పేర్కొన్నారు. ప్రధాని మోదీ గొప్ప నాయకుడని వ్యాఖ్యానించారు. 2019లో అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలో భారత్‌ను 'సుంకాల రాజు'గా ట్రంప్ వ్యాఖ్యానించిన సంగతి గమనార్హం. మరోవైపు- కమలా హారిస్ అమెరికా అధ్యక్షురాలైతే దేశమంతా డెట్రాయిట్‌లా తయారవుతుందని ట్రంప్ తాజా సదస్సులో వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు డెట్రాయిట్‌ను అవమానించేలా ఉన్నాయంటూ పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు.

డెమోక్రటిక్ పార్టీ విధానాలకు కమలా హారిస్ బందీ

- ఓటర్లు ఆమె డమ్మీ అన్న అభిప్రాయానికి వస్తే ట్రంప్ విజయం ఖాయం
- ద వాల్‌స్ట్రీట్ జర్నల్ ఎడిటోరియల్ బోర్డ్ వెల్లడి

వాషింగ్టన్: అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ తన డెమోక్రటిక్ పార్టీ, ఆ పార్టీ విధానాలకు బందీ అని 'ద వాల్‌స్ట్రీట్ జర్నల్' ఎడిటోరియల్ బోర్డు గురువారం పేర్కొంది. ఒకవేళ ఇప్పటికీ ఓ నిర్ణయం తీసుకోని ఓటర్లు కమలా హారిస్ డమ్మీ అన్న అభిప్రాయానికి వస్తే ఆమె ప్రత్యర్థి, రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ విజయం సాధిస్తారని హెచ్చరించింది. "మెజారిటీ ఓటర్లు ట్రంప్‌నకు మళ్లీ ఓటు వేయరని కమలా హారిస్, డెమోక్రాట్లు అంటున్నారు. వారు చెప్పింది నిజం కావచ్చు. కమలా హారిస్ రాజకీయ డమ్మీ అని, చక్ షుమర్, ఎలిజబెత్ వారెన్ వంటి డెమోక్రాట్లు ఆదేశాల ఆమె ఏజెండా అని మిగిలిన ఓటర్లు భావిస్తే ట్రంప్ గెలవగలరు" అని చెప్పింది. ఇటీవల హారిస్ నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు చూస్తే.. అధ్యక్షుడిగా జో బైడెన్ ఎలా అయితే ఏదైనా నిర్ణయం తీసుకోవడానికి పార్టీలోని ఇతరులపై ఆధారపడేవారో, అదేవిధంగా ఆమె కూడా తన పార్టీ విధానాల్లో కీలక నిర్ణయాలు తీసుకోలేరనే విషయం స్పష్టమవుతోందని ద వాల్‌స్ట్రీట్ జర్నల్ తన సంపాదకీయంలో పేర్కొంది. "హారిస్ ప్రచారాల్లో జోరు తగ్గుతోంది. దీనిపై డెమోక్రాట్లు ఆందోళన చెందుతున్నారు. 2020లో బైడెన్ పాటించిన ప్రచార వ్యూహాన్ని పాటిస్తుండడంపై కొందరు ఆమెను తప్పుబడుతున్నారు. ఓటర్లను ఆకర్షించడానికి ఆమె తనను తాను వినూత్నంగా ఆవిష్కరించుకోవాలని సూచిస్తున్నారు" అని వెల్లడించింది.

మోదీతో చర్చలు జరిపా

- కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడి

ఇంటర్నెట్ డెస్క్: భారత ప్రధాని నరేంద్ర మోదీతో లావోస్‌లో భేటీ అయినట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో వెల్లడించారు. భారత్-ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా మోదీతో చర్చలు జరిపానన్నారు. "భారత్-ఆసియాన్ శిఖరాగ్ర సదస్సు నేపథ్యంలో మోదీతో సమావేశమై పలు అంశాలపై చర్చించా. మనం తదుపరి చేయాల్సిన పనులు ఉన్నాయని చెప్పా. వివరాల్లోకి వెళ్లను కానీ.. నేను ఎప్పుడూ చెబుతున్నట్లుగా కెనడా పౌరుల భద్రత, చట్టబద్ధపాలనే మా ప్రభుత్వ బాధ్యతలు. వాటిపైనే దృష్టి సారించా" అని ట్రూడో పేర్కొన్నారు. నరేంద్ర మోదీ నేతృత్వంలో మూడోసారి ప్రభుత్వం ఏర్పడిన సందర్భంలో మాట్లాడిన ట్రూడో.. నూతన ప్రభుత్వంతో తాము చర్చలు జరపడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పిన నేపథ్యంలో ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యలో భారత్ హస్తం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో చేసిన వ్యాఖ్యలతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్న విషయం తెలిసిందే.

చైనాపై సైబర్ దాడి

- సమాచారాన్ని చోరీచేస్తున్న గూఢచారి సంస్థలు

బీజింగ్: ఇంతవరకు భారత్, అమెరికా, ఐరోపా దేశాల ప్రభుత్వ యంత్రాంగాల్లోకి, రక్షణ, విద్యుత్తు కేంద్రాలు, ఓడ రేవులు, వైద్య, వాణిజ్య సంస్థల నెట్‌వర్కులలోకీ చైనా హ్యాకర్లు చొరబడి కీలక రహస్యాలను చోరీచేస్తున్నారని వార్తలు వింటూ వచ్చాం. ఇప్పుడు సైబర్ చౌర్యానికి గురికావడం చైనా వంతయింది. చైనా ప్రభుత్వం, కంపెనీలు తమ కంప్యూటర్ యంత్రాంగాలను ఆధునికీకరిస్తున్నందున పాత నెట్‌వర్క్ సాధనాలను, సర్వర్లు, సీసీటీవీ కెమేరాలను మూలన పడేస్తున్నాయి. విదేశీ గూఢచారి సంస్థలు సరిగ్గా ఈ పాత సాధనాలు, సర్వర్ల ద్వారా చైనా జాతీయ, వాణిజ్య రహస్యాలను చోరీచేస్తున్నాయని ఆ దేశ జాతీయ భద్రతా శాఖ (ఎంఎస్ఎస్) హెచ్చరించింది. ఒక చైనా కంపెనీ పక్కనపడేసిన సర్వర్‌ను ఇటీవల ఒక విదేశీ గూఢచారి సంస్థ తన అదుపులోకి తీసుకుని సైబర్ దాడి చేసిందని చైనీస్ మెసేజింగ్ యాప్ వియ్ చాట్ వేదికగా శుక్రవారం ఎంఎస్ఎస్ వెల్లడించింది. మరోసారి ఒక కెమేరా మానిటరింగ్ సంస్థ సర్వర్‌ను అదుపులోకి తీసుకుని యూజర్ పేర్లు, పాస్‌వర్డ్‌లను కాజేసి ముఖ్యమైన సమాచారాన్ని, చిత్రాలను దొంగిలించారని వెల్లడించింది. "విదేశీ గూఢచారులు డేటింగ్ పేరిట చైనీయులకు వల వేస్తున్నారు. విద్యాపరమైన కన్సల్టెంట్లుగా నటిస్తున్నారు, అధిక వేతనాలపై పార్ట్ టైమ్ ఉద్యోగాలు ఇస్తున్నట్లు చైనా విద్యార్థులను బురిడీ కొట్టిస్తున్నారు. ఫొటోగ్రఫీ ప్రాజెక్టుల పేరుతో కీలక సమాచారాన్ని దొంగిలిస్తున్నారు. ఈ-మెయిల్స్ పంపి వ్యక్తిగత మెయిల్ బాక్స్‌లలో సమాచారాన్నీ సంగ్రహిస్తున్నారు" అని చైనా జాతీయ భద్రతా శాఖ తెలిపింది.

జమ్మూకశ్మీర్‌లో 16న కొత్త ప్రభుత్వం!

- సీఎంగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణానికి రంగం సిద్ధం

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వ ఏర్పాటుకు నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్సీ) నేతృత్వంలోని కూటమి ముందుకు వచ్చింది. ఇదే విషయాన్ని లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను కలిసి చెబుతూ ఎమ్మెల్యేల మద్దతు లేఖలను సమర్పించింది. అంతకుముందు కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్సీకి మద్దతును ప్రకటించింది. ఈ నెల 16న ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు లెఫ్టినెంట్ గవర్నర్‌కు తెలియజేసినట్లు ఒమర్ అబ్దుల్లా శుక్రవారం వెల్లడించారు.

చొరబాటుకు సిద్ధంగా 150 మంది ఉగ్రవాదులు

- బీఎస్ఎఫ్ అధికారి వెల్లడి

శ్రీనగర్: చలికాలం సమీపిస్తున్న నేపథ్యంలో కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు నియంత్రణ రేఖ వెంట ఉన్న లాంచ్‌ప్యాడ్ల వద్ద 150 మంది ఉగ్రవాదులు సిద్ధంగా ఉన్నారని బీఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. అయితే ఉగ్రవాదుల చొరబాటు యత్నాలను సమర్థంగా తిప్పికొట్టేందుకు భద్రతా బలగాలు అప్రమత్తంగా ఉన్నాయన్నారు. "చొరబాటు యత్నాలు కొనసాగనున్నాయి. వివిధ సంస్థల నుంచి అందిన నిఘా సమాచారం ఆధారంగా మేం సరిహద్దు వెంట ముమ్మరంగా గస్తీ ప్రణాళిక అమలు చేయడానికి సైన్యంతో సమన్వయం చేసుకుంటున్నాం" అని బీఎస్ఎఫ్ ఐజీ (కశ్మీర్ ఫ్రాంటియర్) అశోక్ యాదవ్ శుక్రవారమిక్కడ విలేకరులకు తెలిపారు.

కోల్‌కతాలో 6వ రోజుకు చేరిన జూడాల నిరాహార దీక్ష

- ఒకరి పరిస్థితి విషమం
- తక్షణం స్పందించాలని మమతకు ఐఎంఏ లేఖ

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని ఆర్‌జీ కర్ ప్రభుత్వ ఆసుపత్రిలో జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచార ఘటన వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ జూడాలు చేపట్టిన నిరవధిక నిరాహార దీక్ష శుక్రవారంతో ఆరోరోజుకు చేరింది. ఈ దీక్షల్లో పాల్గొంటున్న వైద్యుల్లో అనికేత్ మహతో పరిస్థితి విషమంగా ఉన్నటు వైద్యాధికారులు తెలిపారు. స్పృహ తప్పిన స్థితిలో ఆయనను ఆసుపత్రికి తరలించి గురువారం రాత్రి నుంచీ చికిత్స అందిస్తున్నారు. మహతో ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షించడానికి అయిదుగురు సభ్యులతో మెడికల్ బోర్డును ఏర్పాటుచేశారు. దీక్షల్లో పాల్గొంటున్న మరో ఆరుగురు వైద్యుల ఆరోగ్యం కూడా క్షీణిస్తున్నట్లు ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. వీరికి సకాలంలో వైద్యం అందించడానికి దీక్ష ప్రాంతంలో ఐసీయూ అంబులెన్సు, ఇతర వైద్య పరికరాలను సిద్ధం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్లను పూర్తిగా పరిష్కరించేవరకు నిరాహార దీక్షలు కొనసాగుతాయని జూడాలు పునరుద్ఘాటించారు. తమలో ఎవరికి ఏం జరిగినా దానికి రాష్ట్ర ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. అలాగే నార్త్ బెంగాల్ వైద్య కళాశాలలోనూ నిరవధిక నిరాహార దీక్షలు చేస్తున్న మరో ఇద్దరు జూనియర్ వైద్యులు సైతం ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు అక్కడి వైద్యాధికారులు తెలిపారు. "ఈ యువ వైద్యులే మన భవిష్యత్తు. పరిస్థితి చేయి దాటకముందే ప్రభుత్వం వేగంగా స్పందించాలి" అని ఓ సీనియర్ డాక్టర్ డిమాండ్ చేశారు. దీక్షలు చేపట్టిన జూడాలకు ఏదైనా హాని జరిగితే వైద్యసేవలను పూర్తిగా నిలిపివేస్తామని 'ఫెడరేషన్ ఆఫ్ ఆలిండియా మెడికల్ అసోసియేషన్' (ఎఫ్ఏఐఎంఏ) ఓ ప్రకటనలో హెచ్చరించింది. దాదాపు వారం రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న జూడాల ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన ఐఎంఏ అధ్యక్షుడు ఆర్.వి.అశోకన్.. తక్షణం జోక్యం చేసుకోవాలంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి లేఖ రాశారు.



కోల్‌కతాలో జూనియర్ వైద్యులు చేపట్టిన నిరాహార దీక్ష శిబిరానికి భారీ సంఖ్యలో చేరుకున్న ప్రజలు

దిల్లీలో వారం రోజుల్లో రూ.7,700 కోట్ల విలువైన డ్రగ్స్ స్వాధీనం

దిల్లీ: దేశ రాజధాని నగరంలో వారం రోజుల వ్యవధిలో జరిపిన రెండు దాడుల్లో పోలీసులు రూ.7,700 కోట్ల విలువైన డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ధన చలామణి కేసు నమోదు చేసి దిల్లీ, ముంబయి, గురుగ్రామ్‌లలో సోదాలు జరిపినట్లు ఈడీ అధికారులు శుక్రవారం వెల్లడించారు. ఈ కేసుల్లో పోలీసులు ఇంతవరకు ఏడుగురిని అరెస్టు చేశారు. ఈ నెల 2వ తేదీన దిల్లీ ప్రత్యేక పోలీసు సిబ్బంది నగరంలోని మహిపాల్‌పుర్‌లో రూ.5,620 కోట్ల విలువైన 560 కిలోల కొకైన్‌ను, 40 కిలోల గంజాయిని పట్టుకున్న విషయం తెలిసిందే. 10వ తేదీన నగరంలోని రమేశ్‌నగర్‌లో అద్దె దుకాణం నుంచి రూ.2,080 కోట్ల విలువైన 208 కిలోల కొకైన్‌ను స్వాధీనం చేసుకొన్నారు. అధికారుల కథనం మేరకు.. ఈ రెండు కేసులకూ సంబంధం ఉంది. ప్రధాన నిందితుడైన తుషార్ గోయెల్ కుటుంబానికి ప్రచురణ సంస్థలు ఉన్నాయి. తుషార్ ఈ ఏడాది జూన్‌లో దుబాయ్, థాయిలాండ్‌లకు వెళ్లి మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు పథకం వేశాడు. భారత్‌లోకి తెచ్చిన కొకైన్‌ను మహిపాల్‌పుర్‌లోని తన ప్రచురణ సంస్థ గోదాములో నిల్వ చేశాడు. పోలీసులు ఈ ప్రచురణ సంస్థ కార్యాలయాలపైనా దాడులు చేశారు. ఇతర నిందితుల ఇళ్లు, కార్యాలయాలనూ సోదా చేశారు.

విద్యుత్తు బిల్లులు సగానికి తగ్గిస్తానన్న ట్రంప్


- అమెరికాలోనూ ఉచితాలు: కేజ్రీవాల్



దిల్లీ: అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైతే విద్యుత్తు ఛార్జీలు సగానికి తగ్గిస్తానంటూ రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ హామీ ఇచ్చారు. "అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత 12 నెలల్లో ఇంధన, విద్యుత్తు బిల్లులు సగానికి తగ్గిస్తా. మన విద్యుత్తు సామర్థ్యాన్ని రెట్టింపు చేసేలా చర్యలు తీసుకుంటాం. దీంతో ద్రవ్యోల్బణం తగ్గుతుంది. ఈ చర్యల వల్ల అమెరికా మరీ ముఖ్యంగా మిషిగాన్‌లో వ్యాపార అవకాశాలు పెరుగుతాయి" అని ట్రంప్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. ఈ పోస్టును ఆప్ అధినేత, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ రీపోస్టు చేశారు. "విద్యుత్తు బిల్లులు సగానికి తగ్గిస్తానని ట్రంప్ ప్రకటించారు. ఉచిత తాయిలాలు అమెరికా దాకా వెళ్లాయి" అని పేర్కొన్నారు. దేశ రాజధాని నగరం దిల్లీలో అధికారంలో ఉన్న ఆప్ ప్రభుత్వం ఉచిత విద్యుత్తు పథకాన్ని అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్తును అమలు చేస్తే.. దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో తాను మోదీ తరఫున ప్రచారం చేస్తానని ఇటీవల కేజ్రీవాల్ పేర్కొన్న సంగతి తెలిసిందే.

అలాంటి కష్టకాలాన్ని చూశా..

భాజపా హయాంలోనే మార్పు: జేపీ నడ్డా



బిలాస్‌పుర్: కాంగ్రెస్ అంటే విభజించు పాలించు, ఓటు బ్యాంకు రాజకీయాలకు పర్యాయ పదమని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా దుయ్యబట్టారు. భాజపా వల్లే అభివృద్ధి జరుగుతుందన్నారు. హరియాణా ఎన్నికల విజయోత్సాహంలో ఉన్న ఆయన శుక్రవారం హిమాచల్‌ప్రదేశ్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడి నైనా దేవి ఆలయాన్ని దర్శించుకొని పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. హరియాణా, జమ్మూకశ్మీర్‌లో భాజపా చాలా సాధించిందన్న ఆయన.. ఈ ఘనత అంతా ప్రజలు, ఆ భగవంతుడికే దక్కుతుందన్నారు. త్వరలో ఎన్నికలు జరగనున్న మహారాష్ట్ర, ఝార్ఖండ్‌లలో కూడా క్లీన్‌స్వీప్ చేస్తామని విశ్వాసం వ్యక్తంచేశారు. అనంతరం భాజపా కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో నడ్డా మాట్లాడారు. హిమాచల్‌లో తాము చేపట్టిన అభివృద్ధి పనులను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. "మీరు ఇక్కడ చూస్తున్న ప్రతి ఇటుకా భాజపా హయాంలో వేసినదే. ప్రజలు నీటి కోసం ఉదయం 4 గంటలకే నిద్రలేచి గంటల తరబడి బకెట్లు పట్టుకొని వేచి ఉండే రోజులను నేను చూశాను. కానీ ఇప్పుడు ప్రతి ఇంట్లో కుళాయి ఉంది. గ్రామాలకు రోడ్లు వేసి అనుసంధానం చేశాం" అని అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వ పనితీరుతో ప్రజలంతా ఆనందంగా ఉన్నారన్నారు. హరియాణా యువత, రైతులు, మహిళలు.. అన్ని వర్గాల వారు ప్రతిపక్ష పార్టీలకు తగిన పాఠం నేర్పారని తెలిపారు. మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రజలు విశ్వసిస్తున్నారని ఈ ఫలితాలే స్పష్టం చేస్తున్నాయని నడ్డా చెప్పారు. జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం నియంత్రణలోనే ఉందని తెలిపారు. భాజపా పాలన అంటే కేవలం అధికారంలో కూర్చోవడానికి కాదు.. దేశాన్ని సురక్షితంగా ఉంచేందుకని చెప్పారు.

అమెరికాలో మిల్టన్ తుపాను బీభత్సం

- ఫ్లోరిడా రాష్ట్రంలో ఎనిమిది మంది మృతి

సెయింట్ పీటర్స్‌బర్గ్ (ఫ్లోరిడా): మిల్టన్ తుపాను ఉద్ధృతికి అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రం అతలాకుతలమైంది. గురువారం సంభవించిన బలమైన సుడిగాలుల (టొర్నడో) ధాటికి అక్కడి తీర ప్రాంతాల్లో తీవ్ర నష్టం సంభవించింది. అనేక ఇళ్లు నేలమట్టమవ్వగా, వీధులన్నీ బురదతో నిండిపోయాయి. రెస్క్యూ బృందాలు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినప్పటికీ.. కనీసం ఎనిమిది మంది మృతి చెందినట్లు అక్కడి అధికారులు తెలిపారు. రెండు వారాల క్రితం హెలీన్ హరికేన్ సృష్టించిన నష్టాన్ని మరవకముందే ఇప్పుడు మిల్టన్ విరుచుకుపడింది. దీని ధాటికి 30 లక్షల మంది విద్యుత్తు సౌకర్యం లేక అంధకారంలో అలమటిస్తున్నారు. తీరానికి సమీపంలో ఉన్న దీవులను వరదలు ముంచెత్తాయి. గాలుల తీవ్రతకు ఓ బేస్‌బాల్ స్టేడియం పైకప్పు ముక్కలుగా విరిగిపోగా, నిర్మాణ పనుల్లో ఉన్న క్రేన్ సైతం కూలిపోయింది. సరసోటా కౌంటీలో తుపాను తీవ్రత ఎక్కువగా ఉంది. ఇక్కడ 45 సెంటీమీటర్ల మేర వర్షం కురిసింది.



ఫ్లోరిడాలోని ఫోర్ట్ పియర్స్‌లో హరికేన్ కారణంగా ధ్వంసమైన నివాస భవనాలు

నీతీశ్‌జీ.. ఎన్డీయేను వీడండి

- ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ డిమాండ్

లఖ్‌నవూ: సోషలిస్టు జయప్రకాశ్ నారాయణ్(జేపీ) జయంతి సందర్భంగా తలెత్తిన ఓ వివాదం సమాజ్‌వాదీ పార్టీ(ఎస్పీ), జనతా దళ్ (యు) మధ్య వివాదానికి ఆజ్యం పోసింది. లఖ్‌నవూలోని జేపీ అంతర్జాతీయ కేంద్రంలో ఉన్న జయప్రకాశ్ నారాయణ్ విగ్రహం వద్ద నివాళులర్పించేందుకు ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌ను శుక్రవారం యూపీ సీఎం ఆదిత్యనాథ్ ప్రభుత్వం అనుమతించకపోవడం వివాదాస్పదమైంది. జేపీ విగ్రహం వద్దకు వెళ్లకుండా నిరోధించేందుకు అఖిలేశ్ నివాసం సమీపంలో బ్యారికేడ్లు నిర్మించడంతో వందల మంది ఎస్పీ కార్యకర్తలు గుమిగూడి నిరసనకు దిగారు. ఉదయం 10.30 గంటల తర్వాత సమీప వీధిలోని జేపీ విగ్రహానికి అఖిలేశ్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రసంగిస్తూ...జేపీ ప్రారంభించిన ప్రజాస్వామ్య ఉద్యమమే బిహార్ సీఎం నీతీశ్ కుమార్ రాజకీయ జీవితానికి పునాదులు వేసిందని ఎస్పీ అధ్యక్షుడు అఖిలేశ్ గుర్తు చేశారు. జేపీ అనుయాయులను అడ్డుకుంటున్న యూపీలోని భాజపా ప్రభుత్వ చర్యకు నిరసనగా నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని జేడీ(యు)... కేంద్రంలోని ఎన్డీయే సర్కారుకు మద్దతు ఉపసంహరించుకుని వెలుపలకు రావాలని అఖిలేశ్ డిమాండ్ చేశారు. అటువంటి నిర్ణయం తీసుకోవడానికి ఇదే సరైన సమయమని తెలిపారు. అయితే, ఎస్పీ అధ్యక్షుడి డిమాండ్‌ను జేడీ(యు) నేతలు కొట్టిపారేశారు. జేపీ సిద్ధాంతాలను పట్టించుకోని అఖిలేశ్ ఆయనను రాజకీయ ప్రయోజనాలకు వాడుకునేందుకు యత్నిస్తున్నారని దుయ్యబట్టారు. తాజా వివాదంపై లఖ్‌నవూ అభివృద్ధి సంస్థ (ఎల్‌డీఏ) వివరణ ఇస్తూ...జేపీ అంతర్జాతీయ కేంద్రం వద్ద నిర్మాణ పనులు జరుగుతున్నందునే ఆ ప్రాంతానికి ఎవరినీ అనుమతించలేదని తెలిపింది. వర్షం కురవడం, నిర్మాణ సామగ్రి చెల్లాచెదురుగా ఉండడంతో అక్కడకు వెళ్లడం సురక్షితం కాదని పేర్కొంది.



జయప్రకాశ్ నారాయణ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న అఖిలేశ్



ఇజ్రాయెల్ దాడుల కారణంగా లెబనాన్ రాజధాని బీరుట్‌లో ధ్వంసమైన భవనాలు

ఖుద్స్ ఫోర్స్ అధినేతే ఇరాన్ ఇంటిదొంగ!



ఇస్మాయిల్ ఖానీ

ఇంటర్నెట్ డెస్క్: ఇరాన్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ)కు చెందిన ఖుద్స్ ఫోర్స్ అధినేత ఇస్మాయిల్ ఖానీ ఇజ్రాయెల్ ఏజెంట్‌గా పనిచేస్తున్నట్లు వస్తున్న వార్తలు తాజాగా కలకలం సృష్టిస్తున్నాయి. పశ్చిమ దేశాల మీడియా కథనాల ప్రకారం- విషయం బయటపడటంతో ఖానీని ఇరాన్ దళాలు బంధించాయి. ఇంటరాగేషన్ చేస్తుండగా ఆయనకు గుండెపోటు వచ్చింది. చికిత్స కోసం వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఖానీ సన్నిహిత బృందాన్ని కూడా ఇరాన్ దళాలు అదుపులోకి తీసుకున్నాయి. ఆయనతో భేటీ అయిన తర్వాతే నస్రల్లా సహా పలువురు కీలక హెజ్‌బొల్లా నేతలపై ఇజ్రాయెల్ దాడి చేసినట్లు సౌదీ అరేబియాకు చెందిన అల్ హదీత్ ఛానల్ పేర్కొంది. మరోవైపు- ఇజ్రాయెల్‌పై నిఘా వేసేందుకు నియమించిన సీక్రెట్ విభాగం చీఫ్ తమ సమాచారాన్ని ఆ దేశానికి అందించాడని ఇరాన్ మాజీ అధ్యక్షుడు మహమూద్ అహ్మదినెజాద్ ఇటీవల వాపోయిన సంగతి గమనార్హం.

ఉక్రెయిన్‌లోని ఒడెస్సాపై రష్యా దాడులు

- 16 ఏళ్ల బాలిక సహా నలుగురు పౌరుల మృతి

కీవ్: ఉక్రెయిన్ దక్షిణ ప్రాంతంలోని ఒడెస్సా నగరంపై రష్యా క్షిపణి దాడులకు పాల్పడింది. దీంతో 16 ఏళ్ల బాలిక సహా నలుగురు పౌరులు మృతి చెందారని స్థానిక అధికారులు శుక్రవారం వెల్లడించారు. గడచిన వారం రోజులుగా ఈ ప్రాంతంపై రష్యా దాడులు కొనసాగిస్తోంది. తద్వారా ఉక్రెయిన్ ఆహార ధాన్య ఎగుమతులను దెబ్బతీయాలని భావిస్తోంది. ఈ వారంలో ఒడెస్సా ప్రాంతంపై నాలుగుసార్లు క్షిపణి, డ్రోన్ దాడులు జరిగాయి. ఈ ఘటనల్లో మొత్తం 14 మంది మరణించారు. 20 మంది గాయపడ్డారు. రష్యా దాడులతో పలు వాణిజ్యనౌకలు, నౌకాశ్రయ మౌలికసదుపాయాలు దెబ్బతిన్నాయి.

భారత్, భూటాన్ సుప్రీంకోర్టుల మధ్య 4 ఎంవోయూలు


దిల్లీ: భారత్, భూటాన్‌ల మధ్య న్యాయ సంబంధ అంశాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు నాలుగు అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయి. వీటిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీ.వై.చంద్రచూడ్, భూటాన్ ప్రధాన న్యాయమూర్తి లియాన్‌పో చోగ్యాల్ డాగో రిగ్జిన్ సంతకాలు చేశారు. ఈ మేరకు సుప్రీంకోర్టు ఓ ప్రకటన విడుదల చేసింది. "సీజేఐ జస్టిస్ డీ.వై.చంద్రచూడ్ ఈ నెల 7 నుంచి 10 మధ్య భూటాన్ అధికారిక పర్యటనలో భాగంగా ఆ దేశ రాణి సోనం డెచన్ వాంగ్‌చుక్, ప్రధాన మంత్రి డాషో త్సేరింగ్ టోబ్గాయ్‌తో భేటీ అయ్యారు. వివిధ అంశాలపై చర్చించారు. అక్టోబరు 9న ద్వైపాక్షిక న్యాయ సంబంధ అంశాల సహకారంపై భూటాన్ ప్రధాన న్యాయమూర్తి లియాన్‌పో చోగ్యాల్ డాగో రిగ్జిన్‌తో చర్చించారు. అనంతరం ఆ దేశ సుప్రీంకోర్టులో నాలుగు ఎంవోయూలపై రెండు దేశాల ప్రధాన న్యాయమూర్తులు సంతకాలు చేశారు. ఇందులో వివిధ న్యాయ విద్యా సంస్థల మధ్య సహకారం, బలోపేతం చేసుకోవడం వంటివి ఉన్నాయి" అని అందులో పేర్కొంది.

భారతీయ టీకాల ప్రమాణాలు భేష్

దిల్లీ: ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నెలకొల్పిన క్రియాశీల వ్యాక్సిన్ నియంత్రణ ప్రమాణాలను భారత జాతీయ ఏజెన్సీ 'కేంద్రీయ ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ' (సీడీఎస్‌సీవో) అందుకొంది. పేద దేశాలకు సరసమైన ధరలకు టీకాలు, జెనరిక్ మందులను అందిస్తున్న భారత కీర్తికిరీటంలో ఇది కలికితురాయి అని కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి పుణ్య సలిల శ్రీవాస్తవ ప్రశంసించారు. జెనీవాలోని ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రధాన కార్యాలయం నుంచి వచ్చిన అంతర్జాతీయ నిపుణుల బృందం సెప్టెంబరు 16 నుంచి 20 వరకు భారతదేశ వ్యాక్సిన్ నియంత్రణ వ్యవస్థను తనిఖీ చేసింది. ప్రపంచవ్యాప్తంగా సరఫరా చేసే టీకాలకు డబ్ల్యూహెచ్‌వో నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా భారత్‌లో టీకాలు తయారవుతున్నాయని ఈ బృందం ధ్రువీకరించింది.



ఫ్రాన్స్‌లో వరదల కారణంగా క్రెసీ-లా-చాపెల్లెలో నీట మునిగిన ప్రాంతం




'విశ్వంభర' రాక... ఓ వేడుక

అభిమానులు, సినీ ప్రియుల దసరా వేడుకల్లో 'విశ్వంభర' ఓ భాగం కానుంది. చిరంజీవి కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'విశ్వంభర' టీజర్ శనివారం విడుదలవుతోంది. 'అందరూ ఎదురు చూస్తున్న ఆతని రాక ఓ వేడుక' అంటూ ఈ విషయాన్ని చిత్రబృందం శుక్రవారం అధికారికంగా ప్రకటించింది. వశిష్ఠ దర్శకత్వంలో, యు.వి.క్రియేషన్స్ పతాకంపై రూపొందుతున్న చిత్రమిది. చిరంజీవి సరసన త్రిష నటిస్తున్నారు. విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మాతలు. నేడు విడుదలవుతున్న టీజర్‌తో పాటు, విడుదల తేదీపై కూడా చిత్రబృందం స్పష్టతనిచ్చే అవకాశాలున్నాయి. ఈ చిత్రానికి సంగీతం: ఎం.ఎం.కీరవాణి.

ఈనాడు సినిమా

సల్మాన్ తిరస్కరిస్తే.. షారుక్‌కు స్టార్‌డమ్

ఫ్లాష్‌బ్యాక్



షారుక్ ఖాన్

కొందరి నటీనటుల కెరీర్‌లో అనుకోకుండా వచ్చిన అవకాశాలే కొన్నిసార్లు మంచి ప్రశంసల్ని తెచ్చిపెడుతుంటాయి. అలా షారుక్‌కు గుర్తింపుతో పాటు ప్రేక్షకులకు మరింత దగ్గర చేసిన చిత్రం 'బాజీగర్'. ఆయన ప్రధాన పాత్రలో అబ్బాస్-మస్తాన్ తెరకెక్కించిన ఈ సినిమా అప్పట్లో ఘనవిజయాన్ని అందుకుంది. ఇందులో విక్కీ మల్హోత్రా అనే నెగటివ్ పాత్రలో కనిపించిన షారుక్ నటనకు సినీప్రియులు ఫిదా అయ్యారు. కానీ.. ఈ విక్కీ పాత్ర కోసం ముందుగా అనుకున్నది సల్మాన్ ఖాన్‌నే. ఆయన తిరస్కరిస్తేనే అది షారుక్ ఖాతాలో చేరింది. ఈ విషయాన్ని ఓ ఇంటర్వ్యూలో సల్మాన్ స్వయంగా పంచుకున్నారు. "నాకు బాజీగర్ కథ చాలా నచ్చింది. కానీ కెరీర్ ప్రారంభంలోనే ఇలాంటి ప్రతినాయక ఛాయలున్న పాత్రలో నటించాలనిపించలేదు. అందుకే ఎమోషనల్‌గా ఉంటుందని తల్లి పాత్రను జోడించమని అబ్బాస్-మస్తాన్‌కు చెప్పాను. వాళ్లు స్పందించలేదు. చాలా చర్చల తర్వాత నేను ఈ చిత్రం నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నాను. కానీ సినిమా పూర్తయిన తర్వాత.. ఓ రోజు దర్శకుడు నాకు ఫోన్ చేసి 'మీరు చెప్పిన ఆ తల్లి పాత్ర ఆలోచన నచ్చి ఇందులో జోడించాము. మాకు ఇలాంటి ఐడియా ఇచ్చినందుకు ధన్యవాదాల'ని చెప్పారు. ఇందులో విక్కీ మల్హోత్రా పాత్రలో షారుక్‌ను తీసుకున్నందుకు ఎలాంటి బాధ లేదు. ఆ రోజు నేను తిరస్కరించిన ఆ చిత్రమే.. షారుక్‌కు మంచి స్టార్‌డమ్ తెచ్చిపెట్టిందనే విషయంలో నాకు సంతోషంగా ఉంద"ని ఆనాటి రోజుల్ని గుర్తుచేసుకున్నారు.

పరాజయం చెప్పే పాఠం విలువైనదైనా.. ప్రతిభను చాటి చెప్పే ప్రపంచం ముందు హీరోగా నిలబెట్టేది విజయమే. అందుకే జీవితంలో జయాపజయాలు సాధారణమే అయినా ప్రతి ఒక్కరూ విజయం వెంటే పరుగులు తీస్తుంటారు. అయితే ఇతర రంగాలతో పోల్చితే చిత్ర పరిశ్రమలో ఈ విజయాలే సినీ కెరీర్‌కు కీలకంగా నిలుస్తుంటాయి. ఒక్క హిట్టు చాలు.. రాత్రికి రాత్రే తారల జాతకాలు మారిపోవడానికి. అగ్రతారలుగా ఆధిపత్యం ప్రదర్శించాలన్నా.. సినిమా సినిమాకీ మార్కెట్ లెక్కలు పెంచుకుంటూ పోవాలన్నా నిలకడగా విజయాల బాటలో పయనం సాగించాల్సిందే. అదే ఇటు తారలకు.. అటు చిత్రసీమకూ శ్రీరామరక్ష. అందుకే అభిమానులు కూడా తమ కథానాయకులు వరుస విజయాలతో దూసుకెళ్లాలని కాంక్షిస్తూ ఉంటారు. ఇప్పుడిలా ప్రేక్షకుల ఆకాంక్షలకు తగ్గట్లుగా విజయాలతో సవారీ చేస్తూ.. తదుపరి చిత్రాల విషయంలో అంచనాల్ని అంతకంతకూ పెంచేస్తున్న హీరోలు తెలుగులో చాలా మందే కనిపిస్తున్నారు. విజయానికి ప్రతీకగా నిలిచే విజయ దశమి సందర్భంగా ఆ తారల చిత్ర విశేషాలివీ..!

అంచనాలు పెంచిన విజయ మంత్రం



వరుస హిట్లతో జోరు చూపిస్తున్న తారలు



కథానాయకులు వరుస విజయాలతో జోరు చూపిస్తుంటే సినీప్రియుల్లోనూ.. మార్కెట్ వర్గాల్లోనూ ఓ నూతనోత్సాహం కనిపిస్తుంటుంది. అది చిత్రసీమకు ఓ సరికొత్త ఉత్తేజాన్ని అందిస్తుంటుంది. కాకపోతే ఈ పరిశ్రమలో నిలకడగా జైత్ర యాత్ర సాగించడం కత్తిమీద సాము లాంటి వ్యవహారమే. అలాంటిది ఈ మధ్య కాలంలో అగ్ర కథానాయకుల నుంచి కుర్ర హీరోల వరకు పలువురు వరుస విజయాలతో బాక్సాఫీస్ ముందు జోరు చూపిస్తున్నారు. దీని కోసం వాళ్లు తెర వెనుక తమదైన రీతిలో శ్రమిస్తున్నారు. ఆలస్యమైనా సరే కథల ఎంపికలో ఆచితూచి అడుగులేయడం.. ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్లుగా కొత్తదానికి ప్రాధాన్యత ఇవ్వడం. . అన్నీ చక్కగా కుదిరాకే ఆయా ప్రాజెక్ట్ కోసం రంగంలోకి దిగడం.. వాళ్లు చేస్తున్న పని. కథానాయకుడు నందమూరి బాలకృష్ణ గత నాలుగేళ్లుగా నిర్విరామంగా జైత్ర యాత్ర కొనసాగిస్తున్నారు. 'అఖండ', 'వీరసింహారెడ్డి', 'భగవంత్ కేసరి' సినిమాలతో హ్యాట్రిక్ విజయాలందుకున్న ఆయన.. భారీ వసూళ్లతో బాక్సాఫీస్‌కు ఫుల్ జోష్‌ను అందించారు. దీంతో ప్రస్తుతం ఆయన నుంచి రానున్న 'ఎన్‌బీకె 109' (వర్కింగ్ టైటిల్)పైనా అంచనాలు భారీగా పెరిగిపోయాయి. బాబీ దర్శకత్వంలో ముస్తాబవుతున్న ఈ సినిమా చిత్రీకరణ ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతోంది. ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో బాలయ్య రెండు కోణాల్లో సాగే పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇది వచ్చే ఏడాది తెరపైకి వచ్చే అవకాశమున్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి' విజయాల తర్వాత వరుస పరాజయాలతో సతమతమైన ప్రభాస్ గతేడాది 'సలార్: పార్ట్ 1 - సీజ్‌ఫైర్'తో తిరిగి హిట్ ట్రాక్ ఎక్కిన సంగతి తెలిసిందే. ఇది బాక్సాఫీస్ ముందు దాదాపు రూ.700కోట్ల వసూళ్లు సాధించి సత్తా చాటగా.. ఈ ఏడాది 'కల్కి 2898ఎ.డి'తో దాదాపు రూ.1150కోట్ల పైచిలుకు వసూళ్లు కొల్లగొట్టి గత రికార్డులను తిరగరాశారు ప్రభాస్. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'రాజా సాబ్'పై అంచనాలు మరింత రెట్టింపయ్యాయి. మారుతి తెరకెక్కిస్తున్న ఈ రొమాంటిక్ కామెడీ హారర్ థ్రిల్లర్ ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. మరి ఈ సినిమాతో ప్రభాస్ హ్యాట్రిక్ కొడతారా లేదా? తెలియాలంటే వచ్చే ఏడాది ఏప్రిల్ 10వరకు వేచి చూడక తప్పదు. ఈసారి దీన్ని పాన్ వరల్డ్ సినిమాగా విదేశీ భాషల్లోనూ విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దీంతో ఇది వసూళ్ల పరంగా ఎలాంటి రికార్డులు అందుకుంటుందన్నది సినీప్రియుల్లో ఆసక్తి రేకెత్తిస్తోంది.

◆ చిత్రసీమలో దశాబ్ద కాలం పాటు నిలకడగా జైత్ర యాత్ర సాగించడమన్నది అరుదుగా కనిపిస్తుంటుంది. ఇప్పుడలాంటి ఘనతకు అడుగు దూరంలో ఉన్నారు కథానాయకుడు ఎన్టీఆర్. 2015లో 'టెంపర్'తో మొదలైన తారక్ జైత్ర యాత్ర 'నాన్నకు ప్రేమతో', 'జై లవ కుశ', 'అరవింద సమేత..', 'ఆర్‌ఆర్‌ఆర్' విజయాలతో డబుల్ హ్యాట్రిక్ అందుకున్న సంగతి తెలిసిందే. ఇప్పుడాయన 'దేవర: పార్ట్ 1'తో మరోసారి బాక్సాఫీస్ ముందు జోరు చూపిస్తున్నారు. కొరటాల శివ తెరకెక్కించిన ఈ పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం వసూళ్ల పరంగా రూ.500కోట్ల మైలురాయికి చేరువైంది. మరి ఇది దసరా సీజన్ ముగిసే నాటికి ఇంకెన్ని రికార్డులు అందుకుంటుందో అని అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. ఇక వచ్చే ఏడాది ఎన్టీఆర్ నుంచి 'వార్ 2' వచ్చే అవకాశముంది. హృతిక్‌తో కలిసి చేస్తున్న ఈ మల్టీస్టారర్‌పై ఇప్పటికే ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ భారీ అంచనాలేర్పడ్డాయి. ఇది కూడా విజయవంతమైతే దశాబ్ద కాలం పాటు నిర్విరామంగా జైత్ర యాత్ర సాగించిన హీరోగా నిలుస్తారు తారక్. రాశి కంటే వాశి ముఖ్యమని నమ్ముతూ.. ఆలస్యమైనా సరే సినిమాల విషయంలో జాగ్రత్తగా అడుగులేస్తూ వరుస విజయాలతో దూసుకెళ్తున్నారు కథానాయకుడు అల్లు అర్జున్. 'అల.. వైకుంఠపురములో'తో ఫ్లాపులకు చెక్ చెప్పిన ఆయన ఆ తర్వాత 'పుష్ప: ది రైజ్'తో ఏకంగా జాతీయ స్థాయిలో సత్తా చాటారు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న 'పుష్ప 2: ది రూల్'పై ఇటు దక్షిణాదిలోనూ.. అటు ఉత్తరాదిలోనూ భారీ అంచనాలేర్పడ్డాయి. సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం ప్రస్తుతం ముగింపు దశలో ఉంది. ఇది డిసెంబరు 6న థియేటర్లలోకి రానుంది. మరి బన్నీ ఈసారి 'పుష్ప 2'తో ఎలాంటి ఘనతలు అందుకుంటారో చూడాలి.

ఓవైపు సినిమాల విషయంలో వేగం చూపిస్తూనే.. మరోవైపు విజయాల పరంగానూ దూకుడు చూపిస్తున్నారు కథానాయకుడు నాని. గతేడాది 'దసరా', 'హాయ్ నాన్న' చిత్రాలతో వరుస విజయాలందుకున్న ఆయన.. ఈ ఏడాది 'సరిపోదా శనివారం'తో హ్యాట్రిక్ పూర్తి చేశారు. దీంతో ఇప్పుడాయన నుంచి రానున్న తదుపరి చిత్రాలపైనా అంచనాలు రెట్టింపయ్యాయి. ప్రస్తుతం ఆయన ఓవైపు 'హిట్ 3'ని పూర్తి చేస్తూనే.. మరోవైపు దర్శకుడు శ్రీకాంత్ ఓదెలతోనూ ఓ కొత్త ప్రాజెక్ట్ పట్టాలెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ రెండూ వచ్చే ఏడాదే తెరపైకి రానున్నాయి.

కుర్రాళ్లు కుమ్మేస్తున్నారు..

వేగానికి చిరునామాగా నిలిచే కుర్రహీరోల్లో నిలకడగా వరుస విజయాలతో జోరు చూపిస్తున్న వాళ్లు కొందరున్నారు. థ్రిల్లర్ చిత్రాలతో మురిపిస్తూ సినీప్రియుల్లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు అడివి శేష్. 'క్షణం' నుంచి మొదలైన ఆయన జైత్ర యాత్ర 'హిట్: ది సెకండ్ కేస్'తో డబుల్ హ్యాట్రిక్ పూర్తి చేసుకుంది. ఇప్పుడాయన నుంచి 'జీ2', 'డెకాయిట్' చిత్రాలు రావాల్సి ఉంది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ రెండు సినిమాలపైనా సినీప్రియుల్లో భారీ అంచనాలే నెలకొని ఉన్నాయి. 'ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ'తో హీరోగా తొలి ప్రయత్నంలోనే సత్తా చాటారు నవీన్ పొలిశెట్టి. 'జాతిరత్నాలు', 'మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి' విజయాలతో హ్యాట్రిక్‌ను పూర్తి చేశారు. దీంతో ఈసారి ఆయన ఎలాంటి సినిమాతో తెరపైకి వస్తారన్న ఆసక్తి ప్రేక్షకుల్లో మొదలైంది. నవీన్ ప్రస్తుతం గీతా ఆర్ట్స్2లో ఓ ప్రాజెక్ట్ చేయనున్నట్లు ప్రచారం మొదలైంది. 'డీజే టిల్లు', 'టిల్లు స్క్వేర్' చిత్రాలతో ప్రేక్షకుల్ని కడుపుబ్బా నవ్వించారు యువ హీరో సిద్ధు జొన్నలగడ్డ. ఇప్పుడాయన 'జాక్', 'తెలుసు కదా' సినిమాలతో అలరించేందుకు సమాయత్తమవుతున్నారు.

శ్రుతి.. ది డెవిల్ ఈజ్ వెయిటింగ్!



శ్రుతి హాసన్

నవీన్ చంద్ర హీరోగా లోకేశ్ అజ్ల్స్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న చిత్రం 'లెవెన్'. అజ్మల్ ఖాన్, రేయా హరి నిర్మిస్తున్నారు. రేయా, శశాంక్, అభిరామి తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. నిర్మాణానంతర పనుల్లో ఉన్న ఈ సినిమా త్వరలో తెలుగు, తమిళ భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇందులో నటి శ్రుతి హాసన్ పాడిన "ది డెవిల్ ఈజ్ వెయిటింగ్" అనే గీతాన్ని హీరో కమల్‌హాసన్ విడుదల చేశారు. ఈ పాటకు డి. ఇమ్మాన్ స్వరాలు సమకూర్చగా.. దర్శకుడు లోకేశ్ సాహిత్యమందించారు. "ఆసక్తికర కథాంశంతో తెరకెక్కిన ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ ఇది. స్క్రీన్‌ప్లే చాలా రేసీగా ఉంటుంది. త్వరలో విడుదల తేదీ ప్రకటిస్తాం" అని చిత్ర వర్గాలు తెలిపాయి.



వేణు, శ్రీను వైట్ల, గోపీచంద్, కావ్య

ఒక్క సెకను కూడా బోర్ కొట్టలేదంటున్నారు

'విశ్వం'తో థియేటర్లలో సందడి చేస్తున్నారు గోపీచంద్. ఆయన హీరోగా నటించిన ఈ చిత్రాన్ని శ్రీను వైట్ల తెరకెక్కించిన సంగతి తెలిసిందే. వేణు దోనేపూడి, టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ సినిమా శుక్రవారం విడుదలైన నేపథ్యంలో హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హీరో గోపీచంద్ మాట్లాడుతూ.. "మేము ఏదైతే నమ్మి ఈ చిత్రం చేశామో దానికి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ లభిస్తోంది. ఇది కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం" అన్నారు. "సినిమాలో ఒక్క సెకన్ కూడా బోర్ కొట్టలేదని చెప్పడం ఆనందాన్నిస్తోంది" అన్నారు దర్శకుడు శ్రీను వైట్ల. ఈ కార్యక్రమంలో కావ్య, వేణు దోనేపూడి తదితరులు పాల్గొన్నారు.

షబానాకు 'మామి' పురస్కారం



షబానా అజ్మీ

బాలీవుడ్ సీనియర్ నటి షబానా అజ్మీకి అరుదైన గౌరవం దక్కింది. తాజాగా ఆమెకు 'మామి' (ముంబయి అకాడమీ ఆఫ్ మూవింగ్ ఇమేజ్) చిత్రోత్సవాల వేళ 'ఎక్సలెన్స్ ఇన్ సినిమా' అవార్డును ప్రకటించారు. ఈ నెల 18న ఆమెకు ఈ పురస్కారాన్ని ఇవ్వనున్నట్లు 'మామి' నిర్వాహకులు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'అంకుర్' చిత్రంతో సినీ జీవితాన్ని మొదలు పెట్టిన షబానా... 'అర్థ్', 'స్వామి', 'స్పర్శ్', 'మండీ', 'మాసుమ్', 'ఏక్ దిన్ అచానక్', 'గాడ్ మదర్', 'ఫైర్' లాంటి చిత్రాల్లో నటించి ఐదు దశాబ్దాలుగా విమర్శకుల ప్రశంసలు అందుకుంటున్నారు. 'మామి' డైరెక్టర్ శివేంద్ర సింగ్ దుంగాపూర్ మాట్లాడుతూ..'గత యాభై సంవత్సరాలుగా తన విలక్షణ నటనతో ప్రేక్షకులను అలరిస్తూ.. సినీ పరిశ్రమలో స్వర్ణోత్సవ వేడుకలను జరుపుకోవడం ఆనందంగా ఉంది' అని అన్నారు.

బ్యాంకింగ్ సెక్టార్‌పై పూర్తి స్థాయి చిత్రం



వెంకీ అట్లూరి, నాగవంశీ

'లక్కీ భాస్కర్'గా దీపావళి బరిలో సందడి చేయనున్నారు దుల్కర్ సల్మాన్. ఆయన హీరోగా నటించిన ఈ బహుభాషా చిత్రాన్ని వెంకీ అట్లూరి తెరకెక్కించారు. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. ఈ సినిమా ఈ నెల 31న విడుదల కానున్న నేపథ్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దర్శకుడు వెంకీ అట్లూరి మాట్లాడుతూ.. "నాకు తెలిసి ఇంత వరకు బ్యాంకింగ్ సెక్టార్‌పై పూర్తి స్థాయి చిత్రమేదీ రాలేదు. అందులో చాలా రకాల కుంభకోణాలు జరుగుతుంటాయి. ఈ సినిమా అదే నేపథ్యంతో ఉంటుంది. 1980ల నాటి బ్యాక్‌డ్రాప్‌లో సాగుతుంటుంది. ఇప్పటి వరకు నేను తీసిన చిత్రాలన్నింటిలో ఈ సినిమా ప్రత్యేకంగా ఉంటుందని నమ్ముతున్నా. నిర్మాణానంతర పనులు ముగింపుకొచ్చాయి. ఈ నెల 21న ట్రైలర్‌ను విడుదల చేయనున్నాం. డబ్బు సంపాదనపై ఇష్టమున్న ప్రతి ఒక్కరికీ ఈ చిత్రం తప్పక నచ్చుతుంది" అన్నారు. "ఈ మధ్య కాలంలో ఇలాంటి చిత్రం రాలేదు. కథ, కథనాలు కొత్తగా ఉంటాయి. ఈ నెల 26, 27 తేదీల్లో ఆంధ్ర, తెలంగాణల్లో విడుదల ముందస్తు వేడుకలు నిర్వహించనున్నాం. విడుదలకు ఒక రోజు ముందే 30న సాయంత్రం నుంచి ప్రీమియర్లు వేయనున్నాం" అన్నారు నిర్మాత సూర్యదేవర నాగవంశీ. ఈ చిత్రానికి సంగీతం: జి.వి.ప్రకాశ్ కుమార్, ఛాయాగ్రహణం: నిమిష్ రవి.

పేరు.. టీజర్ దీపావళికే..

బాలకృష్ణ కథానాయకుడిగా బాబీ దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోన్న సంగతి తెలిసిందే. ఈ చిత్ర విడుదల తేదీని దసరా సందర్భంగా నేడు ప్రకటించనున్నారు. ఇక ఈ చిత్ర టైటిల్, టీజర్‌ను దీపావళి సందర్భంగా విడుదల చేయనున్నట్లు నిర్మాత నాగవంశీ స్పష్టత ఇచ్చారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకొచ్చే అవకాశముంది.

రిషి.. మంచి రేసర్



నిఖిల్

నిఖిల్ సిద్ధార్థ్ కథానాయకుడిగా సుధీర్ వర్మ తెరకెక్కించిన చిత్రం 'అప్పుడో ఇప్పుడో ఎప్పుడో'. బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు. రుక్మిణి వసంత్ కథానాయిక. దివ్యాంశ కౌశిక్, హర్ష తదితరులు ముఖ్య పాత్రలు పోషించారు. ఈ సినిమా నవంబరు 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర టీజర్ విడుదల చేశారు. "వీడి పేరు రిషి. మనోడు లోకల్‌లో మంచి రేసర్. లండన్ వెళ్లి తెల్ల పిల్లను పడేసి ప్రపంచం మొత్తం చుట్టేద్దామనుకున్నాడు" అంటూ టీజర్‌లో నిఖిల్ పాత్రను ఆసక్తికరంగా పరిచయం చేశారు. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ఇదొక సస్పెన్స్ యాక్షన్ థ్రిల్లర్‌గా ముస్తాబైనట్లు అర్థమవుతోంది.

జీవితం ఓ నటన

జీవితం అంటే ఏమిటో తెలియనివాడు, జీవితంలో నటుడు అవ్వడమే కష్టం అన్నారందరూ. అందుకే జీవితాన్ని తెలుసుకునేందుకు ప్రయాణం మొదలు పెట్టాడు ఆ యువకుడు. కేరళలోని ఓ పల్లెటూరి వరకూ సాగిన ఆ ప్రయాణం అతనికి జీవితాన్ని నేర్పించిందా? నటుడు అయ్యాడా? తదితర విషయాలు తెలియాలంటే ఈ నెల 25న విడుదలవుతున్న 'నరుడి బ్రతుకు నటన' చూడాల్సిందే. శివ కుమార్ రామచంద్రవరపు, నితిన్ ప్రసన్న ప్రధాన పాత్రధారులుగా రూపొందిన చిత్రమిది. శ్రుతిజయన్, ఐశ్వర్య అనిల్ కుమార్, వైవా రాఘవ్ ఇతర పాత్రలు పోషించారు. రిషికేశ్వర్ యోగి దర్శకుడు. టి.జి.విశ్వప్రసాద్, సుకుమార్ బోరెడ్డి, డా.సింధురెడ్డి నిర్మాతలు. వివేక్ కూచిభొట్ల సహనిర్మాత. ఈ సినిమా ట్రైలర్‌ని శుక్రవారం నటి నిహారిక కొణిదెల విడుదల చేశారు. "నటుడు కావాలనుకున్న ఓ యువకుడి చుట్టూ సాగే కథ ఇది. కేరళ నేపథ్యం, భావోద్వేగాలు చిత్రానికి ప్రధానబలం. ట్రైలర్‌కి మంచి స్పందన లభిస్తోంద"ని సినీ వర్గాలు చెప్పాయి. ఈ చిత్రానికి సంగీతం: ఎన్.వై.ఎక్స్.లోపెజ్, ఛాయాగ్రహణం: ఫహాద్ అబ్దుల్ మజీద్.



నితిన్ ప్రసన్న, శివ కుమార్

టాటా ట్రస్ట్స్ ఛైర్మన్ నోయల్ టాటా



ట్రస్టీల సమావేశంలో ఎంపిక

ముంబయి

దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా వారసత్వ బాధ్యతలను, ఆయన సవతి సోదరుడు నోయల్ టాటా (67) చేపట్టనున్నారు. టాటా గ్రూప్ హోల్డింగ్ కంపెనీ టాటా సన్స్‌లో 66% వాటా కలిగి, అత్యంత కీలకమైన బాధ్యతలు నిర్వర్తించే టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ టాటా వ్యవహరిస్తారు. టాటా ట్రస్ట్స్‌లోని అన్ని ట్రస్టులకు నోయల్ నాయకత్వం వహించనున్నారు. శుక్రవారం ముంబయిలో పలు టాటా ట్రస్టులకు చెందిన ట్రస్టీల సంయుక్త సమావేశం జరిగింది. ముందుగా రతన్ టాటా మృతికి నివాళులు అర్పించిన ట్రస్టీలు, ఆయన అపూర్వ సేవలను గుర్తు చేసుకున్నారు. అనంతరం టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా నోయల్ నావల్ టాటాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. నోయల్ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని తెలిపారు.

2023-24లో రూ.14 లక్షల కోట్ల ఆదాయం

టాటా గ్రూప్‌లోని అన్ని వాణిజ్య సంస్థలను టాటా సన్స్ నిర్వహిస్తోంది. 100 దేశాల్లో వినియోగ వస్తువులు, హోటళ్లు, వాహనాలు, విమాన రంగాల్లో 30కి పైగా సంస్థలు టాటా సన్స్ ఆధ్వర్యంలోనే ఉన్నాయి. గత ఆర్థిక సంవత్సరంలో ఈ సంస్థల మొత్తం టర్నోవర్ 165 బిలియన్ డాలర్లు (దాదాపు రూ.14 లక్షల కోట్లు). టాటా గ్రూప్ ఛైర్మన్ తర్వాత టాటా ట్రస్ట్స్ పదవిని కీలకంగా భావిస్తారు. సర్ రతన్ టాటా ట్రస్ట్ అండ్ అలైడ్ ట్రస్ట్స్, సర్ దొరాబ్జీ టాటా ట్రస్ట్ అండ్ అలైడ్ ట్రస్ట్స్‌తో కూడిన టాటా ట్రస్ట్స్‌ను నోయల్ నడిపించనున్నారు. ఈ రెండు ట్రస్టుల బోర్డులో 2019 నుంచి నోయల్ ట్రస్టీగా ఉన్నారు.

ప్రతిష్ఠాత్మక వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తా: నోయల్

టాటా ట్రస్ట్స్ ఛైర్మన్‌గా ఎంపిక కావడంపై నోయల్ టాటా స్పందిస్తూ 'రతన్ టాటా, టాటా గ్రూప్ వ్యవస్థాపకుల ప్రతిష్ఠాత్మక వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి కృషిచేస్తా. వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన టాటా ట్రస్ట్స్‌ను నడిపించడం ఎంతో గౌరవనీయ విషయం. అభివృద్ధి, దాతృత్వ కార్యకలాపాలను కొనసాగించడంతో పాటు దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తామ'ని తెలిపారు.

నోయల్ టాటా గురించి..

టాటా సన్స్‌లో వాటాలు ఇలా	
టాటా ట్రస్ట్స్	65.9%
6 గ్రూప్ కంపెనీలు	12.9%
మిస్త్రీ కుటుంబం	18.4%
ఇతరులు	2.8%

నావల్ హెచ్ టాటా, సోనూ దంపతులకు రతన్, జిమ్మీ జన్మించాక వారు విడిపోయారు. తదుపరి నావల్ హెచ్ టాటా స్విట్జర్లాండుకు చెందిన వ్యాపారవేత్త సిమోన్‌ను వివాహం చేసుకున్నారు. వీరికి నోయల్ టాటా 1957లో జన్మించారు. దీంతో రతన్‌కు నోయల్ సవతి సోదరుడు అవుతారు. రతన్, జిమ్మీ వివాహం చేసుకోలేదు. పల్లోంజి మిస్త్రీ కుమార్తె ఆలూ మిస్త్రీని నోయల్ టాటా వివాహం చేసుకున్నారు. ఈమె సోదరుడే టాటా సన్స్ మాజీ ఛైర్మన్ సైరస్ మిస్త్రీ. టాటా గ్రూప్‌లో పల్లోంజి మిస్త్రీ గ్రూప్‌నకు 18.4% వాటా ఉంది. నోయల్, ఆలూకు ముగ్గురు పిల్లలు- లేహ్, నెవిల్లె, మాయా ఉన్నారు. వీరు ప్రస్తుతం టాటా గ్రూప్‌లో పలు పదవుల్లో బాధ్యతలు నిర్వహిస్తున్నారు. టాటా ట్రస్ట్‌లో ట్రస్టీలుగా ఈ ఏడాదే నియమితులయ్యారు.

- టాటా గ్రూప్‌తో నోయల్‌కు 40 సంవత్సరాలకు పైగా అనుబంధం ఉంది. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని ససెక్స్ యూనివర్సిటీలో నోయల్ గ్రాడ్యుయేషన్ చేశారు. తదుపరి ఫ్రాన్స్‌లోని ఇన్‌సీడ్‌లో ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ ప్రోగ్రాం చేశారు.
- టాటా గ్రూప్‌లోని పలు కంపెనీల బోర్డుల్లో నోయల్ టాటా ఉన్నారు. ట్రెంట్, టాటా ఇంటర్నేషనల్ లిమిటెడ్, వోల్టాస్, టాటా ఇన్వెస్ట్‌మెంట్ కార్పొరేషన్‌లకు ఛైర్మన్‌గా, టాటా స్టీల్, టైటన్ కంపెనీ వైస్ ఛైర్మన్‌గా నోయల్ టాటా వ్యవహరిస్తున్నారు.
- 1999లో టాటా ఇంటర్నేషనల్‌లో నోయల్ వృత్తిజీవితం ప్రారంభమైంది. ఈ సంస్థ టాటా గ్రూప్‌నకు ట్రేడింగ్-డిస్ట్రిబ్యూషన్ బాధ్యతలు నిర్వర్తిస్తుంది. నోయల్ మాతృమూర్తి సిమోన్ స్థాపించిన టాటా గ్రూప్ రిటైల్ సంస్థ ట్రెంట్‌కు ఆ ఏడాది జూన్‌లో నోయల్ మేనేజింగ్ డైరెక్టర్ అయ్యారు. ట్రెంట్ ఆధ్వర్యంలోని వెస్ట్‌సైడ్, జుడియో, ల్యాండ్‌మార్క్ స్టోర్‌లు లాభదాయక సంస్థలుగా మారడంలో నోయల్ కీలక పాత్ర పోషించారు. 1998లో ఒక స్టోర్ ఉండగా, వీటిని వివిధ విభాగాల్లో 700 విక్రయశాలలకు విస్తరించారు.
- 2003లో టైటన్, వోల్టాస్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. తనిష్క్, టైటన్, టైటన్ ఐ, ఫాస్ట్‌ట్రాక్ బ్రాండ్‌ల అభివృద్ధికి కృషి చేశారు.
- 2019లో సర్ రతన్ టాటా ట్రస్ట్ బోర్డులో చేరారు. 2018 నుంచి 2022 మధ్య టైటన్ వైస్ ఛైర్మన్‌గా ఉన్నారు.
- 2010-2021 మధ్య టాటా ఇంటర్నేషనల్ బాధ్యతలను మేనేజింగ్ డైరెక్టర్ హోదాలో చూసుకున్నారు. ఈ సమయంలో కంపెనీ ఆదాయం 500 మి.డాలర్ల నుంచి 3 బిలియన్ డాలర్లకు వృద్ధి చెందింది.

ఈనాడు బిజినెస్

దివ్యాంగులూ వినియోగించేలా డిజిటల్ చెల్లింపుల సేవలు

బ్యాంకులకు ఆర్‌బీఐ సూచన

ముంబయి: దివ్యాంగులూ సులభంగా డిజిటల్ చెల్లింపుల సదుపాయాన్ని వినియోగించుకునేలా, చెల్లింపుల వ్యవస్థల్లో మార్పులు తీసుకురావాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) బ్యాంకులను కోరింది. డిజిటల్ చెల్లింపుల సేవలను అన్ని వర్గాలతో పాటు దివ్యాంగులూ వినియోగిస్తున్నారని శుక్రవారం జారీ చేసిన సర్క్యులర్‌లో ఆర్‌బీఐ గుర్తు చేసింది. మిగిలిన వారితో సమానంగా దివ్యాంగులు కూడా ఈ సదుపాయాన్ని వినియోగించుకునేందుకు బ్యాంకులు, బ్యాంకింగేతర ఆర్థిక సంస్థలు డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, పరికరాలను సమీక్షించాలని ఆర్‌బీఐ సూచించింది. తదుపరి అవసరమైన మార్పులు చేయొచ్చని పేర్కొంది. అదే సమయంలో భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడొద్దని స్పష్టం చేసింది. చేయాల్సిన మార్పులు, దాన్ని అమల్లో పెట్టేందుకు కార్యాచరణ ప్రణాళికను నెల రోజుల్లోగా సమర్పించాలని బ్యాంకులను కోరింది.

జీవిత బీమా నూతన ప్రీమియం వసూళ్లలో 14% వృద్ధి

దిల్లీ: జీవిత బీమా సంస్థలు కొత్త పాలసీల ప్రీమియం వసూళ్లలో చరిత్ర సృష్టించాయి. గత నెలలో అన్ని బీమా సంస్థలూ కలిసి రూ.35,020 కోట్ల మేరకు తొలి ప్రీమియాన్ని వసూలు చేశాయి. ఏడాది క్రితం ఇదే నెల వసూళ్ల రూ.30,716 కోట్లతో పోలిస్తే ఇవి 14% అధికం. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆరు నెలల్లో కొత్త ప్రీమియం వసూళ్లు 19% వృద్ధితో రూ.1,89,214 కోట్లుగా నమోదయ్యాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఈ మొత్తం రూ.1,58,377 కోట్లుగా ఉందని జీవిత బీమా కౌన్సిల్ తెలిపింది. వ్యక్తిగత బీమా ప్రీమియం వసూళ్లు 45.49% పెరిగాయి. కొత్తగా 32,17,880 పాలసీలను బీమా సంస్థలు అందించాయి. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్‌ఐసీ) తొలి ప్రీమియం రూపంలో రూ.20,369 కోట్లను వసూలు చేసింది. గత ఏడాది ఇదే కాలంలో వసూలైన రూ.18,126 కోట్లతో పోలిస్తే ఇది 25% అధికం.

ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.11.25 లక్షల కోట్లు

దిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అక్టోబరు 10 వరకు నికర ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.11.25 లక్షల కోట్లకు చేరినట్లు ప్రభుత్వ గణాంకాలు వెల్లడించాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే సమయ వసూళ్లు రూ.9.51 లక్షల కోట్లతో పోలిస్తే, ఈ మొత్తం 18.3% ఎక్కువ. తాజా వసూళ్లలో వ్యక్తిగత ఆదాయపు పన్ను వసూళ్లు రూ.5.98 లక్షల కోట్లు కాగా, కార్పొరేట్ పన్నులు రూ.4.94 లక్షల కోట్లుగా ఉన్నాయి. సెక్యూరిటీస్ లావాదేవీల పన్ను (ఎస్‌టీటీ) రూ.30,630 కోట్లుగా నమోదైంది. ఇతర పన్నులు రూ.2150 కోట్లుగా ఉన్నాయి. రిఫండ్‌లు కూడా 46% అధికమై రూ.2.31 లక్షల కోట్లకు చేరాయి.

- ఏప్రిల్ 1 నుంచి స్థూల ప్రత్యక్ష పన్నులు 22.3% అధికమై రూ.13.57 లక్షల కోట్లకు చేరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ప్రత్యక్ష పన్నుల వసూళ్లు రూ.22.07 లక్షల కోట్లకు చేరొచ్చని బడ్జెట్‌లో ప్రభుత్వం అంచనా వేసింది.

కోడి గుడ్లు

12న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

హైదరాబాద్	510
వరంగల్	512
విజయవాడ	525
గోదావరి	525
విశాఖపట్నం	525
చిత్తూరు	538



టెస్లా రోబోట్యాక్సీ సైబర్ క్యాబ్

ధర 30,000 డాలర్లు

లాస్‌ఏంజెలెస్: రోబోట్యాక్సీ 'సైబర్‌కాప్'ను, విద్యుత్తు వాహన సంస్థ టెస్లా ఆవిష్కరించింది. వార్నర్ బ్రదర్స్ స్టూడియోలో నిర్వహించిన కార్యక్రమంలో టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్ ఈ వాహన ప్రత్యేకతలను వివరించారు. ఏఐ (కృత్రిమ మేధ) సామర్థ్యంతో పనిచేసే ఈ వాహనాలకు స్టీరింగ్, పెడల్స్ వంటివి ఉండవు. మానవుల ప్రమేయం లేకుండా, అటానమస్ డ్రైవింగ్ టెక్నాలజీ సాయంతో ఈ వాహనాలను నడిపే వీలు కలుగుతుందనే విశ్వాసాన్ని మస్క్ వ్యక్తం చేశారు. సైబర్‌కాప్ వాహనాల ధరలు 30,000 డాలర్ల (సుమారు రూ.25 లక్షల) లోపు ఉంటాయని మస్క్ తెలిపారు. చిన్నపాటి బస్సు మాదిరి ఉన్న ఈ సెల్ఫ్ డ్రైవింగ్ వాహనంలో 20 మంది వరకు ప్రయాణించొచ్చు. 2026లో ఇవి అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు.

రూ.1.6 లక్షల కోట్ల దివీస్

- ఔషధ కంపెనీల మార్కెట్ విలువలో రెండోస్థానం
- భవిష్యత్తు వృద్ధిపై మదుపరులు ఆశావహం
- జీవనకాల గరిష్ఠానికి చేరిన షేరు ధర

ఈనాడు, హైదరాబాద్: స్టాక్ మార్కెట్లో దివీస్ లేబొరేటరీస్ షేరు ధర దూసుకుపోతోంది. ఈ కంపెనీ భవిష్యత్తు వృద్ధి అవకాశాలపై మదుపరుల్లో విశ్వాసం పెరగడమే ఇందుకు కారణం. శుక్రవారం బీఎస్‌ఈలో జీవనకాల గరిష్ఠమైన రూ.6,159కు చేరిన ఈ షేరు, చివరకు రూ.6,141.15 వద్ద స్థిరపడింది. ఇది కూడా రికార్డు ముగింపే. దీనివల్ల కంపెనీ మార్కెట్ విలువ రూ.1.63 లక్షల కోట్లను మించింది. తెలుగు రాష్ట్రాల్లో ఇంతటి విలువ సాధించిన తొలి కంపెనీగా దివీస్ గుర్తింపు సాధించింది. కొంతకాలం క్రితం రూ.1 లక్ష కోట్ల మార్కెట్ విలువను చేరుకున్నప్పుడు, దివీస్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఇప్పుడు సరికొత్త రికార్డు సృష్టించింది.

రూ.లక్ష కోట్ల పైన దేశంలో 8 ఫార్మా కంపెనీలే

దేశీయ ఫార్మా కంపెనీల్లో రూ.1 లక్ష కోట్ల మార్కెట్ విలువను అధిగమించినవి 8 మాత్రమే ఉన్నాయి. ఇందులో సన్ ఫార్మా రూ.4.56 లక్షల కోట్ల విలువతో అగ్రస్థానంలో ఉంది. రెండో స్థానం దివీస్ లేబొరేటరీస్‌దే. తర్వాత స్థానాల్లో సిప్లా, టోరెంట్ ఫార్మా, మ్యాన్‌కైండ్ ఫార్మా, డాక్టర్ రెడ్డీస్, జైడస్ లైఫ్, లుపిన్ ఉన్నాయి. రూ.1 లక్ష కోట్ల మార్కెట్ విలువకు దగ్గర్లో అరబిందో ఫార్మా (రూ.87,647 కోట్లు), ఆల్కెమ్ ల్యాబ్స్ (రూ.74,026 కోట్లు) కనిపిస్తున్నాయి.



కంపెనీ	మార్కెట్ విలువ (రూ.లక్షల కోట్లు)
సన్‌ఫార్మా	4.56
దివీస్	1.63
సిప్లా	1.29
మ్యాన్‌కైండ్	1.12
డాక్టర్ రెడ్డీస్	1.10
జైడస్‌లైఫ్	1.07
లుపిన్	1.01

అమెరికా, ఐరోపా కాంట్రాక్టుల నేపథ్యంలోనే!

దివీస్ లేబొరేటరీస్, కస్టమ్ సింథసిస్ విభాగంలో కార్యకలాపాలు సాగిస్తోంది. మనదేశంలో ఫార్మా కంపెనీలకు అమెరికా, కొన్ని ఐరోపా కంపెనీల నుంచి పెద్ద ఎత్తున ఈ విభాగంలో కాంట్రాక్టులు లభించే అవకాశం ఉందనే అంచనాల వల్లే, మదుపర్లు దివీస్ షేరుపై ఆసక్తి చూపుతున్నారు. కస్టమ్ సింథసిస్ విభాగంలో ఇటీవల కొత్త క్లయింట్లను ఈ కంపెనీ సంపాదించింది. ఈ కంపెనీ తన మూడో ఫ్యాక్టరీ కాంప్లెక్స్‌ను కాకినాడలో నిర్మిస్తోంది. ఇప్పటి వరకు దీనిపై రూ.1,018 కోట్ల పెట్టుబడి పెట్టింది. ఇది త్వరలో అందుబాటులోకి రాబోతోంది. దీనివల్ల ఉత్పత్తి సామర్థ్యం బాగా పెరుగుతుంది. ఈ యూనిట్లో ప్రధానంగా సీడీఎంఓ (కాంట్రాక్ట్ డెవలప్‌మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్) కాంట్రాక్టులు పెద్ద ఎత్తున చేపట్టే అవకాశం ఉంది.

పరిశోధన - అభివృద్ధిలో

పరిశోధన- అభివృద్ధి కార్యకలాపాల్లో దివీస్ లేబొరేటరీస్ వేగంగా అడుగులు వేస్తోంది. జీఎల్‌పీ-1 (గ్లూకగాన్- లైక్ పెప్టైడ్ 1) ఏపీఐ (యాక్టివ్ ఫార్మా ఇన్‌గ్రేడియంట్స్) విభాగంలో స్థానం సంపాదించింది. ఈ తరహా మందులు ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉన్న కంపెనీలు తక్కువ. అందువల్ల 2030 వరకు, దివీస్ క్రమం తప్పకుండా అధిక ఆదాయాలు నమోదు చేయగలుగుతుందని మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

హ్యుందాయ్‌కు మరింత భారతీయత

- దేశీయ కార్ల విపణిలో రెండోస్థానం వల్లే ఐపీఓకు
- హ్యుందాయ్ మోటార్ ఇండియా సీఓఓ తరుణ్ గార్గ్

దిల్లీ: 'భారత్‌లో 26 ఏళ్లుగా కార్యకలాపాలు సాగిస్తున్నాం. ఇక్కడ కార్ల విపణిలో రెండంకెలకు పైగా మార్కెట్ వాటా ఉంది. దక్షిణ కొరియా వెలుపల అమిత ఆదరణ మాకు ఇక్కడే లభిస్తోంది. అనేక దేశాల కంటే మిన్నగా అధిక వృద్ధిరేటుతో ఈ ఆర్థిక వ్యవస్థ సాగుతోంది. జనరల్ మోటార్స్ నుంచి స్వాధీనం చేసుకున్న పుణె ప్లాంటులో మా ఉత్పత్తి కార్యకలాపాలు ప్రారంభమవుతున్నాయి. అందువల్ల మా వృద్ధి పథంలో భాగం పంచుకోమని దేశీయ, విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానిస్తున్నాం. అందుకే తొలి పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ)కు భారత్‌ను ఎంచుకున్నాం' అని హ్యుందాయ్ మోటార్ ఇండియా (హెచ్ఎంఐఎల్) సీఓఓ తరుణ్ గార్గ్ తెలిపారు. ప్రజల అభిమానం వల్లే హ్యుందాయ్ తమ అనుబంధ సంస్థను స్టాక్ ఎక్స్ఛేంజీల్లో నమోదు చేసేందుకు భారత్‌ను ఎంచుకుందని, ఇకపై తమ కార్యకలాపాల్లో మరింత భారతీయత చొప్పిస్తామని వివరించారు. రూ.27,870 కోట్ల సమీకరణ లక్ష్యంతో వస్తున్న హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓ, దేశంలోనే అతిపెద్దదిగా నిలవనుంది. ఈనెల 15-17 తేదీల్లో చిన్న మదుపర్లు ఇతరులు బిడ్లు దాఖలు చేసుకోవచ్చు. ఇందుకు ధరల శ్రేణి రూ.1,865-1,960.

ఐటీ రంగంలో పెరిగిన ఒప్పందాలు

దిల్లీ: భారతీయ ఐటీ రంగం ఈ ఏడాది జులై-సెప్టెంబరు మధ్య కాలంలో రూ.5,300 కోట్లకు పైగా ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు టెక్ రంగానికి కన్సల్టెన్సీ సేవలను అందించే గ్రాంట్ థర్న్‌టన్ వెల్లడించింది. గత ఏడాది ఇదే కాలంతో పోలిస్తే ఇది 31% అధికమని శుక్రవారం తెలిపింది. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గడం, భారత్‌లో ఎన్నికల అనంతరం ఏర్పడ్డ రాజకీయ స్థిరత్వం తదితర కారణాలతో ఒప్పందాలు పెరిగాయని గ్రాంట్ థార్న్‌టన్ భారత్ పార్టనర్ రాజా లిహిరి పేర్కొన్నారు. మూడో త్రైమాసికంలో 79 ఒప్పందాలు కుదిరాయని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే లావాదేవీల సంఖ్య 5% పెరిగినట్లు తెలిపారు. రెండో త్రైమాసికంతో పోలిస్తే విలీనం, స్వాధీనత లావాదేవీలూ పెరిగినట్లు పేర్కొన్నారు. ఒప్పందాలు కుదుర్చుకున్న సంస్థల్లో 65% కంపెనీలు, లావాదేవీల విలువను తెలియజేయలేదన్నారు. భారత్‌లో పెట్టుబడులు పెట్టేందుకు పెట్టుబడిదారులు ఆసక్తితో ఉన్నారన్నారు. పెద్ద సంఖ్యలో వస్తున్న ఐపీఓల వల్ల, ముందస్తుగా పెట్టుబడి పెట్టిన వారు, కంపెనీల నుంచి సులభంగా బయటకు వెళ్లేందుకు వీలవుతోందని వివరించారు.

ఓలా ఎలక్ట్రిక్‌పై ఏడాదిలో 10వేలకు పైగా ఫిర్యాదులు

- కంపెనీకి నోటీసులు జారీ చేసిన సీసీపీఏ
- గడువులోపు సమాధానం ఇస్తాం: ఓలా

దిల్లీ: 'ద్విచక్ర వాహన నాణ్యత, విక్రయానంతర సేవలకు సంబంధించిన ఫిర్యాదులపై' సకాలంలో ఎందుకు స్పందించడం లేదని, ఓలా ఎలక్ట్రిక్‌కు వినియోగదారుల హక్కుల నియంత్రణ సంస్థ (సీసీపీఏ) నోటీసులు జారీ చేసింది. ఓలా ఎలక్ట్రిక్‌పై ఏడాది కాలంలో 10వేలకు పైగా ఫిర్యాదులు అందినట్లు తెలిపింది. 'జాతీయ వినియోగదారుల సేవా కేంద్రం (ఎన్‌సీహెచ్)కు ఓలా ఎలక్ట్రిక్‌పై పలు ఫిర్యాదులు అందుతున్నాయి. వీటిని పరిష్కరించేందుకు కంపెనీలోని అత్యున్నత స్థాయి వర్గాలను సంప్రదించినా పెద్దగా ఫలితం లేదు. సమస్యల పరిష్కారానికి ఆసక్తి చూపలేదు' అని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సీసీపీఏ ఈ విషయాన్ని పరిశీలించగా, ఎన్‌సీహెచ్‌కు 10వేలకు పైగా ఫిర్యాదులు అందినట్లు గుర్తించింది. ఛార్జింగ్, ఉచిత సర్వీస్, వారంటీ, సేవల్లో అసంతృప్తి, వారంటీని తిరస్కరించడం, సర్వీస్ చేసినప్పటికీ లోపాలు పునరావృతం కావడం, ప్రచారం చేసిన దానితో పోలిస్తే పనితీరు లోపం, అధిక మొత్తంలో రుసుములు, రశీదుల్లో తేడా ప్రధానంగా ఉన్నాయి. బ్యాటరీ, విడి భాగాలతో సమస్యలు, రిఫండులు, పత్రాలు సరిగ్గా ఇవ్వకపోవడం లాంటివీ ఉన్నాయి. వినియోగదారుల హక్కుల ఉల్లంఘన, సేవల్లో లోపాలు, తప్పుదారి పట్టించే ప్రకటనలు, అన్యాయమైన వాణిజ్య విధానాలు ప్రధాన కారణాలుగా పేర్కొంటూ సీసీపీఏ అక్టోబరు 7న ఓలాకు షోకాజ్ జారీ చేసింది. దీనిపై స్పందించేందుకు ఓలా ఎలక్ట్రిక్‌కు 15 రోజుల గడువునిచ్చింది. నోటీసు జారీ చేసేందుకు ముందు చీఫ్ కమిషనర్ నిధి ఖరే, కమిషనర్ అనుపమ్ మిశ్రాలు వినియోగదారుల ఫిర్యాదులను సమగ్రంగా పరిశీలించారు. నోటీసు వచ్చిన విషయాన్ని స్టాక్ మార్కెట్లకు ఓలా ఎలక్ట్రిక్ తెలిపింది. షోకాజ్ నోటీసుకు గడువులోగా స్పందిస్తామని వెల్లడించింది.



పడిపోతున్న షేరు ధర

ఓలా ఎలక్ట్రిక్ ఐపీఓకి వచ్చినప్పుడు ఎంతోమంది ఆసక్తి చూపారు ఇష్యూ ధర రూ.76 కాగా, ఆగస్టు 9న బీఎస్‌ఈలో రూ.91.18కి నమోదైంది. ఆ తర్వాత షేరు ధర ఆగస్టు 20న గరిష్ఠంగా రూ.157.53కు చేరింది. అక్కడి నుంచి ధర పతనం అవుతూ వచ్చింది. అక్టోబరు 11న ఈ షేరు రూ.90.19 వద్ద ముగిసింది.

స్వల్ప శ్రేణిలో సూచీలకు నష్టాలు

డాలర్ @ రూ.84.10

సెన్సెక్స్ ▼230 81381 | నిఫ్టీ ▼34 24964

సమీక్ష

ఆద్యంతం స్వల్ప శ్రేణిలో కదలాడిన దేశీయ సూచీలు, నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, యుటిలిటీ, ఫైనాన్స్ షేర్లలో అమ్మకాలకు మదుపర్లు మొగ్గుచూపారు. విదేశీ అమ్మకాలు కొనసాగడం, రూపాయి విలువ జీవనకాల కనిష్ఠానికి చేరడం, సెంటిమెంట్‌పై ప్రతికూల ప్రభావం చూపాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి 12 పైసలు తగ్గి తాజా కనిష్ఠమైన 84.10 వద్ద ముగిసింది. బ్యారెల్ ముడిచమురు 0.77% నష్టంతో 78.79 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఆసియా మార్కెట్లలో టోక్యో, హాంకాంగ్ లాభపడగా, షాంఘై, సియోల్ నష్టపోయాయి. ఐరోపా సూచీలు మిశ్రమంగా ట్రేడయ్యాయి.

- సూచీలు ఒడుదొడుకులు ఎదుర్కొన్నప్పటికీ.. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలోని నమోదిత సంస్థల మొత్తం మార్కెట్ విలువ రూ.27,796.69 కోట్లు పెరిగి రూ.462.27 లక్షల కోట్ల (5.50 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.
- సెన్సెక్స్ ఉదయం 133 పాయింట్ల (క్రితం ముగింపు 81,611.41) నష్టంతో 81,478.49 వద్ద ప్రారంభమైంది. ఆరంభ ట్రేడింగ్‌లో 81,671.38 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ, అనంతరం మళ్లీ నష్టాల్లోకి జారుకుంది. ఒకదశలో 81,304.15 వద్ద కనిష్ఠానికి చేరి, చివరకు 230.05 పాయింట్ల నష్టంతో 81,381.36 వద్ద ముగిసింది. నిఫ్టీ 34.20 పాయింట్లు తగ్గి 24,964.25 దగ్గర స్థిరపడింది. ఇంట్రాడేలో ఈ సూచీ 24,920.05-25,028.65 పాయింట్ల మధ్య కదలాడింది.
- సెన్సెక్స్ 30 షేర్లలో 14 డీలాపడ్డాయి. ఎం అండ్ ఎం 1.83%, ఐసీఐసీఐ బ్యాంక్ 1.64%, మారుతీ 1.30%, పవర్‌గ్రిడ్ 1.30%, యాక్సిస్ బ్యాంక్ 0.80%, అదానీ పోర్ట్స్ 0.74%, ఏషియన్ పెయింట్స్ 0.72% నష్టపోయాయి. హెచ్‌సీఎల్ టెక్ 1.63%, టెక్ మహీంద్రా 1.57%, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 1.02%, హెచ్‌యూఎల్ 0.96%, ఇన్ఫోసిస్ 0.83%, టైటన్ 0.79% లాభపడ్డాయి. రంగాల వారీ సూచీల్లో స్థిరాస్తి 0.74%, యుటిలిటీస్ 0.68%, బ్యాంకింగ్ 0.61%, వాహన 0.45%, ఆర్థిక సేవలు 0.42%, విద్యుత్ 0.38% తగ్గాయి. లోహ 1.25%, ఆరోగ్య సంరక్షణ 0.85%, చమురు-గ్యాస్ 0.64%, ఐటీ 0.59% రాణించాయి. బీఎస్‌ఈలో 1751 షేర్లు నష్టాల్లో ముగియగా, 2143 స్క్రిప్‌లు లాభపడ్డాయి. 117 షేర్లలో ఎటువంటి మార్పు లేదు.

- **టీసీఎస్ షేరుకు నష్టాలు:** సెప్టెంబరు త్రైమాసిక ఫలితాలు మదుపర్లను మెప్పించకపోవడంతో టీసీఎస్ షేర్లు డీలాపడ్డాయి. బీఎస్‌ఈలో షేరు 1.84% నష్టంతో రూ.4,150.60 వద్ద ముగిసింది.
- **దూసుకెళ్లిన బంధన్‌బ్యాంక్ షేరు:** బంధన్ బ్యాంక్ ఎండీ, సీఈఓగా పార్థ ప్రతిమ్ సేన్‌గుప్తా నియామకానికి ఆర్‌బీఐ ఆమోదం ఇవ్వడంతో బ్యాంక్ షేరు పరుగులు తీసింది. బీఎస్‌ఈలో 12.38% దూసుకెళ్లి రూ.211 దగ్గర స్థిరపడింది.



దక్షిణ కొరియా వడ్డీ రేట్ల కోత

దక్షిణ కొరియా కేంద్ర బ్యాంక్ నాలుగేళ్లలోనే తొలిసారిగా కీలక వడ్డీ రేట్లను తగ్గించింది. కీలక వడ్డీ రేటును 0.25% తగ్గించి 3.25% చేసింది. 2020 మే తర్వాత వడ్డీ రేట్లను తగ్గించడం ఇదే తొలిసారి. కుటుంబాలకు రుణాల భారం పెరిగిపోతోందనే ఆందోళనల నేపథ్యంలో, ఆర్థిక వ్యవస్థ పుంజుకునేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు.

తగ్గిన ఫారెక్స్ నిల్వలు

అక్టోబరు 4తో ముగిసిన వారానికి మన విదేశీ మారకపు (ఫారెక్స్) నిల్వలు 3.709 బి.డాలర్లు (దాదాపు రూ.30,000 కోట్లు) తగ్గి 701.176 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.58.20 లక్షల కోట్ల)కు చేరాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) పేర్కొంది. అంత క్రితం వారం ఫారెక్స్ నిల్వలు జీవనకాల గరిష్ఠమైన 704.885 బి.డాలర్లుగా ఉన్నాయి. సమీక్షిస్తున్న వారంలో విదేశీ కరెన్సీ ఆస్తులు 3.511 బి.డాలర్లు కోల్పోయి 612.643 బి.డాలర్లుగా నమోదయ్యాయి. పసిడి నిల్వలు 40 మి.డాలర్లు తగ్గి 65.756 బిలియన్ డాలర్లకు చేరాయి. దేశ ప్రత్యేక ఉపసంహరణ హక్కులు (ఎస్‌డీఆర్‌లు) 123 మిలియన్ డాలర్లు తగ్గి 18.425 బిలియన్ డాలర్లకు చేరగా, ఐఎంఎఫ్ వద్ద దేశ నిల్వల స్థానం 35 మిలియన్ డాలర్లు పెరిగి 4.352 బిలియన్ డాలర్లుగా నమోదైనట్లు ఆర్‌బీఐ గణాంకాలు వెల్లడించాయి.

రెండేళ్ల తరవాత పారిశ్రామికోత్పత్తిలో క్షీణత

దిల్లీ: దేశీయ పారిశ్రామికోత్పత్తి వృద్ధి ఈ ఏడాది ఆగస్టులో క్షీణించి, -0.1 శాతంగా నమోదైంది. గనులు, విద్యుదుత్పత్తి రంగాల నిరాశజనక ప్రదర్శన ఇందుకు కారణమైంది. పారిశ్రామికోత్పత్తి వృద్ధిని పారిశ్రామిక ఉత్పత్తి సూచీ (ఐఐపీ) ఆధారంగా లెక్కిస్తారు. గతేడాది ఆగస్టులో ఇది 10.9 శాతంగా ఉంది. ఈ ఏడాది జులై ఐఐపీని ఇంతకు ముందు అంచనా వేసిన 4.8% నుంచి 4.7 శాతానికి సవరించారు. ఇంతకు ముందు చివరిసారిగా 2022 అక్టోబరులో ఐఐపీ 4.1% క్షీణించింది. ఆ తరవాత ప్రతికూలంగా నమోదు కావడం ఇప్పుడే. జాతీయ గణాంకాల కార్యాలయం (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వివరాల ప్రకారం..




- గనులు, తయారీ, విద్యుత్ రంగాలు వరుసగా -4.3%, 0.1%, -3.7% వృద్ధి/క్షీణతను నమోదుచేశాయి.
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25) ఏప్రిల్- ఆగస్టు మధ్య ఐఐపీ వృద్ధి 4.2 శాతంగా ఉంది. గతేడాది ఇదే సమయంలో నమోదైన 6.2% కంటే ఇది తక్కువ.
- భారీ యంత్రపరికరాల రంగ వృద్ధి 13.1% నుంచి 0.7 శాతానికి పడిపోయింది. మౌలిక, నిర్మాణ రంగ ఉత్పత్తి వృద్ధి 15.7% నుంచి 1.9 శాతానికి తగ్గింది.
- వర్షాకాల సీజన్‌లో గనులు, విద్యుత్ ఉత్పత్తి తగ్గడం సాధారణమేనని, ఆగస్టు గణాంకాల వల్ల ఆందోళన అవసరం లేదని ఇక్రా ముఖ్య ఆర్థికవేత్త అదితి నాయర్ అభిప్రాయపడ్డారు.

రుణాలను మించి డిపాజిట్ల వృద్ధి

త్వరలోనే సాధ్యం: ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక

కొంత కాలంగా రుణాలకు గిరాకీ పెరుగుతూ వస్తోంది. ఇదే స్థాయిలో బ్యాంకుల డిపాజిట్లలో వృద్ధి కనిపించడం లేదు. దీంతో బ్యాంకులు డిపాజిట్ల సమీకరణకు ప్రత్యేక పథకాలను తీసుకొస్తున్నాయి. ఈ పరిస్థితి త్వరలోనే మారనుందని ఎస్‌బీఐ రీసెర్చ్ నివేదిక పేర్కొంటోంది. గత 15 రోజుల్లో రుణాలు, డిపాజిట్ల మధ్య వార్షిక వృద్ధి అంతరం 150 బేసిస్ పాయింట్ల మేరకు తగ్గింది. 2022 మే 6 తరవాత ఇదే కనిష్ఠమని పేర్కొంది. డిపాజిట్లు వృద్ధి చెందుతున్నాయనడానికి ఇది సంకేతమని నివేదిక వెల్లడించింది. 2022 ఏప్రిల్ 8 నాటికి ముగిసిన పక్షం రోజుల్లో రుణాలు, డిపాజిట్ల వృద్ధి అంతరం కేవలం 20 బేసిస్ పాయింట్లుగా ఉంది.




ప్రస్తుత స్థితి ఇదీ

ఆర్‌బీఐ ఇటీవలి నివేదిక ప్రకారమూ రుణాల వృద్ధి, డిపాజిట్ల వృద్ధిని మించి ఉంది. 2024 సెప్టెంబరు 20 నాటికి రుణాల్లో వృద్ధి 13 శాతంగా నమోదయ్యింది. డిపాజిట్ల వృద్ధి 11.5 శాతంగా ఉంది. గత ఏడాది ఇదే కాలంలో డిపాజిట్ల వృద్ధి 13.2% కాగా, రుణాల వృద్ధి 20 శాతానికి మించి పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో డిపాజిట్లు 6.9% వృద్ధితో రూ.12.4 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఈ ఏడాది 5.0% వృద్ధితో రూ.10.3 లక్షల కోట్లుగా ఉన్నాయి. రుణాల జారీ గత ఆర్థిక సంవత్సరం 10.8% పెరిగి, రూ.14.7లక్షల కోట్లుగా ఉండగా, ఈసారి 4.2% పెరిగి రూ.6.93 లక్షల కోట్లుగా ఉన్నాయని నివేదిక వెల్లడించింది.

భారత స్వాతంత్ర్యోద్యమం

స్వాతంత్ర్యోద్యమంలో భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన ఒక చారిత్రక ఘట్టం. దేశవాసులను ఒకతాటిపైకి తెచ్చి, అందరిలో జాతీయతాభావాన్ని రగిలించి, ఉద్యమంలో పాల్గొనేలా చేయడంలో ఈ సంస్థ విజయం సాధించింది. స్థాపించినప్పటి నుంచి స్వాతంత్ర్యం సిద్ధించే వరకు జాతీయ కాంగ్రెస్ అనేకానేక కార్యక్రమాలు, పోరాటాలు నిర్వహించింది. స్వాతంత్ర్యోద్యమ చరిత్రలోని ఘట్టాలు, ముఖ్యమైన నాయకులు తదితర అంశాలపై పోటీపరీక్షార్థులు అవగాహన ఏర్పర్చుకోవాలి.


గోపాలకృష్ణ గోఖలే


మదన్ మోహన్ మాలవీయ

ఏకతాటిపై నిలిచి.. సంస్కరణలను ఆశించి..

భారత జాతీయ కాంగ్రెస్ ఆది నుంచి స్వాతంత్ర్య సంప్రాప్తి వరకు జాతీయోద్యమాన్ని నడిపింది. జాతీయ కాంగ్రెస్ సంస్థ చరిత్రే స్వాతంత్రోద్యమ చరిత్రగా కొందరు చరిత్రకారులు పేర్కొంటారు. భారతీయుల్లో రోజురోజుకీ ఆంగ్లేయులపై పెరుగుతున్న అసంతృప్తి, దేశవాసుల్లోని జాతీయతాభావాన్ని సమన్వయపరిచి ఒకతాటిపైకి తీసుకురావాలని జాతీయ నాయకులు సంకల్పించారు. దీనికిగానూ జాతీయస్థాయిలో ఒక రాజకీయస్థాయి సంస్థ అవసరమని భావించారు. ఎ.ఓ.హ్యూమ్ సహకారంతో 1885లో భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించారు. ఉమేష్ చంద్ర బెనర్జీ అధ్యక్షతన కాంగ్రెస్ మొదటి సమావేశం బొంబాయిలో జరిగింది.

భారతదేశ స్వాతంత్ర్యోద్యమ చరిత్రను మూడు భాగాలుగా విభజించవచ్చు. అవి... 1) మితవాదుల దశ (1885 - 1905)
2) అతివాదుల దశ (1905 - 1919)
3) గాంధీ యుగం (1919 - 1947)

ఏపీపీఎస్సీ, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
భారతదేశ చరిత్ర

మితవాదులు

తొలిదశలో ఉద్యమం నడిపినవారే మితవాదులు. ఇందులో దాదాభాయ్ నౌరోజీ, మహాదేవ గోవింద రనడే, ఉమేశ్ చంద్ర బెనర్జీ, మదన్ మోహన్ మాలవీయ, సురేంద్రనాథ్ బెనర్జీ, ఫిరోజ్ షా మెహతా, బద్రుద్దీన్ త్యాబ్జీ, గోపాలకృష్ణ గోఖలే, దిన్షావాచా, ఆనంద్ మోహన్ బోస్, రాస్‌బిహారీ ఘోష్ మొదలైనవారు ఉండేవారు.

- మితవాదులు బ్రిటిష్‌వారి న్యాయదృష్టిని నమ్మారు. బ్రిటిష్ ప్రభుత్వం పట్ల విధేయత చూపారు. సరైన సంతులిత పద్ధతిలో తమ కోరికలు విన్నవిస్తే బ్రిటిష్ ప్రభుత్వం వాటిని ఆమోదించి, పరిష్కరిస్తుందని మితవాదులు భావించారు.
- తొలిదశలోని నాయకుల్లో ప్రముఖుడైన దాదాభాయ్ నౌరోజీ 'బ్రిటిష్ పాలన వల్ల ఒనగూరిన లాభాలను అర్థం చేసుకున్నవారిలా, అకుంఠిత విధేయులుగా మనం వ్యవహరించాలి' అని వ్యాఖ్యానించారు.
- 'బ్రిటిష్ పాలనను తొలగించడం కాదు, దాని ప్రతిపాదనను విస్తరించి, ధోరణిని ఔదార్యపూర్వకం చేసి, జాతి విశ్వాసపూరిత పునాదిపై పనిచేసేలా చేయగలిగితే మనం జాతీయ కాంగ్రెస్ స్థాపకుల లక్ష్యాన్ని సాధించిన వారమవుతాం. వారి ఆశలు, ఆశయాలను నిలబెట్టినవారమవుతాం. విడిపోవడానికి కాదు, బ్రిటిష్ సామ్రాజ్యంలోని ఒక భాగంగా, ప్రపంచానికి ఉత్తమమైన ప్రజాసంస్థలను ప్రసాదించిన ఆ సామ్రాజ్యంలో అంతర్భాగమవుదాం' అని సురేంద్రనాథ్ బెనర్జీ పేర్కొన్నారు.
- 'మన డిమాండ్‌లు మితవాద పరిమితిలో ఉండాలి. మనం చేసే విమర్శ న్యాయంగా ఉండాలి. మనం పేర్కొనే విషయాలు సక్రమంగా ఉండాలి. మనం నిర్ధారించే అంశాలు తర్కబద్ధమై ఉండాలి' అని బద్రుద్దీన్ త్యాబ్జీ అభిప్రాయపడ్డారు.
- ఉన్నత ప్రభుత్వోద్యోగాల్లో విద్యావంతులైన భారతీయుల నియామకానికి, ప్రాతినిధ్య సంస్థల ఏర్పాటుకు మితవాదులు యత్నించారు. బ్రిటిష్‌వారి సహాయ సహకారాలతో అవి సిద్ధించగలవని నమ్మారు.
- ఒక ఉమ్మడి రాజకీయ కార్యక్రమ పునాదిపై ఆర్థిక, రాజకీయ ఆకాంక్షలకు రూపం కల్పించాలనేది మితవాదుల ఉద్దేశం. అందుకు నాందిగా విచక్షణ చూపని సుంక విధానం కోసం వీరు ఆందోళన చేపట్టారు. అదేవిధంగా భూమిశిస్తును తగ్గించేందుకు, రైతులకు ఉదార రీతిలో రుణ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.
- న్యాయనిర్వాహక వ్యవస్థను కార్యనిర్వాహక వ్యవస్థ నుంచి వేరుచేయాలని మితవాదులు భావించారు. విద్యావ్యాప్తికి ప్రభుత్వం నిధులను కేటాయించాలని కోరారు.
- భావప్రకటన - పత్రికల స్వాతంత్ర్యాలపై ప్రభుత్వం విధించిన నిర్బంధాలను మితవాదులు గట్టిగా వ్యతిరేకించారు.
- ప్రభుత్వం పట్ల వైరుధ్యాన్ని పెంపొందిస్తున్నారనే నెపంతో తిలక్, ఇతర నాయకులను నిర్బంధించారు. నాథ్ సోదరులను విచారణ చేయకుండానే శిక్షించారు. ఈ చర్యలను మితవాదులు నిరసించారు.
- శాసన మండళ్లను విస్తరింపజేసి, వాటి పనితీరు మెరుగుపరచాలని, ఎన్నిక పద్ధతిపై శాసనమండలిలో దేశీయ సభ్యుల సంఖ్యను పెంచాలని మితవాదులు ప్రభుత్వాన్ని కోరారు.
- ప్రభుత్వం రూపొందించిన 1892 కౌన్సిల్ యాక్ట్‌తో మితవాదులు సంతృప్తి చెందలేదు. అది మోసపూరిత చట్టమని నిరసించి విమర్శించారు. తరువాత బ్రిటిష్ సామ్రాజ్యంలో అంతర్భాగంగానే దేశంలో స్వపరిపాలన ఏర్పడాలని మితవాదులు కాంక్షించారు.
- మితవాదుల ప్రాబల్యం విద్యావంతులకు, పట్టణ, నగర ప్రాంతాలకు మాత్రమే పరిమితమైంది. ప్రజాబాహుళ్య మద్దతు వీరికి లభించలేదు.
- ఆ పరిమితుల్లో మౌలికమైన కోరికల కోసం ఆందోళన చేపట్టే అవకాశం లేకపోయిందని, చేపట్టినా బ్రిటిష్ ప్రభుత్వం తనకున్న వనరులతో తేలికగానే అణచివేయగలిగిందని గోఖలే అభిప్రాయపడ్డారు.

మితవాద యుగం (1885 - 1905)

భారత జాతీయోద్యమాన్ని 1885 నుంచి 1905 వరకు మితవాద యుగంగా పేర్కొంటారు.



- ఈ కాలంలో మితవాదులు ఉదారవాద పద్ధతుల ద్వారా చట్ట పరిధికి లోబడి రాజ్యాంగ సంస్కరణల కోసం పాటుపడ్డారు.
- వీరు దేశానికి స్వాతంత్ర్యం కావాలని కోరలేదు. దేశక్షేమం దృష్ట్యా కొన్ని రాజకీయ, సాంఘిక, ఆర్థిక సంస్కరణలు అవసరమని మాత్రమే కోరారు.
- వీరు బ్రిటిష్ వారికి వ్యతిరేకులు కాదు. బ్రిటిష్ వారి న్యాయబుద్ధి, చిత్తశుద్ధిపట్ల మితవాదులకు నమ్మకం ఉండేది.
- భారతదేశ పురోగతికి ఆంగ్లేయపాలన అవసరమని వీరు భావించారు. అందుకే వారు తమ కోరికలను రాజ్యాంగబద్ధమైన శాంతియత మార్గాల ద్వారా బ్రిటిష్ వారికి విన్నవించి, ప్రజాహిత సంస్కరణలు పొందేందుకు ప్రయత్నించారు.
- ఇవి పొందేందుకు ప్రార్థన, విజ్ఞప్తి, నిరసన (Pray, Petition and Protest) అనే మూడు విధానాలను మితవాదులు అవలంబించారు.
- మితవాదులు కోరికల సాధనకు ద్విముఖ వ్యూహాన్ని అనుసరించారు.
- మొదటిది - బలమైన ప్రజాభిప్రాయాన్ని ఏర్పర్చడం ద్వారా ప్రజల్లో చైతన్యాన్ని, జాతీయ భావనను కలిగించి, ఉమ్మడి రాజకీయ సమస్యలపై వారిని సంఘటితపరచడం.
- రెండోది - భారతదేశంలో జాతీయవాదుల అభిప్రాయాలకు అనుగుణంగా సంస్కరణలను ప్రవేశపెట్టేలా బ్రిటిష్ ప్రభుత్వాన్ని, ప్రజాభిప్రాయాన్ని ప్రభావితం చేయడం.
- దీనికోసం 1899లో లండన్‌లో భారత జాతీయ కాంగ్రెస్ బ్రిటిష్ కమిటీ ఒకటి ఏర్పడింది.


రచయిత
డాక్టర్ వి. రాజ్‌మహ్మద్
అసిస్టెంట్ ప్రొఫెసర్

మితవాదుల డిమాండ్‌లను కింది విధంగా విభజించవచ్చు.

రాజ్యాంగ సంస్కరణలు

తొలితరం జాతీయవాదులు దేశపాలనలో ఎక్కువ భాగస్వామ్యం కావాలని కోరారు. ప్రజాస్వామ్య సూత్రానికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చారు.

- తక్షణ లక్ష్యసిద్ధి కోసం ఎప్పుడూ పట్టుపట్టలేదు. క్రమక్రమంగా స్వాతంత్ర్యం సాధించాలని ఆశించారు.
- 1885 నుంచి 1892 వరకు కేవలం శాసన మండళ్ల విస్తరణ, సభ్యత్వం, సంస్కరణల కోసం డిమాండ్ చేశారు.
- ప్రజల ద్వారా ఎన్నుకున్న ప్రతినిధులకు మాత్రమే శాసనమండలి సభ్యత్వం పరిమితం కావాలని, మండలికి ఎక్కువ అధికారాలు ఉండాలని కోరారు.
- జాతీయవాదుల ఆందోళనతో ప్రభుత్వం 1892లో శాసనసభల చట్టం చేసింది. దీనిప్రకారం కేంద్ర, రాష్ట్ర శాసనసభల్లోనూ సభ్యుల సంఖ్య పెరిగింది. వారిలో కొందరిని భారతీయులు పరోక్షంగా ఎన్నుకునే అవకాశం కల్పించింది. కానీ భారతీయులకు ఇది సంతృప్తినివ్వలేదు.
- శాసనసభల్లో భారతీయులకు ఎక్కువ ప్రాతినిధ్యం, అధికారాలు ఉండాలని మితవాదులు డిమాండ్ చేశారు. ప్రజాధనం మీద భారతీయులకు అధికారం ఉండాలని ఆందోళన చేశారు.
- కాంగ్రెస్ వేదిక నుంచి గోపాలకృష్ణ గోఖలే 1905లో, దాదాభాయ్ నౌరోజీ 1906లోనూ స్వరాజ్య వాంఛను ప్రకటించారు.

ఆర్థిక సంస్కరణలు: జాతీయవాదులు జరిపిన అన్ని ఆందోళనల్లో ఆర్థిక సంస్కరణల కోసం జరిపిన ఆందోళన చాలా ప్రాధాన్యం సంతరించుకుంది. దేశం ఆర్థికంగా ఏ విధంగా దోపిడీకి గురవుతోందనే విషయాన్ని మితవాదులు గుర్తించారు. భారతదేశంలో పెరుగుతున్న దారిద్ర్యానికి, ఆర్థిక అధోగతికి, ఆధునిక పరిశ్రమలు, వ్యవసాయ రంగంలో మందకొడి స్థితికి బ్రిటిష్ పాలకుల విధానాలే కారణమని గ్రహించారు. స్వదేశీ పరిశ్రమల నాశనానికి కారణం బ్రిటిష్ వారేనని జాతీయవాదులు నిందించారు. భారతదేశ ఆర్థికాభివృద్ధికి సత్వర పారిశ్రామికాభివృద్ధి ఒక్కటే మార్గమని వాళ్లు సూచించారు.

పాలనా సంస్కరణలు

- తొలితరం జాతీయవాదులు కోరిన అతి ముఖ్యమైన పరిపాలనా సంస్కరణల్లో ఉన్నత పదవుల్లో అధిక సంఖ్యలో భారతీయుల నియామకం ఒకటి. కార్యనిర్వాహక శాఖ అధికారుల నుంచి న్యాయశాఖ అధికారులను వేరుచేయాలని జాతీయవాదులు కోరారు.
- జ్యూరీ సభ్యుల అధికారాల్లో కోతను మితవాదులు ప్రతిఘటించారు. ప్రజలను నిరాయుధుల్ని చేసే చర్యని నిరసించారు. ప్రజలకు ఆయుధాలు ధరించే హక్కును ప్రసాదించి, సందర్భం వచ్చినప్పుడు తమని, తమ దేశాన్ని పరిరక్షించుకునే అవకాశం ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించారు. వీటితో పాటు జాతీయవాదులు ఇతర కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. వాటిలో ముఖ్యమైనవి...
- ప్రజల్లో ప్రాథమిక విద్యావ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వాలి. సాంకేతిక, ఉన్నత విద్యలకు ఎక్కువ సౌకర్యాలు కల్పించాలి. దేశాన్ని కరవు కాటకాల నుంచి రక్షించడానికి, వ్యవసాయాభివృద్ధికి, నీటిపారుదల సౌకర్యాల విస్తరణకు భారీ స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలి.
- వైద్య, ఆరోగ్య సదుపాయాలు విస్తృతపరచాలి. రైతాంగాన్ని వడ్డీ వ్యాపారస్తుల కోరల నుంచి తప్పించడానికి వ్యవసాయ పరపతి బ్యాంకులను అభివృద్ధి చేయాలి.

438 Word of the Day

Levitation

Telugu meaning: ఎగురుతూ ఉండటం, తేలుతూ ఉండటం

English meaning: The word levitation is a noun that describes the act of rising or floating in the air, especially by means that seem magical or supernatural.

Synonyms: Floating, Hovering

Antonyms: Falling, Sinking

Usage: 1. The magician amazed the audience with the levitation of a chair in midair.

2. In some meditation practices, levitation is seen as a symbol of spiritual elevation.

నోటిఫికేషన్స్

కానిస్టేబుల్ (డ్రైవర్) పోస్టులు

భారత హోం మంత్రిత్వ శాఖకు చెందిన ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ) కానిస్టేబుల్ (డ్రైవర్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం పోస్టుల సంఖ్య 545. అర్హులైన అభ్యర్థులు 2024 నవంబరు 6లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

అంగన్‌వాడీ పోస్టులు

నంద్యాల జిల్లాలోని ఐసీడీఎస్ ప్రాజెక్టుల పరిధిలో 68 అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఆఫ్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ 21 అక్టోబరు 2024.

బెల్, బెంగళూరు

బెంగళూరులోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్) శాశ్వత ప్రాతిపదికన అసిస్టెంట్ మేనేజర్, ప్రొబేషనరీ ఆఫీసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. అర్హులైన అభ్యర్థులు 2024 అక్టోబరు 30లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

దరఖాస్తు చేశారా..?

కింది ఉద్యోగాలు, అప్రెంటిస్ పోస్టులకు నేడే (అక్టోబరు 12) ఆఖరు తేదీ

హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్‌లో పోస్టులు. పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిగ్రీ, పీజీ/ఎంబీఏ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.

డీఆర్‌డీవోలో 200 అప్రెంటిస్ ఖాళీలు. పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ, డిప్లొమా, బీఈ/ బీటెక్ ఉత్తీర్ణతతో పాటు పని అనుభవం ఉన్నవారు అర్హులు.

పూర్తి వివరాలు, మరిన్ని నోటిఫికేషన్ల కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.



ఆంధ్రప్రదేశ్ జాగ్రఫీ

ఆంధ్రప్రదేశ్ - ఖనిజాలు

ఒక నిర్దిష్ట రసాయన సమ్మేళనంతో సహజంగా లభించే పదార్థమే ఖనిజం. ఇది రెండు లేదా అంతకంటే ఎక్కువ మూలకాలతో ఏర్పడిన కొత్త పదార్థం. ఖనిజాలు భూమిపై ఒకేలా విస్తరించి ఉండవు. నిర్దిష్ట ప్రాంతంలో లేదా రాతి పొరల్లో నిక్షిప్తమై ఉంటాయి. ఇవి సహజసిద్ధంగా ఏర్పడతాయి.

☛ ఈ వీడియోలో ఖనిజాల రకాలు, ఆంధ్రప్రదేశ్‌లో ప్రాంతాల వారీగా లభించే ఖనిజ వనరులు, వీటి వెలికితీతకు కృషి చేస్తున్న సంస్థలు, భూగర్భ స్వరూపం మొదలైనవి వివరించారు.

క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.. వీడియో పాఠం చూడండి.. మరిన్ని వీడియోల కోసం ఈప్రతిభ యూట్యూబ్ ఛానల్ సబ్‌స్క్రైబ్ చేయండి!

కరెంట్ అఫైర్స్



దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా సన్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) 2024, అక్టోబరు 9న ముంబయిలో కన్నుమూశారు. ప్రపంచవ్యాప్తంగా 6 ఖండాల్లోని 100 దేశాల్లో టాటా గ్రూపునకు చెందిన 30 కంపెనీలకు ఆయన నేతృత్వం వహించారు. జేఆర్‌డీ టాటా వారసుడిగా వచ్చిన ఆయన టాటా గ్రూపును ఉన్నత శిఖరాలకు చేర్చారు. 1937 డిసెంబరు 28న నావల్ టాటా, సోనూలకు రతన్ టాటా జన్మించారు.

- 1991 నుంచి 2012 వరకు ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్‌గా ఉన్నారు.
- 2000లో పద్మభూషణ్, 2008లో పద్మవిభూషణ్ పురస్కారాలతో కేంద్రం రతన్ టాటాను సత్కరించింది.


డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్

జీవానికి నిర్మాణ అణువులైన ప్రొటీన్లపై విశేష పరిశోధనలు చేసిన ముగ్గురు శాస్త్రవేత్తలు డేవిడ్ బేకర్, డెమిస్ హసాబిస్, జాన్ జంపర్‌లకు రసాయన శాస్త్రంలో ప్రతిష్ఠాత్మక నోబెల్ పురస్కారం దక్కింది. ప్రొటీన్ల నిర్మాణాన్ని అంచనా వేయడంతోపాటు వాటికి సంబంధించి అనేక కొత్త డిజైన్లను వారు రూపొందించారు.

తెలంగాణ-తైవాన్ మధ్య వాణిజ్యం, ఆర్థిక సహకారాన్ని పెంపొందించేందుకు తైవాన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (టీసీసీ), తెలంగాణ ప్రభుత్వ ఐటీఈసీ విభాగం మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. తైవాన్ నుంచి రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకురావడం, మౌలిక సదుపాయాల అభివృద్ధి, ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ఈ వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పాటు చేసుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం 2024, అక్టోబరు 8న తెలిపింది.

కరెంట్ అఫైర్స్ ఈబుక్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

Number Series

1. 14, 70, 280, 840, ?
A) 1484 B) 1680
C) 1144 D) 1732

2. 72, 86, 106, 114, ?, 142
A) 140 B) 124
C) 136 D) 172

3. 16, 20, 11, 27, ?
A) 17 B) 11 C) 14 D) 2

4. 17, 18, 18, 19, ?, 21, 23
A) 23 B) 24 C) 22 D) 20

5. 16, 8, 8, 12, 24, ?
A) 24 B) 71 C) 60 D) 52

6. 11, 0, 22, –11, 33, ?
A) –22 B) 33 C) –44 D) 55

7. 65, 90, 140, 215, ?
A) 360 B) 315
C) 445 D) 436

8. 665, 554, 776, 443, ?
A) 487 B) 778
C) 887 D) 784

9. 4, 16, 64, 256, ?
A) 1840 B) 167
C) 143 D) 1024

10. 840, 210, 70, 35, ?
A) 47 B) 35 C) 53 D) 34

SSC Exams
Quantitative Aptitude

11. 17, 34, 53, 74, 97, ?
A) 171 B) 122
C) 144 D) 156

12. 97, 112, 133, 161, ?, 242, 297
A) 147 B) 184
C) 176 D) 197

13. 37, 51, 68, ?, 111, 137
A) 71 B) 88 C) 121 D) 143

14. 43, 32, 23, 16, ?
A) 28 B) 11 C) 17 D) 14

15. 17, 19, 28, 56, ?
A) 121 B) 134
C) 147 D) 156

16. 3, 11, 47, 239, ?
A) 3941 B) 1493
C) 9341 D) 1439

17. 108, 131, 104, 127, ?, 123
A) 100 B) 110
C) 123 D) 127

18. 3.9, 2.4, 0.4, –1.1, –3.1, ?
A) –3.5 B) 7.5
C) –4.6 D) 5.3



19. 528, 384, 505, 405, 486, –?
A) 342 B) 422
C) 432 D) 243

20. 1, 18, 37, 60, 89, ?
A) 164 B) 171
C) 121 D) 120

21. 14, 21, 31, 40, 54, 69, ?
A) 48 B) 58 C) 85 D) 47

22. 8, 32, 16, ?, 32, 128.
A) 47 B) 64 C) 84 D) 104

23. 33, 69, 112, 147, 191, ?
A) 225 B) 331
C) 476 D) 54

24. 13, 13, 39, 195, 1365, ?
A) 3480 B) 12285
C) 86775 D) 4784

25. 259, 377, 496, ?, 737, 859
A) 761 B) 166
C) 616 D) 766

26. 44, 40, 48, 32, 64, ?
A) 80 B) 170 C) 110 D) 0

27. 23, 37, 39, 52, 71, 82, ?, 127
A) 119 B) 127
C) 182 D) 219

28. 15, 23, 50, 114, ?, 455
A) 239 B) 932
C) 329 D) 429

29. 257, 220, 168, ?, 27, –58.
A) 144 B) 123
C) 103 D) 127

30. 18, 75, 15, 78, 12, ?
A) 91 B) 81 C) 77 D) 78

31. 27, 42, 59, 78, 99, ?
A) 172 B) 112
C) 132 D) 122

32. 32, 33, 25, 52, –12, ?
A) 114 B) 113
C) 176 D) 182

33. 27, 33, 31, 42, ?, 67, 83
A) 23 B) 41
C) 44 D) 47

Scan the QR code for Key

*These model questions were prepared by subject experts of **QnA Academy,** Hyderabad*

ఈనాడు ప్రతిభ
శనివారం, అక్టోబరు 12, 2024
25
pratibha.eenadu.net/eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

ప్రిపరేషన్ టెక్నిక్

చదివిన అంశాలను మ్యాప్‌లు, ఫ్లో చార్టుల రూపంలో రాసుకోవాలి. వాటి సహాయంతో రివిజన్ చేయాలి. అప్పుడు విషయాన్ని తేలిగ్గా గుర్తుంచుకోవచ్చు. ప్రధానంగా సైన్స్, సోషల్ సబ్జెక్టుల అధ్యయనానికి ఇవి బాగా ఉపయోగపడతాయి.

డీఎస్సీ - 2024
హిందీ కంటెంట్


డీఎస్సీ - 2024 ప్రాక్టీస్ బిట్లు
ఇండియన్ పాలిటీ

1. 2019, నవంబరు 1 నాటికి దేశంలో హైకోర్టు న్యాయమూర్తుల సంఖ్యకు సంబంధించి సరైన జవాబును గుర్తించండి.
   1) మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 1079 కాగా పనిచేస్తున్నవారు 655.
   2) మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 1151, పని చేస్తున్నవారు 761.
   3) మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 1222, పని చేస్తున్నవారు 864.
   4) మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 1296, పనిచేస్తున్నవారు 971.
2. 2019, నవంబరు 1 నాటికి జిల్లా సబార్డినేట్ న్యాయ స్థానాల్లో మంజూరైన న్యాయమూర్తుల సంఖ్య 22,644 కాగా పనిచేస్తున్న వారి సంఖ్య ఎంత?
   1) 16,509 2) 17,509
   3) 18,509 4) 19,509
3. మీరట్‌లోని హసింపురాలో 43 మంది ముస్లిం కుటుంబసభ్యులు ఎప్పుడు హత్యకు గురయ్యారు?
   1) 1987, మే 22 2) 1988, జూన్ 16
   3) 1989, ఏప్రిల్ 21 4) 1989, జనవరి 18
4. హసింపురా హత్యకేసు విచారణను 2002, సెప్టెంబరులో సుప్రీంకోర్టు ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఎక్కడి హైకోర్టుకు బదిలీ చేసింది?
   1) చండీగఢ్ 2) భోపాల్ 3) దిల్లీ 4) అహ్మదాబాద్

సమాధానాలు: 1-1, 2-2, 3-1, 4-3.

భగభగలు.. గజగజలకు ఒకటే మూలం!

మనుషులు లేదా జీవులు ఎక్కడ నివసించాలి, ఏం తినాలి, ఎలాంటి పనులు చేయాలి, ఏ విధమైన దుస్తులు ధరించాలి? వీటన్నింటినీ ప్రభావితం చేసే అంశాల్లో ప్రధానమైంది ఉష్ణోగ్రత. పంటలు బాగా పండాలంటే వాతావరణం అనుకూలించాలి. ఆరోగ్యం చక్కగా ఉండాలంటే పరిస్థితులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. చక్రవాతాలు, తుపానులు, ఎల్‌నినోలను గుర్తించాలంటే శీతోష్ణ స్థితిగతులు తెలియాలి. ఇవన్నీ జరగాలంటే ఉష్ణోగ్రత గురించి అవగాహన ఉండాలి. భూఉపరి తలంపై భౌతిక స్వరూపాలు రూపుదిద్దుకోవడంలో, వాతావరణ స్థితిగతులను నిర్ణయించడంలో ఉష్ణోగ్రత కీలకంగా పనిచేస్తుంది. ప్రపంచంలో వివిధ రకాల శీతోష్ణస్థితులకు మూలం ఆ ప్రాంతం గ్రహించే ఉష్ణోగ్రతలోని వ్యత్యాసాలే. భూమిపై ఈ ఉష్ణోగ్రత విస్తరణ క్రమం గురించి పోటీ పరీక్షార్థులకు ప్రాథమిక పరిజ్ఞానం ఉండాలి. లద్దాఖ్‌లో గడ్డ కట్టే చలికి, జైసల్మేర్‌లో మండే ఎండలకు కారణాలను, ఒకే ప్రాంతంలో రోజువారీగా నమోదయ్యే ఉష్ణోగ్రతల్లో తేడాలకు వివరణను భూగోళ శాస్త్రం కోణంలో శాస్త్రీయంగా అర్థం చేసుకోవాలి.



జనరల్ స్టడీస్
ప్రపంచ భూగోళ శాస్త్రం

ఉష్ణోగ్రత

ఉష్ణం తీవ్రతనే ఉష్ణోగ్రత అంటారు. గది ఉష్ణోగ్రతను కొలవడానికి సిక్స్ (Six's thermometer) కనిష్ఠ-గరిష్ఠ ఉష్ణమాపకాన్ని, మానవ శరీర ఉష్ణోగ్రతను కొలవడానికి క్లినికల్ థర్మామీటర్ వినియోగిస్తారు. పరిశ్రమల్లోని అత్యధిక ఉష్ణోగ్రతను కొలవడానికి పైరో మీటరును వాడతారు.

దినసరి ఉష్ణోగ్రత వ్యత్యాసం: ఒక రోజులో నమోదయ్యే గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతల మధ్య ఉన్న తేడా. ✲ దినసరి ఉష్ణోగ్రతా వ్యత్యాసం అత్యధికంగా ఉష్ణమండల ఎడారిలో నమోదవుతుంది. దీనికి కారణం అయనరేఖ వద్ద అత్యంత శుష్క, పొడి పరిస్థితి ఉండటం (వాతావరణంలో తేమ లేకపోవడం)

నోట్: సాధారణంగా ఒక రోజులో అత్యధిక ఉష్ణోగ్రత మధ్యాహ్నం 2 గంటల సమయంలో, కనిష్ఠ ఉష్ణోగ్రత ఉదయం 4 గంటలప్పుడు నమోదవుతూ ఉంటుంది.

సాంవత్సరిక ఉష్ణోగ్రత వ్యత్యాసం: ఏడాది కాలంలో నమోదయ్యే గరిష్ఠ, కనిష్ఠ ఉష్ణోగ్రతల మధ్య ఉన్న తేడా. ✲ సాంవత్సరిక ఉష్ణోగ్రత వ్యత్యాసం అత్యధికంగా టండ్రా మండలంలో నమోదవుతుంది (సైబీరియాలోని వ్లాదివోస్తోక్). భారతదేశంలో లద్దాఖ్ వద్ద నమోదవుతుంది.

దినసరి సగటు ఉష్ణోగ్రత: ఒక రోజులో నమోదైన అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలను కూడి, రెండుతో భాగిస్తే వచ్చేదే దినసరి సగటు ఉష్ణోగ్రత.

వార్షిక సగటు ఉష్ణోగ్రత: 365 రోజుల దినసరి సగటు ఉష్ణోగ్రతలను కూడి, 365తో భాగిస్తే వార్షిక సగటు ఉష్ణోగ్రత వస్తుంది. ✲ బీజింగ్, మాస్కో నగరాలతో పోలిస్తే సింగపూర్‌లో అత్యధిక వార్షిక సగటు ఉష్ణోగ్రత నమోదవుతుంది (ధ్రువాల వైపు వెళ్లేకొద్దీ వార్షిక సగటు ఉష్ణోగ్రతలు తగ్గిపోతాయి).

ఉష్ణోగ్రత విస్తరణ: ఉష్ణోగ్రత విస్తరణను ప్రభావితం చేసే ప్రధాన అంశాలు పలు రకాలుగా ఉన్నాయి.

1) **అక్షాంశం:** సాధారణంగా ధ్రువాల వైపు వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రతలు తక్కువగా నమోదవుతూ ఉంటాయి. కానీ భూమధ్యరేఖ కన్నా ఎగువన ఉన్న అయనరేఖ ఎడారుల్లో భూమధ్యరేఖ ప్రాంతం కన్నా గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

2) **సముద్రం నుంచి ఉండే దూరం:** భూమి త్వరగా వేడెక్కి త్వరగా చల్లారుతుంది. నీరు నిదానంగా వేడెక్కి నిదానంగా చల్లబడుతుంది. ✲ విభిన్న రీతుల్లో భూమి, నీరు వేడెక్కి చల్లబడటం వల్ల రెండు రకాల శీతోష్ణస్థితి పరిస్థితులు ఏర్పడుతున్నాయి.

i) **సముద్ర ప్రభావిత శీతోష్ణస్థితి:** సముద్రం దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ఉష్ణోగ్రతా వ్యత్యాసాలు తక్కువ. సంవత్సరం మొత్తంలో ఉష్ణోగ్రతలో పెద్దగా మార్పులు ఉండవు.

ii) **ఖండాంతర్గత శీతోష్ణస్థితి:** ఖండాతర్గత ప్రాంతాల్లో ఉష్ణోగ్రతా వ్యత్యాసాలు గరిష్ఠంగా ఉంటాయి. అంటే పగలు అత్యధిక, రాత్రి అల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతూ ఉంటాయి. తెలంగాణ, రాయలసీమ ఖండాంతర్గత శీతోష్ణస్థితికి ఉదాహరణ.

3) **నేలవాలు:**

ఎ) ఉత్తరార్ధ గోళంలో దక్షిణ వాలున్న ప్రాంతాలు, దక్షిణార్ధ గోళంలో ఉత్తర వాలున్న ప్రాంతాలు ఎక్కువ ఉష్ణోగ్రతలను నమోదు చేస్తాయి.
ఉదా: హిమాలయ పర్వతాల దక్షిణ వాలులు, ఆల్ప్స్ పర్వతాల దక్షిణ వాలులు (ఉత్తరార్ధ గోళం), డ్రాకెన్స్‌బర్గ్ పర్వతాల ఉత్తర వాలులు (దక్షిణార్ధ గోళం) ఎక్కువ ఉష్ణోగ్రతలను నమోదు చేస్తాయి.

బి) ఉత్తరార్ధ గోళంలో ఉత్తర వాలులు, దక్షిణార్ధ గోళంలో దక్షిణ వాలులున్న ప్రాంతాలు తక్కువ ఉష్ణోగ్రతల్ని నమోదు చేస్తాయి.

సి) ఎగుడుదిగుడుగా ఉన్న ప్రాంతాల కన్నా మైదాన లేదా సమతల ప్రాంతాలు ఎక్కువ ఉష్ణోగ్రతను నమోదు చేస్తాయి.
ఉదా: దక్కన్ పీఠభూమి కన్నా ఉత్తర భారతదేశ మైదానాల్లో ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయి.

4) **సముద్ర ప్రవాహాలు:** భూమధ్య రేఖ నుంచి ధ్రువాలకు ప్రయాణించే ఉష్ణ ప్రవాహాలు ఆర్కిటిక్, అంటార్కిటిక్ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు పెరగడానికి కారణమవుతున్నాయి.
ఉదా: భూమధ్యరేఖకు దగ్గరగా ఉన్న ఇటలీ కంటే నార్వే దేశం వెచ్చగా ఉండటానికి కారణం ఉత్తర అట్లాంటిక్ డ్రిఫ్ట్ అనే ఉష్ణ ప్రవాహం.

5) **ఎత్తు:** ఎత్తు పెరిగే కొద్దీ ఉష్ణోగ్రత తగ్గుతుంది. ఆ విధంగా తగ్గడాన్ని సాధారణ క్షీణతా క్రమం అంటారు. సాధారణ క్షీణత క్రమం ట్రోపో, మీసో ఆవరణాల్లో సంభవిస్తుంది. ✲ సాధారణ క్షీణతా క్రమం విలువ సగటున భూమి ఉపరితలం నుంచి పైకి వెళ్లే కొద్దీ
ఎ) 1 కి.మీ.కు 6.4°C చొప్పున లేదా
బి) 165 మీ.కు 1°C చొప్పున లేదా
సి) 303 మీ.కు 1.8°C చొప్పున
ఉష్ణోగ్రత తగ్గుతుంది.

కారణాలు: భూమి వాతావరణం సౌర వికిరణం కన్నా భూవికిరణం ద్వారానే ఎక్కువగా వేడెక్కుతుంది. భూవికిరణ ప్రక్రియలో భాగంగా పరావర్తనం జరిగేటప్పుడు ఆ పరావర్తనాన్ని హరితగృహ వాయువులైన కార్బన్ డై ఆక్సైడ్, నైట్రస్ ఆక్సైడ్, మీథేన్, నీటిఆవిరి, ఓజోన్ మొదలైనవి అడ్డుకుని భూవాతావరణ ఉష్ణోగ్రతను పెంచుతాయి. కానీ పైకి వెళ్లేకొద్దీ హరితగృహ వాయువుల శాతం తగ్గిపోవడం, వాతావరణం విస్తరించి పలచబడటంతో ఉష్ణోగ్రతలు తక్కువవుతాయి. **నోట్:** హరితగృహ వాయువుల మోతాదు పెరిగితే ఎక్కువ పరావర్తనాన్ని అడ్డుకుని వాతావరణంలోని ఉష్ణోగ్రతలను శాశ్వతంగా పెంచుతాయి. ఈ ప్రక్రియనే భూగోళం వేడెక్కడం (గ్లోబల్ వార్మింగ్) అంటారు.

ఉష్ణోగ్రత విలోమనం: కొన్ని ప్రత్యేక సందర్భాల్లో ఎత్తు పెరిగేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గడానికి బదులు పెరగడాన్ని ఉష్ణోగ్రత విలోమనం అంటారు. ఇది దీర్ఘ శీతాకాలపు రాత్రి సమయాల్లో, పర్వత లోయల్లో సంభవిస్తుంటుంది. దీనివల్ల ఏర్పడే కవోష్ణ పవనాలు పంటలను మంచు నుంచి కాపాడుతుంటాయి.

సాధారణ క్షీణతా క్రమం అనువర్తనాలు: 1) ఎత్తయిన పర్వతాల్లో మంచు ఏర్పడుతుంది. 2) వేసవి విడుదులు (హిల్‌స్టేషన్లు) ఏర్పడతాయి. **ఉదా:** సిమ్లా, ఊటీ, డెహ్రాడూన్. 3) సాపేక్ష ఆర్ద్రత పెరిగి వర్షం పడేందుకు కారణమవుతుంది. 4) శాశ్వత హిమ స్థిరరేఖ ఏర్పడుతుంది.

కవోష్ణ భూమధ్య రేఖ (Thermal Equator): భూగోళంపై ఏర్పడే సగటు, అధిక ఉష్ణోగ్రతలను కలిపే రేఖను 'కవోష్ణ భూమధ్య రేఖ' అంటారు. ఇది సూర్యగమనం ఆధారంగా మారుతూ ఉంటుంది. అయితే ఇది ఎక్కువ భాగం ఉత్తరార్ధ గోళంలో ఉన్నట్లుగా గుర్తించారు.

ప్రపంచంలో అత్యల్ప, అత్యధిక ఉష్ణోగ్రతలు: అత్యల్ప ఉష్ణోగ్రత అంటార్కిటికాలోని వోస్తాక్ పరిశోధనా కేంద్రం వద్ద (-89.2°C) నమోదైంది. ప్రపంచంలో రెండో అత్యల్ప ఉష్ణోగ్రత సైబీరియాలోని 'వ్లాదివోస్తోక్' వద్ద (-88.3°C) నమోదైంది. అంటార్కిటికాను మినహాయిస్తే ప్రపంచంలో అత్యల్ప ఉష్ణోగ్రత ఉన్నది ఇక్కడే. అందుకే వ్లాదివోస్తోక్‌ను శీతల ధ్రువం అని పిలుస్తారు. సౌర మండలంలో నమోదయ్యే అవకాశం ఉన్న అత్యల్ప ఉష్ణోగ్రత (-273.16°C). ✲అత్యధిక ఉష్ణోగ్రతలు ఉష్ణమండలఎడారుల్లో నమోదవుతాయి. అరేబియాలోని అజీజియ, అమెరికాలోని డెత్ వ్యాలీలో అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.



రచయిత: సక్కరి జయకర్

TENTH Social Studies



Ideals represented through symbols

4 Marks **RISE OF NATIONALISM IN EUROPE**

1) Who were Marianne and Germania? What was the importance of the way in which they were portrayed?
A: ★ Marianne was the female allegory of the France. ★ Germania was the female allegory of the Germany. ★ They used to portray the ideals like liberty, justice and the republic. ★ These ideals were represented through specific objects or symbols. ★ The public identified with their symbolic meaning. ★ It installed a sense of national unity in them.

2) Why did French artist, Frederic Sorrieu prepare a series of print based on democratic and socialist republics in 1848? What were the features in it?
A: He depicted his Utopian vision where the people of the world are grouped as distinct nations, identified through flag and national costumes offering homage to the Statue of Liberty.
Features: ★ Men and women walking across the statue of liberty offering homage. ★ Statue of Liberty has a torch of enlightenment and the Charter of the Rights of Man. ★ On the Earth lie the shattered remains of the symbols of absolutist institutions.

2 Marks

1) Who was Frederic Sorrieu?
A: Frederic Sorrieu was a French artist. He painted a series of four prints. He visualised his dream of a world made up of democratic and social Republics.

2) Which revolution was the first clear expression of nationalism? A: French Revolution.

Some More Important Questions

6 Marks
1) Describe any three economic hardships faced by Europe in the 1830s.
2) What conditions prevailed in 1848 France?
3) What do you mean by conservatism? Highlight the main features of the beliefs.

For answers

- KSV Krishna Reddy

ప్రాకృత.. పాలీ భాషలకు ప్రాచీన గౌరవం!

భారతదేశంలో బౌద్ధ, జైన మతాలు వర్ధిల్లిన కాలంలో మనుగడలో ఉన్న పాలీ, ప్రాకృతం భాషలకు కేంద్ర ప్రభుత్వం ఇటీవల అధికారికంగా ప్రాచీన హోదా ఇచ్చింది. గాంధీ జయంతిని పురస్కరించుకుని దేశ వ్యాప్తంగా గిరిజన గ్రామాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా ప్రధాని కొత్త పథకాన్ని ప్రారంభించారు. మారిషస్‌కు చెందిన చాగోస్ దీవులను ఎట్టకేలకు ఆ దేశానికి బ్రిటన్ అప్పగించింది. మూలకణ మార్పిడితో మొదటి రకం మధుమేహాన్ని నయం చేశామని చైనా శాస్త్రవేత్తలు ప్రకటించారు. ఈ విధమైన జాతీయ, అంతర్జాతీయ వార్తలు; రాజకీయ, ఆర్థిక, రక్షణ, శాస్త్ర విజ్ఞాన అంశాలు, విదేశీ వ్యవహారాలపై పోటీ పరీక్షార్థులు అవగాహనతో ఉండాలి. ఇటీవలి కాలంలో దేశ, విదేశాల్లో జరిగిన ప్రధాన సదస్సులు, వాటి ఉద్దేశాలు, లక్ష్యాలు, వివిధ దేశాల్లో నాయకత్వ మార్పులు, ప్రపంచ స్థాయి సంస్థలు, జాతీయ వ్యవస్థల్లో జరిగిన నియామకాలు, ఇజ్రాయెల్ చేస్తున్న యుద్ధంతో పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, పర్యవసానాలను తెలుసుకుంటూ ఉండాలి.



కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు

1. 'మినరల్స్ సెక్యూరిటీ ఫైనాన్స్ నెట్‌వర్క్'లో ఇటీవల భారత్ చేరింది. ఇది ఏ దేశ నేతృత్వంలో కొనసాగుతుంది?
   1) చైనా 2) అమెరికా
   3) రష్యా 4) ఫ్రాన్స్
   గమనిక: 'మినరల్స్ సెక్యూరిటీ ఫైనాన్స్ నెట్‌వర్క్'లో 14 దేశాలు, యూరోపియన్ యూనియన్ భాగస్వాములు. దీన్ని అమెరికా 2022లో ప్రారంభించింది.
2. అత్యంత శక్తిమంతమైన కేటగిరీ - 4 హరికేన్ హెలీనా ఇటీవల ఏ దేశంలో బీభత్సం సృష్టించింది?
   1) కెనడా 2) మెక్సికో
   3) అమెరికా 4) చిలీ
3. పిడుగులను ముందుగానే గుర్తించి హెచ్చరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఏ పేరుతో ప్రత్యేక యాప్ రూపొందించింది?
   1) దామిని లైటింగ్ అలర్ట్ 2) గాయత్రి అలర్ట్
   3) పరిచయ లైటింగ్ అలర్ట్
   4) కామిని లైటింగ్ అలర్ట్
4. సౌత్ ఏషియన్ ఫుట్‌బాల్ ఫెడరేషన్ (ఎస్ఏఎఫ్ఎఫ్) అండర్-17, 2024 (9వ ఎడిషన్) ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
   1) భూటాన్ 2) బంగ్లాదేశ్
   3) ఇండియా 4) శ్రీలంక
5. హ్యాన్‌మూ-5 క్షిపణిని ఇటీవల ప్రదర్శించిన దేశం ఏది?
   1) ఉత్తర కొరియా 2) ఇరాన్
   3) ఇజ్రాయెల్ 4) దక్షిణ కొరియా
6. నాటో నూతన సెక్రటరీగా (2024, అక్టోబరు 1 నుంచి) నెదర్లాండ్స్ దేశానికి చెందిన ఎవరు బాధ్యతలు స్వీకరించారు?
   1) మార్క్ రూటే 2) డిక్ స్కూఫ్
   3) జాన్ పీటర్ బాల్‌కెనెడీ
   4) విమ్‌కుక్
7. అరుణాచల్ ప్రదేశ్‌లో 20,942 అడుగుల ఎత్తులో ఉన్న ఒక పర్వతానికి మాన్ తవాంగ్ ప్రాంతంలో 1682లో జన్మించిన 6వ దలైలామా 'సాంగ్ యాంగ్ గ్యాత్సో' పేరును ఇటీవల ఎవరు పెట్టారు?
   1) భారత హోంశాఖ 2) భూటాన్ ప్రభుత్వం
   3) చైనా ప్రభుత్వం 4) ఎన్ఐఎంఏఎస్
   నోట్: ఎన్ఐఎంఏఎస్ - నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మౌంటేనీరింగ్ అండ్ అడ్వెంచర్ స్పోర్ట్స్
8. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నూతన వైస్ చీఫ్ ఎయిర్ మార్షల్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) ఎస్.పి.ధార్కే 2) కృష్ణ స్వామినాథన్
   3) ఎన్.ఎస్.రాజా సుబ్రమణ్యన్
   4) ఉపేంద్ర ద్వివేది
9. కిందివాటిలో సరైంది?
   ఎ) 2024, సెప్టెంబరు 26న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లద్దాఖ్‌లోని సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించారు.
   బి) సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించిన 3వ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.
   సి) 2004లో అబ్దుల్ కలాం, 2018లో రామ్‌నాథ్ కోవింద్ సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించారు.
   డి) 20,000 అడుగుల ఎత్తులో ఉన్న ఈ సియాచిన్ బేస్‌క్యాంప్‌ను 1984, ఏప్రిల్ 13న సియాచిన్ హిమానీనదంలో భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ మేఘదూత్‌లో అమరులైన సైనికులు, అధికారుల త్యాగానికి గుర్తుగా ఏర్పాటు చేశారు.
   నోట్: భారత 11వ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్ (2002-2007), భారత 14వ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ (2017-2022)
   1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి
   3) సి, డి 4) ఎ, బి
10. 'లారా ద ఇంగ్లాండ్ క్రానికల్స్' పుస్తక రచయిత?
   1) బ్రియాన్ లారా 2) క్రిస్ గేల్
   3) నికోలస్ పూరన్ 4) షామర్ జోసెఫ్
   నోట్: సహ రచయిత: ఫిల్ వాకర్
11. కిందివాటిలో ప్రపంచ పర్యాటక దినోత్సవం-
   1) సెప్టెంబరు 28 2) సెప్టెంబరు 29
   3) సెప్టెంబరు 27 4) సెప్టెంబరు 30
12. కిందివాటిలో సరైంది?
   ఎ) జపాన్ నూతన ప్రధానమంత్రిగా షిగెరు ఇషిబా నియమితులయ్యారు.
   బి) షిగెరు లిబరల్ డెమోక్రటిక్ పార్టీకి చెందినవారు.
   సి) ఇతడు జపాన్‌కు 102వ ప్రధానమంత్రి.
   డి) గత ప్రధాని, ఫుమియో కిషిదా (2021-2024) వద్ద ఇషిబా రక్షణమంత్రిగా పనిచేశారు.
   1) ఎ, బి, సి, డి 2) బి, సి, డి
   3) సి, డి 4) ఎ, బి, సి
13. ఇటీవల హెజ్‌బొల్లా మిలిటెంట్ (తీవ్రవాద) గ్రూప్ అధినేత హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ చంపేసింది. హెజ్‌బొల్లా ఏ దేశంలోని మిలిటెంట్ గ్రూప్?
   1) పాకిస్థాన్ 2) అఫ్గానిస్థాన్
   3) క్యూబా 4) లెబనాన్
   నోట్: 2024, జులైలో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియాను ఇజ్రాయెల్ చంపేసింది.
14. కిందివాటిలో సరైంది?
   ఎ) ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పర్యాటక మంత్రిత్వ శాఖ పర్యటన్ మిత్ర, పర్యటన్ దీదీ కార్యక్రమాలను ప్రారంభించింది.
   బి) పర్యాటక ప్రాంతాల్లో పేరొందిన రాయబారులు, కథకులుగా ఉన్న స్నేహపూర్వక వ్యక్తులను కలుసుకోవడం ద్వారా గమ్యస్థానాల్లో పర్యాటకులకు పూర్తి అనుభవాన్ని అందించడం ఈ చొరవ ప్రాథమిక లక్ష్యం.
   సి) పర్యటన్ మిత్ర, పర్యటన్ దీదీలు భారత్‌లోని 6 పర్యాటక ప్రదేశాల్లో ఏర్పాటు చేశారు. అవి 1) ఓర్చా (మధ్యప్రదేశ్) 2) బోధ్‌గయ (బిహార్) 3) గండికోట (ఆంధ్రప్రదేశ్) 4) ఐజ్వాల్ (మిజోరాం) 5. జోధ్‌పుర్ (రాజస్థాన్) 6) శ్రీవిజయపురం (అండమాన్, నికోబార్)
   1) ఎ, బి, సి 2) బి, సి
   3) ఎ, సి 4) ఎ, బి
15. భారతీయ సినీపరిశ్రమ అభివృద్ధికి చేసిన కృషికిగాను యూకే పార్లమెంటు ఎవరికి గ్లోబల్ ప్రెస్టేజ్ అవార్డు ఇచ్చింది?
   1) అమితాబ్ బచ్చన్ 2) రజనీకాంత్
   3) వినోద్ బచ్చన్ 4) చిరంజీవి
16. కిందివాటిలో సరైంది?
   ఎ) 'ధర్తీ ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్' పథకాన్ని ప్రధాని మోదీ 2024, అక్టోబరు 2న ఝార్ఖండ్‌లోని హజారీ బాగ్‌లో ప్రారంభించారు.
   బి) దేశంలోని 65 వేల గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయడం దీని లక్ష్యం. దేశవ్యాప్తంగా గిరిజన సమగ్ర అభివృద్ధి ఈ పథకం ఉద్దేశం.
   సి) ఈ పథకం కోసం రూ.79,150 కోట్లు ఖర్చు చేయనున్నారు.
   1) ఎ, బి, సి 2) బి, సి
   3) ఎ, బి 4) ఎ, సి
17. కిందివాటిలో సరైంది?
   ఎ) 2024, అక్టోబరు 3న కేంద్ర కేబినెట్ సమావేశంలో బెంగాలీ, మరాఠీ, అస్సామీ, పాలీ, ప్రాకృతం భాషలను ప్రాచీన భాషలుగా గుర్తిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది.
   బి) భారతదేశంలో మొదటి ప్రాచీన భాష హోదా పొందిన భాష సంస్కృతం (2014).
   సి) ప్రాచీన భాష హోదా 2000వ సంవత్సరం నుంచి ఇస్తున్నారు.
   డి) తమిళం, సంస్కృతం, తెలుగు, కన్నడ, మలయాళం, ఒడియాలకు ప్రాచీనభాష హోదా ఉంది.
   1) ఎ, బి, సి, డి 2) ఎ, డి
   3) ఎ, బి, సి 4) బి, సి
   నోట్: ప్రాచీన భాష హోదా 2004 ఏడాది నుంచి ఇస్తున్నారు. ఈ హోదా పొందిన భాషలు తమిళం (2004), సంస్కృతం (2005), తెలుగు (2008), కన్నడం (2008), మలయాళం (2013), ఒడియా (2014), బెంగాలీ (2024), మరాఠీ (2024), అస్సామీ (2024), పాలీ (2024), ప్రాకృతం (2024).
18. లాల్‌బహదూర్ శాస్త్రి నేషనల్ ఎక్సలెన్సీ అవార్డు, 2024 ఎవరికి వచ్చింది?
   1) రాజశ్రీ బిర్లా 2) వాణిశ్రీ
   3) ద్రౌపది ముర్ము 4) ఆనందీబెన్ పటేల్
19. 'చాగోస్ దీవుల'ను ఇటీవల మారిషస్‌కు అప్పగించిన దేశం?
   1) బ్రిటన్ 2) చైనా
   3) రష్యా 4) స్పెయిన్
   నోట్: ఇవి హిందూ మహాసముద్రంలో ఉన్నాయి. మొత్తం 60 దీవులు. వీటిలోని డిగోగార్సియా దీవి మాత్రం 99 ఏళ్ల పాటు బ్రిటన్, అమెరికా అధీనంలో కొనసాగనుంది. ఇక్కడ బ్రిటన్, అమెరికా సైనిక స్థావరం ఉంది.
20. ఆయుష్ మెడికల్ వాల్యూ ట్రావెల్ సమ్మిట్ 2024 ఎక్కడ జరిగింది?
   1) న్యూదిల్లీ 2) చెన్నై
   3) ముంబయి 4) హైదరాబాద్
   సదస్సు ఇతివృత్తం (థీమ్): గ్లోబ్ సినర్జీ ఇన్ ఆయుష్; ట్రాన్స్‌ఫార్మింగ్ హెల్త్ అండ్ వెల్‌నెస్ త్రూ మెడికల్ వాల్యూ ట్రావెల్
21. క్రూజ్ భారత్ మిషన్ (విలాస నౌకల్లో విహారం)ను కేంద్ర మంత్రి సర్బానంద సోనోవాల్ ఎప్పుడు ప్రారంభించారు?
   1) సెప్టెంబరు 20, 2024
   2) సెప్టెంబరు 30, 2024
   3) సెప్టెంబరు 10, 2024
   4) సెప్టెంబరు 18, 2024
   నోట్: 2029, మార్చి 31 వరకు ఈ మిషన్ కొనసాగుతుంది. 2029 నాటికి పర్యాటకుల సంఖ్యను రెట్టింపు చేయాలన్నదే దీని లక్ష్యం.
22. ఏ దేశ ప్రధాని ఆండ్రూ హోల్నెస్ ఇటీవల భారత పర్యటనకు వచ్చారు?
   1) జమైకా 2) క్యూబా
   3) పోర్చుగల్ 4) స్పెయిన్
23. "KAZIND" మిలటరీ విన్యాసాలు ఏ దేశాల మధ్య జరుగుతాయి?
   1) భారత్-చైనా 2) భారత్-కజకిస్థాన్
   3) భారత్-రష్యా 4) భారత్-ఉజ్బెకిస్థాన్
24. వరల్డ్ టెలికమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ 2024, అక్టోబరు 16 నుంచి 24 వరకు ఎక్కడ జరుగుతుంది?
   1) ముంబయి 2) న్యూదిల్లీ
   3) చెన్నై 4) పనాజీ
25. 2024 సంవత్సరానికి 'శాస్త్ర రామానుజన్ అవార్డు' అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి చెందిన ఎవరికి దక్కింది?
   1) అలెగ్జాండర్ జార్జి 2) అలెగ్జాండర్ డన్
   3) అలెగ్జాండర్ క్రిఫ్ 4) అలెగ్జాండర్ నాఫ్
   నోట్: తమిళనాడుకు చెందిన శాస్త్ర యూనివర్సిటీ 2005లో ఈ అవార్డును ప్రారంభించింది.
26. ఏ దేశానికి తొలి మహిళా అధ్యక్షురాలిగా 'క్లాడియాషిన్ బామ్' ఇటీవల ప్రమాణ స్వీకారం చేశారు?
   1) పోర్చుగల్ 2) మెక్సికో
   3) చిలీ 4) అర్జెంటీనా
27. ప్రపంచంలోనే తొలిసారిగా మూలకణ మార్పిడితో టైప్-1 మధుమేహాన్ని నయం చేసినట్లు ఏ దేశ శాస్త్రవేత్తలు తెలిపారు?
   1) జపాన్ 2) జర్మనీ
   3) చైనా 4) అమెరికా
28. 'దొమ్మరాజు గుకేశ్' ఏ క్రీడకు సంబంధించినవారు?
   1) హాకీ 2) క్రికెట్
   3) ఫుట్‌బాల్ 4) చెస్
29. దేశంలో విద్యుత్తు వాహనాల (ఈవీ) వినియోగం పెంచేందుకు, ఛార్జింగ్ వసతుల ఏర్పాటుకు ఈవీల తయారీ వ్యవస్థ అభివృద్ధికి ఊతమిచ్చేలా కేంద్ర ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లతో పీఎమ్-ఇ-డ్రైవ్ పథకాన్ని ఆవిష్కరించింది?
   1) రూ.15,000 2) రూ.10,900
   3) రూ.8,400 4) రూ.6,700



రచయిత: బి. ధన్‌మోహన్ రెడ్డి

సమాధానాలు

1-2, 2-3, 3-1, 4-3, 5-4, 6-1, 7-4, 8-1, 9-2, 10-1, 11-3, 12-1, 13-4, 14-1, 15-3, 16-1, 17-2, 18-1, 19-1, 20-3, 21-2, 22-1, 23-2, 24-2 25-2, 26-2, 27-3, 28-4, 29-2.

కుర్రకారంటే.. సొగసరులు, సోగ్గాళ్లు... వాళ్ల స్టైల్‌కి మరిన్ని మెరుపులద్దే సందర్భాలు వచ్చేశాయి! కాకపోతే ఈసారి సంప్రదాయంతో చెలరేగిపోవాలి. ఇప్పుడు చెప్పబోతున్నది దసరా, దీపావళి గురించి అని మీకీపాటికే అర్థమై ఉంటుందిగా! చక్కనమ్మలూ, చక్కనయ్యలూ.. అయితే పదండి.. ఈ పండగల వేళ ఎలా మెరిసిపోవాలో తెలుసుకుందాం..

పండగ వేళ.. స్టైల్ దండిగా!





పండగని శ్రద్ధగా జరిపించేది పెద్దలైతే.. సందడి మాత్రం యూత్‌దే. ఆధునికతకు అంబాసిడర్‌లు అయిన జనరేషన్ జడ్ ఆ వేళ మాత్రం బుద్ధిమంతుల్లా సంప్రదాయ దుస్తుల్లో ఒదిగిపోతారు. అమ్మాయిలు పట్టు పావడాలు, చీరకట్టులో ముస్తాబైతే.. అబ్బాయిలు పంచెకట్టుకి జై కొడుతుంటారు. మరి ఈసారి దసరా, దీపావళికి డబుల్ ధమాకాలా వెలిగిపోవాలంటే ఈ సొగసు సూత్రాలు పాటించాల్సిందే.

అమ్మాయిలు సంప్రదాయంగా..

టీనేజీ, కాలేజీ అమ్మాయిల నుంచి ప్రౌఢల వరకు పండగ వేళ ఆ కళ ఉట్టి పడటానికి పట్టుచీరలకే ఓటేస్తుంటారు. ఆ పట్టులో వాళ్లు కోరినన్ని రకాలు ఉండనే ఉంటాయి. ఎరుపు, ఆకుపచ్చ, పసుపు.. ఇలాంటి వర్ణాల చీరలకు జతగా క్లాసిక్ రవికెలు ధరించి, వాటికి తగ్గట్టుగా ఆభరణాలు వేసుకుంటే మహాలక్ష్మిలా మెరిసిపోవడం ఖాయం. సౌకర్యంగా ఉండాలి.. స్టైల్‌గా కనిపించాలి.. సంప్రదాయం అనిపించుకోవాలి అని భావించే చక్కనమ్మలు అనార్కలీ సూట్‌కి ఓటేయొచ్చు. వీటికి కాస్త ఎంబ్రాయిడరీ తళుకులు అద్దితే పండగవేళ అందరి చూపూ మీపైనే పడుతుంది. ఇందులోనూ ఎరుపు, ఆరెంజ్, రాయల్ బ్లూ రంగులైతే మరింత హుందాగా ఉంటాయి. అన్నట్టు ఈ స్టైల్‌కి జుంకాలు పెట్టుకుంటే కాంబినేషన్ అదిరిపోతుంది. సంప్రదాయం, సౌకర్యం రెండూ ఉండాలి అని భావించే భామలు కుర్తాలు ఎంచుకోవచ్చు. ఈ సమయంలో క్రిస్ప్, ఫ్లేర్డ్, గౌనులా పొడవాటివి ధరిస్తే అందంగా, హుందాగా ఉంటాయి. వీటికి జతగా పలాజో ప్యాంట్లు, రంగురంగుల దుపట్టాలు వేశారంటే పండగని ఒంటికి చుట్టుకున్నట్టే ఉంటుంది. కాలేజీ అమ్మాయిలు, సందడితో పండగకి వన్నె తెచ్చే పడుచు ప్రాయులకు లెహెంగా, చోళీ మంచి ఎంపిక. అచ్చ తెలుగు అమ్మాయిలకైతే లంగా, ఓణీలు ఫేవరిట్. అందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే సంప్రదాయ సింగారంలా ఉంటాయి. మరింత రిచ్‌గా కనిపించాలనుకుంటే గాగ్రా చోళీలు ఎంచుకోవచ్చు. ఈ స్టైల్ దుస్తులతోపాటు ముత్యాల హారాలు, వరుసల నెక్లెస్‌లు, స్టేట్‌మెంట్ చెవిరింగులు, పెద్ద పరిమాణంలో ఉండే కఫ్‌లు, దండ కడియాలు ధరిస్తే సొగసులకు నిండుదనం వస్తుంది.

అబ్బాయిల రాజసం..

అమ్మాయిలతో పోలిస్తే అబ్బాయిలకు ఫెస్టివల్ వార్డ్‌రోబ్‌ని రకరకాల స్టైల్స్‌తో నింపేయడానికి అవకాశం తక్కువే. అయినా ఉన్నవాటితో ప్రయోగాలు చేస్తూ ఎంచక్కా 'దసరా వచ్చిందయ్యా.. సరదా తెచ్చిందయ్యా..' అంటూ పాడుకోవచ్చు. పండగ అనగానే ప్రతి కుర్రాడికీ గుర్తొచ్చేది కుర్తా పైజమాలే. వీటిపై నెహ్రూ కోట్ ధరించారంటే దీపావళి మతాబులా వెలిగిపోవచ్చు. పైగా ఇవి సంప్రదాయానికి ప్రతీక. ధోతీ ప్యాంట్లు సైతం పండగలు, శుభకార్యాల్లో మగానుభావుల ఎంపికలో ముందుంటున్నాయి. టీనేజీ కుర్రాళ్ల నుంచి మధ్య వయస్కులదాకా ఎవరైనా వీటితో ముస్తాబు కావచ్చు. సాధారణంగా పెళ్లిళ్లలో ఎక్కువగా ధరించే షేర్వాణీలను ఈ దసరా, దీపావళికి కూడా వేసుకుంటే రాజసం ఉట్టిపడుతుంది. ఇందులోనూ ఎంబ్రాయిడరీ చేసినవైతే మరింత రిచ్‌గా కనిపిస్తాయి. వీటికి జతగా లేత రంగు బాటమ్‌వేర్ ధరించారంటే ఆకర్షణ రెట్టింపవుతుంది. ఫ్యాబ్రిక్ విషయానికొస్తే అమ్మాయి, అబ్బాయి అనే తేడా లేకుండా.. ఎవరైనా సిల్క్, కాటన్, చిఫాన్, జార్జెట్‌ని ట్రై చేయొచ్చు. పూజల వేళ సందర్భానికి తగ్గట్టుగా ఉంటాయి. కంటికి కొట్టొచ్చినట్టు కనిపించాలంటే మాత్రం ముదురు వర్ణాలను ఎంచుకొమ్మని ఫ్యాషన్ గురూలు చెబుతున్నారు.



బోలెడు ప్రయోగాలు

దసరా, దీపావళి పండగలంటే మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఈ సమయంలోనూ స్టైల్‌తో ఎన్నో ప్రయోగాలు చేయొచ్చు. సిల్క్, ఖాదీ, కలంకారీ, చేనేత కాటన్ ఫ్యాబ్రిక్ అనువుగా ఉంటాయి. వీటితో సౌకర్యం, హుందాతనం రెండూనూ. రెడ్, పికాక్ బ్లూ/గ్రీన్, రాయల్ బ్లూ రంగులు సొగసుల్ని ద్విగుణీకృతం చేస్తాయి. అమ్మాయిలకు పట్టు చీరలు, కుర్తీలు ఎవర్‌గ్రీన్ స్టైల్. ధోతీ లుక్, లాంగ్ కుర్తాలు లేదా కుర్తాలకు జతగా మోజరీలను అబ్బాయిలు వేసుకోవచ్చు. మెటల్ లేదా లెదర్ స్ట్రాప్ వాచీలు ధరిస్తే హుందాగా కనిపిస్తారు.

– షణ్మిత, ఫ్యాషన్ డిజైనర్

'సాఫ్ట్'గా పక్కన పెట్టేస్తున్నారు..

ఓ చేతిలో కూల్‌డ్రింక్, మరో చేతిలో పిజ్జా లేదా బర్గర్, ఆపై ఆధునిక వస్త్రధారణ.. ఇవీ జనరేషన్ జడ్, మిలీనియల్స్ అనవాళ్లు. ఇలా అనుకోవడంలో తప్పేం లేదు. కానీ ఇప్పుడు ఆ రూపంలో మార్పు లేదుగానీ.. జంక్‌ఫుడ్, శీతలపానీయాల వాడకం గణనీయంగా తగ్గిస్తోంది యూత్. ఇది 'మింటెల్' అనే సంస్థ చేసిన అధ్యయనంలో తేలిన వాస్తవం. ఈతరం కుర్రకారులో 34శాతం మంది మెరుగైన జీవనశైలి కోసం సాఫ్ట్‌డ్రింక్స్‌ని పక్కన పెట్టేస్తున్నారట. దాంతో వాటి అమ్మకాలు భారీగా తగ్గిపోతున్నాయి. చేసేదేం లేక ఆఫ్ సీజన్‌లో శీతల పానీయాల సంస్థలు ఎన్నో రాయితీలు ప్రకటిస్తున్నాయి. ఈ కాలం, ఆ కాలం అని తేడా లేకుండా అన్నికాలాల్లో దుమ్ము రేపే అమ్మకాలు కేవలం వేసవిలోనే ఫర్వాలేదన్నట్టుగా ఉంటున్నాయి. 'యువతలో ఎందుకీ మార్పు?' అంటే వాళ్లకి ఆరోగ్య స్పృహ పెరగడమే కారణం. యాడెడ్ షుగర్స్ పదార్థాలు, కూల్‌డ్రింక్స్ వాడకంతో ఊబకాయం, మెటబాలిక్ సిండ్రోమ్, ఇన్సులిన్ రెసిస్టెన్స్, గుండెజబ్బుల అవకాశం ఎక్కువ కావడంతో వాటిని పక్కన పెడుతున్నామని ఈ సర్వేలో యువత స్పష్టం చేశారు. ఆరోగ్య చిట్కాలు, మెరుగైన జీవనశైలి సూత్రాలు చెప్పే ఇన్‌ఫ్లుయెన్సర్లు సైతం కొంతమేర ప్రభావం చూపిస్తున్నారు. దీనికితోడు సాఫ్ట్‌డ్రింక్స్‌కి ప్రత్యామ్నాయాలుగా కొన్ని రెస్టరంట్లు అల్లం ద్రావణం, టానిక్ వాటర్‌లాంటివి అందుబాటులో ఉంచుతున్నాయి. వెరసి, సాఫ్ట్‌డ్రింక్స్‌కి కుర్రజనం సాఫ్ట్‌గా దూరమవుతోంది.

సందర్భం



'మనుషులు అర్థం చేసుకోవడానికి మాది మామూలు ప్రేమ కాదు.. అగ్నిలాగ స్వచ్ఛమైనది...' అంటున్నారు కొందరు అపర ప్రేమికులు. అలాగని ఆ ప్రేమను గుండెల్లోనే దాచుకోలేదు. ఇష్టప్రకారం పెళ్లాడి ఒక్కటయ్యారు.. ఇంతకీ వాళ్లు ఎవర్ని ప్రేమించారు? ఎలా పెళ్లాడారు? అని తెలుసుకుంటే మాత్రం మీరు నోరెళ్లబెడతారు. పదండి.. ఆ వింతలు పట్టేద్దాం.

ఈఫిల్ టవరే.. భాగస్వామి!



ఎరికా లాబ్రీ అనే అమ్మడు పారిస్‌లోని ఈఫిల్ టవర్‌ని పెళ్లాడింది. పెళ్లికూతురిలా ముస్తాబై వచ్చి, తన దుపట్టాని టవర్‌లోని ఒక ఇనుప దిమ్మెకు చుట్టి సంప్రదాయబద్ధంగా పెళ్లాడింది. ఆ తర్వాత గాఢంగా ఓ ముద్దు కూడా పెట్టేసింది.

- అరోన్ చెర్వెనాక్‌కి చాలామంది కుర్రాళ్లలాగే తన ఐఫోన్ అంటే ప్రాణం. ఆ ఫోన్ వెనకవైపు ఒక బంగారు ఉంగరాన్ని అతికించి, దాన్ని తన వేలికి తొడుక్కొని పెళ్లి అయ్యిందనిపించాడు.
- మీర్వోన్ రోచా మోరాస్ అనే సుందరాంగి ఒక అందగాడి బొమ్మని వివాహం చేసుకుంది. 'ప్రాణం లేని బొమ్మకి మనుషుల్లా మోసం చేయడం తెలియదు. అందుకే దాన్ని నా భాగస్వామిగా చేసుకుంటున్నా' అంది. ఆ బొమ్మకి తన గుండెల్లోనే కాదు.. పడకగదిలోనూ స్థానం ఇచ్చింది రోచా.
- కరోల్ శాంటా అనే అతివ ఉద్యోగరీత్యా శాంటా ఫే అనే రైల్వేస్టేషన్ నుంచి ఎక్కువగా ప్రయాణిస్తుంటుంది. ఆ ప్రదేశం తనకి ఎంత బాగా నచ్చేసిందంటే.. స్టేషన్ గోడకి ఒక ముద్దు పెట్టేసి, దాన్ని పెళ్లాడుతున్నానని అందరి ముందూ ప్రకటించింది.
- ఒక చెట్టుని పెళ్లికూతురిలా ముస్తాబు చేసి, బ్యాండు మేళంతో వేడుక చేస్తూ మరీ పెళ్లాడాడు రిచర్డ్ టోరెస్. చెట్టు కన్నా నిస్వార్థంగా తనకేదీ కనిపించలేదని అలా చేశాడట.

మడతే.. మజా!



రోజుకో కొత్త మోడల్, మతిపోయే ఫీచర్లు.. సెల్‌ఫోన్లు చేస్తున్న చిత్రాలెన్నో! ఇప్పుడు మడతపెట్టే (ఫోల్డబుల్) స్మార్ట్‌ఫోన్ల హవా నడుస్తోంది. ట్యాబ్లెట్‌కి తక్కువగా.. స్మార్ట్‌ఫోన్‌కి ఎక్కువగా ఉన్న ఈ చరవాణులు కొన్ని ఇప్పటికే కుర్రకారుకు హస్తభూషణంలా మారితే.. మరిన్ని వరుసలో ఉన్నాయి. ఆ సంగతుల ఖజానా ఇది..

వన్‌ప్లస్ ఓపెన్

ధర: రూ. 1,39,998



ఇది మూడో తరం ఫోల్డబుల్ ఫోను. క్వాల్‌కమ్ స్నాప్‌డ్రాగన్ 8 జెనరేషన్ సీపీయూ, భారీ స్టోరేజీ ర్యామ్ దీని సొంతం. 7.82 అంగుళాల తెర, వెనక 48+64 మెగా పిక్సెల్ కెమెరా, ముందు 20+32 మెగా పిక్సెల్ కెమెరా ఉంటుంది. ఆండ్రాయిడ్ 13 ఆక్సిజన్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో వస్తోంది. బరువు 245 గ్రాములు.

శామ్‌సంగ్ గెలాక్సీ జడ్ ఫోల్డ్ 5



గతంలో వచ్చిన ఫోల్డింగ్ గెలాక్సీ మోడల్‌లోని లోపాలు సరిదిద్ది, ఈ స్టైలిష్ ఫోన్‌ని తీసుకొచ్చారు. వాడుతుంటే పర్సనల్ కంప్యూటర్ అనుభూతి కలగడం ఖాయమంటోంది తయారీదారు. స్నాప్‌డ్రాగన్ 8 జెనరేషన్ 2 సీపీయూ ప్రాసెసర్, 7.6 అంగుళాల పరిమాణం, వెనక 12+50+10 మెగా పిక్సెళ్ల కెమెరా, ముందు 4+10 కెమెరా ఉన్నాయి. 256జీబీ నుంచి 1టీబీ వరకు భారీ స్టోరేజీ ఉంది. బరువు 253 గ్రాములు.

ధర : రూ. 1,64,999

హానర్ మ్యాజిక్ వీ2 5జీ



ధర : రూ. 1,02,999

మడత పెట్టినప్పుడు ఫోన్‌లా, విప్పినప్పుడు ట్యాబ్లెట్‌లా కనిపించడం దీని ప్రత్యేకత. మడత ఫోన్లలో తేలికైందీ, నాజూకైందీ. తెర 7.92 అంగుళాలు, వెనక 50+20+50 పిక్సెళ్ల కెమెరా, ముందు 16 మెగా పిక్సెళ్ల కెమెరా దీని సొంతం. క్వాల్‌కామ్ స్నాప్‌డ్రాగన్ 8 జెనరేషన్ ప్రాసెసర్, 5000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తోంది. 256 జీబీ నుంచి 1టీబీ స్టోరేజీ, 16 జీబీ ర్యామ్ ఉంటుంది. బరువు 231 గ్రాములు.

గూగుల్ పిక్సెల్ ఫోల్డ్



గూగుల్ నుంచి వచ్చిన మొదటి మడత ఫోన్. 7.6 అంగుళాల పరిమాణం, 48+10.8+10.8 మెగా పిక్సెళ్ల ముందు కెమెరా, 8+9.5 ఎంపీ వెనక కెమెరాతో ఫొటోలు తీయొచ్చు. గూగుల్ టెన్సర్ జీ2 ప్రాసెసర్ వాడారు. 512జీబీ స్టోరేజీ, 12జీబీ ర్యామ్ ఉంది. బరువు 283 గ్రాములు.

ధర : రూ. 1,47,490

వివో ఎక్స్ ఫోల్డ్ 3



వివో కంపెనీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకొస్తున్న మడత ఫోన్ ఇది. 8.03 అంగుళాల పరిమాణం, 512 జీబీ స్టోరేజీ, 16జీబీ ర్యామ్ దీని ప్రత్యేకతలు. 50+50+50 మెగా పిక్సెళ్ల వెనక కెమెరా, డ్యుయెల్ ఎల్ఈడీ ఫ్లాష్, 32+32 మెగా పిక్సెళ్ల ముందు కెమెరా ఉన్నాయి. 5500ఎంఏహెచ్ ఫ్లాష్ ఛార్జింగ్ బ్యాటరీతో వస్తోంది. బరువు 236 గ్రాములు.

ధర : రూ. 1,59,999

షామీ మిక్స్ ఫోల్డ్ 4



ప్రస్తుతం అందుబాటులో ఉన్న అన్ని ఫ్లిప్ ఫోన్లను తలదన్నేలా సరికొత్త ఫీచర్లతో ఈ మోడల్‌ని తెచ్చామంటోంది షామీ. 7.98 అంగుళాల పరిమాణం, 50+12+50+10 ఎంపీ వెనక కెమెరా, 16+16 ఎంపీ డ్యుయెల్ ముందు కెమెరా, ఎల్ఈడీ ఫ్లాష్, 5100 ఎంఏహెచ్ ఫాస్ట్‌ఛార్జింగ్ బ్యాటరీ, వైర్‌లెస్ ఛార్జింగ్, ఆక్టాకోర్ స్నాప్‌డ్రాగన్ 8 జెనరేషన్ ప్రాసెసర్, 12జీబీ ర్యామ్ ప్రధాన ఆకర్షణలు. 256జీబీ స్టోరేజీ ఉంది.

ధర : రూ. 1,03,690

'స్త్రీ 2'.. రూ.వెయ్యి కోట్ల వసూళ్ల బాలీవుడ్ సినిమా! అందులోని హీరో రాజ్‌కుమార్ రావు నిజ జీవిత ఆస్తులు సుమారు రూ.100 కోట్లు. కానీ, ఒకప్పుడు అతడు రూ.10 కోసం అల్లాడిన సందర్భాలు అనేకం. అవకాశాల కోసం సినిమా కష్టాలెన్నో భరించి, స్టార్‌గా ఎదిగిన అతడి తీరు స్ఫూర్తిదాయకం కాక మరేంటి?

రూ.100 కోట్ల హీరో.. రూ.10 కష్టాలు



రాజ్‌కుమార్ రావు అందగాడు కాదు.. గాడ్ ఫాదర్లు లేరు.. సినిమా నేపథ్యం అస్సలు లేనే లేదు! వీటన్నింటికన్నా కనీస అవసరాలు కూడా తీర్చుకోలేని కుటుంబం. అయినా సినిమాల్లో మెరిసిపోవాలనే పెద్ద లక్ష్యం పెట్టుకున్నాడు. 'అన్నివైపులా కష్టాలు చుట్టుముట్టినప్పుడు.. పట్టుకున్న ప్రతిదీ ప్రతికూలంగా మారినప్పుడే మనం ఎంత బలవంతులమో తెలుస్తుంది' అంటారు. అలా కష్టాల కూపం నుంచి కసిగా పైకెదిగి బాలీవుడ్‌లో తనకంటూ ఓ స్థానం సంపాదించుకున్నాడు రాజ్‌కుమార్ రావు.

- దిల్లీ పక్కనున్న గురుగ్రామ్‌లో రాజ్‌కుమార్ రావు పుట్టి పెరిగాడు. చిన్నప్పట్నుంచే సినిమాలంటే పిచ్చి. 'సత్య' తర్వాత మనోజ్ బాజ్‌పేయీ హవా కొనసాగుతున్న రోజులవి. ఎలాంటి సినిమా నేపథ్యం లేని ఒక వ్యక్తి స్టార్‌గా ఎదగడం కళ్లారా చూశాడు. అప్పట్నుంచే నటుడు కావాలనుకున్నాడు. గురుగ్రామ్ నుంచి దిల్లీకి రోజూ సైకిల్‌పై వెళ్లి థియేటర్ ఆర్ట్స్ నేర్చుకునేవాడు. తండ్రి రెవెన్యూ శాఖలో చిరుద్యోగి. కొడుకు సినిమాల్లోకి వెళ్లడం ఆయనకు ఇష్టం లేదు. పైసా ఇవ్వనన్నాడు. దాంతో రాజ్‌కుమార్ ట్యూషన్లు చెబుతూ, డ్యాన్స్ నేర్పిస్తూ.. తన ఖర్చులకు తనే సంపాదించుకునేవాడు.
- 'హీరో కావాలి' అనే ఒకే కోరికతో ముంబయిలో అడుగు పెట్టాడు. కానీ రాగానే ఎవరూ ఎర్రతివాచీ పరచలేదు. 'నువ్వు హీరో అవుతావా?' అని ముఖం మీదే నవ్వారు చాలామంది. అవకాశాల మాట అటుంచితే ఆకలి కష్టాలు ఎక్కువగా ఉండేవి. ఇరుకు గదిలో ఉండేవాడు. ఒక పూట వడాపావ్, మరో పూట బిస్కెట్ ప్యాకెట్‌తో కడుపు నింపుకొనేవాడు. రెండేళ్లు ఇదే పరిస్థితి. ఈ స్థితిలోనూ తనను తాను మరింత మెరుగు పరచుకోవడానికి ప్రఖ్యాత ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియాలో చేరి, నటనలో శిక్షణ తీసుకున్నాడు. ఖాళీ సమయాల్లో చిన్నచిన్న పనులు చేసేవాడు.
- మొత్తానికి 2006లో 'రంగ్ దే బసంతి'లో చిన్న పాత్ర దక్కింది. నాలుగేళ్లయ్యాక 'లవ్ సెక్స్ ఔర్ ధోఖా'లో ముఖ్య పాత్ర చేశాడు. 'ట్రాప్డ్', 'న్యూటన్', 'హిట్'లాంటి ఎన్నో హిట్ సినిమాల్లో నటించాడు. ఇప్పుడు 'స్త్రీ 2'తో రూ.వెయ్యి కోట్ల క్లబ్‌లో చేరాడు. జాతీయ ఉత్తమ నటుడు సహా 19 అవార్డులు అందుకున్నాడు. బాలీవుడ్‌లో అత్యుత్తమ నటుల్లో ఒకరిగా నిలిచాడు. ఒకప్పుడు జేబులో పది రూపాయలు కూడా లేని స్థితి నుంచి వచ్చి రూ.వంద కోట్లు సంపాదించాడు. అదృష్టం కలిసొస్తేనో, వారసుడిగా రంగప్రవేశం చేసో.. స్టార్ కావడం గొప్ప కాదు. దెబ్బ మీద దెబ్బ పడినా, ఎన్నిసార్లు పడ్డా.. పైకి లేచి అందలాన్ని అందుకోవడమే గ్రేట్. దాన్ని సుసాధ్యం చేసినవాడే రాజ్‌కుమార్ రావు.

థియేటర్‌లో.. హీరోల్లా!

హీరో తెరపై విలన్‌తో ఫైటింగ్ చేస్తుంటే.. మనమే అతడ్ని చితక్కొడుతున్నట్టు సీట్లో ఎగిరెగిరి పడతాం. హీరోయిన్‌తో డ్యూయెట్ పాడుతుంటే.. ఆ స్థానంలో మనల్ని ఊహించుకొని మెలికలు తిరిగిపోతుంటాం. ఈలలు, చప్పట్లు.. అబ్బో మనం ప్రేక్షకుడు అన్న సంగతి మర్చిపోయి థియేటర్‌లోనే నవరసాలూ పండిస్తాం. సినిమాలో హీరో తన పాత్రలో లీనం అవుతాడో, లేదో తెలియదుగానీ ప్రేక్షకుడిగా అన్నీ రక్తి కట్టిస్తాం. అంతవరకు ఓకే! అది శ్రుతి మించితేనే వస్తుంది చిక్కంతా. అలా జరిగినప్పుడు 'మేం సినిమా చూడాలా.. మీ చిందుల్ని వీక్షించాలా?' అని చిరాకు పడుతుంటారు మిగతా ప్రేక్షకులు. అందుకే మన భావావేశం ఇతరుల ఆక్రోశానికి గురి కాకుండా ఉండాలంటే 'థియేటర్ ఎటికెట్' పాటించాలి. అంటే 'రేసుగుర్రం' సినిమాలో శ్రుతీ హాసన్‌లా భావోద్వేగాలను మనసులోనే అణచుకొమ్మని కాదుగానీ.. చుట్టూ వందలమంది ఉన్నారని గుర్తుంచుకొని, వాళ్ల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకొని ప్రవర్తిస్తే చాలు. హాలులో లైట్లు ఆర్పేసినా, టైటిల్స్ మొదలైనా.. కొందరు పక్కవాళ్లతో ముచ్చట్లు ఆపరు. ఇంకొందరైతే శుభం కార్డు పడ్డా.. ఆ కబుర్లకు ఎండ్ కార్డు వేయరు. ఆ మాత్రం దానికి థియేటర్‌దాకా వెళ్లడం ఎందుకు? జోరీగలా పక్కవాళ్లకు ఇబ్బంది కలిగించడం ఎందుకు? ఇంతేనా.. ముందు సీట్లపై కాళ్లు పెట్టడం, సెల్‌ఫోన్లో పెద్దగా మాట్లాడటం, పదేపదే లేచి అటూఇటూ తిరగడం.. వీటినే హీరోయిజంగా భావిస్తుంటారు కొందరు. తిన్నా, మాట్లాడినా అతి శబ్దమే ఇంకొందరు. 'పక్కవాళ్లకి ఇబ్బంది కలుగుతుందనే కామన్‌సెన్స్ కూడా ఉండదు' అని ఎంతమంది అనుకుంటారో!

'ఈ చేష్టలు కేవలం సినిమా చూడటమే కాదు. సమాజం పట్ల మనకున్న దృక్పథాన్ని తెలియజేస్తుంది' అంటారు మానసిక నిపుణులు. ఇతరుల ఫీలింగ్స్‌ని అర్థం చేసుకోలేకపోవడం, భావోద్వేగాలపై నియంత్రణ లేకపోవడం ఈ తరహా ప్రవర్తనకు కారణం అవుతుందంటారు. సమయానికి థియేటర్‌కి చేరుకోవడం, సెల్‌ఫోన్ మ్యూట్‌లో పెట్టుకోవడం, సినిమా ఆడుతున్న సమయంలో మాట్లాడకపోవడం, చాటింగ్ చేయకపోవడం, ఇతరులకు ఇబ్బంది కలగకుండా ప్రవర్తించడం.. ఇవి పాటిస్తే మీకే కాదు.. పక్కవాళ్లకీ సినిమా చూసిన అనుభూతి కలుగుతుంది.




ఇన్‌స్టాలో విష్ణుసహస్ర నామాలు!



నుదుటన నిలువు తిలకం.. మెడలో పూసల దండ.. అల్లికల జుట్టు.. పాడేవేమో శ్లోకాలు.. ఇలా ఉంటే సామాజిక మాధ్యమాల్లో కంటెంట్ ఎవరైనా చూస్తారా.. అని సందేహపడతారు. సినిమా పాటలకు స్టెప్పులేస్తేనే రీల్స్ అవుతాయని భావిస్తారంతా. కానీ అవేమీ అక్కర్లేదని.. భక్తిశ్రద్ధలతో, సంప్రదాయరీతిలోనూ కంటెంట్‌తో యువతను ఆకర్షించవచ్చని నిరూపించింది శ్రీకిషోరి. హావభావాలతో భక్తిరస కీర్తనల వీడియోలను సోషల్ మీడియాలో పోస్టు చేస్తూ పేరు సంపాదించుకుంది. ఇప్పటికే ఇన్‌స్టాలో తనను 26 లక్షల మంది అనుసరిస్తున్నారు. ఫేస్‌బుక్ పేజీని వేలాది మంది ఫాలో అవుతున్నారు. యూట్యూబ్‌లో లక్షన్నర మంది సబ్‌స్క్రైబర్లు తన భక్తి కీర్తనల వీడియోలు చూస్తున్నారు. యాపిల్ మ్యూజిక్, స్పాటిఫైల్లోనూ అలరిస్తోంది. విష్ణుసహస్రనామాలు, కాలభైరవాష్టకంతో తక్కువ సమయంలో బాగా పాపులర్ అయ్యిందీ హైదరాబాద్ అమ్మాయి.

మట్టి వాసన.. మళ్లీ చూద్దామా?

ఎప్పుడెప్పుడు వీకెండ్ వస్తుందా.. ఎప్పుడెప్పుడు సెలవులు దొరుకుతాయా అని ఉద్యోగులు, కాలేజీ కుర్రోళ్లు ఎదురుచూస్తుంటారు. ఒకేలాంటివి కాకుండా విభిన్నంగా ఉండేలా కొత్త కొత్త ప్రదేశాల కోసం నెట్టింట జల్లెడ పడుతుంటారు. ఆ కోవలో తాజాగా యూత్ ఫేవరిట్ డెస్టినేషన్‌గా మారింది అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు సమీపంలోని 'దేశీయ ఎకో రిసార్టు'. ఇది పూర్తిగా మట్టితో నిర్మించి, అలికిన గుమ్మాలతో కళకళలాడే చిన్ని చిన్ని నివాసాల సముదాయం. మన్యం వచ్చే పర్యాటకులకు అక్కడి సాధారణ జీవన విధానాన్ని రుచి చూపించాలనే ఆలోచనతో పురీకి చెందిన యుగబ్రత్‌కర్ దీనికి రూపమిచ్చారు. ఈ రిసార్టులోకి అడుగుపెట్టగానే మట్టివాసనలు మనకు పాత రోజులను గుర్తుచేస్తాయి. పిజ్జాలు, బర్గర్ల వంటి జంక్ ఫుడ్ కాకుండా సేంద్రియ కూరగాయలు, ధాన్యాలతో చేసిన ఆరోగ్యకరమైన భోజనం రారమ్మంటూ ఊరిస్తుంది. అంతేకాదు.. చుట్టుపక్కల ఐదు గ్రామాల నుంచి వచ్చే చిన్నారులకు పర్యాటకులతో పెయింటింగ్, క్రాఫ్ట్స్ మేకింగ్, యోగా, మెడిటేషన్ వంటి వాటి మీద శిక్షణ కూడా ఇప్పిస్తుంటారు. స్థానిక ఆదివాసీలకు ఉపాధి, గిరిజన చిన్నారులకు విద్య, మరోపక్క విభిన్నమైన అనుభూతిని పంచుతూ హైదరాబాద్, పుణె తదితర నగరాల నుంచి యువతను ఆకర్షిస్తోంది. జీవితంలో ఒక్కసారైనా అలా పూర్తిగా ప్రకృతితో మమేకమై, ఏదీ ఆశించకుండా పనిచేస్తూ ఆ ఆనందాన్ని అనుభవిస్తే భలే ఉంటుంది కదా.. ఏమంటారు!



– ఉదయ్, ముంచంగిపుట్టు గ్రామీణం

ఆడపిల్లల కలల్ని సాకారం చేయడానికి కృషిచేద్దాం

ముఖ్యమంత్రి చంద్రబాబు

ఈనాడు, అమరావతి: ఆడపిల్లల అపరిమితమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి, వారి కలల్ని కొనసాగించడానికి కావాల్సిన వనరులతో వారికి సాధికారత కల్పించడానికి నిబద్ధతతో సమష్టిగా కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు.

● బాలీవుడ్ ప్రముఖ నటుడు అమితాబ్‌బచ్చన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ఎక్స్ వేదికగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. దేవుడి దయతో ఆయన ఆయురారోగ్యాలతో పరిపూర్ణ జీవితం గడపాలని ఆకాంక్షించారు.

మహిళల పట్ల గౌరవం పెరిగేలా పాఠ్యప్రణాళిక రూపకల్పన

విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్

ఈనాడు, అమరావతి: విద్యార్థి దశ నుంచే మహిళల పట్ల గౌరవభావం పెరిగేలా పాఠ్యప్రణాళిక రూపొందిస్తున్నట్లు విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేశ్ తెలిపారు. బాలికా విద్య, హక్కుల పరిరక్షణకు కూటమి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ అమలు చేస్తోందని శుక్రవారం ఎక్స్ వేదికగా వివరించారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. "మన బాలికలకు అండగా నిలిస్తే అవకాశాల్ని అందిపుచ్చుకొని ఆకాశమంత ఎత్తుకు ఎదుగుతారు. అందుకే లింగ వివక్షకి తావు లేకుండా సమానత్వభావం పెంపొందించే చర్యలు చేపడుతున్నాం" అని లోకేశ్ తెలిపారు.

రూ.లక్షన్నర కోట్లు ఎలా తెస్తారు?

కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: "మూసీ సుందరీకరణకు రూ.లక్షన్నర కోట్లను ఎక్కడి నుంచి సమీకరించుకుంటారనే దానిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత లేదు. డీపీఆర్ కూడా లేకుండానే ముందుకెళ్తుండటం విడ్డూరంగా ఉంది. ఈ ప్రభుత్వం పేదల ఇళ్లను కూలగొట్టడమే లక్ష్యంగా పెట్టుకుంది. బాధితులందరికీ మేం అండగా ఉంటాం" అని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి స్పష్టంచేశారు. శుక్రవారం భాజపా రాష్ట్ర కార్యాలయంలో విలేకరులతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ... "మూసీ పరీవాహక ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకుని, 40 ఏళ్లుగా నివాసముంటున్న పేదలను అక్కడి నుంచి పంపించి వేయాలనుకోవడం ఎంతమాత్రం సరికాదు. ఈ నిర్మాణానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలే అనుమతిచ్చాయని గుర్తుంచుకోవాలి. ఇళ్లకు కరెంటు, తాగునీరు, డ్రైనేజీ సౌకర్యాలు కల్పించి... ఇప్పుడు కూల్చేస్తామంటే ఎలా? గండిపేట నుంచి చౌటుప్పల్ దాకా మురుగంతా మూసీలోనే కలుస్తున్న విషయాన్ని విస్మరించి... నగరంలోనే మూసీ సుందరీకరణ అనడం ఆశ్చర్యంగా ఉంది. నదికి రిటైనింగ్ వాల్‌ను నిర్మించి సుందరీకరించేందుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం పరిశీలించడం లేదు. పేదలను ఒప్పించి ఖాళీ చేయించడానికి సీఎం రేవంత్‌రెడ్డి వస్తే మేం కూడా వెళ్లి పేదల తరఫున మాట్లాడతాం" అని పేర్కొన్నారు.

ఇనాం భూముల 'నిషిద్ధ' చెర వీడేనా?

- 2019 నాటి ఆర్డినెన్స్‌కు కాలగ్రహణం
- వైకాపా హయాంలో ముందుకు సాగని ప్రక్రియ
- స్థలాలు అమ్ముకోలేకపోతున్న అనుభవదారులు
- రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకోవాలని అభ్యర్థన

ఈనాడు, అమరావతి: ఇది ఆస్తులుండీ, పేదలుగా మిగిలిన భూయజమానుల దీనగాథ! వీరి భూములపై ఇప్పటికే ఏడెనిమిది సార్లు రిజిస్ట్రేషన్లు జరిగినప్పటికీ, నిషిద్ధ జాబితాలో చేరినందున వాటి క్రయవిక్రయాలకు వీల్లేకుండా పోయింది. ఫలితంగా యజమానులు తమ అవసరాలకు అమ్ముకోలేక పోతున్నారు. నిషిద్ధ జాబితా నుంచి తొలగించాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 25 వేల ఎకరాలు దశాబ్దాలుగా 22-ఏ-సీ జాబితా (నిషిద్ధ)లో ఉన్నాయి. వీటి క్రయవిక్రయాలకు వీలుగా 2019లో తెదేపా ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీచేసింది. తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం తదనుగుణంగా చర్యలు తీసుకోలేదు. ఆర్డినెన్స్ కాలపరిమితి ముగిసినందున ప్రస్తుతం బాధిత కుటుంబాలకు సాంత్వన చేకూరలేదు.

● గ్రామాలకు, దేవాలయాలకు సేవలందించే వారి జీవనోపాధికి స్వాతంత్ర్యానికి పూర్వం రాజులు, జమీందారులు సాగు భూములను ఇనాం (విరాళం)గా ఇచ్చేవారు. జమిందారీ వ్యవస్థ రద్దయ్యాక 1956లో నాటి ప్రభుత్వం ఇనాం చట్టాన్ని తీసుకొచ్చి రైత్వారీ పట్టాలు మంజూరు చేసింది. అప్పట్లో అనర్హులు కూడా భూములు పొందినట్లు ఆరోపణలు వచ్చాయి. 2013లో ఉమ్మడి ఏపీలో నాటి కిరణ్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వం 'ఇనాం ల్యాండ్ అబాలిషన్' చట్టాన్ని సవరించింది. ఈ నిబంధనను 1956 నుంచి ఉన్న లావాదేవీలకూ వర్తింపజేసింది. చట్టంలో ఒకచోట 'ప్రాస్పెక్టివ్'కు బదులు 'రెట్రాస్పెక్టివ్' అని పేర్కొనడంతో 1956 నుంచి 2013 వరకు జారీచేసిన రైత్వారీ పట్టాల భూములు కూడా నిషిద్ధ జాబితాలో చేరాయి. ఈ సమస్యను తొలగించడానికి 2019 ఫిబ్రవరి 23న తెదేపా ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) ఇనామ్స్ (అబాలిషన్ అండ్ కన్వర్షన్ ఇన్‌టూ రైత్వారీ) అమెండ్‌మెంట్ ఆర్డినెన్స్-2019ని తెచ్చింది. దీని ప్రకారం 1957 నుంచి 2013 మధ్య ఇచ్చిన పట్టాలు చెల్లుబాటు (ప్రాస్పెక్టివ్) కావాలి. ఇనాం సర్వీసు భూముల అంశం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి జాబితాలో ఉన్నందున ఈ చట్ట సవరణను కేంద్రమూ ఆమోదించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో నిర్ణయం జరిగినప్పటికీ, తర్వాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ విషయంలో ఏ నిర్ణయం తీసుకున్నా, రాజకీయంగా తెదేపాకు పేరొస్తుందన్న ఉద్దేశంతో తదుపరి చర్యలను అటకెక్కించింది.

కాళ్లరిగేలా తిరిగి తిరిగి..

ఇనాం భూముల అనుభవదారులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. ఉభయగోదావరి జిల్లాల్లో 2,500 ఎకరాలు, ఉమ్మడి కృష్ణా 3,500, గుంటూరు 6,700, ప్రకాశం 3,600, కడప 3,500, కర్నూలు 4 వేలు, అనంతపురం 400, చిత్తూరు 180, ఉమ్మడి ప్రకాశం, ఇతర చోట్ల కలిపి మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా 25 వేల ఎకరాలు నిషిద్ధ జాబితాలో ఉన్నాయి. ఎన్టీఆర్ జిల్లా నందిగామ సమీపంలోని రామలింగేశ్వరస్వామి, మదనగోపాలస్వామి ఆలయాలకు చెందిన వేయి ఎకరాలు నిషిద్ధ జాబితాలో చేరాయి. జగ్గయ్యపేటలో శివాలయం, రంగనాయకుల ఆలయానికి చెందిన సుమారు 400 ఎకరాలదీ అదే పరిస్థితి. గుంటూరు జిల్లా చిలకలూరిపేట లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆస్తులను ఏడు దశాబ్దాల కిందట పట్టణంతో పాటు సమీప గ్రామాల్లోని ఆలయ సేవకులకు కేటాయించారు. ప్రధాన ప్రాంతాలైన సీఆర్ కాలనీ, బోసు రోడ్డు, సుబ్బయ్యతోట, బాలాజీ థియేటర్ తదితర ప్రాంతాల్లో వివిధ సర్వే నంబర్లతో ఈ ఆస్తులున్నాయి. ప్రకాశం జిల్లా పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి, రామాయపట్నం జనార్దనస్వామి ఆలయాలకు చెందిన 1,500 ఎకరాలు కూడా అంతే. ఈ స్థలాల్లో భారీ భవంతులు, దుకాణాలు వెలిశాయి. వాటి విలువ పెరిగాయి. గత ఆగస్టులో నందిగామకు చెందిన కొందరు తమ ఇనాం భూములను నిషిద్ధ జాబితా నుంచి తప్పించాలని విజ్ఞప్తి చేయగా, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ నందిగామ ఆర్డీవో నుంచి వివరణ కోరారు. '2019 నాటి ఆర్డినెన్స్ కాలపరిమితి ముగిసింది. దీనిపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాల్సి ఉంది' అని ఆయన బదులిచ్చారు. ఇటీవల ఇనాం భూముల రైతు బాధితుల సంఘం అధ్యక్షుడు ఆర్.రామకోటేశ్వరరావు, ఇతర ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి తెదేపా గత ప్రభుత్వం తీసుకున్న చర్యలను వివరించారు. దాని ఫలితం పూర్తిగా దక్కేలా చొరవ తీసుకోవాలని కోరారు. ఆ మేరకు ప్రభుత్వ నిర్ణయం కోసం ఇనాం భూముల యజమానులు ఎదురుచూస్తున్నారు.

చెడుపై మంచి విజయానికి ప్రతీక దసరా

గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

ఈనాడు, అమరావతి: దసరా సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలుగువారికి గవర్నర్ జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్, మాజీ సీఎం జగన్ శుభాకాంక్షలు తెలిపారు. 'భక్తి శ్రద్ధలతో ప్రజలు నిర్వహించుకునే అత్యంత ముఖ్యమైన దసరా పండగ నేపథ్యంలో భక్తులు దుర్గాదేవిని తొమ్మిది రూపాల్లో పూజిస్తారు. ధర్మం ఆధిపత్యం, చెడుపై మంచి విజయానికి ప్రతీకే దసరా. పండగ సందర్భంగా అందరికీ శుభాశీస్సులు అందించాలని అమ్మవారిని ప్రార్థిస్తున్నా' అని గవర్నర్ పేర్కొన్నారు.

● 'దుర్గాష్టమి, విజయదశమి పండుగల సందర్భంగా తెలుగువారందరికీ శుభాకాంక్షలు. ఆ జగన్మాత ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖ శాంతులు, సిరి సంపదలతో తులతూగాలని, రాష్ట్రంలోని ప్రతి ఒక్క కుటుంబానికి విజయాలు సిద్ధించాలని, కనకదుర్గమ్మ దీవెనలు, ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షిస్తున్నా' అని జగన్ తెలిపారు.

ప్రజలందరికీ విజయాలు చేకూరాలి



ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

ఈనాడు, అమరావతి: 'జయ జయహే మహిషాసుర మర్దిని రమ్యకపర్దిని శైలసుతే... అంటూ ఆ దుర్గాదేవిని కొలిచే నవరాత్రుల ముగింపుగా వస్తున్న విజయదశమి పండుగ శుభాకాంక్షలు' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 'దేశం నలుచెరుగులా భక్తులు భక్తిప్రపత్తులతో నిర్వహించుకునే ఈ శరన్నవరాత్రులు ప్రత్యేక ఆధ్యాత్మిక వేడుక. ఊరు, వాడలంతా అమ్మవారి సంబరాలతో భక్తిభావం ఉట్టిపడుతుంది. తెలంగాణలో బతుకమ్మ సంబురాలు అంబరాన్ని అంటగా, ఆంధ్రప్రదేశ్‌లో ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ ఆలయం కిక్కిరిసిన భక్తులతో అలరారుతోంది. ఈ నవరాత్రుల్లో దుర్గమ్మను దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను. విజయానికి ప్రతీకగా జరిపే ఈ విజయదశమి ప్రజలందరికీ విజయాలు చేకూర్చాలని, తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా విరాజిల్లాలని ఆ శక్తి స్వరూపిణిని ప్రార్థిస్తున్నా' అని పేర్కొన్నారు.

విపత్తులపై విజయం సాధించాం

ప్రజలకు పండుగ శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్



ఈనాడు, అమరావతి: రాష్ట్ర ప్రజలకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రాన్ని ధ్వంసం చేసిన జగనాసురుడి దుష్టపాలనను జనమే అంతమొందించారని శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. "వైకాపా చెడు, వరద విపత్తులపై కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. వేల ఉద్యోగాల కల్పనకు పెద్ద ఎత్తున పరిశ్రమల్ని తీసుకొస్తున్నాం. ప్రజాసంక్షేమం, రాష్ట్రప్రగతే ధ్యేయంగా శ్రమిస్తున్న ఈ మంచి ప్రభుత్వానికి దుర్గమ్మ ఆశీస్సులు, ప్రజల మద్దతు లభించాలి" అని లోకేశ్ ఆకాంక్షించారు.

నిత్యావసరాల ధరల పెరుగుదలను అరికట్టాలి: సీపీఎం

ఈనాడు, అమరావతి: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, ప్రజాపంపిణీ ద్వారా 16 రకాల సరకులు అందించాలని సీపీఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వై.వెంకటేశ్వరరావు అధ్యక్షతన గురు, శుక్రవారాల్లో జరిగిన కార్యదర్శి వర్గ సమావేశాల్లో నిత్యావసరాల ధరలపై తీర్మానం చేశారు. ఈ సమావేశాలకు పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ.రాఘవులు, ఎంఏ బేబి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు హాజరయ్యారు. "బియ్యం ధరలు ఎప్పుడూ లేనంతగా కిలో రూ.80 దాటాయి. గతేడాదితో పోల్చితే సుమారు 40% పెరిగాయి. కందిపప్పు, వంట నూనెలు, టమాట, ఉల్లిపాయల ధరలు పెరిగాయి. ప్రజల ఆదాయం మొత్తం ఆహార ధాన్యాలకే ఖర్చు చేయాల్సి వస్తోంది. గత ఎన్నికల ముందు కేంద్ర ప్రభుత్వం ధరలు అదుపు చేస్తామని, ఉచితంగా ఆహార ధాన్యాలు అందిస్తామని ఇచ్చిన హామీకి విరుద్ధంగా బడ్జెట్‌లో ఆహార భద్రతకు నిధులు తగ్గించింది. ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేయాలి. బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలి" అని నేతలు డిమాండ్ చేశారు.

కాంట్రాక్టు అధ్యాపకులకు ఇబ్బంది లేకుండా పదోన్నతులు కల్పించాలి

మంత్రి లోకేశ్‌కు వినతి

ఈనాడు, అమరావతి: జూనియర్ కళాశాలల్లో వృత్తి విద్య లెక్చరర్ల పదోన్నతుల కారణంగా కాంట్రాక్టు అధ్యాపకులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మంత్రి నారా లోకేశ్‌కు ప్రభుత్వ కాంట్రాక్టు లెక్చరర్ల ఐకాస ఛైర్మన్ కుమ్మరికుంట సురేష్, కోఛైర్మన్ కల్లూరి శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 250 వృత్తి విద్య లెక్చరర్ల పోస్టులను బోధనేతర సిబ్బందికి పదోన్నతులు కల్పించడం ద్వారా భర్తీ చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. దీంతో కాంట్రాక్టు వృత్తి విద్య లెక్చరర్ల పోస్టులకు ఇబ్బంది ఏర్పడే ప్రమాదం ఉంది. కాంట్రాక్టు ఉద్యోగులకు ఇబ్బంది లేకుండా ఈ పదోన్నతులు చేపట్టాలి. కాంట్రాక్టు లెక్చరర్ల సర్వీసును 62 ఏళ్లకు పెంచాలి. కాంట్రాక్టు లెక్చరర్ల క్రమబద్ధీకరణ ప్రక్రియ ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయింది. దీన్ని తిరిగి కొనసాగించాలి. 2018లో ఇచ్చినట్లు కాంట్రాక్టు వారికి 12 నెలలకు వేతనాలు అందించాలి" అని కోరారు.

డీఎస్పీగా నియామకపత్రం అందుకున్న మహ్మద్ సిరాజ్

ఈనాడు, హైదరాబాద్: భారత జట్టు క్రికెటర్, హైదరాబాదీ మహ్మద్ సిరాజ్ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ)గా నియామకపత్రం స్వీకరించారు. ఈ మేరకు శుక్రవారం డీజీపీ డాక్టర్ జితేందర్‌ను కలిసి రిపోర్ట్ చేశారు. సాధారణ కుటుంబానికి చెందిన సిరాజ్ కష్టపడి భారత క్రికెట్ జట్టులో స్థానం సంపాదించి నగరానికి ఖ్యాతి తెచ్చిపెట్టారు. క్రీడాకారులను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సిరాజ్‌కు గ్రూప్-1 అధికారిగా ఉద్యోగం కల్పించారు. ఈ మేరకు డీజీపీ కార్యాలయంలో సిరాజ్ నియామకపత్రం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు మహేశ్ భగవత్, రమేశ్‌రెడ్డి, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్ పాల్గొన్నారు. పోలీసు విభాగంలోకి అవకాశం కల్పించిన సీఎం రేవంత్‌రెడ్డికి సిరాజ్ ధన్యవాదాలు తెలిపారు.

ఉద్యోగుల మినహాయింపుల నుంచైనా బకాయిలు చెల్లించాలి: ఏపీటీఎఫ్

ఈనాడు, అమరావతి: ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన నిధుల ద్వారానైనా బకాయిలు చెల్లించాలని ఏపీ ఉపాధ్యాయ సమాఖ్య(ఏపీటీఎఫ్) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హృదయరాజు, చిరంజీవి కోరారు. "పీఎఫ్, ఏపీజీఎల్ఐ మినహాయింపులు ద్వారా ప్రతి నెలా రూ.350 కోట్ల చొప్పున నూతన ప్రభుత్వం ఏర్పడ్డాక దాదాపు రూ.వెయ్యి కోట్లు వచ్చాయి. బడ్జెట్ లేదనే నెపం వేయకుండా ఉద్యోగులు దాచుకున్న సొమ్ము నుంచి సరెండర్ లీవ్‌లు తదితర బకాయిలు వెంటనే మంజూరు చేయాలి" అని శుక్రవారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

తెలంగాణలో ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే

- 60 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశాలు
- సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపట్టేందుకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. శాసనసభలో చేసిన తీర్మానం మేరకు ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి రాజకీయ, కుల సర్వే నిర్వహించనుంది. ఈ మేరకు ఇంటింటి సర్వేను 60 రోజుల్లో పూర్తి చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తాజాగా జీవో 18 జారీ చేశారు. ఈ సర్వేకు నోడల్ విభాగంగా ప్రణాళిక శాఖకు బాధ్యతలు అప్పగించారు. రాష్ట్రంలో బీసీ, ఎస్సీ, ఎస్టీలతో పాటు ఇతర వెనుకబడిన వర్గాలకు సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలు మెరుగుపరిచేందుకు కుటుంబ సర్వే చేయాలని ఫిబ్రవరి 4న మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని శాసనసభ ఆమోదించిన విషయం తెలిసిందే. ఈ మేరకు సమగ్ర కుల సర్వే చేసేందుకు బీసీ కమిషన్ కసరత్తు మొదలుపెట్టింది. ఇటీవల కొత్త కమిషన్ ఏర్పాటైన తరువాత ప్రక్రియను మరింత వేగం చేసింది. ఇతర రాష్ట్రాల్లో చేసిన అధ్యయనాలు, బీసీ కమిషన్లు అనుసరించిన ప్రక్రియలు, బిహార్‌లో చేపట్టిన కుల సర్వేలను ప్రభుత్వం పరిశీలించింది.

సీఎం ఆదేశాలతో పెరిగిన వేగం

రాష్ట్రంలో కుల సర్వే వెంటనే ప్రారంభించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఇటీవల బీసీ కమిషన్ సమావేశంలో ఆదేశించారు. అయితే తమ వద్ద అవసరమైన యంత్రాంగం లేదంటూ కమిషన్ ఛైర్మన్ నిరంజన్ వెల్లడించారు. ఈ విషయాన్ని పరిశీలించిన సీఎం ప్రణాళిక విభాగంతో కలిసి నిర్వహించాలని ఆదేశించారు. సర్వేను 60 రోజుల్లోగా పూర్తి చేయాలని, అనంతరం స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్తామని వివరించారు. బీసీ కమిషన్, ప్రణాళిక శాఖల మధ్య సమన్వయం కోసం సీనియర్ ఐఏఎస్ అధికారిని నియమించాలని సీఎస్‌ను ఆదేశించారు. అనంతరం ప్రక్రియ వేగం పుంజుకొని తాజాగా ఉత్తర్వులు వెల్లడయ్యాయి.



పిల్లలకు ఫోన్ ఇస్తున్నారా?

మీరు మీ పిల్లలకు ఫోన్ ఇచ్చినరోజు నుంచి అది వారి జీవితంలో అన్నింటికన్నా ముఖ్యమైనదిగా మారిపోతుంది. వారు ఆన్‌లైన్‌లో ఎక్కువ సమయం గడుపుతూ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని పట్టించుకోరు. దీని ఫలితంగా వారు కుటుంబం, స్నేహితులతో గడిపే సమయం తగ్గిపోయి ఒంటరితనానికి అలవాటు పడతారు. అనుబంధాల్లో మాధుర్యానికి దూరమై వారు మున్ముందు మానసిక సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి ఏర్పడొచ్చు.

– బ్రాండన్ మూర్, రిలేషన్‌షిప్ మెంటర్

జగన్ నిర్వాకంతో.. వీసీఐసీ ప్రాజెక్టు కుదింపు!

- రెండో'దశ' తిరిగేనా?
- ఆర్థిక భారం పడకుండా.. కొన్ని ప్యాకేజీలు చేపట్టాలని ప్రభుత్వ ఆలోచన
- మొదటి దశలో పెండింగ్ పనులపై దృష్టి

ఈనాడు, అమరావతి: విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ (వీసీఐసీ) రెండోదశలో భాగంగా చేపట్టాల్సిన పనులపై కూటమి ప్రభుత్వం పునరాలోచన చేస్తోంది. వాటిలో కొద్దిపాటి మార్పులు చేయాలని భావిస్తోంది. జగన్ ప్రభుత్వ హయాంలో ప్రతిపాదనల తయారీ.. గుత్తేదారులు ఎంపికలో జాప్యం కారణంగా నిర్దేశిత వ్యవధిలో పనులు పూర్తి చేయడం సాధ్యం కాదని అంచనా. పారిశ్రామిక కారిడార్ల ప్రస్తుత పరిస్థితిపై సీఎం చంద్రబాబు ఇటీవల సమీక్షించారు. ఆసియా అభివృద్ధి బ్యాంకు (ఏడీబీ) రుణంతో చేపట్టిన పనులను 2026 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాల్సి ఉంది. అప్పటిలోగా పూర్తి చేయడం సాధ్యం కాదని అధికారులు చెబుతున్నారు. దీంతో రెండోదశ ప్యాకేజీలో ప్రతిపాదించిన పనులు నిలిపేయాలని ప్రభుత్వం తొలుత భావించింది. అయితే ఇటీవల సీఎంతో జరిగిన సమావేశంలో వాటిని కొనసాగించాలని ఏడీబీ బృందం కోరింది. దీంతో అన్ని ప్యాకేజీలు కాకుండా.. నిర్దేశిత వ్యవధిలో పూర్తి చేయడానికి అవకాశం ఉన్న వాటిని చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. ప్రస్తుతం వాటిని గుర్తించే పనిలో అధికారులు ఉన్నారు.

జగన్ ప్రభుత్వ నిర్లక్ష్యం..

వీసీఐసీ ప్రాజెక్టు రెండోదశ పనులకు ప్రతిపాదనలు.. టెండర్లు పూర్తి చేయడంలో జగన్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. రూ. 2,838.39 కోట్లతో ప్రతిపాదించిన పనులకు ఏడీబీ ఆమోదించింది. ప్యాకేజీల సంఖ్యను ఏడుకు తగ్గించి.. రూ. 1,758.99 కోట్లతో పనులు చేపట్టాలని జగన్ ప్రభుత్వం నిర్ణయించింది. ఏడీబీ రుణం రూ. 1,155.63 కోట్లు కాగా రాష్ట్ర ప్రభుత్వ వాటా కింద రూ. 603.36 కోట్లు భరించాల్సి ఉంది. ఈ అంచనాల్లో రూ. 1,079.4 కోట్లకు నాటి ప్రభుత్వం కోత పెట్టింది. ఎన్నికలకు ఏడాది ముందు హడావుడిగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసింది. ఏడీబీతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం 2026 సెప్టెంబరు నాటికి పూర్తి చేయాల్సి ఉంది. భూసేకరణ పూర్తి చేయలేదు. కాంట్రాక్టర్లకు మొబిలైజేషన్ అడ్వాన్స్ ఇవ్వలేదు. ప్రస్తుతం భూసేకరణకు అవార్డు ఇచ్చి.. నోటిఫికేషన్ ద్వారా పూర్తి చేయడానికి కనీసం ఏడాది పడుతుందని అంచనా. ఈ వ్యవధిలో పనులు పూర్తి చేయడం సాధ్యం కాదని అధికారులు భావిస్తున్నారు.

ఆ ప్యాకేజీలపై ఏం చేద్దాం?

రెండోదశలో ప్రతిపాదించిన పనులకు భూసేకరణ ఇప్పుడు మొదలు పెట్టి పూర్తి చేయడానికి కనీసం ఏడాది పడుతుందని అధికారుల అంచనా. దీనికితోడు అప్పటితో పోలిస్తే పెట్టుబడి వ్యయం పెరిగిన కారణంగా సుమారు 20 శాతం అదనపు భారం పడుతుందని భావిస్తున్నారు. ఉదాహరణకు.. అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ పనుల కోసం అప్పట్లో సుమారు రూ. 115 కోట్లు భూసేకరణ కోసం ప్రతిపాదించారు. ప్రస్తుతం పెరిగిన విలువ ప్రకారం కనీసం రూ.200 కోట్లు ఖర్చు చేయాల్సి వస్తుందని అంచనా. ఆ వ్యత్యాసాన్ని ఎలా సర్దుబాటు చేయాలనే దానిపై సందిగ్ధత చోటు చేసుకుంది. ప్రస్తుత ధరల ప్రకారం సవరించిన అంచనాలను ఏడీబీ ఆమోదానికి పంపి.. అనుమతులు పొందటం ఇప్పట్లో సాధ్యం కాదని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో నిర్దేశిత వ్యవధిలో ఎన్ని ప్యాకేజీలు పూర్తి చేయడానికి అవకాశం ఉంది? భూసేకరణకు ఎంత మొత్తం చెల్లించాల్సి వస్తుంది? ఇప్పుడు పనులు చేపడితే పూర్తి చేయడానికి ఎంత వ్యవధి పడుతుంది? అదనంగా ఎంత ఖర్చు చేయాల్సి వస్తుంది? అనే లెక్కలను పరిశీలిస్తోంది. నిర్దేశిత వ్యవధిలో అదనపు భారం లేకుండా పూర్తి చేయడానికి అవకాశం ఉన్న ప్యాకేజీలను మాత్రమే చేపట్టాలని భావిస్తోంది.

మొదటి దశ పనుల్లో కదలిక

వీసీఐసీ మొదటిదశ పనులను పూర్తి చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. సుమారు రూ. 200 కోట్ల బిల్లులను జగన్ ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచి ఇబ్బంది పెట్టింది. దీంతో గుత్తేదారులు పనులను నిలిపేశారు. మొదటి దశలో ప్రతిపాదించిన పనుల్లో రెండు ప్యాకేజీలు ఇప్పటికే పూర్తయ్యాయి. మిగిలిన ఆరు ప్యాకేజీల్లో ఐదింటి పనులను గుత్తేదారులు మొదలు పెట్టారు. విశాఖ నగరానికి తాగునీటిని అందించే ప్రాజెక్టుకు నిధులను కార్పొరేషన్ సర్దుబాటు చేయని కారణంగా ఆ పనులను మాత్రం ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టింది.

తెలంగాణలో ఎస్సీ వర్గీకరణకు ఏకసభ్య కమిషన్

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణలో ఎస్సీ వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసేందుకు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ప్రభుత్వం ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. వర్గీకరణపై సమగ్ర అధ్యయనం చేసి, 60 రోజుల్లోగా నివేదిక సమర్పించాలని కమిషన్‌ను కోరింది. ఈ మేరకు ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో ఎస్సీ కులాల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అధ్యయనం చేసేందుకు ప్రభుత్వం నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో గతంలోనే కమిటీని నియమించింది. పలుమార్లు సమావేశమైన ఈ కమిటీ వర్గీకరణ కోసం ఏకసభ్య కమిషన్‌ను నియమించాలని సూచించింది. ఈ మేరకు ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేస్తూ విధివిధానాలు జారీ చేసింది. ఈ కమిషన్ హైదరాబాద్, లేదంటే ఎక్కడి నుంచైనా కార్యకలాపాలు నిర్వహించుకోవచ్చని సూచించింది. అయితే నివేదికను బాధ్యతలు స్వీకరించిన 60 రోజుల్లోగా అందజేయాలని కోరింది. కమిషన్ కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు, సిబ్బంది నియామకం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన బాధ్యతను ఎస్సీ సంక్షేమ శాఖ కమిషనర్‌కు అప్పగించింది. ఏకసభ్య కమిషన్ కోరిన సమాచారాన్ని, అవసరమైన పత్రాలను వెంటనే అందజేయాని ఆదేశించింది.

ఇవీ విధివిధానాలు

- ఎస్సీ కులాల్లోని వివిధ ఉప సమూహాల్లో సామాజిక, విద్య, ఆర్థిక, రాజకీయపరమైన వెనుకబాటుకు కారణాలను వివిధ కోణాల్లో పరిశీలించాలి.
- సుప్రీంకోర్టులోని స్టేట్ ఆఫ్ పంజాబ్ అండ్ అదర్స్ వర్సెస్ దేవీందర్‌సింగ్ అండ్ అదర్స్ కేసులోని తీర్పునకు లోబడి రాష్ట్రంలో ఎస్సీ ఉపవర్గీకరణకు సమర్థ విధానాన్ని గుర్తించాలి.
- అందుబాటులో ఉన్న సమకాలీన సమాచారాన్ని, జనగణన లెక్కలను పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయ పద్ధతిలో రాష్ట్రంలోని ఎస్సీ కులాలను హేతుబద్ధమైన ఉపవర్గీకరణ, ఉప కులాల సమూహాలుగా విభజించాలి.
- ఎస్సీ కులాల్లోని వివిధ ఉపకులాల వారు ప్రభుత్వ సర్వీసులు, విద్యా సంస్థల్లో ప్రవేశాలను సాధించలేకపోవడంలో అంతర్గత వెనుకబాటును గుర్తించేందుకు సమగ్ర అధ్యయనాలు చేపట్టాలి.
- ప్రభుత్వం సూచించిన విధివిధానాలకు లోబడి ఎస్సీ రిజర్వేషన్లు వివిధ ఉపకులాల మధ్య సమానంగా పంచేందుకు చేపట్టాల్సిన చర్యలు, నిర్దిష్ట సిఫార్సులతో కూడిన నివేదికను సమర్పించాలి.

సంప్రదాయ కళలను పరిరక్షించుకుందాం

● తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

మాదాపూర్, న్యూస్‌టుడే: వారసత్వంగా వస్తున్న భారతీయ సంప్రదాయ కళలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ స్పష్టంచేశారు. మాదాపూర్‌లోని అన్నమాచార్య భావనా వాహినిలో నిర్వహిస్తున్న నాదబ్రహ్మోత్సవం కార్యక్రమానికి శుక్రవారం సాయంత్రం గవర్నర్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ప్రముఖ నృత్యకారిణి, సినీనటి (శంకరాభరణం ఫేం) మంజుభార్గవికి 'ధైర్య' పురస్కారాన్ని అందజేశారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... "మనం సంపాదించిన ఆస్తులను వారసులకు రాసివ్వడం సులువే... కానీ, దేశానికి వారస్వతంగా వస్తున్న కళలను ముందుతరాలకు అందించడం కష్టమైన పని. నిరంతర సాధన, అంకితభావం, భక్తిభావం ఉంటేనే ఏదైనా సాధించగలం. శాస్త్రీయ కళల ఔన్నత్యాన్ని ప్రస్తుత తరానికి తెలియజేయాల్సిన అవసరముంది. భారతీయ శాస్త్రీయ నృత్యరూపకాల్లో క్రమశిక్షణ, స్వేచ్ఛ ఉంటుంది. దైవంతో అనుసంధానం అయ్యేందుకు నృత్యం, సంగీతం దోహదం చేస్తాయి. మంజుభార్గవి తన తొమ్మిదేళ్ల ప్రాయంలో ప్రారంభించిన నృత్యసాధన ఇప్పటికీ కొనసాగించడం అభినందనీయం" అని అన్నారు. మార్గదర్శి మేనేజింగ్ డైరెక్టర్ శైలజాకిరణ్ మాట్లాడుతూ... "శాస్త్రీయ నృత్యం, సంగీతాలకు అపారమైన శక్తి ఉంటుంది. ఇవి సమాజంలో శాంతి, సామరస్యాలతోపాటు ప్రజల మధ్య సమైక్యతను పెంపొందిస్తాయి. నృత్యసాధన మానసిక, శారీరక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. మంజుభార్గవి నృత్యం, నటన అద్భుతంగా ఉంటాయి. శంకరాభరణం సినిమాలో ఆమె నటన అందర్నీ మెప్పించింది. నాకు 18 ఏళ్లు ఉన్నప్పుడు వచ్చిన ఆ సినిమా... ఇప్పటికీ నిన్ననే చూసిన భావన కలుగుతుంది" అని తెలిపారు. కార్యక్రమంలో తెదేపా అధికార ప్రతినిధి ప్రొఫెసర్ జ్యోత్స్న తిరునగరి, అన్నమాచార్య భావనా వాహిని వ్యవస్థాపకురాలు డా.శోభారాజు, ట్రస్టీ నందకుమార్ పాల్గొన్నారు.



నృత్యకారిణి, నటి మంజుభార్గవికి ధైర్య పురస్కారాన్ని అందజేస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో మార్గదర్శి ఎండీ శైలజా కిరణ్, ప్రొఫెసర్ జ్యోత్స్న, నందకుమార్, శోభారాజు